శ్రీ గురుభ్యో నమః.

అచలప్రబోధ.

ఇది

శ్రీమద్రామదుగు శ్రీశివరామదీక్షిత అచలగురుపరంపరా

బ్రహ్మశ్రీ మాధవరాజు వేంకటేశ్వరదాస

దేశికప్రభుస్వాములవారి ప్రియశిష్యుఁడు

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా క్రోసూరు పోష్టు

పీసపాటిగ్రామనివాసుఁడు

ఝాపూడి హనుమద్దాసు

విరచితము.

ప్రథమ ముద్రణము : 1,000 ప్రతులు

ఈగ్రంథమును నైజాం నల్లగొండనివాసభక్తవరులచందా

ద్రవ్యముచే

బెజవాడ : ఆంధ్రవాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1935

 [వెల రు ౧-౮-౦

శ్రీ గురుభ్యో నమః.

అచలగురు డగు జూపూడి హనుమద్దాస్ దేశికప్రభువులవారి
ప్రియశిష్యులు నైజాం నల్లగొండ గ్రామనివాసు లగు
బోరుగంటి నరసమ్మ, పందిరి సోమయ్య, దడవాయి కనకయ్య
అను యీమువ్వురు జూపూడి హనుద్దేశికులవారిచే
రచియింపబడిన

అ చ ల ప్ర బో ధ

అను గ్రంథమునకు పోషణకర్తలై యుండిరి. గాన వీరీ గ్రంథ
మును తమయిష్టానుసారము ప్రింటువేయించుకొని
అమ్ముకొనుటకు ఉత్తరువు యివ్వనైనది.

(సంతకం) జూపూడి హనుమద్దాస్.

అచలగురుపరంపరా.

౧. శ్రీధరస్వాములవారు.
౨. వీరిఛాత్రులు శ్రీమదార్యమడుగు శ్రీశివరామదీక్షితులవారు.
౩. వీరి ప్రియశిష్యుడు కంబాలూరి అప్పారావుగారు.
౪. వీరి ప్రియశిష్యుడు పరశురామ సీతారామదాస దేశికులవారు.
౫. వీరి ప్రియశిష్యుడు భాగవతుల కృష్ణదేశిక ప్రభుస్వాములవారు.
౬. వీరి ప్రియశిష్యుడు ఢిల్లానాశంకరదేశిక ప్రభుస్వాములవారు.
౭. వీరి ప్రియశిష్యుడు మాధవరాజు వేంకటేశ్వరదాస దేశికప్రభుస్వాములవారు.
౮. వీరి ప్రియశిష్యుడు జూపూడి హనుమద్దాస్.

కృతికర్త మనోభిప్రాయము.

అయ్యా! బుధశ్రేష్ఠభేదాభేదపరమహంసస్వరూపసుజ్ఞానులారా! నేను ఖేదసంబంధచిత్తచంచలమందప్రాజ్ఞుడనైన నామనవి యించుక నాలకించగలందులకై అంజలిబద్ధుడనై మిమ్ముల ప్రార్థించి వేడుకొనుట యేమన—

ఉ॥ చూడగలేదు లక్షణపు ♦ సూత్రము లెవ్వియు పంచకావ్యముల్
నాడుక యే నెరుంగ నతి♦వాంఛతో శాస్త్రములందు దేని నే
నాడు స్మరించకన్ దృఢమ♦నంబున నాదగు దేశికేంద్రునిన్
బాడగ నే దలంచి గణ ♦ ప్రాసయతు ల్పదయర్థభావముల్
జూడక శ్రీహరిన్ మదిని ♦ జొప్పడజేసి రచించు నాదు యీ
మూఢకవిత్వగ్రంథమును ♦ మోద మెలర్పగ జూచి యిందులో
గూఢసుధామృతంబు నతి♦కోర్కెతో గ్రోలియు మేటిదోషముల్
వీడి ప్రజాళి కెంత సువి♦వేకులురై వినుపింప గొల్తు నే
ప్రౌఢకవీంద్రులన్ సుగుణ♦పండితులన్ ఘన బ్రహ్మవేత్తలన్.

ఇట్లు సకలజనవిధేయుడు,
జూపూడి హనుమద్దాస్.

నాకు యిచ్చి వివాహముచేయించ, ఆయమ సంసారమునకు వచ్చి షుమారు అయిదుఆరుసంవత్సరము లుండి ఆమె గతింప తదుపరి స్కూలు మానుకొని నాప్రభు వగు వేంకటేశ్వరదేశికస్వాములవారి దయవల్ల యించుక బోధజెంది యహోరాత్రులు నామనంబున నా ప్రభు వగు నాదేశికులవారిని స్మరియించుచు కొరతదినములు గడుపుచు నాప్రభుస్వాములవారిని నాశక్తికొలది ధ్యానించుకొనుచు ఆ ధ్యానము వూరక వృధాగా జేయ సమంజసము గాదని కవితాలక్షణ యేమి యెరుగకపోయినను సద్గురుమూర్తిధ్యానమునకు లోటుయుండదనే యుద్దేశ్యముతో నాదేశికస్వామిపేర దేశికశతకము, హనుమనపద్యములు, కృష్ణశతకము, అప్పు డప్పుడు ప్రార్థనమూలకముగా చెప్పుకొనిన కీర్తనలు, పెద్దలవల్లనే గ్రహించిన సంగతులు, యింకా పెద్దలు చెప్పిన కొన్నివిషయములు, వూహకు తోచినంతవరకు సాంఖ్యతారక అమనస్కబోధయు యివి అన్ని కలిపి నేను యీనీచదేహముతో యుండునంతవరకు నాప్రభు వగు వేంకటేశ్వరదేశికస్వాములవారిని దలచుకొనుచు పెద్దలవాక్యముల మరువక స్మరించుకొనుటకు యీ పొత్తమును వ్రాసుకొని సద్గురుచరణారవిందార్పణచేసియుంటిని గాన యిందలి సమస్తదోషముల హంసక్షీరన్యాయముగ జూచుకొని యీ నీచదేహధారి యగు హనుమద్దాసును మీకరుణాకటాక్షవీక్షణముచే వీక్షించుచు యుండగలందులకు మీవంటి అశరీరవర్తనులకు అనేకవేల వందనములు. యీహనుమద్దాసుజననము శ్రీవిజయనామసంవత్సర ఆశ్వీజ బ ౧౦ లకు సరియగు ఆన 1893 సంవత్సరం ది 3 మూడో నవంబరు.

పండితాభిప్రాయములు

ఆర్యులారా! జీవబ్రహ్మైక్యసంధానులార! ఖేదమోదద్వయ సమానస్వభావులారా! యీకవి యిప్పటికి షుమారు ముప్పదినాలుగు వత్సరములప్రాయము గలవాడై పదిపదిహేను వర్షములవయస్సు నుంచియే సంసారాంబుధి నెట్లు దాటుదునో యని చింతాగ్నిచే గ్రుస్సుచు శ్రీహరిభజనానందామృతమున శాంతిల్లుచు శ్రీమదాద్యుడగు శ్రీశివరామదీక్షిత అచలగురుపరంపరా గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా వుయ్యందన తాళ్లూరుగ్రామనివాసులగు బ్రహ్మశ్రీ మాధవరాజు వేంకటేశ్వరదాస దేశికప్రభువులవారి ప్రియశిష్యుడై శ్రీమత్కుర్మదేవతా వరప్రసాదంబున సహజకవిత్వపాండిత్యంబు గలిగిన ఆర్వేలనియోగి బ్రాహ్మణుడును, ఆత్రేయసగోత్రోద్భవులగు జూపూడి ముత్తయ అడివెమాంబలకు జేష్ఠపుత్రుడును, సత్సాధుబృందసేవాసక్తమానసుండును, దీనజనపోషణకుతూహలుండును, శాంతిశమదమగుణస్థయిర్య ధైర్యుండును, కేవలనిర్గుణపరిపూర్ణపరబ్రహ్మానందనిర్విచారుండై శ్రీవిశ్వమయుండగు గురుమూర్తి కరుణాకటాక్ష వీక్షణుండై యెన్నిదుఃఖుల తానొందినను గురుమంత్రగురుధ్యానమును స్వప్నమందైనా యేమరక శ్రీహరియె గురు వను నిశ్చలత్వంబుచే హరి కర్పితముగా హనుమద్దాసుగారు రచియించిన

కం॥ శ్రీమద్దేశికశతకం
బీమహి పద్యాకృతిగ సృజించి సమస్త
క్షేమంకరముగ తత్పద
సీమ సమర్పించె సాధుసిద్ధాంతముగన్.

ఉ॥ భాసుర మొప్ప నీకృతి స్వభావగుణంబున లక్ష్యలక్షణ
శ్రీసహితంబునౌట గుణశీలురు నిర్గుణశీలు రెల్లెడన్
వాసిజెలంగ మెచ్చెడి శుభప్రదసూచక మంచు నెంచి యే
దోసము లిందు లే వని యథోచితభక్తి నుతింప గల్గితిన్.

ఇట్లు బుధజనవిధేయుడు,
బత్తుల లక్ష్మయ్య, సాకిన్ - దొడ్లేరు.

సీ॥ జూపుడివంశాబ్ధి ♦ సోము డాత్రేయస, గోత్రు డార్వేల ప♦విత్రకు
లుడు । ముత్తయకను శశి ♦ మోము హసించెడు, అడివెమాంబకు
గల్గి♦నట్టి సుతుల ♦ యం దగ్రజుడు మాధ♦వాన్వయుం డగు వేంక,
టప్రభు ఛాత్రుడు ♦ సుప్రసిద్ధు। డుర్వి పీస్వాడ్వంశ ♦ పర్వేందు
డెల్లయ, మేనయల్లుండు సు♦మేరుధీరు॥ గీ॥ డగు హనుమదాసు దేశికు
♦ననవరతము, బాడ గాంక్షించి జెప్పిన ♦ బద్యతతులు, గీర్తనలు
జనుల కెంతయు ♦ కేవలముగ, సాక్షిభూతుని గన్గొన ♦ సాదృశంబు,
గలిగి వర్తిలె నెంతయు ♦ గడుముదమున.

గీ॥ గాన నీకృతికర్తను ♦ గరుణతోడ । కమలమిత్రుడు తారలు ♦ కుము
దహితుడు । నెంతవర కుందురో ధాత్రి ♦ నంతదనుక । గాచి
రక్షించ శ్రీరమా♦కాంతు దలతు.

ఇట్లు,
కృతికర్త జనకసోదరుడు,
ప్రత్తిపాటి ముక్తేశ్వరరావు.

దమ్మాలపాడు,
ది 15—8—28.

సీ॥ ఆత్రేయగోత్ర ప♦విత్రమా జూపూడి, వంశమం దుద్భవం ♦ బంది
నావు । అడివెమాంబాముత్త ♦ యాభిధానుల కగ్ర, పుత్రుండవై
ఖ్యాతి ♦ బొందినావు । మాధవరాడ్వంశ ♦ మండన వేంకటే,శ్వర
శిష్యమణి వనన్ ♦ బరగినావు । శాంతార్థసంపత్తి ♦ స్వాంతపేటిక
యందు, తగిన జాగ్రతతోడ ♦ దాచినావు । అఖిలదేశికసాంప్ర
దా♦యకులు మెచ్చ, మెన్నొగ్రంథంబులన్ లిఖి ♦ యించినావు,
సల్పితివి నేడు హనుమనా ♦ శతక మొకటి, సంతసము గొల్ప
నోమిత్ర ♦ సార్వభౌమ.

గీ॥ ఎద్ది కావలెనో దాని ♦ నేయిమిడ్చి, భావ మేమాత్రమైనను ♦ బోవ
నీక, భక్తులకు జ్ఞానులకు మహా♦సక్తిగొల్ప, వ్రాసితివి గాదె
యోమిత్ర♦ వర్య నేడు.

గీ॥ ఎందరినో చూచినాడ నానందమొదవ, బోధసల్పెడిప్రజ్ఞ నీమూర్తి
యందె, గల దనుచు నిక్కముగ జెప్ప గలను దాని, నెంత
యనుచును నేను వర్ణింతు నయ్య.

ఇట్లు,

పల్నాడుతాలూకా,
తక్కెళ్లపాడు,
ది 25—11—31.

కన్నెకంటి ప్రభులింగాచార్యులు,
శతావధాని.

క॥ ఓసత్యభామహనుమ, ద్దాసశ్రేష్ఠా గుణాఢ్య ద్వయరాహిత్యా
సీసహచరుడను పట్చు, కాసిన విను మనవి మల్లికార్జున కవినీ.

క॥ హనుమన పేరట దేశిక, ఘనుపేరట కృష్ణపేర కడుమధురంబై
యనుపమశృంగారంబుల, కనువై రసవంత మగుచు నార్యమతంబై.

క॥ మీరు రచించిన శతకము, లారంభమునుండి సాంతమగువరకును నే
కోరి తిలకించినాడను, తారకసాంఖ్యామనస్కతాత్త్వికబోధా.

ఉ॥ సంతత మైహికంబు లగు సౌఖ్యము లిచ్చుచు నుండునట్టి నీ
కాంత దివంబుజేరిన చికాకు మనంబున దూరసిక నే
కాంత సుఖంబు లందితివి కాంతల నిర్వురగూడి యాయశో
కాంతను ముక్తికాంత నెటు గాంచితివో పరమార్థకోరికా !

మ॥ జనులెల్లన్ కడుమూఢచిత్తులయి యజ్ఞానాంబుధిన్ మున్గి రో
హనుమంతా కడతేర్చి రమ్మనుచు నిన్నంపించ రామాజ్ఞ చే
కొని యేతెంచిన మారుతాత్మజు డనన్ కూపెట్టి భక్తాళిలో
సునితంబౌ పరమార్థమార్గ మగు నీ సుజ్ఞానమున్ దెల్పితౌ.

గుంటూరుజిల్లా,
పల్నాడుతాలూకా,
వేమవరం, 8—5—34.

ఇట్లు బుధజనవిధేయుడు,
కొండా రాజమల్లయాచార్యులు.

భక్తజనుల చందా

రు 10 0 0 నందలూరి లింగమ్మ, జంగాలు, గుంటూరుజిల్లా, గుర్జాల తాలూకా, వేమవరం.

10 0 0 పెన్నా నరసమ్మ, బ్రాహ్మణులు, నైజాము, నల్లగొండ.

3 0 0 ఇతియాల మల్లమ్మ, వైశ్యులు, చేపూరు.

20 0 0 ఓరుగంటి నరసమ్మ, వైశ్యులు, యీమె కుమాళ్ళు లింగయ్య, శంకరయ్య, నల్లగొండ.

5 0 0 ఓరుగంటి కనకయ్య యీాయన భార్య మంగమ్మ, నల్లగొండ.

20 0 0 దడవాయి కనకయ్య, వైశ్యులు, నల్లగొండ.

25 0 0 పబ్బతు లింగమ్మ, వైశ్యులు, నల్లగొండ.

10 0 0 లఖింశెట్టి కనకమ్మ, వైశ్యులు, నల్లగొండ.

3 0 0 దడవాయి లచ్చమ్మ, వైశ్యులు, నల్లగొండ.

25 0 0 ఓరుగంటి మల్లయ్య, వైశ్యులు, నల్లగొండ.

10 0 0 ఓరుగంటి పుల్లయ్య, వైశ్యులు, నల్లగొండ.

10 0 0 పందిరి సోమయ్య, భార్య మల్లమ్మ, వైశ్యులు, నల్లగొండ.

25 0 0 కస్తూరి మల్లయ్య, పోతేదార్, తెలగాలు, నల్లగొండ.

10 0 0 బూర్లగడ్డ వెంకటప్ప, వైశ్యులు, గుంటూరుజిల్లా, సత్తెనపల్లి తాలూకా, దమ్మాలపాడు.

చందాదార్లు

రు	5	0	0	బొందిలి నారాయణశింగ్, శేగేదార్, నల్లగొండ.
	2	0	0	కర్నాటి వెంకన్న, వైశ్యులు, నల్లగొండ.
	10	0	0	ఇలెందులజీడికంటి రామయ్య, వైశ్యులు, కటంకూరు.
	1	0	0	రాపోలు పూర్నయ్య, సాలె, బోగారం.
	5	0	0	మందాళ్ళపు లింగయ్య, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	పుప్పల కనకయ్య, వైశ్యులు, నల్లగొండ
	5	0	0	మంచుకొండ ముత్తయ్య, వైశ్యులు, నల్లగొండ.
	10	0	0	సోమారపు ముత్తయ్య, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	గుండా రామయ్య, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	పందిరి అచ్చమ్మ, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	తడికెమళ్ళ పెద్దయ్య, వైశ్యులు, నల్లగొండ.
	10	0	0	జయిని వెంకటాద్రి, వకీల్, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	కలకుంట్ల పుల్లయ్య, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	కొండూరు నారాయణ, వైశ్యులు, నారాయణపురం.
	25	0	0	రాచూరి అనంతం, వైశ్యులు, నల్లగొండ.
	1	0	0	శివప్ప, లింగబల్జలు, నల్లగొండ.
	5	0	0	రేపాల రామయ్య, వైశ్యులు, మంగలపల్లి.
	1	0	0	వంగపల్లి రామయ్య, వైశ్యులు, నల్లగొండ.
	2	0	0	మంచుకొండ వెంకమ్మ, వైశ్యులు, నల్లగొండ.
	5	0	0	గడ్డం శంకరారావు, బ్రాహ్మణులు, గొల్లగూడెం.
	5	0	0	గజ్జి వెంకటనరసయ్య, వైశ్యులు, మంగనపల్లి.
	5	0	0	తోట మల్లయ్య, వైశ్యులు, చందూరు.
	1	0	0	గుడిపాటి రామలింగయ్య, వైశ్యులు, కటంకూరు.

1	0	0	గుడిపాటి గోపాలకృష్ణయ్య, వైశ్యులు, కటంకూరు.
2	0	0	ఆపుకూరి లక్ష్మీనరసయ్య, నల్లగొండ.
2	0	0	గట్టు వెంకయ్య, వైశ్యులు, నల్లగొండ.
5	0	0	రామరాజు లక్ష్మీనరసమ్మ, బ్రాహ్మణులు, గుంటూరు.
3	0	0	తుర్లపాటి లక్ష్మమ్మ, బ్రాహ్మణులు, గుంటూరుజిల్లా, సత్తెనపల్లితాలూకా, పుయ్యందనతాళ్లూరు.
10	0	0	జూపూడి హనుమద్దాసు, గ్రంథకర్త.
1	0	0	తాడిశెట్టి అచ్చన్న, వైశ్యులు, చండూరు.
10	0	0	మంచుకొండ కనకమ్మ, నల్లగొండ.
10	0	0	మంచుకొండ రామయ్య, నల్లగొండ.

రు 358 0 0 లు.

ఈ ద్రవ్యముచే యీగ్రంథము అచ్చొత్తించబడియె.

శ్రీ

దేవీశతకము

శ్రీ గురుభ్యో నమః.



దేశికశతకము.

ఉ॥ శ్రీకరమొప్ప నీదుపద • సేవ యొనర్చెడివారిపాపముల్
మీకరవాలఖడ్గమున • మీదికి లేపియు మీటి ద్రుంచె న
ద్భీకరమూర్తివే యయిన • బీదలయందున నిల్చి ప్రేమయున్
ప్రాకట మొప్ప నిల్పు మని • ప్రార్థనసల్పితి నిన్ను దేశికా! 1

శా॥ శ్రీనారాయణవేంకమాంబికలకున్ • చిత్తంబు రంజిల్ల నీ
నానాభక్తుల బ్రోవ నెంచి యిలలో • న న్నాదరం బొప్పగా
నానావిద్య లనేకసిద్ధులను వి•న్నాణంబుగా దాల్చి స
న్మానప్రాజ్ఞత నాదివిష్ణు వన న • న్మన్నింపవే దేశికా! 2

ఉ॥ మాధవరాజవంశమున • మాన్యులు మెచ్చగ నుద్భవించి స
మ్మోద మెలర్ప జానికమ•నున్ వరియించి ధరిత్రి యెంతో బల్
సాధు లటంచు దేవతలు • సన్నుతిజేయ పురోహితాదు లే
భేదములేదు వీరి కన • బ్రీతి వివాహమునాడి దేశికా! 3

ఉ॥ ఈయలివేణితో నెవరు • నీస్థలియందున సాటిలే రనే
న్యాయముతో వచింప విని • నాయమ గాంచి బహుప్రజల్ సదా
పాయని ప్రేమతో జగతి • భక్తుల బ్రోవగ యన్నపూర్ణ యీ
మాయగ నుద్భవించె నని • మాన్యత గొల్తురుగాదె దేశికా! 4

ఉ॥ మీ కిల పుత్త్రవర్గమును • మేదినియందున నెంద రుండిరో
మీ కెరుకౌనుగాని మరి • మేమె యెరుంగగ నెంతవారమో

మీకరుణాసముద్రమును ♦ మిక్కిలిపొర్లగజేయు నాపయిఁ
ప్రకటమూర్తి తేజమును ♦ బాగుగజూపుము నాకు దేశికా! 5

ఉ॥ తీగెకు కాయలెన్నయిన ♦ తేలికయే యగుచుండునట్లుగఁ
బాగుగ మీకు గల్గు నిజ♦భక్తులలోపల నే నొకండ నఁ
వేగమె బ్రోవకున్న తను♦విభ్రమ మల్పము కాల మెంత నే
నాగగ ధాత్రి నేలుము మ♦హాత్ములు మెచ్చగ నేడు దేశికా! 6

ఉ॥ మూఢుడ నంచు నన్ను నతి♦మోదముతోడను బ్రోవకున్న నా
వాడు యెవండు వేరొకని ♦ ప్రార్థనసల్పితో లేక నిన్ను నే
పీడ దలంచినాడనొకొ ♦ వేగిరపాటున యానతిమ్ము నీ
గూఢమహాత్మ్య మెంచగల ♦ కోవిదు డెవ్వడు నేడు దేశికా! 7

ఉ॥ మోదముతోడ కొన్ని యతి♦మూఢతనమ్మున కొన్ని కర్మముల్
పాదుగజేసియుఁ తుదకు ♦ పాపవిషానలమందు మ్రగ్గి తీ
ఖేద మిదేల నంటి కడు♦వేడ్క పదాబ్జము వీడనంటి న
న్నాదరణం బొనర్చియు మ♦హోదయ నేలగరమ్ము దేశికా! 8

శా॥ శ్రీరాగేశ్వరుడై సుధీవరుడునై ♦ ధీవేంకటేశ్వర్లునై
భారం బెంచక బూని భక్తులను తా ♦ పాలించలేకున్న నా
ధారం బెవ్వరు లేక తాల్మిజెడి యం♦ధత్వంబునుం జెందరో
నారాధించెదగాన ని న్ననిశముఁ ♦ న న్నేలు మో దేశికా! 9

ఉ॥ నేను మరేమి గోర నిక ♦ నీరజగర్భునికన్న మిక్కిలౌ
మానసమొప్పుధీవర సు♦మాన్యుడ వేంకటనామదేశికా!
బానకమంచు నే నధిక ♦ బాల్యతనమ్మున నుండి నీమహా
ధ్యానసమానేటి యామధుసు♦ధారస మే ననిశమ్ము గ్రోలు నఁ
గానను జేర్తువో యనుచు♦గల్గెను భీతియు నేడు దేశికా! 10

ఉ॥ మోదమెలర్ప సాంఖ్య మది ♦ ముఖ్యమటంచును నాకు జెల్ప యీ
మేదిని పంచభూతములె ♦ మేటిగ నిల్చి సృజింపజేసె నీ
వేదనబాపి యంచు కొన♦వేడ్కతో నైదు నొకొక్కదానిలో

పాదుగనిల్చి పెంపయి ప్ర♦పంచమునా యను పంచవింశతిన్
వాద మికేల గ న్మనుచు ♦ బాగుగ దెల్పితి వయ్య దేశికా! 11

శా॥ సారాచారవిచారధీర విను నీ ♦ సామర్థ్య మే గన్గొనన్
నేర న్నేర్చినగాని దెల్పగల యా ♦ నేర్పెట్లొ దెల్పంగ నా
భారం బబ్జభవాదు లావిషయముల్ ♦ భావింపగా గల్గిరే
ధీరా భక్తుల నెట్లు గాచెదవొ బు♦ద్ధి న్నిల్పి శ్రీదేశికా! 12

ఉ॥ నీపదభక్తిసంయుతుడు ♦ నిశ్చలతత్త్వము జెందు ధాత్రిలో
నీపదభక్తిచే త్రిపుటి ♦ నిర్మలచిత్తముతో జయించడా
నీపదదాస్య మెల్లపుడు ♦ నీతిగ జేసిన మూటి ద్రుంచడా
నీపదసేవ నేమరక ♦ నీతితొ జేసెద బ్రోవు దేశికా! 13

ఉ॥ నీపదధారణ న్విడక ♦ నేర్పుగ జేయ భవాబ్ధి దాటడే
నీపరభావముల్ గనిన ♦ నీతివిదుం డెటు జెందు నాపదల్
నీపదయుగ్మముల్ గొలువ ♦ నేశ్రమ జెందక నిన్ను జేరడే
నీపదసార మేమరక ♦ నిత్యము గోరెద గావు దేశికా! 14

ఉ॥ పాతకవార్ధిలోన బహు♦బాధల జెందుచు మున్గి దేలు నా
వ్రాతఫలం బిదేమనుచు ♦ వాంఛలుదీర్పగ వేడు దెవ్వరిన్
భూతదయాసముద్ర వర♦పూరుష మద్గురు వేంకటార్య నిన్
దాతయు తల్లిదండ్రియును ♦ దైవమటంచును నమ్మి తిత్తరిన్
ప్రీతితొ బ్రోవవేడుచును ♦ పేర్మితొ నిచ్చెదు నాదు మ్రొక్కులన్
నీతరివేగ గొన్మ నను ♦ నేరుగ నెంచక బ్రోవు దేశికా! 15

శా॥ పారావారములెల్ల బొంగి ధరపై ♦ బడ్డన్ గిరుల్ వ్రాల్లినన్
తారల్ డుల్లిన భూనభోంతరములున్ ♦ తబ్బిబ్బుచే గ్రుంగినన్
శూరాగ్రేసరు డాజిబారినను నిన్ ♦ శోధింపకన్ వీడ నిం
కే రా ఛాత్రునితాల్మినైన గన రా♦వే బ్రోవ రా దేశికా! 16

ఉ॥ అంగభయంబు ద్రుంచ మది ♦ హాయిగ నుంచ దరంబుగాక మీ
చెంగట నేను నిల్చి తమ♦చిత్త మెలర్ప నిరంతరంబు భా

వాంగక స్థాన ష్ఠాత్మ యన ♦ భాసిలు సేనలు నాల్గు సల్ప ను
ప్పొంగుచు మూడుదీక్షలును ♦ మూడుప్రసాధములన్ నొసంగి ని
స్సంగుని జేసి నన్ను దయ ♦ సాకిన సద్గురువర్య దేశికా! 17

ఉ॥ మాటలు వేయునేల విను ♦ మాధవ నీదు పదద్వయం బనే
మాటున జేరి దాగితిని ♦ మామకదుష్కృతరూపసైన్యమే
మేటిగ వెంటనంటియును ♦ మీద నెదుర్కొనవచ్చె జూడుమా
నాటియెగాదు లక్షలును ♦ నూర్లును మించెను ద్రుంచు దేశికా!

ఉ॥ ద్రుంచినవెంటనే తమ మృదుత్వపు నిర్మల పాదపద్మయు
గ్మాంచితభక్తిరజ్జువున ♦ నాత్మను చిక్కులుబెట్టి మానసం
బంచుకయైన ప్రాకృతి ని♦జేచ్ఛ నటింపగనీక యెంతయున్
గొంచక పాణిపాదముల ♦ గూరిచి కట్టినచాలు దేశికా! 19

ఉ॥ చాలును చాలు నాకు మరి ♦ చాలును కీర్త్యపకీర్తులెల్ల బల్
మేలును కీడుగూర్చుటకు ♦ మేటిగ నిల్చి యనేకకర్మలన్
వాలుగ జేయుచుంటి నిది ♦ వాస్తవ మంచని తెల్పుచుంటి నన్
గాలును బేలుజేయకను ♦ గాచి సుకీర్తిని జెందు దేశికా! 20

శా॥ మూలాధారము నీవె నాకు విను నీ♦మూర్తిన్ మదిన్ నిల్పితిన్
చాలాకాలమునుంచి యీయెరుక నన్ ♦ చంపించి పుట్టించుటల్
వాలాయంబని దెల్పుకుంటి నిదిగో ♦ వాక్ప్రాథత నూన్పి దీ
న్నేలాగైన వధించు సూత్రమును ను♦ర్విన్ దెల్పు శ్రీ దేశికా! 21

ఉ॥ సారము దెల్యకన్ జనులు ♦ సాధులమాడ్కిని బల్కుచుండగా
నేరము లెంచకన్ యితర♦నీతులు జెప్పక వారితోడ బల్
కూరిమితో మెలంగుచును ♦ కోరి నుతించుచు నిన్ను వేడ నా
భారము తీరిపోవు నని♦బాగుగ బల్కితి నయ్య దేశికా! 22

ఉ॥ ముఖ్య మటంచు నాకు మరి♦ముందుగ సాంఖ్యము తారకంబు లన్
వాక్యములన్ చెవిన్ జొనిపి ♦ వాస్తవమైనపదార్థమెల్ల నీ

సౌఖ్యము దెల్పుకొమ్మనుచు ◆ సాధన దెల్పుచు చూపునట్టి నీ
యైక్యమునందె సామనసు ◆ నంటి నశించగజేయు దేశికా! 23

ఉ॥ పొందుగ ద్వాదశిం దెలిపి ◆ పూర్తిగ దాని పదార్థమెల్ల యే
సందును లేక నిండె నని ◆ సాదృశసాజ్ఞగ దెల్పి దెల్ప కీ
సంధి యెఱుంగలే రనుచు ◆ చక్కగ పెద్దలు చెప్పుచొప్పునన్
ముందుగ నీవు నే ననెడి ◆ మోహము దీసితివయ్య దేశికా! 24

ఉ॥ నమ్మితి సద్గురేంద్ర మది ◆ నమ్మితి భక్తసులేంద్ర నేర్పుగా
నమ్మితి పర్వు సాంద్ర విడ ◆ నంటిని దాసచకోరచంద్ర నా
నమ్మక మేమి జేతు వొకొ ◆ నమ్మను నర్హతలేనివారలన్
నమ్మను నిన్ను దప్ప నిక ◆ నమ్మను నెవ్వరి నెప్డు దేశికా! 25

ఉ॥ స్నేహము జేయుచున్ నితర ◆ చిక్కులు బెట్టదలంచునట్టి యీ
సాహసకృత్యచర్యలను ◆ సల్పెడినీచులబట్టి కాలుచున్
దేహము కండకండలుగ ◆ దీటుగ చీల్చుచు కాల్చుచున్ మరిన్
యూహసు త్రోచలేద యిక ◆ నుండు మటంచును నుక్కగాల్చి యీ
దాహము తీరుతీరు మని ◆ దండిగ తన్నుచు పోయు దేశికా!

ఉ॥ చెప్పను సిగ్గుజెందు బహు ◆ చెడ్డస్థలంబున జన్మమెత్తి నే
నిప్పుడమిన్ జరించుచును ◆ నేయెడ దానికె నాశజెంది యీ
తిప్పలు జెందుచుంటి నను ◆ తీరని ప్రేమతో జూచుచున్ మహా
గొప్పగ నన్ను నేలగల ◆ కోవిదవంద్యుడ వంటి దేశికా! 27

ఉ॥ నీచపుజన్మ మందగనె ◆ నే నపు డెంతటి నిల్వ యుంటినో
దోచగలేదు తెల్యగల ◆ దృష్టి యెఱుంగక ఖేదవార్ధిలో
నీచక మంది మూత్రమల ◆ నీచున మున్గుచు దేలుచున్ మహా
వాచకమే ◆ పగుల్ పగిలి ◆ వాచెడిరీతిని యేడ్చియేడ్చి నిన్
యాచనజేయ నిల్చితిని ◆ యార్తుడ నన్ గరుణించు దేశికా! 28

ఉ॥ జానెడులేని యీతనువు ◆ జాస్తిగనుండెను మూడుమూళ్లపై
జానెడు గానుపించుటకు ◆ జాణ యెవండు యిదెట్లు పెర్గెనో

మానసమందు తెల్యగల ♦ మార్గము దోచదు నాకు నేడు నీ
శాణతనంబు దెల్యదగు ♦ శాస్త్రము నాకు నొసంగు దేశికా! 29

ఉ॥ ఈధర మానవా ళెపుడు ♦ యింపుగ దేవునియందు భక్తిచే
మోదముజెందియుఁ దుదకు ♦ మోక్షపదంబును జేరిరంచు నే
సాధనజేయబూనినను ♦ సాదృశశత్రులు పోరినట్లు యీ
మేదిని శూరు లార్గు రొక ♦ మిత్తిగ బట్టిరి ద్రుంచు దేశికా! 30

ఉ॥ నీచుడ పాపుడఁ జెడుడ ♦ నీతియెరుంగని మూఢచిత్తుడఁ
దోచదు నాకు నేడు తమ ♦ తోరపుపల్కులు పల్క ధోరణుల్
నీచపువాక్యముల్ గలిగె ♦ నే నెటు సల్పుదు నీదు వర్ణనల్
దాచిన దాగబోవుగద ♦ ధర్మసుకార్యము లెందు దేశికా! 31

ఉ॥ కాసుఖరీదులేని యర♦కాసుకు పోల్పనుసాటిరాని యీ
నీసడిదేహముఁ విడువ ♦ నెంతయు మూర్ఖత జెంది యుంటి నీ
దాసుడ నంటి బ్రోవగల ♦ దాతవు నీ వని నమ్ముకుంటి నా
గాసివొలంగు సాధనము ♦ గానగ లేవ యిదేమి దేశికా! 32

ఉ॥ పామరుడై జడుండయిన ♦ పాపహితాత్ముడై యైనగాని నీ
నామము ధ్యాన మే సలిపి ♦ నాణెముదప్పక నిల్చియున్న యే
బాముల నంటనీయకను ♦ బాధ్యతజూపియు బ్రోతువం చనే.
సామితె దెల్సి వేడితిని ♦ చయ్యన నేలగ రమ్మ దేశికా! 33

ఉ॥ మూలములేని యీతనువు ♦ మోహవశంబున సంభవించి యీ
కీలును దెల్యకఁ దుదకు ♦ కీడను జెందుచు గూలుచుండుటల్
వాలుగదెల్సియుండె నిక ♦ వాద మి కెందుకు దీని ద్రుంచియుఁ
పాలన నన్ను జేయు మని ♦ పట్టితి పాదము వీడ దేశికా! 34

ఉ॥ మేలుక యేమిలేకయును ♦ మించి సుషుప్తిలో వచ్చి దాను యే
మూలములేక నిల్చి కడు♦మోదముతో విహరించునట్లుగఁ
చాలుగ నీటిలోన తను ♦ ఛాయ నెరుంగని యంధురీతిగఁ
పాలనజేయుచుఁ నెరుక ♦ ప్రాపుబయల్ గనకుండు దేశికా! 35

ఉ॥ కర్మముచేత జన్మమును ♦ గల్గిన దంచును మేటిశాస్త్రముల్
నిర్మలవాక్యముల్ బలుక ♦ నీతిగ నే నెటు నమ్మకుందు యీ
కర్మము జన్మలేక యెటు ♦ కర్మ మొనర్చెనో నాకు నేడు యీ
మర్మము దెల్పి బ్రోవుమని ♦ మానక గొల్తును దెల్పు దేశికా! 36

ఉ॥ దేశిక ! గాంచుచుంటి నిక ♦ దిట్టముగా జగమెల్ల నేను యీ
పాశము లేమొ యీజగము ♦ పట్టుగ లే దనుచుండ వింటి నా
గాశి యిదేమొగాని యిటు♦గన్పడుచున్న జగంబు లే దనన్
వాశిగ యేమికారణమొ ♦ వాంఛతొ దెల్పుము నాకు దేశికా! 37

ఉ॥ యేమిర ఛాత్రి నీమదిలొ ♦ యేర్పడి నిల్చిన శంక దీర్చెదన్
నీమ మెలర్ప నిల్చి విని ♦ నీకను జూపెడి సాక్షి దెల్పెకో
కోమలమానసుండవయి ♦ కోరిక లేకయె నిద్రబోవగా
హేమము వచ్చినట్లు కల♦యేర్పడియుండియు జూడలే దనే
సామితె పోల్చు మీజగ మ♦సత్యము జు మ్మని యన్న దేశికా! 38

ఉ॥ మానుగ నీకు నన్ భవము ♦ మానక మిక్కిలి యున్నదన్న నీ
కన్నులపండువీతిగను ♦ కాంతయు స్వప్నములోన వచ్చియున్
మన్ననజేసియున్ తనకు ♦ మక్కువదీరిచి మాని నప్పుడే
పన్నుగ గాంచలేదనెడి ♦ భావము జూపితివయ్య దేశికా! 39

ఉ॥ గాఢసుషుప్తిలో నెటుల ♦ గల్గునొ లోకములెల్ల దెల్పరా
మూఢుడ నామరూపములు ♦ మోదముతో నుత దెల్పుకుంటివా
వోడక జెప్పు నీ కపుడు ♦ వూహలు గల్గున గల్గకుండునా
పాడను యీడ లే వనుచు ♦ పాడుచు దెల్పగ వింటి దేశికా! 40

ఉ॥ నీవు సృజింపగల్గినవి ♦ నిత్యచరాచరజంతుజాలముల్
నీవును పెంచ నిల్చినవి ♦ నిత్యము వృద్ధిగ జీవసంఘముల్
నీవెలయింపబూనినను ♦ నిల్వగ బోవు సమస్తవస్తువుల్
గావున మూటి నెప్పటికి ♦ గానిది నాకు నొసంగు దేశికా! 41

ఉ॥ నీవె సమస్తమున్ గలయ ♦ నిండిన నెక్కడ సందులేక నీ
లావుగనున్న గర్భమున ♦ లంపటజెందక త్రిశిక్షోణులన్

గావను నిల్పుకొంటివో కో ♦ గారడిజేయను దల్చియుంటివో
నేవిధమైన సల్పుమిక ♦ నే నను వాక్యము లేదు దేశికా! 42

ఉ॥ నేత్రియుగమ్ము పృథ్వికిని ♦ నీటుగ నిల్పుచునుంచగానె బల్
చిత్రవిచిత్రమై జగము ♦ చీకటి జెందగ నంతలోపలన్
పాత్రితగాని వాక్యముల ♦ పల్కు లనేకములై ఘటింపుచున్
మిత్రిత జెందకన్ నిలువ ♦ మించను స్పర్శయు గల్గువాని ధీ
ధాత్రియు నేమిలేని దని ♦ దల్చుచునుంటిని బాగ దేశికా! 43

శా॥ ఆశాపాశము నంతులేక పెరిగెన్ ♦ నార్యా నివర్తింపవా
యీశా దోస మనేటి చీకటిలో నన్ ♦ నింపారగా నుంతువా
పాశాబంధములెల్ల గోసి దయతో ♦ పాలించియున్ బ్రోవవా
దేశాంతంబున కేగెద న్నిదిగో నీ♦దిక్కున్ గనన్ దేశికా! 44

ఉ॥ కోరికె గల్గి కామమున ♦ కోమలి మోహములోన జిక్కియున్
దీరనిలోభక్రోధమున ♦ తెల్వియు మారుట సంభవించియున్
బోర నుపక్రమించితిని ♦ పూర్తి మదంబున మత్సరంబుచే
మీరి చరించుచుంటి నిది ♦ మీటి ననున్ గరుణించు దేశికా! 45

ఉ॥ కాలమె మారిపోయె నని ♦ కాలముగాకనె చెప్పి మానవుల్
వాలుగ దిర్గుచుండి రిది ♦ వాస్తవ మంచని దెల్పుకుంటి యీ
మూలము బాగ దెల్సుకొన ♦ మోహమనేటి స్వకర్మచేత లే
మేలుగ దిర్గుచుండె నని ♦ మిక్కిలి నమ్మకయుంటి దేశికా! 46

ఉ॥ వేసటజెంద కెల్లపుడు ♦ వేడుకగా తవనామధ్యానమున్
దోసములెల్ల దుంచు నని ♦ తొల్లిటితత్వ్వత్వదభక్తులందరున్
దోసిలి యొగ్గి ని న్నెపుడు ♦ స్తోత్రముజేయుచునుండువారి కే
దాసుల దాసదాసుడను ♦ దంషనజేయక బ్రోవు దేశికా! 47

ఉ॥ తోలును మాంసయస్థులతో ♦ తొమ్మిదిద్వారము లున్న కొంపలో
మేలును జెంద నుంచితివ ♦ మిక్కిలి తెల్సినవాడవై తివే
చాలును దీనిపొందు నిక ♦ చాలును నాకును యిట్టిస్నేహమున్
వాలుగ నిల్వదంచు ముని♦వర్యులు దెల్పిరి వింటి దేశికా! 48

ఉ॥ నూరనొ గాక మిక్కిలిగ♦నున్న జలంబులమధ్యనో మహా
ఘోరపరాక్రమార్యులగు ♦ గుంభిని శూరుల మాటుదెబ్బనో
మ్మీరి చెరించు సింహగజ♦మిక్కిలి దుష్టమృగాలచేతనో
మారకమాను కాయ మని ♦ మాన్యులు దెల్పిరి బోవు దేశికా!

ఉ॥ పోవును యెట్టికాయములు ♦ పూర్తిగ పేమను బెట్టిపెంచినన్
గోవులబట్టి మ్లేచ్ఛులును ♦ గొంతులుగోసినరీతిగాను యీ
జీవులబట్టి హింసలను ♦ జేయదలంచినయట్టి కాలుడే
గావ నటంచు జెప్పుచును ♦ కత్తియు బూనుక వచ్చి దేహమున్
బోవను సాధ నే సలుప ♦ పూజ్యమె నిల్వదు తన్వు దేశికా! 50

ఉ॥ గావున నట్టికాలమున ♦ గల్గునొ గల్గదొ నీకు నిప్పుడే
సేవలు జేయుదున్ తమకు ♦ చిత్తము రంజిలగాను నిల్వుమో
దేవర నీవుదప్ప యిక♦దేవు డెవండును లే డటంచు యీ
భావమె నమ్మి నిల్చితిని ♦ పాపములన్నియు ద్రుంచు దేశికా! 51

ఉ॥ మేటిగ నిక్కుచున్ దనువు ♦ మేదిని వృద్ధిగ నుండునంచు బల్
పాటున బల్కుటల్ వినిన ♦ పక్కన నవ్వను గల్గు టబ్రమే
యేటికొ యింతపట్టుదల ♦ యేకము వింశతివేల సంఖ్యకున్
దాటియు నారునూరులును ♦ తప్పక నిత్యము తగ్గుహంసల
న్నేటిగ జెల్లుచుంటి యిది♦సూత్రమి కెక్కుడివృద్ధి దేశికా! 52

ఉ॥ జంత్రపుబొమ్మ రీతిగను ♦ ఝామములొ నాటలునాడి మానవా
ళ్యంత్రము దొల్గు సామికి వి♦డంబము లేమి విధంబుగాను బల్
మంత్రియులేని రాజువతు ♦ మాంద్యముగల్గియు నాదు జీవముల్
తంత్రముమాని యేగునని ♦ తథ్యము నమ్మితినయ్య దేశికా! 53

శా॥ భూమ్యాకాశము లేక మైనపిదపన్ ♦ భూతంబులున్ లేక యున్
స్వామీ యెప్పుడు నిర్వికల్పమగుచున్ ♦ స్వాదృశ్యమున్ దెల్యకన్
నామాకారవికారమూకితలపున్ ♦ నం దుండకన్ లీనమై
యేమీ లేక నిరామయంబు నగుచున్ ♦ యందుండు శ్రీదేశికా! 54

ఉ॥ తామరపాకుపై నబడు ♦ తజ్జలబిందువులెల్ల ముత్యముల్
నామముతోటి నిల్చినను ♦ నాశముజేయగ నిల్చియుండదు నా
కామముగల్గి కాంతలును ♦ కానుక లివ్వను బూనిపట్టినన్
యేమియురావు చేతికిని ♦ యీస్థితి నిల్వదు తన్వు దేశికా! 55

ఉ॥ అంద మెలర్ప యోగములు ♦ నాగక యెన్మిదిజేసి మేలునున్
జెందుదు నంచు మిక్కిలిగ ♦ జెప్పుచునుండెనవారి కెల్ల బల్
ముందుగ కష్టముల్ గలిగి ♦ మోహముచేతను నష్టమౌగదా
మందునిబోలి మానితిని ♦ మక్కువయోగములెల్ల దేశికా! 56

ఉ॥ మానితినంచు నన్ను నను♦మానముబూనకు మార్గరక్షకా
మేనును ప్రాణమానములు ♦ మిక్కిలియంచు దలంచి యుంచకన్
బూనితి నీకు నర్పణము ♦ పూర్తిగజేయదలంచి యిచ్చితిన్
మానసమందు దుర్వ్యసన ♦ మంటక వీటి గ్రహించు దేశికా! 57

ఉ॥ ఇచ్చెదనంచు బల్కనని ♦ యేమియు గోరదలంచియుంటినో
తుచ్ఛదశం వహించితిని ♦ తోచియు తోచనివాడనైతినే
మెచ్చియు నిచ్చె హారములు ♦ మేదిని గల్గెను నీకు పూర్తిగా
నిచ్చెడి దాత లేడుగద ♦ నేరము నెంచకబ్రోవు దేశికా! 58

ఉ॥ ఖేచరి భూచరీ యనగ ♦ కేరుచు మధ్యమశాంభవీ యనన్
దోచెడి షణ్ముఖీ యనుచు ♦ దోచియు జేసితి సాధనంబులన్
యోచనలెల్ల బాసె నని ♦ యుబ్బుచు బల్కుచు నుండగానె బల్
సూచన జూపి యీతనువు ♦ చోద్యముగా నటుబోనె దేశికా! 59

ఉ॥ పాటుగ పంచముద్రిలను ♦ పద్ధతి వీడక చేసి చూచినన్
చేటును గల్గుగాని యిది ♦ శ్రేష్ఠమటంచు వచింపగరి యీ
కూటమి దొల్గుపిమ్మటను ♦ కోటిసహస్రశశాంకదీప్తికే
మేటిగ వెల్గె వెల్గు గన ♦ మిక్కిలి దేనిచె గాంచు దేశికా! 60

ఉ॥ పూనుచు తీర్థయాత్రలను ♦ బోయిన నేమి ఫలంబు నొందునో
మానసమందు యోచనయు ♦ మంచిగ జేసిన మాన్యులే గదా
కానరు నంతరంగమున ♦ కల్మషమేమియు లేక సర్వమున్

డాసయి నిండి వెల్గుచును ♦ దప్పక నాత్మలకెల్ల నాత్మయై
బూని చరించు స్వామి గని ♦ పూర్తిగ గొల్చుచు నుంటి దేశికా!

ఉ॥ పాపలు మూసియైన నిక ♦ పాపలు విచ్చియునైన తేజమున్
జూపెడి సాధనల్ దెలియ ♦ జ్యోతిని బ్రహ్మ మటంచెరుంగ ద
దూ్రప మదృశ్య మంచనియు ♦ రూఢిగ బల్కగ నార్యవాక్యముల్
జ్ఞాపక మేమిలేక కడు ♦ జ్ఞానవిహీనుడనైతి దేశికా! 62

ఉ॥ నాదును బిందుపూర్ణ కళయు ♦ నాదములోపల నాదమే వినన్
మోదము జెంది మిక్కిలిగ ♦ మోక్షము గల్గిన దంచు బల్కెదు
ర్వాదులనాదముల్ వినగ ♦ వాంఛలు మానున వెర్రిగాక యీ
నాదమహాత్మ్యమే యెరుక ♦ నాటక మంచు దలంతు దేశికా! 63

ఉ॥ యేమియు లేకనే యెరుక ♦ యింతగ నెచ్చటనుండి వచ్చెనో
సామియెరుంగుగాని యిది ♦ సాధ్యముగాదుర దీనిచర్యలన్
వేమరు వేలసంఖ్యలుగ ♦ వింతలుజూపుచు నంతలోపలన్
కామములెల్ల బాసి యతి♦కల్లగ బోవు ని కెట్లొ దేశికా! 64

ఉ॥ నేరుగ రూపు నేకమయి ♦ నిల్చిన యంతట నేమి సౌఖ్యమో
నీరును పాలు నేర్పరచె ♦ నీతియెరుంగనియట్టి కొంగలున్
బారును తీరి కూర్చొనియు ♦ బాగుగ నేగెడిహంస గాంచి యో
ధీరుడ రార రార యని ♦ ధీరమనమ్మున బిల్చె దేశికా! 65

శా॥ నీ కేనామము గూర్చి బిల్తురది వి♦న్పింపందగున్ నా కనన్
నాకున్ నామము హంస యంచిడి ర♦నంగా మెచ్చి యాపత్తులున్
మాకున్ మీకు నభేదమే యనుచు బల్ ♦ మర్యాదలన్ జూపియున్
నాకంబే సరిరాదటంచు మదిలో♦నన్ మెచ్చిరో దేశికా! 66

శా॥ యేమీ హంస యెరుంగమైతిమిగదా ♦ యిన్నాళ్లకున్ నేడు నీ
నామాకారములెల్ల గాంచి వినగా నా♦నందమే గల్గె మీ
భూ మెచ్చోట నివాస మెయ్యది కదన్ ♦ పూజ్యుల్ గదా మీకు నై
నేమేమీ దినవొర్కునో దెలుపనన్ ♦ ని ట్లేగమే దేశికా! 67

ఉ॥ దేవునిసాక్షిగాను మది ♦ దిట్టముజేసియు మీఁకు దెల్పెదన్
పావనమైన మాస్థలము ♦ బాగుగ నేగెడి త్రోవలందు బల్
కావర మంచు నామమున ♦ గల్గియు నుండిన కాననంబునన్
త్రోవ లనేకముల్ గలుగ ♦ తొల్తటిదారి నెరింగి దేశికా! 68

ఉ॥ దారిన సూక్ష్మరూపమున ♦ దప్పక జ్ఞాతతో నేగుచుండుగా
క్రూరస్వభావజన్యులను ♦ కోతు లనేకము లడ్డుపర్చు బల్
తారును మారు జెందియును ♦ తల్లడమందక త్రోసి నేగుచో
మేరువబోలి యడ్డమగు ♦ మేటి నగంబులు యేడు దేశికా! 69

ఉ॥ బాటకు నడ్డదిడ్డమయి ♦ బాతిన స్తంభములట్లు కొండలున్
వాటముగాను యుండినను ♦ వాంఛతో మెల్లగ నెక్కి పైకి బల్
నీటుగ బోయి చూడగను ♦ నిర్జనదేశమె మాది యంచు బల్
పాటుగ జెప్పసాగెను శ♦బాస్సరరే యని మెచ్చ దేశికా! 70

ఉ॥ నాస్థలమందు గల్గునవి ♦ యన్నివిశేషములెల్ల దెల్పెదన్
మాస్థలభోగవైఖరులు ♦ మాన్యులు జెందిన మేలుజెందనో
వాస్తవవజ్రమౌక్తికప్ర♦వాళముఖాఖిలరత్నసంచయం
బేస్థలమందు బుట్టునో న♦దే స్థలమా నని దెల్పె దేశికా! 71

ఉ॥ షోడశకాంతులున్ గలుగు ♦ సోము నెదర్చగగల్గు వెల్గులో
వీడని శబ్దభేదములు ♦ వేడుకగా ధ్వనిసల్పుచుండగా
కూడికె జేయ నెంచుకొన ♦ కోరికెగల్గినవారికెల్ల బల్
గూఢప్రవాహముల్ తగులు ♦ కుంభిని మూడని దెల్పె దేశికా!

ఉ॥ నీటుగ మాయలేక నతి♦నిర్మలచిత్త మనేటి యోడపై
పాటుగ నెక్కి దాటవలె ♦ పంతములెల్లను మాని వేగమే
బూటకమేమిలేరు యెటు♦బోయిన గల్గును మేటిదుఃఖమ్మా
బాటతె యంచు దెల్పుచును ♦ బాగుగ జెప్పగ సాగె దేశికా! 73

ఉ॥ ఈవిధి బోవ గన్పడెడి ♦ యింపగు యేడుసు చుట్టుకోటలున్
దోవలు మూడు నందుగల ♦ దూతల నిద్దరి మీటిపోవ నిన్

గావ మటంచు జెప్పి ఘన ♦ కావలులుండినయట్టి శూరులున్
పావకురీతి పై బడెదు ♦ పాపులు నల్గురు నిల్చె దేశికా! 74

ఉ॥ పాపులతోను తాను మరి ♦ పాపము లేదని యెంచి ఘోరసం
వ్యాపకమైన శూలమున ♦ నార్యులు మెచ్చగ గ్రుంచి నెల్లగా
యీాపటిమేమొగాని యిటు ♦ యేమని దెల్పుదు నై దుగాక నే
రూపములేక తార్కొనిరి ♦ రూఢిగ ముగ్గురు యన్న దేశికా! 75

ఉ॥ తాకినయంతమాత్రమున ♦ తల్లడ మందక వానితోడ బల్
ఢీకొని త్రోసివేసియు క♦డిందిమగంటిమిజూపి పూర్వమా
వాకిలి గాంచి పోయినను ♦ వన్నెలు చిన్నెలు లేని-పోటునన్
ప్రాకటమొంద నిల్చి తగు ♦ ప్రాపునుజేయుచునుండె దేశికా! 76

ఉ॥ పాకము భక్ష్యభోజ్యమును ♦ బాగని మెక్కుము మేము చాల బల్
వాసిగ వెల్గు వజ్రమణి ♦ వాలుగ నుండిన మంచిముత్యముల్
శ్రీశుని మేటి సత్కృపను ♦ యిలపుగ నిల్చిన పుష్యరాగముల్
గాసిదొలంగ భక్షణము ♦ గల్గును మా కని యన్న దేశికా! 77

ఉ॥ వేసట జెందుచున్ మిగుల ♦ వింతలువింతలుగాను జెప్పగా
దోసము గాదుగాని యిది ♦ దూరప్రదేశము యెంచి చూడగా
భాసురమైన వాగులును ♦ బాగుగ చెర్వులు తోటబావులున్
మీాస్థలమందు లేవుగద ♦ మే మటు నిల్వ మటంచు దేశికా! 78

ఉ॥ వేడిమిగాడ్పులున్ గలుగు ♦ వేసవి కాలమునైన యెర్ర లే
నాడును యెండ్రకాయులును ♦ నాణ్యముజెందిన నత్తగుల్లలున్
వేడుకజెంద దొర్కు నవి♦వేసులమై యివిలేనితావురున్
గాడును బట్టి రా మనుచు ♦ ఘట్టిగ హాస్యమొనర్చె దేశికా! 79

ఉ॥ కావున మాయచే గలుగు ♦ ఘట్టిగ యింద్రియసంఘమెల్లనున్
లావును మెత్తు లేకమయి ♦ గాకలుపోకలు తేడయుండకన్
కోవెలరీతి పల్కులును ♦ కూరిమి రూపము జాతియొక్కటై
భావములో స్వభావమును ♦ బాగ నెరుంగనివారు సూక్ష్మపుం
దేవుని గాంచు వారలతో ♦ దీటును పోల్పగరాదు దేశికా! 80

ఉ॥ నూరులమించి తారసిలు ♦ నూతనవైరులమాటచేతనే
బారగఁదోలవచ్చు బహు♦భంగుల వెల్లువయెత్తిపారు యా
యేరుల దాటవచ్చు నిక ♦ నెన్నతిరంబునుగాని యగ్నినిఁ
దూరగవచ్చు మిక్కిలిగ ♦ దుష్టులజేరుట కీడు దేశికా! 81

ఉ॥ ఘోరవిషమ్ముచే తిరుగు ♦ కుంభిని సర్వము లెన్నియైననుఁ
చారగ దీసి జంక కిల ♦ చయ్యన జంకను బెట్టవచ్చు బల్
క్రూరభయంకరంబు లగు ♦ ఘోరమృగమ్ముల బట్టవచ్చు యా
మేరువ నెత్తు శ్రీహరికి ♦ మెప్పగు సేవలు జేయవచ్చు యే
సారము శూన్యమయిన సం♦సారము యీదగ రాదు దేశికా! 82

ఉ॥ సాగరమెల్ల హస్తమున ♦ చక్కగ నిల్పగవచ్చు వేగమే
భోగములెల్ల మించుటకు ♦ పూర్తిగ బేరముజేయవచ్చు యే
జాగును జేయకఁ త్వరగ ♦ క్షాత్రిమనమ్మున నెన్నొ రూపముల్
బాగుగ దాల్పవచ్చు హరి ♦ బట్టక దంషనజేయు హింస తా
నాగగ వచ్చు ధారుణి భ♦వాంబుధి దాటగలేరు దేశికా! 83

ఉ॥ పాములు కంఠమందుగల ♦ పార్వతినాథుని ఫాలనేత్రియు
ద్దామమహాగ్నికీలల ము♦దంబున మ్రింగగవచ్చు దప్పిచే
నీమహి నెండమావులలో ♦ నింపగు నీరము ద్రావవచ్చు యీ
భామల మోహవార్ధి బడ ♦ బాగుగ ముంచు నటంటి దేశికా! 84

ఉ॥ వేడియు వేడి వేసరితి ♦ వేడ్కతో బ్రోవవు నాదుకర్మమో
మూఢమనమ్ము దాల్చి యిటు ♦ మోసముజేయగ నీస్వభావమో
గూఢ మదేల దెల్పు మిట ♦ కుంభిని దాతలు వేరె లేరె నిఁ
రూఢిగ దూలనాడితిని ♦ రోషముగల్గిన బ్రోవు దేశికా! 85

ఉ॥ జాతియు నీతి గోత్రమును ♦ జాస్తిగ రూపము నాఘ మేక్రియఁ
నీతిగ లేనివాడ వని ♦ నీతియెరుంగక యెన్నొనర్షముల్
ఖ్యాతిగ ధ్యానముఁ సలిపి ♦ ఘట్టిగ సేవలు జేసియుండగా
యీతరి మధ్యకాలమున ♦ నేమియు బల్క వదేమి దేశికా! 86

ఉ॥ చేసినవత్సరంబులకు ♦ చేరెడు ధాన్యమెగాని లేక నీ
వాసిగ వెల్గె పాణికిని ♦ వచ్చినగుప్పెడునూక లేని నా
కీసమయంబునం దయిన ♦ కిచ్చుట నోచుకొనంగనైతి నో
యీశ నిజార్తరక్షణము ♦ లేగెనొ గంగకు లేక నిల్చెనో
పాశహరుండ వం చనెడి ♦ పాటు దొలంగును జూడు దేశికా! 87

ఉ॥ నేరమపల్కు బల్కుటకు ♦ నీమమ కన్నులగానరావు యే
భారము బూని దాగినను ♦ బాధ్యతగల్గినవాడగాన యా
దారిన వచ్చి నిన్ గలసి ♦ దప్పక నాదుహృదాలయంబులో
మారును మాటలేక నిను ♦ మక్కువతో దుఃఖ బట్టి నిల్పి న
న్నారసి సీదుకాంత తన ♦ నాథుని నిమ్మన నివ్వ దేశికా! 88

ఉ॥ నామహిమంబు నెంచకను ♦ నన్నిటు బట్టియు కట్టి నిల్పగా
యీమహిలోన వీని నిక ♦ నేమని నుంచెద నంచు నాపయిన్
తామసరోషజ్వాలలను ♦ తక్షణమంపిన నొక్క నంటి నో
సామజపోష పాపహర ♦ సాధుహృదబ్జనివాస యీశ నా
పామరబుద్ధి దొల్గె బహు♦భంగుల దెల్పెద నేడు దేశికా! 89

ఉ॥ నీరజనాభ నాదృఢము ♦ నీతిగ బల్కెద నాలకించు నీ
ధీరశరీరమున్ మిగుల ♦ దీపముబోలిన నేత్రయుగ్మముల్
భారములైన బాహువులు ♦ బాతిన స్తంభము బోలు పాదముల్
మీరినతేజమున్ గనిన ♦ మేనున భీతియు లేదు గాని సం
సారమహోదవాగ్ని గన ♦ చయ్యన భీతియు గల్గు దేశికా! 90

ఉ॥ యోపరమాత్మ యోవరద ♦ యోప్రితిపక్షవిపద్వినాశ బల్
కోప మదేల యంటి నని ♦ కుత్సితమాసన ముంచకయ్య యీ
పాపభవాగ్నిజ్వాల నను ♦ బట్టియు కాల్చగ నాగలేక ని
న్నాపలుమాటలాడితిని ♦ నన్ను గృపం గనుమయ్య దేశికా! 91

ఉ॥ కోపముచేత పుత్రుడును ♦ కొట్టిన తిట్టిన గాని వెంటనే
దాపుకుజేర సాజ్ఞలతో ♦ దప్పక వెంబడినంటి బట్టియున్
పాపమటంచు వానికిని ♦ బాగుగ శర్కర పాలు వెన్నయున్

మోపుగ నీయ మొక్కుచును ♦ ముచ్చట జెప్పగనింట తండ్రిదా
నీపనిగాని పుత్రులను ♦ హింసయొనర్పగ జూడ దేశికా! 92

ఉ॥ బాలుడ మందబుద్ధిగల ♦ బాపుడ కష్టుడ జారచోరుడన్
మేలుసహింపలేని కడు ♦ మేదిని దుష్టుడ నెంతొ క్రూరుడన్
నాలుగు బిడ్డలన్నలును ♦ నాప్తులు తమ్ములు అక్కచెల్లెలున్
చాలుగలేనివాడ నను ♦ సాకను భారము నీదె దేశికా! 93

శా॥ నిత్యానందమనేటి సాగరమునన్ ♦ నిర్ముక్తనిష్కర్మచే
నత్యానందముతోటి స్నానమును బల్ ♦ నాహ్లాదతంజేసి యా
దిత్యజ్ఞప్తికి ధారణార్ఘ్య మిడి ముక్తిన్ ♦ భూతిగా దాల్చి యా
న్నత్యంబొప్ప మనోవినిగ్రహ మడీన్ ♦ తథ్యంబుగా గట్టియున్
నిత్యధ్యానజపం బొనర్చి నిను వర్ణింతు న్నిదే దేశికా! 94

ఉ॥ ఆశదొలంగె దోసములు ♦ నాగక నేగె మదీయ మోహముల్
నాశన మందసాగె నిక ♦ నాటగ సందునులేక దుఃఖముల్
బాశియు వార్ధికేగె నను ♦ బట్టియు త్రిప్పెడివార లిట్లు నన్
రోసితొలంగె మేదినిలొ ♦ రూఢిగ నెవ్వరు తోడులేక యా
దేశమునందు నీదరికి ♦ దీటుగ జేరితినయ్య దేశికా! 95

ఉ॥ ధారుణియందు మంత్రములు ♦ దప్పక సప్తమి కోటులుండియున్
కోరికమించజేయుచును ♦ కూపతటాకజలంబుమాడ్కి బల్
ధీరత జూపి ముంచుచును ♦ ద్రిమ్మరిపాటున ద్రిప్పుచుండగా
మీరి చరించి చిత్తమును♦మిక్కిలి విభ్రమజెందు దేశికా! 96

ఉ॥ నిక్కము సర్వమంత్రములు ♦ నెమ్మది నమ్మ పురాణవేదముల్
మిక్కిలి యంచు నమ్మ నిక ♦ మేదినియందున యోగసాధనల్
చక్కనివంచు నమ్మ బహు♦సన్నుతజీవశివైక్యపద్ధతుల్
మక్కువతోటి నమ్మ నతి♦మాయగ నేగెడిదేహి హా మే
నెక్కడ నమ్మ నీదుమృదు ♦ వేర్పడియుండినపాదపద్మముల్
గ్రక్కున నమ్మినాడ నను♦గ్రమ్మిన భ్రాంతిని ద్రుంచు దేశికా! 97

ఉ॥ నమ్మితి మూఢుదీక్షలును ♦ నమ్మితి మూఢుప్రసాదతీర్థముల్
నమ్మితి మూఢువాక్యములు ♦ నమ్మితి నందున గల్గు నర్థమున్
నమ్మితి నీవె నిక్కము స♦నాతనవేల్పువె నీ వటంచు నే
నమ్మితి జన్మమృత్యువులు ♦ నాడె నశించె మదీయభక్తికిన్
సమ్మతి నొంది యేలగల ♦ సాదృశవేల్పవు నీవె దేశికా! 98

చ॥ ఖేద మదేల గన్మనుచు ♦ కీలును దెల్పెదనంచు బల్కు యే
మోదము ఖేదమందని ♦ ప్రమోదముగాని స్వరూపులేని దై
బాధలజెందరాక నతి♦బాధ్యత బూనను పోక సర్వమున్
మేదిని నాకసంబునకు ♦ మిక్కిలి ప్రక్కలసందుగొందులన్
బోధను నిండి వెల్గె పరి♦పూర్ణ మిదే యన గంటి దేశికా! 99

ఉ॥ నీకరయుగ్మమున్ గలిపి ♦ నింపుగ దోయిలిబట్టి చూపుచున్
శ్రీకరమౌనటంచు నర♦చేత వినంతముజూపబూని నీ
భీకరదోసిలిన్ విడగ ♦ భేషుగజేసిన మధ్య వెల్గె డీ
నాకపతీమునీంద్రులును ♦ నారదరుద్రులు నేడు నెవ్వనిన్
జోకతొ గాంచుచున్ భవము ♦ జూడరొ నావిభు గంటి దేశికా!

నీమమెలర్ప నొంటరిగ ♦ నిశ్చలమానస ముంచి ప్రాగ్దిశన్
పాములబట్టువానివలె ♦ బాగుగ వృక్షలసంబు లేకయున్
మోమును నిల్పి జూడగను ♦ మోక్షము గల్గిన దంచు బల్కు నా
సామి తె లన్ని నమ్మకము ♦ సామిని జూపెద జూచియుండరా
యేమియులేనివాడ వని ♦ యెన్నితి నిప్పుడు వెన్కప్రక్కలన్
కామముతోడ గాంచి యిది ♦ గానకయుండు మటన్న దేశికా! 101

నీనాసందున యేమి నిల్చినదొ దా♦నిన్ దెల్యతా లేనిదై
నానాస్థావరజంగమప్రకరముల్ ♦ నాయందె గన్పించుచున్
నానాదేశమ్ములెల్ల నేగుచు గలన్ ♦ గన్నట్టు దంతిక్రియన్
నానన్ రాకను నేగుచుండు నిదిగో ♦ గాన్పించదో దేశికా! 102

శా॥ సూర్యాగ్నులు భూమినీరములునున్ ♦ యీవాయు వాకాశమున్
ఆశీవాసులు నింద్రతాదిగ ఋషుల్ ♦ కాకుత్థ్సుడున్ చంద్రుడున్

వాసింగాంచి వెలుంగు చుక్కలును ♦ శుంభద్భీమదిక్పాలురున్
భాసిల్లేటివనంబు పర్వతములున్ ♦ బాగా నదుల్ సంద్రముల్
నీసాధారణచూపులే యనుచు దీ♦నిం దెల్పి తౌ దేశికా! 103

శా॥ యేకాలంబున యెల్లవేళలను యే ♦ యేబాధలన్ జెందకన్
రాకల్ పోక లెరుంగక న్నమితయా♦ర్భాటంబుగా నుండకన్
యేకాపట్యములేక నిష్కపటియై ♦ యింపొందుచున్ పొందకన్
నాకాశంబును భూమివాయుజలమున్ ♦ నాతేజమున్ నిండి తా
లేకన్ దోచినబయలునం దెరుక దా ♦ లేదాయెగా దేశికా! 104

ఉ॥ స్నేహితులున్ స్వబంధువులు ♦ శ్రేష్ఠతరాప్తులు పుత్రదార లా
యూహలోసంగు నార్యులును ♦ నుర్వి ధనాఢ్యులు బీదసాదలున్
స్నేహము మానుకొంచు తమ♦చిత్తములందున లేనిపోని ని
ర్వ్యూహగ వైర ముంచుకొని ♦ రూఢిగదొక్కరు గడ్వ నుప్పు యీ
సాహస మేమి దెల్పుదును ♦ సత్యము దుస్థితి గల్గ దేశికా! 105

ఉ॥ దీటునుజూచి గెల్వవలె ♦ ధీరపరాక్రమశాలు లిద్దరన్
కూటికిలేక నిత్యమును ♦ కొంపలుబట్టుక నెంతో తిర్గి యే
పూటకులేక పస్తులతో ♦ పొద్దులదీసెడి బీదవాండ్ల తా
నూటిని గెల్వ యెంతఘన♦నోము ఘటించునొ చూడు దేశికా!

ఉ॥ ఏమన భిక్షుగాండ్రపయి ♦ నింపుగ దాడియు జూపి కొట్టగా
నేమిఫలంబొ భూస్థలి స♦మృద్ధిగుణంబున నారుమాసముల్
సామును నేర్చియున్ తనను ♦ సయ్యనబోరెడివారు లే రనిన్
కామముతోటి పల్కుచును ♦ కాంక్షలుమానియు కండ్లులేని బల్
యీముసలమ్మ చిక్కనని ♦ యెన్నుచు చంపినరీతి దేశికా! 107

ఉ॥ ఈవిధి నన్ను నేల నతి♦హింసయొనర్పగ నేను దీటునా
నావ్యథ నేమిదెల్పుదును ♦ నాయను దిక్కునులేక నొంటినై
నేవిధి డబ్బుధాన్యమును ♦ నింపగు సైన్యములేక నిత్యమున్
తావకదాస్యధ్యానమును ♦ తప్పకజేయుచు మేనుపోక నే
జీవశవమ్ము బోలితిని ♦ జేర్చుకొ నీకళయందు దేశికా! 108

ఉ॥ సూర్యశశాంకదీప్తిగల ♦ సూనృతవాక్పరిపాల దేవ నా
యార్తి ద్రుంచి నీకరుణ ♦ నాపక నాపయి జూపియుంచవే
నేరములున్న క్రౌర్యమును ♦ నెమ్మది నుంచకుమయ్య దాసునిన్
భారము బూన బ్రోవదగు ♦ బంధుడ వీ వని యుంటి దేశికా!

ఉ॥ పాలను ముంచు లేక నను ♦ పాపభవాబ్ధిని ముంచు నన్నికన్
పాలనమాని నీరమున ♦ బాగుగ ముంచిన నీదె కీర్తి నీ
శాలకు జేరి నిల్చితిని ♦ సాధులపాలిటి కల్పవృక్షమా
యేల విచారమొందెదవు ♦ యేమియెరుంగనివాడ దేశికా! 110

ఉ॥ ఏపనిజేయ ద్వేషి యని ♦ యెన్నుచునుండెడిదేశమందునన్
నాపగ నేమి కారణమొ ♦ యార్తశరణ్యులు లేనిచోటునన్
మోపుగ దుష్టవృత్తిగల ♦ మూర్ఖులనేకులునుండి యెంతో నీ
వ్యాపకమెల్ల మాన్పెదరు ♦ వ్యాకులచిత్తుడనైన నన్ను నీ
రూపులో జేర్చవే జనన♦రోగము మాన్పవె నేడు దేశికా! 111

ఉ॥ ఎన్నివిధుల్ స్మరించినను ♦ యేలొకొ నీదయ సుంతయైన రా
కున్నది నాదుభాగ్యమో♦లుక్కరజెందుచు నేగియుండెనో
మన్ననజేరెనో యెచట ♦ మండెనొ తెల్యక బీదనైతి యా
పన్నుడనైతి భర్తమొర ♦ బాగవిమర్శనజేయు దేశికా! 112

ఉ॥ నారదు డంబరీషుడును ♦ నాప్రహ్లాదపరాశరాదులున్
ధీర శుకుం గజేంద్రుడును ♦ దివ్యమునీంద్రులు నింక నెందరో
కోరి నినున్ నుతించగనె ♦ కోరికలేని వరంబులీగ యే
మేరువ త్రివ్వి నీ కిడిరి ♦ మిక్కిలి దీనుడ గావు దేశికా! 113

ఉ॥ సారములేక మిక్కిలగు ♦ సాహసమున్ గలిగున్న మేటి సం
సారమనేటిపంకమున ♦ చక్కనిమార్గముగానలేక నే
మీరిచరించబోవ నిక ♦ మిక్కిలి నాపదయుగ్మమందు లో
కూరుకపోయె గుంజగల ♦ గుంభనశక్తియులేదు నన్ను యే
తీరునలాగెదో దరికి ♦ తీరికజేసుకరమ్ము దేశికా! 114

ఉ॥ వారినిబుట్టి జంతువులు ♦ వారిని బాయకయుండునట్లు లా
తీరున నేను త్వత్క ళనె ♦ తీరనివారిన నుద్భవించి నిన్
జేరియు బాయకుంటి నిక ♦ జేరను నన్యుల నెంతబిల్చినన్
గోరి భజంతు నీమెరుక ♦ కూకటివేరును తీయు దేశికా! 115

శా॥ నేనీవంచును నీవు నే ననుచు తా♦నేయుండి లే కెక్కడన్
గానన్ రాకను నేగి వచ్చుచును యీ♦గారాబమా చేష్టలున్
తానున్ జేయుచు తన్ను తా తెలసెటీ ♦ తత్వంబు యోచింపకన్
నేనన్ చాడుచునుండు యీ యెరుక దీ♦నిన్ దుర్ించు మోదేశికా!

శా॥ ఆహా యేమి వచింపుదున్ యెరుక తా♦నై జేసె యీవిశ్వమా
యూహన్ మించగజేయుచున్ తనకు యే♦యోర్పేమియున్ లేక నే
మోహావేశముచేతనే తిరిగి బల్ ♦ మోసంబె తా నౌను యీ
స్నేహంబేమిటికయ్య నాకు యెరుకన్♦ జెండింపుమీ దేశికా! 117

శా॥ రాజీవేశ్వర పన్నగాశనవిహా♦రేంద్రామరుల్ బ్రహ్మయున్
రాజాధీశులు మేటిదిక్పతులు తా♦రంగూడువా డన్నయున్
పూజల్ సల్పెడివిప్రులున్ భువనముల్ ♦ భూతాదులున్ జంతువుల్
రాజీవాక్షులు పక్షులున్ పురుషులున్ ♦ రాత్రించరుల్ ఖేచరుల్
తేజంబంతయు చూడచూడ నెరుకే ♦ తెర్ించంగదే దేశికా! 118

ఉ॥ క్ష్మాతలమందునన్ నరుడు ♦ సాదనులేకనె సోలి కూలగా
భూతలనాథు డార్యులగు ♦ భూసురవర్యులు చూచి క్షుత్తు మే
మీతరి దీర్తుమంచు బహు ♦ మేలగునన్నము పంచభక్ష్యముల్
యీతరిపెట్ట మెక్కగను ♦ యీగయు జేరగ క్రిక్క తాను బల్
రోతగ జూచునావతుగ♦రోశినయెరుకను తోసివేయు నే
యేతరినంటనంటనని ♦ యీవిధి బల్కతి తోర్రియు దేశికా! 119

ఉ॥ వేడుకమాటలేమొ యని ♦ వేగిరపాటున రాకయుండినన్
బూడిదె గాలికేగువతు ♦ బోధను వాయువ వీచి లేపు యీ
గాఢతనుండె యీయెరుక ♦ గానగలేకను జేయుమింతె నన్
పాడునుజేయు దీని నిటు ♦ పాదును దెర్ించగదయ్య దేశికా! 120

ఉ॥ మోసముజేయు నీయెరుక ♦ ముచ్చటజెప్పుచు ముంచిపోవు మా
వేసటమాన్ప దం చనుచు ♦ వేగిరపాటున దెల్పుచున్న నీ
దాసులప్రార్థనల్ వినుచు ♦ తావకమానసమందె యుంచి యే
కాసునుపోలన ట్టైరుక ♦ కాల్చుము నుండక పోవు దేశికా! 121

ఉ॥ పోయినవెంటనే తమకు ♦ పూర్తిగ సేవలు జేసి సత్కృపన్
బాయక నీదుధ్యానమును ♦ బాగుగ మానసమందు నిల్పి యే
మాయను నంటనీక నిను ♦ మక్కువతో కడు జేరిగొల్చు నీ
సాయముకన్న మిన్నయగు ♦ సాధనమేదియు గోర దేశికా! 122

ఉ॥ చూపుము నీదురూప మిటు ♦ చోద్యముగా గనుచుండు కోర్కెతో
దాపున జేరి వేడితిని ♦ తావకపాదములాన నాకు యే
వ్యాపితమైన కోరికెలు ♦ యెంచగలేక నశించిపోయె నీ
ప్రాపునయుంచవే యెరుక♦పాదును ద్రుంచవె వేగ దేశికా! 123

ఉ॥ బంధవిమోచనాయ భవ♦బాధనివృత్తినిరంజనాయ స
ర్వేంద్రియదుష్టవృత్తి బహు♦రీతులద్రుంచెడి మేటికాయ ని
ర్వేదవిచారణాయ నిను ♦ రేబవలెల్ల నుతించుటాయ గ
ర్వాంధత ద్రుంచివేయ తవ♦పావననామము బాయ దేశికా!

ఉ॥ పాములరీతి వెంటబడి ♦ పాశములంటిన భీతి గల్గగా నీ
మము బాతి ద్రుంచగలనే♦ర్పును బూనగ ఖ్యాతి మిక్కిలా
కామముబెంచు నాతి కడు ♦ కారణభూతము జ్యోతి నమ్మనన్
బాములబెట్టుజాతి నిను ♦ నమ్మిన పోవుట నీతి దేశికా! 125

ఉ॥ ఏమనుజుండుగాని నతి♦నీమమెలర్పగ పూని నిన్ను నే
ఝామున నేని ధ్యానమును ♦ జాస్తిగజేసినవాని పాపముల్
యేమియులేనివానివతు ♦ యింపుగ జేయను మాని యున్న యా
నీమము పోని లేక నను ♦ నేలవదేని యి కెట్లో దేశికా! 126

ఉ॥ నీదగు భుక్తశేషమును ♦ నింపుగ నీపదతీర్థపానముల్
నీదగు శిష్యమండలియు ♦ నేర్పుతో మెక్కినభుక్తశేషముల్

భేదము వీడి గోరిలినను ♦ బేలయిపోదె యనాద్యవిద్యన
మ్మోదము జెంది నా కొసగ ♦ ముందుగ గోరితి నయ్య దేశికా!

ఉ॥ నీవను యింగలంబునకు ♦ నేనను కప్పురమంటజేసినన్
పావకురీతి వెల్గినటు ♦ పట్టుగ స్వప్నములో ఫలంబులన్
తావును జూచి జాగ్రితలో ♦ తాను గ్రహింపగలేనిరీతిగా
నీవును నేను నేను మరి ♦ నీవును నెచ్చట లేము దేశికా! 128

ఉ॥ జోకతో నేడు నీమెరుక ♦ చోద్యముగా సృజియించినట్టి బల్
భీకరమౌ జనంబనెడి ♦ భేషుగ నున్నవనంబులోపలన్
పాికటమౌ విమర్శనచె ♦ బాగ చరించియు పద్యపుష్పముల్
యేకశతంబు వింశతియు ♦ నేర్పడ సప్తమి పైన యొక్కటిన్
నీకు నఖండమాలగను నేర్పుతో గూర్చి గళంబునందునన్
పాికటభక్తి వేసితిని ♦ ప్రిపకుడన్ గయికొమ్ము దేశికా! 129

ఉ॥ నేటికి హూణవర్షములు ♦ నెన్నగ నొక్కసహస్రిముల్ పయిన్
మేటిగ నూర్లతొమ్మిదికి ♦ మిక్కిలి నిల్చిన తారసంఖ్యయున్ 1927
నూటిజనేవరౌ నెలలో ♦ సొంపుగ వింశతి తేదినాటికిన్
కోటివరాలుకానుకగ ♦ కూర్మితో నిచ్చితి నీకు పద్యముల్
పాటిగ నుంచు సూర్యశశి ♦ భాసిలుచుండెడిదాక దేశికా! 130

ఉ॥ మంగళ మయ్య రామడుగు ♦ మాన్యుడ శ్రీశివరామదేశికా
మంగళ మందు భాగవత ♦ మానక కృష్ణగురూపరంపరా
మంగళ ఫీలుఖానకుల ♦ మాన్యత జేసిన శంకరార్యునన్
మంగళ మందజేయుటకు ♦ మానసమందున నుద్భవించి శ్రీ
మంగళ మంది నే నొసగు ♦ మక్కువ మ్రొక్కులు జెందు దేశికా!

దేశికశతకము సంపూర్ణం.

ఏతత్సర్వంబును శ్రీసద్గురుచరణారవిందార్పణమస్తు.

హనుమనపద్యములు.



హనుమనపద్యములు.

క॥ శ్రీవర గురుచరణంబులు
సేవించుచు మనములోన ♦ శ్రేష్ఠతరంబా
భావాతీతుని గనుగొని
భావించరు యెరుకలేని ♦ పద్ధతి హనుమా! 1

క॥ పెచ్చింది చచ్చుజ్ఞానము
చచ్చేదే యెరుకగాదె ♦ చక్కగ వినుడీ
చచ్చేది చావకుండునె
యిచ్చక మని నమ్మరయ్య ♦ యిలలో హనుమా! 2

గీ॥ దేహ మస్థిర మనక ♦ మోహంబులెటు లోదలు
మోహ మారకున్న ♦ మోక్ష మెట్లు
మోక్షబంధ మంచు ♦ మొద లెరుగలేరయా
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ! 3

క॥ దేహము బంగారం బని
మోహం బను మెరుగుయిసుక ♦ ముఖ్యము రుద్దగ
దేహము గాంచన మగునా
మోహంబున గల్గు మాంస ♦ ముద్దర హనుమా! 4

గీ॥ అంగలింగసంధి ♦ యారయగా లేక
సంగరహిత మెటుల ♦ సల్పునయ్య

సంగ మెరుగకున్న ♦ సరసు లె ట్లాదురో
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 5

క॥ సంగంబందున దోషము
భంగంబును జేయలేక ♦ పాల్మాలెడి యా
దొంగగురు కేల దెలియును
సంగంబున గల్గు సుఖము ♦ చక్కగ హనుమా ! 6

గీ॥ రెంటి లేపి నిలిపి ♦ రెంటి నంటగబట్టి
రెంటిసందున బెట్టి ♦ రేపుమాపు
రెంటి నొదలలేక ♦ తుంటరు లై రయా
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 7

క॥ ముత్తైదు ముండ కుండే
వ్యత్యస్థము దెలియలేరు ♦ వేషమె గాదా
వ్యత్యస్థమె వేషం బని
యీస్థితి వివరించరోరి ♦ యిప్పుడె హనుమా ! 8

గీ॥ మొదలు ముండగాదె ♦ ముఖ్యముగా జూడ
తుదకు నటులె యంచు ♦ తోచదయ్యె
ముండవేష మేయ ♦ ముత్తైదువం చనరు
యిలలో వెర్రినరులు ♦ యేమిహనుమా ! 9

గీ॥ ముండ ముండే యంచు ♦ నుండజూచిన చాలు
ముండగాదె జూడ ♦ మోహతనువు
ముండవేష మేయ ♦ ముత్తైదువే యనిరి
యిలలో వెర్రినరులు ♦ యేమిహనుమ ! 10

గీ॥ మోహవేషమునను ♦ ముత్తైదు వాయె తా
మోహ మూడిపోవ ♦ ముండయాయె
మోహవేష ముడిపి ♦ మొద లేదో జూడరు
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 11

గీ॥ ముండ తానె యంచు ♦ దండిగా నమ్మియు
ముండతోడగలది ♦ ముఖ్యముగను
ముండతోడి పొందు ♦ మోహంబు విడిజేయ
దండివాడు గాదె ♦ ధరను హనుమ! 12

క॥ ముండను చేపట్టక గను
చుండంగా నేది యెరుక ♦ ముండేగాదా
ముండయు ముత్తై దెట్లగొ
నిండుగ నిది నమ్మరయ్య ♦ నేరక హనుమా! 13

గీ॥ ముండమాట వినగ ♦ మోహంబు దీరునా
ముండజేయలేదె ♦ మోహజగము
మోహజగంబంత ♦ ముత్తైదువులె యనిరి
యిలలో నీదుమహిమ ♦ యేమి హనుమ! 14

గీ॥ ముండతోడిపొందు ♦ ముఖ్యంబుగా జేసి
ముండ జగమటంచు ♦ మొదలు దెలిసి
ముండ తానై యుంటె ♦ మోక్షనరక మేదొ
తెల్పలేరు నరులు ♦ దేవ హనుమ! 15

గీ॥ వేషభాషలందు ♦ విరక్తివీగుటెగాని
ద్వేషభావ మెపుడు ♦ దీయలేరు
ద్వేషభావ మున్న ♦ దేవు డెట్లానయ్య
యిలలో నీదుమహిమ ♦ యేమి హనుమ! 16

క॥ రతిజేసిన పాపం బని
మతి నిల్వగ లేనియట్టి ♦ మనుజు లనంగన్
రతి యేది జేయుచుండునొ
రతిమర్మం బెరిగి రతిని ♦ జేయరు హనుమా! 17

క॥ ముండను రమ్మని పిలువకు
ముండే యిట నిల్వ దాను ♦ మోహము పడకన్

ముండను గూడిన పురుషుని
నిండుగ యోచించి తెలియు ♦ నిక్కము హనుమా ! 18

క॥ ముం డనగ తనువె గాదా
ముండలో యున్నట్టివాడు ♦ ముఖ్యుడుగాడా
ముండకు ముఖ్యునిస్నేహము
యుండదుగద యెన్నటికిని ♦ నుర్విని హనుమా ! 19

క॥ ముండే వచ్చును యుండును
ముండే పను లన్ని జేయు ♦ మోహముతోడన్
ముండే నిలువక బోవును
ముండకు మూలంబు లేదు ♦ ముఖ్యము హనుమా ! 20

క॥ ముండను నమ్మకు మెప్పుడు
ముండను విడి యుండ నీకు ♦ మోసమువచ్చున్
ముండను విడకుండగనే
యుండే మరు గెరుక ముండ ♦ యుత్తది హనుమా ! 21

గీ॥ యుత్తముండ యనుచు ♦ యొత్తిలి నగి తోలు
తిత్తిలోని మరుగు ♦ దెలిసి యంత
చిత్తమందు నిల్పి ♦ శివుని పూజించరు
యిలలో నీదుమహిమ ♦ యేమి హనుమ ! 22

క॥ యుత్తదిగద యీదేహము
సత్తును చిత్తులను దెలిసి ♦ సంభ్రమమొప్పన్
బాత్తిగ తనువును రోసియు
యుత్తది జగ మన రి దేల ♦ యుర్విని హనుమా ! 23

క॥ ముండై తె మేలుగాదా
యుండిన యుండకను బోవ ♦ వగపులు గలవా
పండిన యొక్కటె పండును
పండదో పదిమంది బోను ♦ పట్టుగ హనుమా ! 24

గీ॥ ముండచేత గల్గె ♦ మూడులోకంబులు
ముండచేత నైరి ♦ మూర్ఖులంత
ముండలోని మాయ ♦ మూలంబు దెలియరు
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 25

క॥ ముట్టే మూలము తనువుకు
ముట్టుకు మూలంబు తనువు ♦ ముఖ్యము గనుడీ
ముట్టులుబోవుట జూడమె
ముట్టుతో సమ మనరు తనువు ♦ మూర్ఖులు హనుమా! 26

గీ॥ ముట్టుతనువు నమ్మ ♦ మోసంబె గల్గును
ముట్టబోరు దాని ♦ మోహముంచి
మోహ మున్న ముట్టు ♦ ముంచేసు టెరుగరు
యిలలో నీదు మహిమ ♦ యేమి హనుమ ! 27

గీ॥ ముట్టులోకి బోయి ♦ ముట్టులో మునుకిడి
మునుకులోన బెరగి ♦ మోసపడుచు
మునుకుదీయ తనువు ♦ ముట్టటం చనరేల
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 28

గీ॥ ముట్టులోన వచ్చు ♦ ముద్ద ముఖ్య మటంచు
ముద్దబట్టిజనులు ♦ ముద్దుబెట్ట
ముద్ద ముట్టుగాదె ♦ ముద్దు ముట్టేగాదె
మూల మేమిలేదు ♦ జూడ హనుమ ! 29

గీ॥ చిక్కు చీకటిలోన ♦ చక్కగా దీసియు
నిక్క మేదో జూడ ♦ నీవు లేవు
నీవులేనిజాడ ♦ నిక్కంబె యనరయా
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 30

క॥ చీకాకుదేహ మన దగు
చీకాకే నీవు నేను ♦ క్షితిలో జూడన్

చీ కనగ మాయమెరుకే
చీకును విడి జూడరయ్య ♦ క్షితిలో హనుమా ! 31

గీ॥ బూతుపనులు జేయ ♦ బూతుకు లోబడి
బూతులోన బెరుగ ♦ పుణ్యు డెట్లు
బూతు విడిచి రాగ ♦ పూజ్యు డంచు దలంతుర్
యిలలో నీదు మహిమ ♦ యేమి హనుమ ! 32

గీ॥ బూతు కరుగువాడు ♦ బూ తటం చనబోరు
బూతువారిపనులు ♦ బూతుగావె
బూతువారిమాట ♦ బూ తని నమ్మరు
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 33

క॥ బూతాయె లోకమంతయు
బూతును నొనరించకున్న ♦ బూ తుండ దయా
బూతుకు నంటని పూజ్యుని
బూతే యన నతడు నెటుల ♦ బూతో హనుమా ! 34

క॥ బూతనగ నేను గాదా
బూ తనగా మమత మేను ♦ బూతే గాదా
బూతుకు లోబడకుండియు
బూతును విడువకను దెల్య ♦ పూజ్యుడు హనుమా ! 35

క॥ బూతగును తల్లిదండ్రియు
బూతగు తాతయును వాని ♦ తాతయు తండ్రిల్
బూతే నీయవ్వయవ్వయు
బూతే దానవ్వతల్లి ♦ బూతే హనుమా ! 36

క॥ బూతు నీసుతులు నీవును
బూతే నీభార్య పుత్రి ♦ పుత్రికలెల్లన్
బూతే నీహితబంధులు
బూతే నీయన్నలంత ♦ బూతగు హనుమా ! 37

గీ॥ బూతులేని దేదో ◆ బూతున బడ దేదో
బూతు నంట దేదో ◆ బూతుగాదు
బూతుగాని దాని ◆ బోధించె గురు గాన
రిలను వెర్రిసరులు ◆ యేమి హానుమ ! 38

క॥ బూతుగద బ్రహ్మ విష్ణుడు
బూతేగద శివుడు జూడ ◆ బూతేగాదా
బూతుగద సరులు మృగములు
బూతే యింద్రింపు మునులు ◆ బూతే హానుమా ! 39

గీ॥ బూతులేనిచోటు ◆ పూజ్యమై దనరారు
బూతుపూర్వమునుంచె ◆ పొసగవచ్చె
బూతునందు భ్రాంతి ◆ బ్రాంతిగ విడలేరు
యిలలో వెర్రిసరులు ◆ యేమి హానుమ ! 40

గీ॥ బూతుతోడ వచ్చె ◆ భూతపంచకమెల్ల
బూతునందు నిల్చె ◆ పొసగ తెలివి
బూతులేనివాని ◆ పుడమిలో గనియెడి
నీతి యెరుగ లేమి ◆ యిలలో హానుమ ! 41

క॥ బూతే జ్ఞానేంద్రియములు
బూతే కర్మేంద్రియములు ◆ భూతము లైదును
బూతే ప్రాణము లైదును
బూతే శబ్దాదు లైదు ◆ బూతే హానుమా ! 42

గీ॥ భూమిలోనయున్న ◆ భూతజాలములన్ని
బూతుతోడ బుట్టి ◆ పొందుగాను
బూతుజగము నిండి ◆ పుణ్యుని గనుచుండె
నీతి యిదియె నీకు ◆ నిజము హానుమ ! 43

గీ॥ బూతువానిజేసి ◆ భూతలంబున కంపి
బూతువానిచేత ◆ వ్రాతజేయ

బూతువానివార్త ♦ నీ తెటు జేసెదో
బూతె నీ తొనర్చ ♦ బోలు హనుమ! 44

గీ॥ వాన యుండుచోటు ♦ వానవచ్చెడిచోటు
వానబొయ్యెచోటు ♦ వార్త దెలిసి
వానలోన దిరుగు ♦ వైపు నెరుంగరు
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ! 45

గీ॥ ఆరురుచుల నెపుడు ♦ నణగద్రొక్కియు మరి
యారుగురిని బట్టి ♦ హతముజేసి
ఆరువికారముల్ ♦ యావల ద్రోసియు
ఆరు మీరి నిల్వ♦మయ్య హనుమ! 46

గీ॥ కొండ లేదు నెక్క ♦ నిండుమనంబుతో
గండిదూరి లోని ♦ ఘనుని గాంచి
కొండదిగనివాని ♦ కొనియాడుచుండరు
యిలలో వెర్రినరులు ♦ యేమి హనుమ! 47

గీ॥ కొండపైననున్న ♦ కోర్కెలన్నియు మాను
కొండ నెక్కకున్న ♦ కోర్కె లుండు
కోర్కె లున్నవాడు ♦ కొండెటు లెక్కునో
యిలలో నీదుమహిమ ♦ యేమి హనుమ! 48

గీ॥ ఏడుకొండ లెక్క ♦ యెరుకచే నుండియు
యేర్లు మూటి దాటి ♦ యెరుకలేక
యెరుకలేనివాడు ♦ యేలోకమున లేడు
యిలలో నీదుమహిమ ♦ యేమి హనుమ! 49

గీ॥ ఎరుకచేతనుండి ♦ యేడుకొండలగూల్చి
యెరుకమీరి లేని ♦ యెరుకచేత
యెరుకలేనివాని ♦ యేప్రొద్దుగలిసిన
ఘనుడ వీవె సుమ్మి ♦ గాంచ హనుమ! 50

క॥ ఎరుకే విశ్వంబంతయు
మెరుకే కులగోత్రములును ♦ మెరుకే కళలున్
మెరుకే భ్రాంతివిరక్తులు
మెరుకే సంకల్ప మంచు ♦ మెరుగుము హనుమా! 51

క॥ ఎ॰ కే విద్యావిద్యలు
మెరుకే యెన్నెన్నిరూపు ♦ లెరుకై యుండున్
మెరుకే తల్లియు దండ్రియు
మెరుకే సతిసోదరులును ♦ మెరుకే హనుమా! 52

క॥ ఎరుకే యన్నయు నప్పయు
మెరుకే బావలును సుతులు ♦ మెరుకే తమ్ముల్
మెరుకే నత్తయు చెల్లెలు
మెరుకే తలిదండ్రి మామ ♦ లెరుకే హనుమా! 53

క॥ ఎరుకే బొట్టును వరసలు
మెరుకే జేయించె పనులు ♦ మెరుకే మమతల్
మెరుకే నీవును నేనును
మెరుకయు విడిపోన వరస ♦ లేవిర హనుమా! 54

క॥ ఎరుకే పురుషులు స్త్రీలును
మెరుకే వనములును నదులు ♦ మెరుకే కొండల్
మెరుకే మృగజలచరములు
మెరుకే భయభ్రాంతులెల్ల ♦ మెరుకే హనుమా! 55

క॥ ఎరుకే నానాభాషలు
మెరుకే భూషణములెల్ల ♦ మెరుకే శ్రుతులున్
మెరుకే శాస్త్రపురాణము
లెరుకే వేదములు చదువు ♦ లెరుకే హనుమా! 56

క॥ మాసం బను పుష్పములో
మాధుర్యము గ్రోలలేరు ♦ మహాదోషు లిలన్

మహనీయులు గోరిలగనే
మడియించును యీషణత్రయంబులు హానుమా ! 57

గీ॥ మైథునంబు జేయ ♦ మాయలో బడి పుట్టి
మైథునమున బెరిగి ♦ మరల తాను
మైథునమునె మ్రింగి ♦ మైథునము వలెవచ్చె
మైథునంబె సాక్షి ♦ మహిమగా హానుమ ! 58

గీ॥ అష్టమహిమ లెరుక ♦ అష్టతనువులు యెరుక
నిష్ఠచేత జూడ ♦ నీవు యెరుక
స్పష్టమనుచు నమ్మ ♦ సృష్టిలోపల గెల్చు
నష్టమదములెల్ల ♦ నణచు హానుమ ! 59

గీ॥ ఏడుద్వీపము లెరుక ♦ యేడుసంద్రము లెరుక
యేడులోకము లెరుక ♦ యెల్ల యెరుక
యేడుమెట్లు యెరుక ♦ యేడు వ్యసనము లెరుక
యేడు యేడు గూల్చు ♦ యెరుక హానుమ ! 60

క॥ పనికిరానట్టి తనువుకు
పనికొచ్చే పనులు యేవో ♦ పాటించవలయున్
పనికిరానట్టి తనువుతో
పనులన్నియు జేసి తనువు ♦ బాయుము హానుమా ! 61

క॥ పనికొచ్చేదానికి యేమో
పను లుండవు చూడగాద ♦ పల్కులేదనగా
పలుకున్నది పనికొచ్చున
పలుకును లేనట్టి చోటు ♦ బాగా హానుమా ! 62

గీ॥ పండువెన్నెలలోన ♦ నిండుమనసులతోడ
నుండువాని జూచి ♦ యోర్వగలిగి
యండ నుండు నటంచు ♦ యూహించి యుంచిన
నుండబోదు యెరుక ♦ యుర్వి హానుమ ! 63

మ॥ పరద్రవ్యంబును పానకంబువతుగా ♦ ప్రాల్మాలకన్ గ్రోలకన్
పరకాంతన్ వరియించి కూడకను ♦ బంధసౌఖ్యముల్ గల్గు నా
పరభావంబులో నిల్వజేయ మనసున్ ♦ పాపంబు బోనయ్య యా
పరమున్ జెందను బాట లీవె యనుచున్ ♦ భావించరా మారుతీ !

గీ॥ కీ తెరుంగనిచదువు ♦ చాలచదివిన నీకు
లాభ మేమి రాదు ♦ లాలితముగ
కీడురాకముందె ♦ కీలు శ్రీగురువల్ల
చాలదెలియ నీకు ♦ మేలు హనుమ ! 65

గీ॥ ఏడుకొండలపైని ♦ వేంకటేశునిగలయ
యెంతో కష్టంబయ్యె ♦ వెతలుగాక
వెతలుబడకయున్న ♦ యేడుకొండల నెక్క
యెవరివశము గాదు. ♦ యిలలో హనుమ ! 66

క॥ వెతకొప్ప వేంకటేశుడు
హితు డయ్యె యుండునయ్య ♦ యేమో యనకన్
వెతకోర్చి వేంకటేశుని
సతతము గలిసుండ నీకు ♦ చాలుర హనుమా ! 67

గీ॥ వేంకటేశు డనగ ♦ వెలసి లోకములందు
యెంచి చూడ మాయ ♦ యేమిలేదు
యేమిలేనిలోక ♦ మెప్పుడు విడిజూడ
వేంకటేశ్వరుండ ♦ వీవె హనుమ ! 68

గీ॥ వేంకటేశు డుండు♦విధము నీ కెరిగింతు
వెతలు జెంద నేల ♦ వివిధములుగ
వెనుకముందుప్రక్క♦లను క్రింద పైజూడ
వేంకటేశు డుండు ♦ వేగ హనుమ ! 69

గీ॥ కొండబోలియుండి ♦ కోటిసూర్యులకాంతి
మించ వెలుగుచుండె ♦ మేలుగాను

నిండి యందు జూడ ♦ నిల్చి గురుండైన
వేంకటేశు గాంచు ♦ వేగ హనుమ ! 70

గీ॥ వేంకటేశులోన ♦ యీ జగం బంతయు
వెలసియుండెగాని ♦ యెరుగడయ్యె
యెరుకలేని లోక ♦ మేప్రొద్దు విడజేసి
వేంకటేశుగలయు ♦ వేగ హనుమ ! 71

క॥ వేంకటరమణుడు దిక్కని
సంకటముల బాసియుండి ♦ సద్గురుకృపచే
పొంకమగు ద్వాదశిని యే
శంకలు లే వనుచు నమ్ము ♦ సామిని హనుమా ! 72

గీ॥ ఆరుకొండ లిపుడె ♦ యద్భుతం బగు యరుదె
ఆరుపై నికొండ ♦ యపుడె యొక్క
యెల్లలోకములను ♦ యెరిగించు యెరుకండు
యెరుకలేనివేల్పు ♦ వీవె హనుమ ! 73

గీ॥ రతి యొనర్చుచుండు ♦ రాత్రిపగ లేమరక
రతిలో తనువు మరచి ♦ రమ్యముగను
రతిని బాయ తనువు ♦ రా దని నమ్ముమయ్య
రతిని భ్రాంతిలేని ♦ రాజు హనుమ ! 74

గీ॥ రతిని గోప్యముగను ♦ రాపిడిజేసిన
రతిని పాప మనకు ♦ రాదు జన్మ
రతినిజేయకున్న ♦ రతిభ్రమబోదాత్మ
రతిని సల్ప మరల ♦ రారు హనుమ ! 75

క॥ యేకాంతరతిలో సౌఖ్యము
యే మని వర్ణించి చెప్ప ♦ నే నశమానా
యేకాంత రతియె మేలగు
యేకాంతను గూడబోకు ♦ వెర్రిర హనుమా ! 76

గీ॥ రతియొనర్చుటకును ♦ రాత్రియే మేలగు
పగటివేళ రతియు ♦ పాటుతప్పు
పగటివేళరతిలో ♦ పల్కు కాంతులు గల్గు
పల్కులేని రతియె ♦ బాగు హనుమ! 77

క॥ రతిజేయబోవువేళలో
మతిమతిమారకను గలయ ♦ మాధుర్యంబౌ
మతిమతి గలసినరతియే
మతభేదము లేక మమత ♦ మానును హనుమా! 78

క॥ రతి యనగా స్నేహంబౌ
రతి యనగా దేహిదేహ ♦ రమ్యములౌనూ
రతిరమ్యము దేహము దీ
మితిలేకను మారునిల్వ♦బోదుర హనుమా! 79

క॥ రతి యనగ తనువె దెలియుము
రతికొప్పను తనువె స్త్రీయు ♦ రమ్యంబుగ దా
రతిజేయ పురుషు దేహియె
రతిలో మతి నిల్పకున్న ♦ రాజువె హనుమా! 80

గీ॥ రతికి మానసంబు ♦ రాజుగా దెలియుము
రతియె మేనుజూడ ♦ రా దటంచు
మేనుమనసు లున్న ♦ మిక్కిలి తిప్పలు
మేనులేనివాడె ♦ మేలు హనుమ! 81

గీ॥ తనువు మనసు లున్న ♦ తప్పక రతిజేయు
తనువుబాయ మనసు ♦ తరమె జేయ
మనసు మారిపోవ ♦ మాయమౌ తను వనరు
యిలలో నీదు మహిమ ♦ యేమి హనుమ! 82

గీ॥ ఆలునందు ప్రేమ ♦ నన్నదమ్ములప్రేమ
హితులయందు ప్రేమ ♦ సుతులప్రేమ

మతిలో నుంచకుండ ♦ మంటలో గల్పక
వెతలు జెందబోకు ♦ వేగ హనుమ! 83

గీ॥ అండలేని యూర ♦ నుండ దోష మంటించు
నార్యు లనగ విందు ♦ సద్భావనముగ
అండ నిల్వనితనువు ♦ నాసించబోకుము
యదియె నీతి నీకు ♦ నయ్య హనుమ! 84

గీ॥ ఆగు మాలిసతనువు ♦ యనిశంబు నీచేత
యాటలాడజేయు ♦ నవనియందు
నాటలాడజేసి ♦ నాశమించగ యుండి
యాశదీరకముండె ♦ యణగు హనుమ! 85

గీ॥ ఆశచేత బుట్టి ♦ యాశచే పెరిగియు
ఆశయుండె తాను ♦ ననితో నుల్ల
యాశతోడి పనులు ♦ యాగక జేయగ
ఆశ తనను ముంచు ♦ నయ్య హనుమ! 86

క॥ ఆరాటమైన తనువును
యేరాటము బోక యుంచు ♦ నింతే చాలు
ఆరాటము తనుబాసిన
నారాటంబెల్ల మాను ♦ నవనిలో హనుమా! 87

క॥ ఆలోచనముల మానియు
నీలోచనములతో జూడ ♦ నిం పని క్షితిలో
నాలోచనముల చూడ్కియె
యాలోచనలెల్ల మాన్పు ♦ నోరా హనుమా! 88

గీ॥ అవనియందు బుట్టు ♦ నన్ని జీవులు జూడ
నశననిశనములకు ♦ నాశపడును
యశననిశ్న భ్రాంతి ♦ యందరు పడుదురు
యశననిశ్న పనులు ♦ యణచు హనుమ! 89

గీ|| అశనభ్రాంతి బాయ ♦ శిశ్నభ్రాంతియు మాను
శిశ్నయశనములను ♦ చెదరదీసి
శిశ్నయశనభ్రాంతి ♦ చెందనిగురు జేరి
శిశ్నయశనగుట్టు ♦ తెలియు హనుమ ! 90

గీ|| అన్నితనువు లొకటె ♦ నన్నియోనులు నొకటె
యన్నిపుట్టుక లొకటె ♦ యవనియందు
నన్నిజీవు లణగు ♦ టవనిలో రొక టన
రెలలో వెర్రినరులు ♦ యేమి హనుమ ! 91

గీ|| అన్నియోనులందు ♦ నెన్నొసారులు బుట్టి
యన్నియోను లాశ ♦ యద్భుతముగ
యనిశ మేమరలేక ♦ నాత్మేశ్వరునిగూడి
మరచి జగము మాను♦మయ్య హనుమ ! 92

గీ|| అశనశిశ్నములకు ♦ నాటుమొందుచు
నిశలవేళలందు ♦ నిద్రలేక
వ్యసనపడుచు తాను ♦ పసులవిధంబున
మసలుచుండి తానె ♦ మడియు హనుమ ! 93

గీ|| అశనశిశ్నములకు ♦ నంటియంటనిపనికి
వ్యసనపడరుగాని ♦ వెర్రినరులు
శిశ్నయశనములకు ♦ చేరి విద్యలు నేర్చి
చెడుదురయ్య జనులు ♦ క్షితిలో హనుమ ! 94

గీ|| శిశ్నమునను భ్రాంతి ♦ శీఘ్రంబుగా మాని
యశనమునకు క్షుధయు ♦ నణగద్రొక్కి
వ్యసనపడక మిగుల ♦ యావలిపని బూని
నసిగజేయ తాను ♦ సరసు డనుమ ! 95

క|| అశనంబుచేత బెరిగెను
శిశనంబును వృద్ధిగాను ♦ స్థిరముగ గనగా

యశనంబు నొదలివేసిన
శిశనంబుకు పసయులేదు ♦ తెలియుర హనుమా ! 96

క॥ అశనంబుచేత నుండెను
సచరాచరభూతకోటి ♦ చక్కఁగ గనుడీ
యశనంబు లేమియైనను
పసదొలగును జీవులకును ♦ పట్టుగ హనుమా ! 97

క॥ అశనము శిశ్నము పనులకు
వ్యసనంబును లేక నీవు ♦ వెరిగిన పడకకా
యశనము శిశ్నము గానిది
వ్యసనంబును లేనిపనిని ♦ బడయుము హనుమా ! 98

క॥ అశనం బన తనువే సుమి
శిశనం బన జీవు డనుచు ♦ జెప్పితి మరి యా
యశనములో జీవున కా
వ్యసనంబులు బాయ నేది ♦ యశనము హనుమా ! 99

గీ॥ అశనశిశ్నసంధి ♦ యనిశంబు గమనించు
శిశ్నగుణము లేవో ♦ జెప్పు దిపుడు
శిశ్నగుణములెల్ల ♦ చెరుచు కించజ్ఞత్వ
గుణము లంచు తెలియు ♦ కోరి హనుమ ! 100

క॥ కించజ్ఞత్వగుణంబుల
వంచనలేకుండ వాటి ♦ వధియించినచో
మించును సర్వజ్ఞత్వము
సంచితములు లేని సర్వ♦సాక్షివె హనుమా ! 101

క॥ ఆవులు బర్రెలు మేకలు
నావులు గజములును మేటి ♦ మనుజులు మృగముల్
క్రివిగ పక్షులు చీమలు
గావే జన్మంబు లందు ♦ గను మిది హనుమా !

గీ॥ అన్ని యోనులందు ♦ నద్భుతంబుగ బుట్ట క
న్నియోనులసంగ ♦ మంది తీవె
అన్ని యిన్ని యెన్నొ ♦ యెన్న శక్యముగాని
కళల జీవు డొకడె ♦ గనుమ హనుమ! 103

క॥ జీవుడు దేవుండే యని
భావించుము యింతె నీకు ♦ పనియే లేదూ
జీవుడు జీవుండే యని
భావింతువొ పరము లేదు ♦ పాపమె హనుమా! 104

క॥ జీవునిగుణముల దెలిసియు
జీవున కీగుణము లుండ ♦ జేయకు మెపుడున్
దేవునిగుణములయందున
జీవుని నైక్యం బొనర్చ ♦ శివుడౌ హనుమా! 105

క॥ సతిపతి యెటువలె సతతము
హితమతితో నుందు రటుల ♦ యీసద్బోధ
స్థితి జెందను గురుశిష్యులె
సతిప్రేమతొ నిల్వ బోధ నందును ♦ హనుమా! 106

క॥ సతియందు ప్రేమ పతికిని
పతియందున ప్రేమ సతికి ♦ బహు గాన్పించున్
రతిలోన సౌఖ్య మబ్బదె
హితమతి గురుశిష్యభావ ♦ మిదెరా హనుమా! 107

గీ॥ తనువులేనివారు ♦ తనువు గానని వాని
తత్త్వణంబె గంద్రు ♦ ధాత్రిలోన
తనువుయున్నవాడు ♦ తనువు కందనివాని
తాను గాంచ గలడె ♦ ధరలొ హనుమ! 108

గీ॥ ఎంతఘనులనైన ♦ నేడ్పించి ముంపగ
పంతగించి నిల్చు ♦ పాడుమాయ

గీ॥ గురుడు శ్రీరామభద్రుండు ♦ కోరి విను మ
తండు వసియించు స్థలము భ♦ద్రాద్రి గురుని
పాదపద్మంబు గౌతమీ ♦ బడయు జలము
గురు డొసంగిన ద్వాదశీ ♦ గోప్య మెప్పు
డాత్మ స్మరియింప తారకం ♦ బదెర హనుమ! 116

క॥ గురుడే తల్లియు దండ్రియు
గురుడే దైవంబు జూడ ♦ గురుడే పతియా
గురుడే బంధువు మిత్రువు
గురు డొక్కం డొరులు లేరు ♦ గుర్తుగ హనుమా! 117

గీ॥ మాయలోన జొచ్చు ♦ మాయగాదా జూడ
మాయలోన మాయ ♦ మాయమౌను
మాయమర్మమెల్ల ♦ మాయకు దెలిసిన
మాయ మాయ మౌను ♦ మహిలో హనుమ! 118

క॥ రక్తం బన ముట్టేగద
రక్తంబే దేహ మయ్యె ♦ రమ్యం బేదో
రక్తంబు గారుచుండిన
రక్తంబును జూచి రట్టు ♦ సల్పరె హనుమా! 119

గీ॥ రక్తదేహ మీవె ♦ రక్తంబె లోకంబు
రక్తమందు ముట్టు ♦ రా దలంచె
రక్తరక్తములను ♦ రాపిడిజేసిన
రక్తముద్ద వీవు ♦ రమ్మ హనుమ! 120

గీ॥ రక్తముద్ద లగుచు ♦ రట్టేల జనులకు
రక్తగుట్టు దెలిసి ♦ రాత్రిపగలు
రక్తముట్టులందు ♦ రసికత్వ మింపారె
నార్యసమ్మతంబు ♦ నౌర హనుమ! 121

క॥ అయ్యో ముట్టుది తాకకు
కుయ్యో యని యరచి కూత ♦ కూయుదు రొరు లే

మయ్యో ముట్టులు గారే
కయ్యాకమీా మాట లెపుడు ♦ కూర్మిని హనుమా! 122

క॥ ఆముట్టుదాని గనుగొని
మే ముట్ట మటంచు బల్కి ♦ షూన్నాళ్లకు నా
ముట్టుపయి నీళ్లనిడి యా
ముట్టుతో పొందుజేయ ♦ నేమా హనుమా! 123

క॥ ఆముట్టు రోత యనకుము
యాముట్టే నన్ను నిన్ను ♦ యవనీస్థలినిక్
నీముట్టు గల్గ జేసెను
నాముట్టులో నున్నమూర్తి ♦ నరయుము హనుమా! 124

క॥ ముట్టులో మూర్తిని దెలియక
నిట్టేల యసహ్య మంద ♦ నీఘన మేమో
నట్టేల దెల్పు మిప్పుడె
ఘట్టిగ నాముందు బల్కు ♦ గారడి హనుమా! 125

క॥ అవనీస్థలంత వెదకిన
నాడది మగజాతి గాక ♦ యన్యము గలదా
అహాహా! కుల మెటు పెద్దదొ
కుల మీాతడు చెడె నటంచు ♦ కూయకు హనుమా! 126

క॥ పూర్తిగ వినరా పుడమిలో
పుట్టినపురుషులును స్త్రీలు ♦ పొందుగ జూడక్
పూకులో బుట్టినవారల
కేకులమో యెంచి దెల్పు ♦ యేహ్యామె హనుమా! 127

క॥ పూకులో కుల మని దెలియక
మాకులమే బ్రాహ్మణులము ♦ మేమే మిగులా
మీాదే చెడుకుల మందురు
మీామామర్మంబు గనుము ♦ మేలిమి హనుమా! 128

ఈరెండు పద్యములకు అర్థము తెలియునంతవరకు, పరమేశ్వరుడు వ్రాయించునంతవరకు వ్రాయుచున్నాడ. (1) ఒకటవ యర్థము-'పూకులో కుల మని దెలియక' అను పదములకు పదార్థము:—పూ=పూర్తిగా, కు=కూడియున్న, లో=లోకమందు, కు=కుటిలస్వభావంబును, ల=లావైన, మ=మక్కువను, ని=నీవు, దె=దెంపుతో, లి=లీలలని, య=యూవత్తు, క=కాల్చివేయుము; (2) రెండవ యర్థము-పూ=పూర్వము, కు=కుండరూపమున, లో=లోపలనున్న, కు=కుచిత వేషుని, లా=లావణ్యమును, మ=మంచిబుద్ధితో, ని=నిష్ఠగా, దె=దెలుసుకొనక, లి=లీలలకే, య=యత్నించుట, క=కాదు; (3) మూడవ యర్థము-పూ=పూర్వమునుంచి, కూ=కూర్చియున్న, లో=లోపల వెలుపల, కు=కుండలో అనగా కుండకు లోపలవెలుపల నిండియున్న ఆకాశంబు కుండ కంటని యటుల, జిహ్వకు యాజ్యంబు జిడ్డుయంటని రీవి, అద్దమందు రూపమంటనివతు, కాయలో నుండు విత్తుకు పైకాయ రూపుగా నున్న పొట్టు అనగా బొబ్బర లేక బెరడు అంటని విధంబున, ల=లాహిరిగా, మ=మకారమం దుత్పత్తియైన, ని=నీశ్వరుడు అనగా మకారస్వరూపుడౌ పరమేశ్వరుడు-యిందుకు లో అర్థము యే మనిన రూపనామక్రియావర్జితమౌ యాపరమేశ్వరుడు, మ=మాయగా రూప నామంబు లేర్పరచుట సిక్కముగాదుగాన పలుకు లేకుండుట విశేషము. ఇటుల దెలియబడక యుండుటయే జీవగుణ మని దెలియుము.

'పూకులో కుల మని దెలియక మాకులమే బ్రాహ్మణులము మేమే మిగులా' అనుదానికి అర్థము—పసిపిల్లలు తల్లులతో ఒకపుష్ప వృక్షమును చూచి, ఆపుష్పములు తమకు కావలయు నని వుద్దేశ్యము లోపలయుండి తమతల్లు లెత్తుకొనియుండ తమతల్లులకు ఆపుష్పముల వంక వానివ్రేలు చూపుచు 'అమ్మా! పూకులే పూకులే' యని యడుగ వానియుద్దేశ్య మెరిగి తల్లులు పుష్పములను కోసియిడిన సంతోషించుచు ఆడుకొనుట యెల్లరికు విశదమయ్యే యున్నది. కాని పిల్లలు యేమని కాసించి యడిగె నని యెవ్వరును గమనించరు. కాన నే నజ్ఞానదశ

వలన నుడివినమాటలకు నార్యోత్తమోత్తమోత్తములు నాభావమును గమనించి నా కుపయోగ మగు అర్థమును వెల్లడించి విపులముగా దెలిపి తగు దృష్టాంతం బిచ్చి నిత్యసత్యనిర్మలనిరంజనమా యేవస్తువ యున్నదో నద్దాని దయారసహృదయులై చూప గల రని నాప్రార్థన.

ఇదిన్నీగాక ఆర్యఆర్యోత్తమోత్తములు యెవరైనా యేతప్పులు గలవాక్యముల నుడివినను నీళ్లూపాలూ గలిసిన చూచి హంస నీళ్ల నొదలి తనకు ముఖ్యము స్ఖాలిత్యరహితమగు పాలను గ్రోలుచందంబున యేక త్వసిద్ధిపొందిన మహనీయులు తప్పు లున్నను తప్పు లని యెల్లరు నుడువువాక్యములలో మంచి అర్థ మనే పాలను గ్రోలి వారిశోభాయు యితరులకు పోయుట విశేషము. ఇదిన్నీగాక లోకోక్తి 'బూతే నీతి నీతే బూ' తను వాక్యములను గమనించగలరు. దీని మంచిఅర్థమును గమనించక తప్పనువారు తప్పుగాని, యీ యర్థము తప్పు గాదు. అయినను తప్పు అర్థమునే గమనించువారు తప్పువారేగాని, గొప్పవారు కారు. గొప్పవారు గానియెడల వా రనుమాటలకు వారివంటివారలే సంతోషించుదురుగాని మహనీయు లొప్పరు.

ఇంకొకఅర్థము—'పూకులో కుల మని' యనగా పుష్పములో కులము. అది యే మనిన పుష్పములో సూక్ష్మముగా నొక రంధ్ర మున్నది. అందులో కుల మని. అది యేమనిన ప్రతిపుష్పసూక్ష్మరంధ్రమం దమృత మున్నసంగతి యెల్లరకు దెలిసియే యున్నది. అది తే దనుటకు తుమ్మెదలు ప్రతిపుష్పముపై వ్రాలి యం దమృతము గ్రోలుట చూచుచునే యున్నాము గాన పుష్ప మనగా కమలము. కమల మనగా తామరకమలము. తామరకమలముబోలు కన్నులుగల పరబ్రహ్మ మని. కమల మనగా కన్ను. కన్నుయం దున్న మెరుపు పృథివి, తెలుపు జలము, నలుపు యగ్ని. అందులో సునీలమైన పాపే వాయువు. ఆపాపలో వెలిగే కళయే ఆకాశము. ఆకళలో నిష్కళ్కే తానైన పరబ్రహ్మము. గాన కళ యనగా నేత్రస్థానమం దుండు మహాసూక్ష్మ రంధ్రము. ఆ సూక్ష్మప్రకాశమువల్ల సమస్తవ్యవహారములు సమస్త

సంకల్ప వికల్పములు జరుగుచుండును. ఆ గుద్దులో నున్న సూక్ష్మ రంధ్రము యెటుల నుండె ననగా 'నీవారశూకవ త్తన్వీ పీతాభాస్వ త్యణూపమా, తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః, సబ్ర హ్మ స శివ స్స హరిః' అని పెద్దలు బల్కుచుండ అనగా నీవారశూక మనగా యవగింజపై నుండు ముల్లు. అది యెంత యుండునో అంత సూక్ష్మరంధ్ర ముండును. అదే ముక్తి కంత. ఆమధ్య నున్న మహా ప్రకాశమాన మగు యేకాంతి కలదో అదే త్రిమూర్తులు, ఇంద్రాది దేవతలు నై యుండగా యివి యన్ని యున్న వని, యివి వేరే లే వని, యివి యావత్తు నాలోనున్న వని యివి యుండువారు, యివి యున్నసంగతి తెలియువా రెవరో వారే బ్రాహ్మణు లని బల్కుచుం డగా, సచరాచరజీవకోటికి యావత్తు యిదే ప్రకారము యుండ, యిందులో స్త్రీలు, పురుషులు యావన్మంది సమానముగా నున్న సంగతి యెల్లరకు తెలిసియుండి మేము బ్రాహ్మణుల మని బల్కు వారు వారికన్నులకు కనుపించు యితరులు కా రనుటకు వారికి వీరికి యుండు తారతమ్యభేదములు చూపలేని హేతువుచే యెల్లరు బ్రా హ్మణు లనబడుదురు. ఇది తెలియక మేము హెచ్చు యనుట యేమి యగునో తామే గమనించగలరు. శ్లో॥ జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః, వేదపాఠంతు విప్రాణాం బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః॥ ఇందుకు అర్థము—జన్మ రావటముతోడనే శూద్రు డనుట యేల ననగా సూక్ష్మమై మహా పెద్దదా తెలి వనే జ్ఞాన మునకు స్థూలాధారము పెద్దదిగాక చిన్నదైన హేతువుచే చిన్నగా నుండి పెద్దదౌ జ్ఞానమునకు స్థూలాధారము తోడ్పడని హేతువుచే తను రెండూ సమానముగా నుండక హెచ్చుతగ్గులుగా నున్న దునను తెలివికి సహాయములేక యొంటరిదై తా నొక్కటి యేమి పనులు సల్పలేకున్న హేతువుచే జ్ఞాన ముండి యజ్ఞాని యనుపేరు వచ్చినందున ఆయజ్ఞానమే శూద్రత్వముగాని, శూద్రు డని పేరుచే బిలువబడువాడు శూద్రుడు కాడు. 'కర్మణా జాయతే ద్విజః' అనగా

స్థూలము కొంచెము కొంచెము పెద్దదై, ఆస్థూలాధారముచే సుకర్మ దుష్కర్మ చేసినందున ననగా మంచిపనులు చెడుపనులు చేసి యాపను లవల్ల వచ్చు కష్టనష్టసుఖదుఃఖములకు పాత్రుడై తనకన్న పెద్దస్థూలాధారము వారు శిక్షించ దుఃఖించి వా రానందమందిన సంతోషించి పరితాపామృతము జెందుచుండుటచే ద్విజు డని పేరు వచ్చెను. 'వేదపాఠంతు విప్రాణాం' యనగా తనకన్న పెద్దగా యనగా యెక్కువగా విద్య నేర్చి వేదమును పారాయణగా పఠించువారి సాంగత్యముచేసి నా కొనరించు వండనదార్జన్యముల కోర్చి తాను వారినతుగా వేదమును పాఠము నేర్చుమాదిరి నేర్చి పారాయణగా పఠించుచుండి యున్నందున విప్రు డని పేరు వచ్చెను. 'బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః' యనగా బ్రహ్మ జ్ఞాన అంతు అను మూడుపదములలోనున్న, అర్థమును తాను దెలిసి యనగా నేను జీవసంబంధుడగు తనువుతో గూడిన మనుష్యుడను. నేను బ్రహ్మచేత యీఘర నుత్పత్తి యయితి నని నేను యేమి పనిచేసిన యీజన్మరహిత మవునని చింతించుజ్ఞాన మనే అంతు యున్నదో దాని నెల్లప్పుడు స్పృహచే యహోరాత్రు లుంచుకొన్నందున బ్రాహ్మణు డని పేరు వచ్చెను. బ్రహ్మచే తాను తనుస్వరూపముగా పుట్టినవాడు బ్రహ్మ మెట్లగును? పోనీ బ్రహ్మమే యనుకొనిన బ్రహ్మ జగదుత్పత్తికి హేతుభూతు డగును. రజోగుణము యనే గుణముతో గూడియున్నవా డయ్యెను. అందువలన రజోగుణుడైన హేతువుచే యాగుణసంబంధముచే బ్రహ్మకు మారకదశ గలుగు నని దెలుసుకుంటూ యున్నారు. గొప్పవా డనుకొను బ్రహ్మయే మార్కమై పోవుచున్నందున బ్రహ్మచే బుట్టినవారందరు మార్కమై పోవుట నిశ్చయముగదా! ఇటుల మారిపోవువారందరు బ్రహ్మ మని పేరుపెట్టుకొని పొయ్యేవారుగాని నిలువువా రెవరు లేరు. ఇందుచే మే మెచ్చను నామ మెట్లు నిశ్చయించబడునో దెలుసుకొనుడు. రజోగుణసంపన్ను డగు బ్రహ్మ బ్రహ్మవల్లపుట్టి బ్రాహ్మణు లనువారలు, యితరులు యావన్మంది మారి పుట్టుచుండే బ్రాహ్మణులేగాని బ్రహ్మ

గీ॥ పతితపావను డిల భాగ♦వతకులాబ్ధి
చంద్రుడౌ కృష్ణపరమేష్ఠి ♦ గురున కిపుడె
పేరు పెంపొందు క్షీల్లాన ♦ శంకరు డగు
పరమగురునకు మంగళం ♦ బాగయొసగి
నిజగురుండైన నిల మాఘ♦వాన్వయాబ్ధి
కులము చెల్వొంద బుట్టియు ♦ కుముదహితుడై
వెలయు వేంకటగురునకు ♦ మంగళంబు
యొసగి వీరికి ఛాత్రుడై ♦ వన్నెకెక్క
నిల్చు నీకును మంగళం ♦ బిలలో హనుమ ! 134

ఏతత్సర్వంబును శ్రీ నిజగురుచరణారవిందార్పణ మస్తు.

హనుమనపద్యములు — సంపూర్ణం.

గురుశిష్యసంవాదంబను

కృష్ణశతకము.

శ్రీ గురుభ్యో నమః.



గురుశిష్యసంవాదం బను

కృష్ణశతకము.

ఆనందభైరవిరాగం — ఆదితాళము.

(శ్రీరమాహృదయేశ్వరా । భక్తజనచిత్తజలరుహ భాస్కరా-అను వర్ణమెట్టు)

శ్రీగురూరాయ నీదూ పాదములు । చిత్తములో పూజజేతూ
శీఘ్రింబుగా దెల్పవే నాసంశయం బెల్ల కృష్ణ కృష్ణా! 1

కర్మంబుచేత జన్మాగల్గె నని । ఘనశాస్త్రములు బల్కగా
జన్మంబు లే కెట్టులా తా జేయు । కర్మంబు కృష్ణ కృష్ణా! 2

వేదశాస్త్రంబు లెల్లా యివి యన్ని । వాదులే మూటగట్టూ
భేదంబు వీడి గనరా జన్మంబె । కర్మగద కృష్ణ కృష్ణా! 3

నేను యేజన్మవాడా పూర్వమున । నేను యేజాతివాడా
యేనివాసం బుందునో దెల్పగదె । యిప్పుడే కృష్ణ కృష్ణా! 4

పూర్వమున జన్మ లేదూ నీకు నిక । పుట్టుచావులును లేవు
నీనివాసమె బయలెరా ఛాత్రుడా । నిజ మిదెర కృష్ణ కృష్ణా! 5

జన్మ యాధారమైనా కర్మముకు । జన్మకే యాధారము
సన్మునిస్తోత్ర దేవా! దెల్పు మిక । సత్యంబు కృష్ణ కృష్ణా! 6

మాతృపితృల కూడికే జన్మకు । మహిలో యాధారంబురా
పాత్రుడా! యిదె దెల్యరా శిష్యుడా! । పదిలముగ కృష్ణ కృష్ణా! 7

మాతృపితృలుకూడినా జన్మలు । మహి రావు యేమి యైనా
మరు గున్న దెలుపు స్వామీ మ్రొక్కెదను । మమతతో కృష్ణ కృష్ణా!
ఆరువ్యాధులు స్త్రీలకూ గలిగియూ । నందుచే సంతానము
నవనిలో గల్గ దనుచూ దెలియరా । నందముగ కృష్ణ కృష్ణా! 9
ఆరువ్యాధులు యేమిటో । అవి దెల్పు హోగురూ దేవ నాకు
అవి దెలిసి నమ్మియుండీ యానంద । మందెదను కృష్ణ కృష్ణా! 10
కమలముఖమందు కొవ్వు పొరగప్ప । గల్గదుర సంతు జగతి ।
విమలమానసుడ వినరా యిది యొక్క । గుణ మనుచు కృష్ణ కృష్ణా!
యోనిలో కమలమందు దుర్మాంస । మనె దొకటిపెరిగియుండు
యిదె రెండో గుణము దెలియూ శిష్యుడా । యిప్పుడే కృష్ణ కృష్ణా! 12
గొడ్డుపురు గనెది యొకటీ యుండియు । గోళకము దురదజేసి
జిడ్డుసమమైననీరు గారు యిదె । త్రిగుణముర కృష్ణ కృష్ణా! 13
జలపురుగు మర్మస్థళమునను నిలచి । జల మెప్పుడును గారజేయు
జడుడ మణి నిల్వ దినరా యిదె నాల్గో । గుణ మంచు కృష్ణ కృష్ణా!
మారుతం బధిక మయ్యూ పుష్పమును । మరల జేయించి
యుండు నిదె నైదో గుణము పుత్రా।యింకెల్లు సంతౌర కృష్ణ కృష్ణా!
ఉడుకుచే గాఢనిద్రా లేకయు। వచ్చు దుస్స్వప్నములును
ఓశిష్య! శుక్లరక్తం బగు నారో । గుణ మిదెర కృష్ణ కృష్ణా! 16
యొకమనవి గలను దేవా స్త్రీలకి । గుణములే గలిగియున్నా
కొంతకాలముకు వీరి కెటు గలుగు । సం తపుడు కృష్ణ కృష్ణా! 17
నాల్గుదశ లుండు వినరా నరులకు । నవి మూర సంతు గల్గా
నంతెగా కింకేమియు లేదుర । నవనిలో కృష్ణ కృష్ణా! 18
దశలునా ల్గనిన నేమూ దెల్పుమీ । ధరలో నాస్వామి యిపుడే
దప్పకనె నిను నమ్మితీ నా కింక । దిక్కెవరు కృష్ణ కృష్ణా! 19
కౌమారవార్ధక్యమూ యవ్వనా । బాలత్వ మన నివ్వెరా
రక్తపరిశుభ్రమైనా రాగల్గు । సంతపుడె కృష్ణ కృష్ణా! 20

యిదిగాక సంతివ్వనూ యేహ్రిద్దు। యెవ్వరూ వూన రనుచు
యెరుగరా శిష్యతిలకా! యీమరుగు। యిప్పుడే కృష్ణ కృష్ణా! 21
యీసంధి తెలియలేకా స్త్రీ లెపుడు। యెన్నొ చెట్టుల గుట్టలా
యేమేమొ దేవతలను మ్రొక్కేదరు। వెర్రిచే కృష్ణ కృష్ణా! 22
మంచిక్షేత్రములలోనూ బీజమును। మక్కువతో నాటినానూ
వంచనేమియు లేకనూ వృద్ధియై। వరలునుర కృష్ణ కృష్ణా! 23
ఊసరక్షేత్రమందూ బీజములు। వృద్ధయినమాట యెందూ
దోచునా యెవ్వరికినీ జూడు యిది। సూటిరా కృష్ణ కృష్ణా! 24
యిటువలెనె స్త్రీల కండే రోగములు। పటుతరంబుగ వృద్ధియై
నెటులైన బీజమందూ నిలువదుర। నిదె మరుగు కృష్ణ కృష్ణా! 25
జననిజనకులె యెంచగా నాజన్మ।మునకు నాధారమైనా
వారి కే యాధారము దెల్పు మిక। వాంఛతో కృష్ణ కృష్ణా! 26
బీజ మాధారంబురా క్షేత్రముకు। క్షేత్రమే బీజమునకు
యీరెంటి సమ్మేళనే జన్మలకు। హేతువుర కృష్ణ కృష్ణా! 27
బీజక్షేత్రంబు లనగా నేమిటో। భేదంబు దెల్పు స్వామీ
నీరెంటి కాధారమూ నే మౌనా। నివ్వగదె కృష్ణ కృష్ణా! 28
భ్రాంతియే బీజమౌర నావెంట। చింతయే క్షేత్రమౌరా
యీరెంటికీ మూలమే సంకల్ప। మం చెరుగు కృష్ణ కృష్ణా! 29
సంకల్పమే మూలమూ భ్రాంతికీ। భ్రాంతియే మూలమౌనా
ఇవి యెటుల సమసిపోవు దెల్పగదె। నిక్కముగ కృష్ణ కృష్ణా! 30
అగ్నిచే కాల్చబడినా ధాన్యములు। నవి మొలక లెత్తనేనా
నటువలెనె జ్ఞానాగ్నిలో భ్రాంతులను। నావరా కృష్ణ కృష్ణా! 31
ఒకటి రెండుగ దోచియు నిన్నిటుల। వంచించి బోవుచుండే
ఒక్కటే యుంచు నుండా నణగు నీ। చిక్కులుర కృష్ణ కృష్ణా! 32
తారహారముల మాడ్కి నీ వెపుడు। దాని నంటక యుండువూ
కర్మజన్మలను జూడా నీరీతి। గనుగొనర కృష్ణ కృష్ణా! 33

కర్మబ్రహ్మస్వరూపం బనియెడి । ఘనులవాక్యముల వినమే
నిర్మలంబుగ నమ్మమీ నీవిధి । నిక్కముర కృష్ణ కృష్ణా! 34
అంత పరిపూర్ణ ముండే నందులో । వింతగా నెరుక దోచే
సుంతైన లేకపోవ్వా నీ విపుడు । చూడరా కృష్ణ కృష్ణా! 35
గతజన్మ తల్లిదండ్రుల్ వివరించ।గను ముందు జన్మతనయుల్
గాంచు పదెపదె మారుటల్ తనగుణము । జన్మలా కృష్ణ కృష్ణా! 36
దేహమే దేవాలయం యిందులో । జీవుడే దేవు డనగా
సోహంస్వరూపుడౌను యజ్ఞాన । ముసు విడర కృష్ణ కృష్ణా! 37
కుందేటికొమ్మువలెనే నీ జన్మ।కర్మ లటు దోచబడియే
మాంద్యుడా గానబడునా కుందేటి । శృంగముల్ కృష్ణ కృష్ణా! 38
అంగాంగములును గలసీ మధియించ। నాత్మపుత్రుడుగ వెలసె
నాత్మయే పరమాత్మరా యిది । చెడదు తరగదుర కృష్ణ కృష్ణా! 39
దేవకర్మం బదేమీ రంగులా। దేవు డా జీవుడౌనా
దేహమా ప్రాణమానా లేక యే । రూపమా కృష్ణ కృష్ణా! 40
పంచరంగులును కాదూ శిష్యుడా । ప్రాణదేహములు కాదూ
వాంఛతో జీవశివులూ యెన్నటికీ । కాదురా కృష్ణ కృష్ణా! 41
యేదికానీదానికీ కర్మ మని। యెటుల నామము గల్గెనో
వివరముగ దెలుపువరకూ మీకాళ్ళు । విడువ నో కృష్ణ కృష్ణా! 42
యేదికానీదానికీ కర్మమని । పేరుమాత్రమె గల్గెరా
కర్మమే బ్రహ్మమనుచూ ఛాత్రుడా । గనుగొనర కృష్ణ కృష్ణా! 43
బ్రహ్మచే కర్మమైనా లేక యిది। కర్మచే గల్గబడెనా
యిమ్మహిని త్రిణిక్షోణుల్ యెటు గల్గె। యిది దెల్పు కృష్ణ కృష్ణా! 44
బ్రహ్మచే నిర్మించెరా కర్మ యిది । బ్రహ్మనే జేయలేదూ
నిర్మలంబుగ దెలియరా శిష్యుడా । నిక్క మిదె కృష్ణ కృష్ణా! 45
బ్రహ్మమే నిర్మించినా కర్మమును । బ్రహ్మకర్మంబె యౌనూ
యిమ్మహిలో చోరు డెపుడూ దొరయౌన। యిది దెల్పు కృష్ణ కృష్ణా

బ్రహ్మ రజోగుణముచేత కర్మమని । యిమ్మహిలో పేరుగల్గె
సమ్మతిగ గుణ మొదలినా దొరయాను । సత్యముగ కృష్ణ కృష్ణా ! 47
కర్మం బదేమొ దేవా దెల్పుమూ । నిర్మలుం డౌదు నిపుడూ
ధర్మములు బోధింపగా నిల్చితివి । దప్ప కివె కృష్ణ కృష్ణా ! 48
కర్మ లన పనులె వినరా శిష్యుడా । జన్మండె జరుపుచుండూ
జన్మలే కెప్పటికినీ తా పనులు । జరుగవుర కృష్ణ కృష్ణా ! 49
పనియె కర్మంబె యైనా నాపనులు। నాగునా యేమియైనా
పనులె మారిన బ్రహ్మతో భువనములు । మారుగద కృష్ణ కృష్ణా ! 50
భువనములు మారు టరుదా యీక్షితిలో । బ్రహ్మకల్పములు మారే
బ్రహ్మమే కాదు వినరా హరిహరులు । మారురా కృష్ణ కృష్ణా ! 51
హరిహరులు బ్రహ్మ మనగా నెవ్వరో । నెరిగి చవలెను స్వామీ
నాపకను మీదుకరుణా నాపైని । నాపవలె కృష్ణ కృష్ణా ! 52
యిడపింగళసుషుమ్నలకా వెలసిరీ । యిలలో త్రిమూర్తులయ్యా
వీరలే యుత్పత్తియూ వృద్ధిలయ । మొనరించు కృష్ణ కృష్ణా ! 53
మూడు నాడులె యనగనూ యెవరెవరో । ముఖ్యముగ దెల్పుదేవా
ముగ్గురూ మూర్తు లుండే మూలమును । మొద లివ్వ కృష్ణ కృష్ణా !
వాత్రనాడీ బ్రహ్మరా ధాతృడా । పిత్తనా డీశ్వరుండూ
శ్లేష్మనాడీ విష్ణువూ యివియే । త్రిమూర్తులో కృష్ణ కృష్ణా ! 55
బ్రహ్మమొదలైనవారల్ మారినను । మారనిది యేదో దెల్పూ
మారెదానిని నమ్మినా యుపయోగ । ముండునా కృష్ణ కృష్ణా ! 56
యుపయోగ మేమి లేదూ యూహించ । యుండు పరిపూర్ణబ్రహ్మం
విపరీతములు లేనిదై యేప్రొద్దు । నిల్చురా కృష్ణ కృష్ణా ! 57
విపరీతములు యనగనూ యేమిటో । వివరముగ దెల్పు దేవా
యెపుడు పరిపూర్ణమందూ బ్రహ్మమని । పలుకెట్లు కృష్ణ కృష్ణా ! 58
పలుకన్న పరిపూర్ణము బ్రహ్మమని । పలుక పనిలే దెప్పుడూ
పలుకులే దెన్నటికినీ అది పెరిగి । విరుగదుర కృష్ణ కృష్ణా ! 59

విపరీత మనె మాటనూ వినచితిరి । యేది చోద్యంబో దేవా !
నిపుణత్వముగ దెల్పుమీ। మొర్రిక్కెదను కృష్ణ కృష్ణా ! 60
వినవలే దా మాటనూ యిప్పుడే । వివరింతు వినర సీష్యా
చలనవికలత్వ మనుటా విపరీత । మనబడుర కృష్ణ కృష్ణా ! 61
పలుకున్న పరిపూర్ణమూ బ్రహ్మమని । పలుక సని లే నంటివి
పలు కనెది నేమిటానో దెల్పుమీ । భ్రాంతుడను కృష్ణ కృష్ణా ! 62
పలు కనగ మాటమాయ యెరుక యని । బలునామములు యుంగనా
పలుకున్న పరిపూర్ణము బ్రహ్మ మన । బని లేదు కృష్ణ కృష్ణా ! 63
మాట లేనట్టిబయులూ నందు నా । మాటున్నదనుట వినినా
మాయగా దోచబడురా మాటాడి । మానుదను కృష్ణ కృష్ణా ! 64
మాయయన నేమి లేసీ దని దెలసె । మంచిమీకరుణచేతా
లేని యీమాయ అచలంబం దెటుల । దోచబడు కృష్ణ కృష్ణా ! 65
యెండమావుల జలముగా దోచియు । వివరించనేమిలేకా
యెటుల గాన్పింప నటులే యీయెరుక । యేర్పడెర కృష్ణ కృష్ణా ! 66
దెల్పెదను శిష్యతిలకా ! యింకొకటి । నూటందియుండి లేకా
చపలంబె జూడ కోడిపాలవలెను । యెరుకందు కృష్ణ కృష్ణా ! 67
పరిపూర్ణమందు యెరుకా తద్వతుగ । ప్రభవించినటుల దోచురా
పరికించ నచలమందూ బుట్టదుర । యీయెరుక కృష్ణ కృష్ణా ! 68
అచలంబునందు యెరుకా బుట్టదని । యంటివీ వింటి స్వామి
చరాచరములతోటీ భూతములు । యెటులాయె కృష్ణకృష్ణా ! 69
భూతములు మాయయౌరా మాయయన । సర్వతోనాస్యంబె యౌరా
తలిదండ్రితాత లెట్లో భూతములు । నటులౌర కృష్ణకృష్ణా ! 70
భూతంబు లనగ నేమీ వినరముగ । బోధించవలెను స్వామీ
తలిదండ్రితాత లనుచూ నామములు । యుండుగద కృష్ణకృష్ణా ! 71
భూమిలో దిరుగుకొన్ని దిరుగనివి । భూతంబు లని దెలియరా
తలిదండ్రితాత లనుచూ నీవుండి । దలతువుర కృష్ణకృష్ణా ! 72

స్త్రీపురుషరూపుగాకా బ్రహ్మంబు । స్థాపించె తనదుకళలూ
కళలచే పురుషస్త్రీలూ గల్గిరా । బ్రహ్మమై కృష్ణ కృష్ణా! 86
బ్రహ్మచే బుట్టి రనుచూ దెలియరా । బ్రహ్మస్వరూపులేరా
బ్రహ్మ ప్రజాపతేరా నంతయూ । బ్రహ్మనర కృష్ణ కృష్ణా! 87
అంత బ్రహ్మంబె యైన భూమిలో । భూతజాలంబు లన్నీ
స్త్రీపురుషరూపమంతా బ్రహ్మంబు । గాద గురో కృష్ణ కృష్ణా! 88
జీవకోటులు యన్నియూ బ్రహ్మంబె । భావమందున నిల్పరా
అంత బ్రహ్మంబె తా నదియు । గాకుండు కృష్ణ కృష్ణా!
అంత తానయ్యుగాకా యెటులుండు । వింతగా నాకు దోచె
మంతనంబున యుంచుదూ యీమరుగు । మరి దెల్పు కృష్ణ కృష్ణా!
రూపుచే నామంబులూ గలిగి యూ । రూపులో తా నుండియూ
రూపములు తాను గాకా వ్యాపించి । యుండురా కృష్ణ కృష్ణా! 91
యుండు నెందెందు దెల్పూ శ్రీగురురో । నిండుప్రేమను నిల్పియూ
దండిసూత్రము దెల్పనూ మీకన్న । దా తెవరు కృష్ణకృష్ణా! 92
విత్తుఒక్కటియుండియూ యెన్నెన్నొ । రూపులై తాను గాక
విత్తుచే ఫలములయ్యూ తా ప్రథమ । విత్తౌర కృష్ణకృష్ణా! 93
ఇటువలెనె బ్రహ్మమందూ జగమంత । యేర్పడియు వేర్వేరుగా
పటుతరంబుగ దోచియూ తిరిగి యూ । బ్రహ్మమా కృష్ణకృష్ణా! 94
బ్రహ్మచే సచరాచరా భూతములు । నిర్మింప సత్యమైనా
యిమ్మహిలో నరజాతికీ । కులభేదములు యెట్లు కృష్ణకృష్ణా! 95
హంకార మేకులమురా ఛాత్రుడా । యది దప్ప యేది లేదూ
హంకారమును వదలినా కులమంత । యొక్కటేర కృష్ణకృష్ణా! 96
బ్రహ్మచే గలిగినట్టి భూతములు । బ్రహ్మంబుగాక యేమా
వేరైన నే నెవరిచే బుట్టితినో । యిది దెల్పు కృష్ణకృష్ణా! 97
భూమియాకసమందునా యున్నట్టి । భూతంబులన్ని నీవూ
బుట్టితివి బ్రహ్మవలనా నందుచే । బహ్మ నీవే కృష్ణకృష్ణా! 98

నేనె బ్రహ్మంబైనా దేశికా । నిల తల్లిదండ్రితాతల్
మాయమై బల్కరై రీ నే । మాయమాదుగద కృష్ణ కృష్ణా! 99

నే మాయమైనగానీ నావెంట । బ్రహ్మ తా మాయమాటా
నిక్కమే దేలుచుండే లోకముకు । దిక్కెవరు కృష్ణ కృష్ణా! 100

సత్య మాధారంబురా సత్య మన । స్పష్టంబె పరమాత్మరా
పరమాత్మ జగము యయ్యా తానదీ । గాకుండు కృష్ణ కృష్ణా! 101

నీవె పరమాత్మలోనా యుందువు । నీచె యుత్పత్తిస్థితియూ
లయమాట నీకె దోచీ యిది విడచి । యుందువుర కృష్ణ కృష్ణా! 102

కనుపించె లోకమంతా కల్లయని । ఘట్టిగా జనులు బల్క-
కారణం బేమొ యున్నా జగము లే।దను టెట్లు కృష్ణ కృష్ణా! 103

కత్తి నోరగప్పి నటులా బంగారమును । మురుగు దాచినటులా
అజ్ఞానమును కప్పియూ జగమున్న । దని దోచు కృష్ణ కృష్ణా! 104

తామరాపత్రిమందూ బడ్డ జల।బిందువులు ముత్యములుగా
దోచ నాశెమును జేయూ । గానినతు జగమౌర కృష్ణ కృష్ణా! 105

పదిమంది పనులుజేయూ వాటినీ । పలుమారు జూచి దెలియూ
పట్టేదు తనువు గుర్తూ లేనటులె । జగమౌర కృష్ణ కృష్ణా! 106

కలలో ఫలముల జూచియూ వెంటనే । ఘట్టిగా దాచుకొనియూ
మేల్కొచ్చి ఫలము తిననూ । లేనినతు జగమౌర కృష్ణ కృష్ణా! 107

యిల కలతో సమమంచునూ దెల్పితిరి । యిది యెటుల సమముజెందూ
జగమున్న యనుభవంబు నిల్చు యిది । దెల్పు గురో కృష్ణకృష్ణా! 108

జగమందె యనుభవంబూ గాదురా । కలయందు యనుభవంబు
గట్టిగా యుండు శిష్యా! దెల్పెదా । గుట్టినర కృష్ణ కృష్ణా! 109

అనుభవం బిదియు గాదా నీకలలో । కాంతొచ్చి కలసియున్నా
స్ఖలనమై సఖియలేనీ చంద మిా । జగమౌర కృష్ణ కృష్ణా! 110

యిది నిజంబైన గుర్తే శ్రీగురో । యిచట సఖి లేదు గానీ
నే నొకటి స్ఖలన మొకటీ రెండు । యివి యేమియా కృష్ణకృష్ణా ! 111

నే ననేది నీవు గావ్రా నే ననే । దేదియో తెలియబడవ్రా
నే ననేదిగాక యున్నా యింకేమి । నిల్చురా కృష్ణకృష్ణా ! 112

నీటిపై బుగ్గజూడా యెన్నెన్నో । చిత్రరూపములు జూపి
నేమైన లేకబొయ్యే నీవిధం । బీజగము కృష్ణకృష్ణా ! 113

నీరె పరిపూర్ణంబురా నీజగం । బినుము వాడిగళ్ళు వినరా
వడిగండ్లు యెటుల లేవో యీజగం । బదెయారా కృష్ణకృష్ణా ! 114

అన్నిరూపములలోనూ నేనుండి । రూపములు నేమిగాకా
రూపము కతీతమైనా జగ మింక । యేదిరా కృష్ణ కృష్ణా ! 115

గాఢనిద్రలో జగములూ యేమైన । గాంచితివ నామరూపం
బొడకా డెల్పు శిష్యా జగ మింక । లేదనుము కృష్ణ కృష్ణా ! 116

మాయమ్మ మాయ య్యనీ సుతు బిలచె । మాటలో మరుగు జెలియూ ।
మాయమ్మ మాయయ్యా నా జగమేది । మాయనర కృష్ణ కృష్ణా ! 117

దేశికా యిలలో బ్రహ్మ క్షత్రియా । వైశ్యశూద్రులు పంచముల్
యిన్నిజాతులకన్ననూ బ్రాహ్మణులె । బ్రహ్మాన కృష్ణ కృష్ణా ! 118

అన్నిజాతులవారలూ బ్రాహ్మణులు । బ్రహ్మచే బుట్టి రననీ
యెరుకచే నామంబులూ యేర్పాటు । గలిగె విను కృష్ణ కృష్ణా ! 119

జాతులన్నియు యొక్కటే జాతనిన । గను పురుషస్త్రీలె యారా
రెండురూపులు బ్రహ్మగా యేర్పాటు । యాయెరా కృష్ణ కృష్ణా ! 120

బ్రాహ్మణులు యనువారలూ హెచ్చైన । పురుషులే స్త్రీలె యానూ
హెచ్చైన వేరె వర్ణం లేదురా । యిలనెచట కృష్ణ కృష్ణా ! 121

స్త్రీపురుషవారలకునూ యుండురా । స్థిరకళయు ముఖము నందూ
కళయు లేకున్నవారీ గానమురా । ఘను లెవరో కృష్ణ కృష్ణా ! 122

పనులచే జాతులనుచూ గలిగెరా । పనులందు కులములేదూ
మునుపు యేకులమువారో వివరించు । ముఖ్యముగ కృష్ణ కృష్ణా ! 123
శుక్లరక్తములకులమే చూడరా । సృష్టిలో యున్నవారూ
శుక్లరక్తముల మార్పుగను యేది । ఘనకులమొ కృష్ణ కృష్ణా ! 124
శ్రీగురో వీరందరూ బ్రహ్మచే । బుట్టిరా బుట్టలేదా
బ్రాహ్మణులె బ్రహ్మవల్లా । బుట్టంద రెట్లయిరో కృష్ణకృష్ణా ! 125
సర్వభూతంబులన్నీ బ్రహ్మచే । సత్యముగ గలిగె వినరా
భూతములలోన పైనా బ్రహ్మమే । ఖ్యాతిగను కృష్ణకృష్ణా ! 126
జన్మగల్గినతోడనే శూద్రులా । జగతిలో జనులందరూ
కర్మంబుజేయ ద్విజులై ధాత్రిలో । గనుపడుర కృష్ణకృష్ణా ! 127
వేదంబు పఠియించగా విప్రుడని । యెన్నుదురు జనులు వానీ
యిదివినర శిష్యతిలకా యింకొకటి । దెల్పెదను కృష్ణకృష్ణా । 128
బ్రహ్మజ్ఞానంబునందా బ్రాహ్మణుం । డా ననుచు రిల బుధోక్తుల్
బ్రహ్మ మను జ్ఞాన మిడినం యెటులౌర । బ్రాహ్మణులు కృష్ణకృష్ణా !
యెల్లసంశయములన్నీ దెల్పితిరి ! యింకేవి యెరుకపోయె
భవబంధ మీడి నీలో లీనమై । భయమిడితి కృష్ణకృష్ణా ! 138
మంగళము శ్రీగురేంద్రా యెల్లపుడు । మంగళము వేంకటేంద్రా
మంగళము హనుమద్దాసూ మీ కొసగె । మంగళము కృష్ణకృష్ణా ! 131

ఏతత్సర్వంబును శ్రీ నిజగురుచరణారవిందార్పణ మస్తు
గురుశిష్యసంవాదం బను కృష్ణశతకము సంపూర్ణం.

శ్రీ

భావాభావకీర్తనలు.

వేంకటేశ్వరగురుని పాద । కింకరుడనై నిన్ను గొలచితి । శంకలేకా హానుమద్దాసుని చారదీసిన శ్రీగణపతే॥ ఏకదంతుని॥

ఆనందభైరవిరాగం. సరస్వతీ ప్రార్థన. ఆదితాళము.

నన్ను గన్నతల్లీ — అను వర్ణమెట్టు.

ప॥ నన్నుగావా రావే । వోనలువరాణీ । నిన్నూ నమ్మితిగాదే వోమృదు పాణీ ॥నన్నుగా॥

అ॥ కన్నతనయుని గానా । కరుణేల లేదే । కనుమూాయ పుత్రూడు । కములూను గాదే ॥నన్ను॥

చ॥ తప్పున్న పుత్రూని । దండింపరాదా । చెప్పిన వినకున్నా । శిక్షింప రాదా । ముప్పూతిప్పలబెట్టా మొహంబులేదా । వొప్పూలకుప్పా నే। నొప్పితి గాదా ॥నన్ను॥

నవరసములనెల్లా । నా కివ్వ రావే । నవ్వుచు యిట నిల్చి । ననుజూచి పోవే । నలువ నిను సేవించ నను బిలుచుకోవే । ననువిడనాడిన । నగుబాటుగాదే ॥నన్ను॥

మూాడూ వింశతిపైగ । ముదమొప్ప నాల్గూ । పేరూగల విద్దెలకు ప్రభు వీవె గావే । నేడు నిను వర్ణించ నే బూనినానే । నెల్లావిద్యల నొసగి నేలూకొన నీవే ॥నను॥

మహిని శ్రీమాధవా । రాజావంశమునూ । మాన్యతనొందించ । మహి నుద్ధరించీ । మానక భక్తూల మరి నేలుచున్నా । మాగురు వేంకాట మాన్యూని గొల్తూ ॥నను॥

వసుధ శ్రీజూపూడి । వంశాసంభవునీ । వాంఛాలెల్లా । దీర్చవచ్చియు పూనీ । వరము లొసంగావే । ఓవీణాపాణీ । వాదేల హానుమద్దాస్ । వాక్యూన నిల్చి ॥నన్ను॥

తోడిరాగం — రూపకతాళము.

గానలోలా గావవేమిరా — అను వర్ణమెట్టు.

ప॥ నాదుచెంతాజేరి బ్రోవవే । ననయము నిను సేవించుచు । నార్తితో నమ్మితి బాలా ॥నాదు॥

అ॥ నాదుచెంతా జేరవేని । నలినలోచని । నాకెవ్వారె మోదమందనేక సుమములు। పాదములందున యుంచి। భక్తితో పూజలొనర్చెద॥నాదు॥

చ॥ నీదుమహిమ నెన్నగల్గా । నేర్పేరికౌనె జననీ । వాదభేద ముంచు జనుల । నీధర గూర్చె సెదవా । నిక్కము కాత్యాయని శ్రీ ॥నాదు॥
కాళీ మహేశ్వరి వాణి । కమలా త్రిపురసుందరి । కావు దుర్గా జాగా జ్ఞని । ఘనమూ నామము లెన్నో । గల్పించిన స్వయంభువ ॥నాదు॥
యెట్టి మానఘనులనైనా । రట్టుజేయు నీదుయుక్తి । గట్టిగా యిందాది మునుల । గుట్టలసాక్షసితివా । నెట్టిదో నీదా శక్తి ॥నాదు॥
త్రిగుణభావనహితవయ్యా । చిగురుబోణి నీవు ముందూ । త్రిగుణ రూపములుగ జేయుచూ। తీవ్రవిధాతా విష్ణుని। శివుని నొనర్చినతల్లీ॥నాదు॥
వృద్ధిస్థితిలయకర్తగ । నరలుచుంటివిపెనె యంబా । దిద్దివేయు నా యఘములు । కొద్దిదె యీపని తల్లీ । బద్ధుడనైతిని వేగా ॥నాదు॥
వేంకటేశ్వర గురుని గొల్చు । కింకరుండ నంటి మాతా । శంకలేక హనుమద్దాసుని । యింకను బ్రోవకయున్నా । యెవ్వారె యీస్థలి నీవే ॥నాదు॥

శహానరాగం — రూపకతాళము.

ప॥ నీదయరాని । దదేమొ కల్పవల్లి । యంబ-ఐం ॥నీదయ॥

అ॥ భేదముసేయుటా । కాదది నను గన్నతల్లి-క్లీం ॥నీదయ॥

చ॥ యీధరమానవా । సాధుజనులలో । బీదను నేననీ ప్రీతితో ధ్యానము । నేమర కార్తితో జేసియు మ్రొక్కితినో-సౌ ॥నీదయ॥

యెల్ల హృత్కమలములలో । కొల్లగనిల్చియూ । చల్లనిచూపు నెగజ ల్లుచు।కల్లలుజూపకసత్యము।గొల్లగనిచ్చితివంచనినమ్మితి-సా॥నీదయ॥
పాపలలోపలా జ్యోతిరూపమై । యేతరియుంటివో జూతును నీ మోము । నాపక ముందరనాడుచు । యీాతరిపల్కులు నొల్కుచు । ప్రీతితో నిట నిల్చుండుము । యీాతరి ననుగనిన తల్లి-క్లీం ॥నీదయ॥
సంకటభేదునీ । వేంకటశ్రీగురునీ । నింక నర్థాంగివై । బింకముతో నున్నా । శంకే హనుమద్దాసుని । నింకను నీలో జేర్చుట । సంకోచిం చకు మనసున । సంకటహరరాణీ । త్వరజేర్చుము నీలోనక । సర గున నిక నెటుబోకా రాకా-ఐం ॥నీదయరాని॥

గురుస్తోత్రము.

హిందూస్థాని సారంగ - ఆదితాళం.

బ్యాండు — వర్ష మెట్టు.

ప॥ మనస గురునీ స్మరియింపుచుండావె నీ । మతినీ దుర్మార్గాన్నితమానా ॥మనస

చ॥ మాయమాటలాడబోకు । వోమనసా యిల । మాయాలో జిక్కా వోమనసా ॥మనస

యెట్లుగల్గే నిలజన్మమంచానీ । నాగుట్టూదెలియావె । గురునీ ॥మనస

దిక్కులేనీ నరయడివి లోపాలా । నీటక్కులు జూపూట న్యాయా ॥ మనస

యిలలో వెలసీన మాభావ । రాడ్వంశా । అలవేంకాటేశ్వరుడే ము క్తిత్రోవ ॥మనస

దీనుడగు జూపూడి హనుమ । ద్దాసుమాట నిక । హీనాముగా జే వలదంచూ ॥మనస

నాదనామక్రియారాగం-ఆదితాళము.

ఆహాపరాత్పరా । నపరాధినైతిరా అనువర్ణమెట్టు.

ప॥ శ్రీశంకరయ్యా । శ్రీవేంక । టేశ్వరయ్యా ॥శ్రీశంకర॥

అ॥ సేవకూడ నయ్యా । శీఘ్రమే । బ్రోవూమయ్యా ॥శ్రీశంకర॥

చ॥ సంకటదూరుడా । వేంకటావభూవరా నా । సంకటాపూలా
దుంచీ నీ । సరిదరీ జే ర్చంటిరా ॥శ్రీశంకర॥

చ॥ హరిహరి నావంటీ । అంధకుడు లేడంటీ । ఆపరాత్పరబ్రోవుమంటీ ।
యాలస్య మొద్దంటీ ॥శ్రీశంక॥

భవమరణ మనెటీ వ్యాధీ । బాధకు తాళాజాలా । పరమౌషధం
బిచ్చీ । పాలించ రావేలా ॥శ్రీశంకర॥

నేరము కోరుటా । భారము బ్రోచూటా । దారిజూపూటా । నీదాటా
దండించు దోషామటా ॥శ్రీశంకర॥

సామజము నీ కేమీ । సౌందర్యహారా మిచ్చే । తామసాని
ర్వృత్తూలై దయతో నేలినదీ దెలసే ॥శ్రీశంకర॥

అలనాడు విభీషణుడూ । యాపద్బాంధావా యనినా । కలకాలబారీ
మేనూ । గట్టవే పట్టామూనూ ॥శ్రీశంకర॥

యిందరిని బ్రోచినా । దెందుకో దెలియగా । సందియములేకా
నుతి । సల్పెద గావా రాదా ॥శ్రీశంకర॥

నాభావమందూ । నమ్మి భజించెద । నాపరంధాముడ । నన్నెటు
జేసెదో ॥శ్రీశంకర॥

మాధావరాజావంశా । మాం పాలన వేంకాటేశా । హనుమద్దాసూ
నీపోషా । ఆర్యాస్తుతావేషా ॥శ్రీశంకర॥

సురటరాగం — జుల్మతాళము.

ప॥ మోసపోకుమా మనస । మోసపోకుమా

అ॥ మోసపోకు నీవిహ । వాసనలనుదగిలియుండి । భాసురముగ గురుని
జేరుట । బాగావినవె కనవే మనస ॥మోసపోకుమా॥

చ॥ ద్వాదశాబ్దమూలు నిలచి । బోధవిడక సేవసల్ప । వేధలన్ని దుల్పి
గురుడు । వేగా హరియై । హరుడా మనస ॥మోస॥

స్వస్తిస్వర్ణరోహణలను । వస్తుత్రివిధ మందగోరీ । శిస్తుసాధుమార్గ
మందు జేరీ । నడువూ చెడవూ మనస ॥మోస॥

ఎంతజెప్పినాను ధరలో । పంతముడుగజాలవేమి । భ్రాంతివిడచు టెల్ల
నీకు । భారీ యఘమా సుఖమా మనస ॥మోస॥

యెరుకపూర్ణ భావములను । మరుగుదెలిసితేను చాలు । పరము
జెంద గలవు నమ్మ । భక్తీనిలువూ సలుపూ మనస ॥మోస॥

వేంకటేశగురునిపాద । పంకజముల గొల్చుచున్న । బింక మలర
హనుమద్దాసు । నింకా విడదా పడదా యెరుక ॥మోస॥

మధ్యమావతిరాగం - ఆటతాళము.

ప్రియబంధుజనులార । పోయీవచ్చెదమూ - అను వర్ణమెట్టు.

ప॥ శంకార నీకూ నే । శరణూ జేసెదరా ॥శంకార॥

అ॥ శరణూజేసెదరా నీ । చరణములే గతిరా ॥శంకార॥

చ॥ నిను వర్ణించుటకూ నే । నెంతా జాలనురా । ఘనమో సంసా
రాబ్ధి । గడువా జాలనురా ॥శంకార॥

ఖేదామోదములాను । పాదూ దుల్పుమురా । వాదాభేదములేని ।
పాదూ దెల్పుమురా ॥శంకార॥

యీషణత్రియములచే । హింసా జెందితిరా । వాసావార్చితా నీ ।
దాసదాసుడరా ॥శంకరా॥.

అష్టమదములు నన్నూ। నారాడిజేసే। శిష్టాసంరక్షాక। చేపట్టవేరా ॥శంకార॥

వాసనత్రియములలో। వరలూచుంటినిరా। ద్వేషాదోసములాను తెగటార్చవేరా ॥శంకార॥

వేంకటేశ్వరరూపా। వేదావిచారా। శంకేల దాసూని। చేరరావేరా ॥శంకార॥

చూపులో జ్యోతీని। చూపించవేరా। చూపూ జ్యోతికి మించు। సూటి దెల్పుమురా ॥శంకర॥

సాధనలు నాల్గిటిని। సరిజేసుకోరా। మోదావహా నీరూపు। మునుజూచినారా ॥శంకార॥

మాధావరాడ్వంశ। మణి వేంకటేశా। సాధూరక్షణదీప। సకలస్వరూపా ॥శంకరా॥

అగ్గజేందుని బాధ। నణచాగా లేదా। హనుమద్దాసునిబ్రోవ వదియేమి వాదా ॥శంకార॥

జంఝూటిరాగం — ఏకతాళము.

గోపీనందన। గోపరిపాలన అను వర్ణమెట్టు.

ప॥ లక్ష్మీరమణా। మోక్షాభరణా ॥లక్ష్మీరమణా॥

అ॥ దీక్షవహించియూ। నీనునిబ్రోవవే ॥లక్ష్మీరమణా॥

చ॥ పక్షీవాహానుడ పాతకదూరుడ। యీక్షణమందునా। నెటువలె బ్రోతువో ॥లక్ష్మీరమణా॥

పరులధనంబును। పానకమునువలె। నిరతము గోరెడి నీచుడ నన్నూ ॥లక్ష్మీరమణా॥

ఖేదమోదముల। పాడును మర్పెటి। భేదము దెలియకా। బేలనైయుంటిని ॥లక్ష్మీరమణా॥

వాసనత్రియ మను । వార్ధిలో మునిగియు । ద్వేషదోసములా ।
దేలుచు నుంటిని ॥లక్ష్మీరమణా॥

షడ్వర్గచయములు । సంచితజ్ఞానము । సరగున గొనుచునూ । చాల
బాధించెను ॥లక్ష్మీరమణా॥

జననంబనియెటి । జ్వరము జనించియు । మరణంబనునొకా ।
మత్తులో యుంటిని ॥లక్ష్మీరమణా॥

వేంకటప్రభురూప । వేదపరాత్పర । శంకరుసేవక । సాధుసుపోషకా
॥లక్ష్మీరమణా॥

ధరతాళపురామందున । నిలచిన । దాతవు హనుమద్దాసుని నేలిన
॥లక్ష్మీరమణా॥

ఫీల్ రాగం. మోడిపాట. ఏకతాళము.

శ్రీనాథా కరుణించరా - అను వర్న మెట్టు.

ప॥ గురురాయా । కరుణించరా నీ । మరుగూ జేరినాడనూ ॥గురు॥

చ॥ నాపాపాములన్ని । ద్రుంచుమీ । నీపాత్రిపూజేర్చి బ్రోవుమీ ॥గురు॥
తల్లిదండ్రి వీవె యంటిని । కల్లగాదూ । నమ్మూకొంటిని ॥గురు॥
అల్లకృష్ణూడ వీవేగా । యిల నన్నూ । బ్రోవరావుగా ॥గురు॥
అక్కజముగా మరుగూ । జొచ్చితీ । మక్కువతో బ్రోవుమి త్తరీ
॥గురు॥

జననమరణావనాధీ । యందూ జనక । మునిగీదేలుచుంటిని ॥గురు॥
అహామా వర్తన దుల్పియూ । యిహాపర । సౌఖ్యమిచ్చి బ్రోవుమా
॥గురు॥

మాధావారాడ్వార్ని ధీ । యిందునీభా । వేంకటేశ్వరా ॥గురు॥
హానుమద్దాసూనీమొరా । విని । యాదారించూ ప్రభువరా॥గురు॥

గీ॥ యెరుక పరిపూర్ణముల రెంటి ♦ నెరుగజేయు
సట్టి శ్రీవేంకటేశ్వరు ♦ నంఘ్రియుగము
పూజసల్పుము నెపుడు బ్రి♦పూర్ణమతిని
శంకలన్నియు విడిపోవు ♦ నింక నీకు.

మలయమారుతరాగం — ఏకతాళము.

జన్మ మెందుకు । భక్తిలేని నారా — అను వర్ణమెట్టు.

ప॥ యిట్టిజన్మమూ । యెట్లూగలిగె మనసా ॥యిట్టి॥

అ॥ మట్టూమీరి యిట్టీ । వట్టీ మాయలాలో । పట్టూబాడి గురునీ
గుట్టూ దెలియలేని ॥యిట్టీజన్మమూ॥

చ॥ మాయ్యాలోజిక్కా-కా । మహనీయులను గొలచీ । న్యాయమైన
పరమూ । నందాలేనిబొంది ॥కిట్టీజన్మమూ॥

యోగులా మనుచూ వి । యోగామూ దెలియూకా । రాగాద్వేష
మూలా । రంతూలాడుచుండే ॥యిట్టీ॥

సంతతంబు గురునీ । స్మరణా జేయుచున్నా । చింతా దీర్చి నిన్నూ ।
చెంతా జేర్చి బ్రోవ్రూ ॥యిట్టి॥

విపులమాధవరాజూ । వేంకాటేశ్వరు నెంతో । చపల ముడిగి భక్తి
సలుపనేరనట్టీ ॥యిట్టీజన్మమూ॥

హనుమద్దాసుపల్కూ- । లాదారించి నీవు । మనసూన నిజతపమూ।
మానాకున్న చాలూ ॥యిట్టీజన్మమూ॥

హిందుస్థానితోడిరాగం — ఆదితాళము.

ప॥ శ్రీవేంకటేశ్వరా । సేవకూని గావరా ॥శ్రీవేంక॥

అ॥ శ్రీశంకరా కృష్ణా । శీఘ్రిమే బ్రోవ్రుమూ ॥శ్రీవేంక॥

చ॥ వనమూన నకాృమూకూ। వశమై గజేందుృడూ। పనిబడి వేడా
తా। ద్బాధాను బాపినా ॥శ్రీవేంక॥
దశమూఖు బాధాలకూ। తాళలేక వేడుచూ। నశమా విభీషణునీ।
వసుధీశు జేసినా ॥శ్రీవేంక॥
త్రివిధదీక్షా లెసగా। త్రిప్రసాదా మూసగీ త్రివిధ। త్రివిధాత్రి
వీధా। త్రివిధాము దుల్పుమూ ॥శ్రీవేంక॥
పంచభూతాముాలకూ। పరు డంబరీషునీ। వంచానసల్పినా। వాని
నుక్కడించినా ॥శ్రీవేంక॥
వసుధమాధావాన్వయా। వనధికై రావాహితా। భుృశమెుప్ప హాను
మద్దాసా। పోషాక సర్వేశ్వరా ॥శ్రీవేంకటేశ్వరా॥

దర్బారురాగం — ఆటతాళము.

ప॥ గురునీ స్మరియించావె మనసా నీ దు। ర్గుణమూలు బాయూనే
మనసా ॥గురునీ॥
చ॥ గురునీ స్మరియింపూచూ। పరిపారివిధమూలా। పరుగూలొందిన
నీకు। పర మెటుల ఘటియించు ॥గురునీ॥
యెంతాజెప్పిన విన వదేలా లక్ష్మీ। కాంతూడే గతియనవే చాలా।
చింతలన్నియు మానీ। యెంతో వేడుచున్నా। తంతాృమా యెరు
కాబ్ధి। దాటించు నవలీలా ॥గురునీ॥
పంచతన్మాత్రిలను గూడీ ప్రపంచామాయెను వినవె మనసా।
పంచావన్నెలుగాకా। మించీ వెల్గెడి పరమూ। గాంచీన నీజన్మ
కడతేరు నిజమూగ ॥గురునీ॥
శంకలన్నియును విడును గాదా గురుడా। వేంకటేశ్వరు జేరరాదా।
పొంక మలరగ నెంతో। కింకారత్వముసేయూ। ఝుంకువిడు మని
హనుమద్దాసూనీ బోృచేను ॥గురునీ॥

సురటరాగం — చాపుతాళము.

ప॥ యింతకన్న సుఖ మేమె మనసా । చింతనొంద నేలా మనసా ॥చి॥

అ॥ సంతతమును శ్రీ కాంతుడె దిక్కనీ । మంతనమున భావంతము విడచితే ॥యింతకన్న॥

చ॥ భేదమేల నీవాద ముడిగి యా । నాదమందు మనసా । మోదఖేద ముల పాదు దుల్చి యే । భేదములేని వివాద మొదలిన ॥యింత॥

పెట్టలేదనియు కొట్టినారనా । చట్ట మేదె మనసా । తిట్టుదీవెనలు పుట్టుగిట్టుటలు । గుట్టుగురునిచే । గట్టిగ డెలసితే ॥యింత॥

నిశ్చయంబనకు కాయమదెప్పుడో । నిలువ కేగు మనసా । చెప్ప లేద విను షోడశిమంత్రము । చొప్పున గనియా । చోద్యము డెలసితె ॥యింతకన్న॥

తప్పకజేయుము ద్వాదశిమననము । యెప్పు డేమరకు మనసా । తిప్ప లన్నియును । చెప్ప కేగు నే । తిప్పలజెందని దిప్పుడె డెలసితె ॥యింతకన్న॥

మాధవరాట్కుల సంజాతుండై । మహిని వెలసే మనసా । మేదిని వేంకటప్రభు గురుసేవయె । బాధ నుంచ దని బాగుగజేసితె ॥యింత॥

ఘుంకృయేలనే హనుమద్దాసుకు । శంకదీరె మనసా । కింకరత్వమును జేసిన పెద్దలు । వంకరయెరుకను । వసుధగూల్చి రిక ॥యింతకన్న॥

హిందుస్థాని తోడిరాగం — రూపకతాళము.

సామగానలోలా మంచి । సమయము గోపాలా అను వర్ణ మెట్టు.

ప॥ మాటవినవె మనసా నీ । మమత లుడుగు మనసా నా ॥మాట॥

అ॥ వాటమాను మనసా గురు । బాట విడకు మనసా నా ॥మాట॥

చ॥ కాయ ముండు ననుచూ న । పాయ మొంద దనుచూ । న్యాయ మార్గమానా నీ । కాయ ముండ బోనా నా ॥మాటవిన॥

నీటిపైని బుగ్గ యిది । నిలువ దనుట యెగ్గా । కోటిమాటలేలా యీా । కూట విడువదేలా నా ॥మాటవిన॥

దేహభ్రాంతివిడచీ యీ । మోహావార్ధి గడచీ । సాహసించి
జూడా । సహపాటి నీకు యాడా నా ॥మాటవిన॥

నిజముగాదు జగమూ నీ । గజిబిజేల వినుమూ । సుజనబృంద
మెల్లా । నిజసూత్ర మంది రెల్లా నా ॥మాటవిన॥

నిక్కమేమి లేదూ నీ । చిక్కుదీసె పాదూ । మక్కువాతో గనుచూ
నీ । దిక్కు నీవె ననుచూ నా ॥మాటవిన॥

మూల మేమి లేనీ । స్థూలంబు వదలుకోనీ । మేలుజెందెదానీ । కీలు
దెలియు పూనీ నా ॥మాటవిన॥

పలుకపలుకు లేని యే । తలపుకందరానీ । చలువవేడిగానీ యా ।
చలనరహితమూనీ నా ॥మాటవిన॥

చింతలన్ని దీరీ యే । చింతలేని దారీ । అంతు దెలుపగోరీ గురు ।
చెంత జేర రోరీ నా॥ మాటవిన॥

వేంకటేశ్వరగురునిన్ । బలువేడ్కమీర గొలువన్ । శంకలను
హనుమద్దాస్యంక । యెరుక దుంచెన్ నా॥ మాటవిన॥

ముఖారిరాగం — ఆదితాళము.

యెపుడు కృపా గల్గునో । యినకులా తిలకా — అనువర్ణం.

ప॥ దశరథరామునీ । దలచవే మానసా॥ దశరథా॥

అ॥ విసు కేలనే మనసా । వినుతిసేయగా రాదా । ససిగాద సేవా
సల్పా । సర్వాంతర్యామీ యైనా॥ దశరథ॥

చ॥ పుత్రులు లేనీ వ్యధచే । మిత్రబంధువులు తానూ । పాత్రులై
హరినీ గూర్చి । పుత్రికామేష్టి వ్రతమూ । పూర్తిగ దశరథుడూ ।
పాలుపొంద జేయూ గల్గె॥ దశరథ॥

మునిజనాసంఘామూను । మొట్టితిట్టుచూ నుండె । ముఖ్యాఖర
దూషాణాలా । మొదలంట దుంచియూ । మునియైనగాధిసుతునీ ।
మోహాయాగమునూ కాచే॥ దశరథ॥

ాతినాతీగా జేసీ । ఖ్యాతినొందినా యట్టి । భూతలనాథుడైనా ।
ురుషోత్తమునీ పాదా । బ్జాతము లెదలో నీతిగా నిల్పుచూ॥ ద॥
శకంఠకుంభాకర్ణా । దండిబలశూరులా । తనయులా పుత్రా
త్రా । తగుబంధువర్గామూనూ । ధరణి కర్పాణాజేసీ । దనుజ
నుజూనీ బ్రోచే॥ దశరథ॥
నిజా మాయానీతా । అలసటా లెల్లా మాన్పీ । ననుజ కపిసేనా
నూ । నవలీల నయోధ్యా । నగరమూ జేరీ ప్రజలా । వగపు
చ్చి పాలించూ॥ దశరథ॥
జనులానూ గావా । దివి నుద్భవంబందీ । దీక్షైన వేంకటగురుడా।
ృనామమునూ జెంది । దీనుడౌ హనుమద్దాసుకు । దెల్పించె నట
బంధములూ॥ దశరథ॥

బేహాగ్ రాగం — ఆదితాళము.

చల్ మోహనరంగా — అనువర్ణమెట్టు.

సా నీతలపు । మానాగదవే । బల్ మోహ మదేల॥ మనసా॥
సా నీతలపుమాన । మహిలోనా నీకుసాటీ । మాన్యాల గాంచ
కబోనా । బల్ మోహ మదేల । మానాకా బూన పాడి
నా॥ మనసా॥
కనీ బోధ నోట । మక్కువాతోటి దెల్పుచు । నెక్కడో
ఏ తిరిగెద వేలా । బల్ మోహ మదేలా । నిష్కామ తనువు
తోడా బల్ మోహమదేల॥ మనసా॥
చాగా యెరుకజగము । మంచీగ నీకు టోచ । పంచాభూత
ె సాక్షి జూడూ , బల్ మోహ మదే । వంచానా లేక నిల్చి
డూ బల్ మోహ మదేల॥ మనసా॥
సామానమెనా । యిలగూడా నిలుచుననుటా । కలయందూ
। కాంచన మేదే । బల్ మోహమదేలా । కలకూ యీ యిలకు
ు లేదే బల్ మోహ మదేల॥ మనసా॥

యావుత్తబట్టబయలె । యేమీ లేదనుచు యెపుడు । యేమారా కాను నుడువు చాలా బల్ మోహా మదేలా । యెరుకాకూ చోటు లేదూ యాడా బల్ మోహా మదేల॥ మనసా॥

మూలంబూ లేనీ గుర్తూ, మేలూగా నెరుగు తనువు । నేలీలా నెరుగ లేనె లేదూ, బల్ మోహా మదేల । చాలూగా తెలుసు కొనుట మేలూ బల్ మోహా మదేల॥ మనసా॥

మెప్పైనా ద్వాదశీనీ । చెప్పాకా గురుడు జెల్పా । ఛప్పానా తెలిసి దెలివి లేకా బల్ మోహామదేల । యిప్పాడే యేమిలేకపోకబల్ మోహామదేల॥ మనసా

సంతాకూటంబె యెరుకా । యింతే నే తెలుసుకుంటే । నంతాలో లేకపోవ్వా గదరా బల్ మోహా మదేల । చింతేలా మేను లే దను కోరా బల్ మోహా మదేల॥ మనసా॥

మహినీ శ్రీమాధవరాజూ । మహనీయు వేంకటపభునీ । మానా సామందు నిల్పి వేగా బల్ మోహా మదేల । మాటాడాకున్న మేలే బాగా బల్ మోహా మదేల॥ మనసా॥

లేకా నే లేనేనానీ లేదే । నాచోటు యానీ ! లేనికల్లా లేనిపాట బాడీ బల్ మోహా మదేల । లేనివాడై హనుమద్దాసు లేడె బల్ మోహా మదేల॥ మనసా॥

గీ॥ ఆయుధమ్మును లేక ని । రాయుధముగ । బవరమందున నిల్చిన । బంటుభంగి । కష్టదినములు ఘటియించు । కాలమందు । ధనము లేకున్న దుఃఖంబె । దాల్చు బుధుడు॥

మనసు బుద్ధి సంవాదం.

నాదనామక్రియ రాగం — ఆదితాళము.

మగడ నీ కేల యీగండుతనమూ అను వర్ణ మెట్టు.

ప॥ మనస నీకేల యీవెర్రితనమూ । నీజూటభాటవేషమూచె । నా కేమి భయమూ । నీకేల యీవెర్రితనమూ॥ మనసా॥

చ॥ పొద్దూ పొడనక మున్నె। పెద్దాభారము బూని। గద్దాచందము దిరిగ దేలా। మందబుద్ధీలో దూరూ టదేల॥ పెద్దలాహ్యాల దూషించ మేలా। కొద్దిగొప్పా నెంచక దిరుగుటేల। బుద్ధిమంతూల తూలేదవేలా। కర్మబంధంబులో జిక్కి దుర్మరణ మొందూట
॥నీకేల యీవెఱ్రి॥

మేడీపండూబోలు। చేడేదేహాలాకై। వాడావాడలు దిరుగనేలా। దొడ్డమోహవార్ధిలో మునిగి చాలా। యెడ్డెదేహంబు విడనాడ వేల। చెడ్డస్నేహితుల గనుచుండ వేలా। మొండిమొద్దూల సేవించి గోల। పడ్డ లాభంబు నీకేమి మేలా। గడ్డిపాపైన చవిజూచి కడు కష్టమొందూట నీకేల॥ యీవెఱ్రి॥

యెన్ని జెప్పిన వినక। వున్నా వొస్తువు జూడ। నెన్నా డెరుగావూ దుసీలా। మున్ను యెన్నో జన్మలందు చాలా। గన్నఘున మేమొ జెప్పా జాగేలా। పన్నుగడలేవొ తెలిసుండి చాలా। అన్న నీ కున్న పోకాడ జూడ। లన్ని మన్నన్నమాటాలు జూడ జన్మ। లెన్నొనో సాటాగలేరా। అన్ని యన నేల నా మాట। నన్ను సారించి వినవు నీకేల॥ యీవెఱ్రి॥

మాయగదా లోక। మాయాచె యిల్లాలు। మాయగదాజూడ తనయులు। న్యాయభావామ ధాన్యాదిధనములు। వెయ్యి వేలైన గనరావు కోటలు। నెయ్యి యిల్లన్న రీతౌను తోటలు। కాయ మేరీతి నిలుచూ నీమాటలు। అయ్యొ నీరాక పోకాడ యేకాడ మన్నానో నీకేల॥ యీవెఱ్రి॥

నిండీయున్నా మురికి। కండాదేహమూలో। నుండే మర్మము దెలుపలేదా। ఛండివానాసల్ గనకుండ లేదా। మొండి యీ ప్రాణత్రియ మిడువ లేదా। దొడ్డకోటా లేదును గూల్చలేదా। దండినదులామూటెని ధాట లేదా। బండసరియైన శత్రూల ఛండీ వేసీ యుండి। కొండాలో నున్నా యీ। కుండాలేందుకని గంటి

నా కేలనే వెర్రితనమూ । నీచీకాకు విడజేసి చిదూ్రిపు
నా కేల॥
గనుమూ॥

పంచాభూతామూల । పంచాశక్తూలాతో । పంచాకోశాల్ గాన
లేదా । మించి పంచాకర్మల డెలియరాదా । మంచిజ్ఞానాపంచక
మరయ వాదా । నంచి యిందీ్రియంబుల నణచలేదా । గాంచ
ముదా్రి లై దింట మేలు రాదా । దుి్రంచ యెరు కేడ నీల్వాదు
గాదా । సంచితంబూల నందాక సర్వంబు తాగాక । యెంచా
వె్రరి॥
శక్యముగాని యేకాము నొందీన నా కేలనే॥

మిథ్యాగదా జగము । తథ్యామ స్వప్నాము । నిద్దామె సర్వశాస్త్రం
బులు। పెద్దగద్దేసుమీా యెరుక వింతలు । హద్దు గనలేకయున్నార
పెద్దలు । వద్ద నిండున్న యాపూర్ణసౌజ్ఞలు । కద్దు ననలేని గనరాని
కొనలేని యీాగుర్తు।గన సంతసంబాయె ఘనులేమొ యనుకొనుట
వెర్రిత॥
నా కేలనే॥

దృశ్యాదృశ్యామాయె । దృక్కులో దృక్కాయె । వేశ్యా
సౌఖ్యంబె యెరుకచేతలు । గాని హాశ్యామహా విను దీని పుట్టుట ।
లేని భాష్యాలె గద దానిగుర్తులు । కాని నభపుష్ప మంచనిరి
వేత్తలు । గాదు విద్యుల్లేఖె యనిరి మాన్యులు । లేనికుక్కుట
దుగ్ధం బనిరి వీరులు । కాదు మేడిపుష్పా లనిరి భావ్యులు । జూడ
యాడాలే దనిరి పెద్దలార్యులు । గూడ యేడూ సంద్రిముల మధ్య
ఆడీడ గనుపించి । గనుపించ కేడాకు బోవూనో । యీాశేడుజగము
వెర్రితనము॥
లలో నా కేలనే॥

పరిపూర్ణమందూ యీా । యెరుకున్న దనుకొనిన । పరికించ ఫల
మివ్వరాదా । ధర సరిగా నిల్వాబోదుగాదా । సురవరులా స్వప్న
మంతెగాదా । మరు గెరిగించ తెలిసుండరాదా । చరచరమూలు
యెరుకౌను గాదా । స్థిరపదమే యీాయచలంబు గాదా నీ । వరసీ
యెరయాకున్న । యమనస్కమే యాను నావాలి పై మాట । నాడే
వెర్రితనమూ॥
టందుకు రాదు । నా కేలనే॥

వసుధా మాధవరాజు । వంశాబ్ధిచంద్రుడా , వరవేంకటప్రభువు లేడా । వారిచరణములు సేవించి వేడా । మరణజననాము లెడ బాప రాడా । భక్తవరులాసాలిట వేల్పు గాడా । యుక్తియెంతో నేర్పు జూపు మూఢా । భక్తిమక్కువతో జేయించు గాఢా , వ్యక్తిలో నినుముంచు ప్రౌఢా । సక్తిగ జూపూడి హానుమద్దాసూ । నాకు దేహీదేహాము గాని తెర విప్పుడెల్పిన । సోహామభావామై నుక్కిసుప్రక్కకున్న । నాకేలనే వెర్రితనమూ నీ చీకాకువిడజేసి చిదూప్రపుగనుమూ॥ యీవెర్రి॥

జంఝూటిరాగం — ఆటతాళము.

ప్రాణనాయకా దీనజన శుభదాయకా- అను వర్ణ మెట్టు.

ప॥ మాాయ మీాలెడీ । మరుగు గనవే మానసా॥ మాాయ॥

అ॥ మాాయ యల్ల జగమ్ములు తనమహిమజూవుచు ముంచెగా॥మాాయ॥

చ॥ పంతముబూనుకా । పరమగోప్యము జెందకా , సంతతము శ్రీగురుని దలచీ । చింత దొలగెటి సూత్ర మెరుగక । దంతివిధమున విరప్రీగుచు । దంభ మెక్కువ జేసెయీా॥ మాాయ॥

దేహాము తానయీా । దేహి సంబంధించి యీా । మోహారూపక మెనజగమును । వ్యూహాతో గల్పించి చివరకు । దేహి దేహాము విడచి తా నెటు , నేగునో గుర్తించియూ॥ మాాయ॥

అండముమొదలుగా । పిండాండమును తాజేసెగా । అండపిండాండములును బ్రహ్మాండమంతట నిండి తానే । యుండి యెన్నో పను లమర్చుచు । మండిపోవు టిదేమొ యీా॥ మాాయ॥

కోటిసూర్యులా । దీటుగా కనుమించిలా । మాాటిమాాటికి సృష్టి వృద్ధియు । బాటదప్పక జేసి లయమై । మేటిగా శ్రీహారిని గానక చేటు నొందుచు నుండె యీా॥ మా యు॥

మంతనమందు నా । మార్గమును పొడజూచినా । చింతలనె కోట
లలో జిక్కియు । సంతు దెలసెటి దారి గానక । గంతులేయుచు
చచ్చి బుట్టెడి । వింతజేయుచు నుండె యీ॥ మాయ॥
భేదములేకయూ, ద్వాదశిని జపియించియూ । మోదఖేదములెల్ల
జెందెను । పాటుగా షోడశి యిదే యని। వాద ముడిగియు । పంచ
దశి యను । సాధుసాక్ష్యము వుంచి యీ॥ మాయ॥
బాటను దప్పకా । మేటి నిజగురు జేరుకా । చేటుపాటుల జెందు
యెరుకను । నాటనివ్వ డటంచు దలచుచు । మాటిమాటికి వేంకట
ప్రభు । మాన్యుని సేవించి యీ॥ మాయ॥
వెక్కస మందడే । చిక్కులో బడి గుందడే । గ్రిక్కునా పరిపూర్ణ
మిదె యని । నిక్కముగ గురుసాజ్ఞచే గను, మక్కువతో యీ
హనుమద్దాసుని । చక్కగా వీక్షించి యీ॥ మాయ॥

ఆనందభైరవిరాగం — ఆదితాళము.

ప॥ గోవింద గోవిందా యనవే । కోర్కెలన్ని వీడీ మనసా॥ ॥గో॥
అ॥ గోవిందుని మది, గోరుచున్నయే । గోలలేదుగద, గోప్యం
బుగ శ్రీ॥ గోవింద॥
చ॥ పంచభక్ష్యముల । పాలుపెరుగులతో । పెంచిన దేహము । మం
చిది గాదని॥ గోవిందా॥
దేహపటిమ చెడి, పోవకమున్నే, వూహాపోహణలు, యుడుగక
ముందే॥ గోవింద॥
యింద్రియవర్గము, వేరే చెరించక । చంద్రసూర్యు లెటో । చద
రక ముందే॥ గోవింద॥
పంచవాయువులు, పాదులు తొలగియు, వంచనజేయుచు । వద
లక ముందే॥ గోవింద॥
భూతము లైదును । భోరున లేచిన । దాతువు లెనుకకు, దా
టని పూర్వమె॥ గోవింద॥

యిడాపింగళల । వివర మెరింగియు , చెడుఘోరణి మది । చేరని సమయమె॥ గోవింద॥

నపరిమితం బగు । నతిపైత్యంబున । కఫముక్ కుత్తుక , కంటక ముందే॥ గోవింద॥

మాట లుడుగు నని , మః స్యలు బల్కే । పాటలు చెవులలో నాటక ముందే॥ గోవింద॥

మంచి తార గా । వంచు బల్కుచును । పంచకో బైటనో । పట్టక ముందే॥ గోవింద॥

యేమి జెప్పెదవు । యెటు వెళ్లెద నని । యేడ్చుచు త్రిప్పెటి । వెత లే నప్పుడె॥ గోవింద॥

తులసిదళంబుల । తోయము దెచ్చియు । త్వరగాతనయులు । పో యక ముందే॥

ఆలుపుత్రిలును । ఆప్తులు బంధులు । నయ్యో యాగదు । యనక పూర్వమె॥ గోవింద॥

గోమయంబును । గొబ్బున దెచ్చియు । సీమముగను క్షితి । నెర పక ముందే॥ గోవింద॥

నలుగురు పట్టియు । నారాయణ యని । యలకువ నవనిని । యా పక ముందే॥ గోవింద॥

మస్తక మెనుకను । మరి జొన్నలపై । వొస్తువదీపము । వుంచక మున్నె॥ గోవింద॥

యేడుకట్ల మే । నాలో । బెట్టక । యరుకను చితిలో । వేయక మున్నే॥ గోవింద॥

యెప్పటికైనను । యీలా గా సని । దింపుడు స్థలమున । దింపక ముందే॥ గోవింద॥

కాటిలో తనువును । కాల్చుచుండగనె । కూటని కాకులు । కుడు వక ముందే॥ గోవింద॥

ద్వాదశి మననమె । దొడ్డగ జేయుచు । షోడశి భావమె । శూన్యం.
బనుచును॥ గోవింద॥

పంచదశాక్షరి । పాదుదెల్పుకొన । సంచితజన్మము । మెంచను
లేదని॥ గోవింద॥

వేంకటేశగురు । వీరరూపమును । కింకరతను గని । కీర్తివిస్తరిల
॥గోవింద॥

అహా మొదలియు । యానందము జెందిన । హనుమద్దాసుని । యసం
టిన తనువే॥ గోవింద గోవిందా యనవే॥

దేవగాంధారిరాగం — జుల్మతాళము.

మేదిరా బాలకృష్ణా సాధువర్తనంబు నీకూ - అను మాదిరి.

ప॥ వాదమా మానసా । కాదు లేదంటినా ॥వాదమా॥

అ॥ భేదమే గురుసేవజేయ । పోదటే నీకరములటకు ॥వాద॥

చ॥ ఒద్దికాతో జేరి గురూ । సుద్దులెల్ల వినుచునుండీ । కొద్ది గొప్ప
తెలసి తెలియక । హద్దుమీర కుండరాదా ॥వాద॥

చక్కనయ్యా నాదూ పలుకూ । మక్కువాతో వింటివేనీ ।
నిక్కముభవమరణములను । గ్రిక్కనా వీక్షింపకుందువు ॥వాద॥

తొల్లి గర్భనరకమందూ । తల్లడిల్లి పొందలేక మళ్ళిజన్మ పొంద
ననుచు । మరిమరి ప్రార్థించి వచ్చి ॥వాద॥

చాలు నీసరస మింకా । మూలమంతు గాంచితీనీ । బాలకా నిన్ను
బట్టి । చాలగా బాధింతు జూడూ ॥వాద॥

స్వప్నతుల్యా జగమే యనుచూ । చెప్పి చెప్పి వేసారితీ । చెప్పకేగ
జూచునపుడు । అప్పు డేమి చేయగలవు ॥వాద॥

రద్దివలదూ నీవూ నేడూ । బుద్ధిలో సుబుద్ధి చేతా । పెద్దలు పొడ
గనిన మొర్రికా । రద్దు జేతురు నీదు యఘము ॥వాద॥

పండువెన్నెలకన్నా మిగిలీ । నిండి వెల్గుచుండె దానీ । కుండలాగ్ర
మందు గాంచి । యుండె దేదో తెలియలేకా॥ వాద॥

పాడుగా ద్వాదశీనీ । పద్ధతి యేమరక యుండీ । ఖేదమోదమందె షోడశి । పాడు లేదు లేదు యనినా॥ వాద॥
నాగాంతకవాహన మెక్కే । నాగభూషు నుతులొనర్చే । స్వామి కన్న మిన్నయయిన । స్వామి వేంకటగురుని గొల్చు॥ వాద॥
తళుకుబెళుకూ పలుకూ లేనీ । తత్వమె గని తనను మరచి । బహు ళమావాస్యశశిగ । బరగు హనుమద్దాసు జేరక । వాదమా మా నసా । కాదు లేదంటివా॥ వాద॥

హిందుస్థాని ముఖారిరాగం — ఆదితాళము.

భళిభళీభళీభళీరా శ్రీరామాచందా్రి - అను వర్ణ మెట్టు.

ప॥ నిన్నె నమ్మితీనయ్యా । శ్రీరామయ్యా । నన్నువిడనాడకయ్యా॥ నిన్నె॥

అ॥ నిన్ను నే నమ్మితీ । నీలవర్ణస్వరూపా । కన్ను లెత్తి జూడయ్యా । కరుణించావయ్యా॥ నిన్నె నమ్మి॥

చ॥ సంతతమును నీ । స్మరణజేయూచూ నున్నా చింతలాబ్ధిలో ముంచగా జేరేనా మనసు॥ నిన్నే నమ్మి॥
మక్కువతో నాకూ । చక్కని వ్రూహాలిచ్చీ । గ్రక్కునా । బ్రోవరావా ఘనశాంతా భావా॥ నిన్నె॥
మంచిమల్లెలలోనూ । మరిజాజపూలా నుంచి । వంచన లేకా పూజింతూ । సంచితమూ ద్రుంచూ॥ నిన్నే॥
మరువకా నాహృదయూ । మందిరమూన నిల్చి । మరణజన నములా బాపవా । మహానూభావా॥ నిన్నె॥
కంటికిరెప్పవతుగా । గాచి నను బ్రోవాకున్నా । నంటి నెవ్వారీ వేడకా । నినుగూడుకా॥ నిన్నె నమ్మితి॥
చిక్కచీకాటీ కవలో । చుక్కలకాంతిమించే । చక్కనీ యూపో జ్యోతినీ। సరిజూపీ బ్రోవా॥ నిన్నె॥

యెరుకమరుపూల రెంటీ । నెగరజిమ్మీ వేసీయూ । బిరబిరా
నీస్వరూపాము । భేషూగ జూపు॥ నిన్నే॥
ఖండఖండామూలూగ । గనుపించె బ్రహ్మాండామూ । యుండదు.
నిజా మనూచూ । చెండూచూ డెల్పా॥ నిన్నే॥
మేనుమూలంబులేకా । మిక్కిలి వెలిగీ మలగా । దేనిని జెంది
యుండూ , దె హెచ్చట నుండూ॥ నిన్నే॥
యిలలోన నీరూపూ । వేంకటగురులే యనుచూ । వేనోళ్ళ నుడు
వూచుంటీ । విడువబో కంటీ॥ నిన్నే॥
డిక్కెవరు హనుమద్దాసుకు । నిక్క మీవసుధయందూ । వెక్కస
మెందుకయ్యా । విడువాలే నయ్యా॥ నిన్నే॥

నాదనామక్రియరాగం — ఆదితాళము.

తనయ నే నెటూ లోర్తురా — అను వర్న మెట్టు.

ప॥ యెచ్చటా నుంటీవో । వోగురూరాయా నీ॥ వెచ్చట॥

అ॥ యెచ్చటా నుంటివో । స్వచ్ఛమా రూపముతో । వచ్చి నా
కనులాపడ । వుచ్చరించూచూ నున్నా నీ॥ వెచ్చటా॥

చ॥ భూమియగ్ని వాయు । వాకాశజలమూలూ గాకా । స్థావరా
జంతూజాలా । సర్వస్వరూపూడా వై నీ॥ వెచ్చటా॥
సకలవృక్షములాయందూ । సర్వపర్వతమూలాలో । చలనరహితూ
డావై । చెలియించుచుండి నీ॥ వెచ్చటా॥
సకలవ్యాపకుడా వై నా । వికలత్వమొదలింపా । నిక రావే గురూ
రాయా । నెలమి నక బోధివాకుండా నీ॥ వెచ్చట॥
అంత నీరూపా మానీ । సంతతము నమ్మీయుండా । యింతేమి
పాపమో । యిట నన్ను యీడ్చి తెచ్చి నీ॥ వెచ్చటా॥
వేంకటగురురూపమునా । శంకోదలి వైకుంఠ నగ । మింక వీడి
రావా । హనుమద్దా స్నిగుల బోధినకా నీ॥ వెచ్చట॥

శ్రీ విభవనామసంవత్సర ఆశ్వీజ బ ౩౦ సోమవారం పగలు 2 గంటల సమయమున వైకుంఠము కొండపై నిల్చి వేంకటేశ్వర స్వామి నా గురుస్వరూప మటుల బొడగన మనవితో సమర్పించుకున్న కీర్తన.

దేశీయతోడిరాగం — రూపకతాళము.

గానలోలా గావ వేమిరా — అను వర్ణమెట్టు.

ప॥ నిన్నుజూడా నోపవైతివా । వో గురురాయా॥ నిన్ను॥

అ॥ నిన్నుజూడా నోపవైతివ । నిఖిలభువనసంరాక్షకా । కన్నులిచ్చి మార్చిబూనుట । కారణ మేమో దేవర । గనుగొన నే నోపుదునా॥ నిన్ను॥

చ॥ నీదుస్మరణజేయుటాకై, నిల నుద్భవింపజేసి నన్నూ । నెల్లదుఃఖం బొనరింపా । నేమీ న్యాయము నీ కిది । నిర్గుణ నిరంజన హరి॥ ని॥

కట్టెలేక పిడక లేక, నెట్టు నిల్వదో యగ్నియటులె, చట్టువలెను నాదుతనువు । గట్టిగ నిల్వకయున్నా । నెట్టుల నిన్ జేరుదునో॥ ని॥

పాదనేత్రిపాణిచెవులే । పనులు జేయ గల్పించితో । బాగనుంచు వాటిబలము । భవమొందను నే నిక వో । భయరహితా భవ ఘారణా॥ నిన్ను॥

తొల్లి నాదుజన్మంబులె, కల్లగావ నుల్లసిల్లా । నెల్లవేళ నిల్చి భ్రాంతి । చెల్లను జేయక దానిని । మెల్లగ దీసేసితినో॥ నిన్ను॥

మాధవరాజోత్తమ యీ । మహిని వేంకటేశ్వరప్రభో । భేద మేల హనుమద్దాసుని । ప్రేమతో బ్రోచి నీయం । దేమర కెప్పుడు నిల్పా॥ నిన్ను॥

విభవనామసంవత్సర ఆశ్వీజ బ ౩౦ సోమవారం సూర్యగ్రహణపర్వము లగాయతు. కంఠ్లకు పూర్తియైన మసక లేర్పడ యీ దాసుడు శ్రీగురుమూర్తిని ధ్యానముచేసి వ్రాసుకున్న కీర్తన.

మధ్యమావతి రాగము — ఆదితాళము.

మాధవామామామాకుందారదనా — అను వర్ణమెట్టు.

ప॥ కృష్ణానీవేలారావె । కృష్ణా దేవాకీతనయా॥ కృష్ణా॥

అ॥ కృష్ణకృష్ణ యని, కోరి పిలిచితే । కష్ట మేల నను గాంచి పలుకుటకు॥ కృష్ణా॥

చ॥ నీలాస్వరూపా దివ్యాతేజా । నిం కేల జాగూ, పాలూమీగాడా దె
స్తేదేరా । నీ కేలూ జాచీ చాలూ చాలానీ మొక్కావేరా । నీ
లీలా సూపూ బాలా శ్రీవేణుగానలోలా, మేలుచూపి భవ
జాలము ద్రుంచను । మూలమీవెగద ముద్దులకృష్ణా॥ కృష్ణా॥
కన్ను లిప్పాకామున్నె వేగా, చన్నాబా లివ్వా । నిన్నా భూ
తాకి జేరరాగా । తిన్నాగాజూచీ । మిన్నాకుండీనా దానవి బాగా ।
అన్న త్రాగు మని । చన్ను లివ్వగా, చన్నుగ్రోలి దాని గ్రి
న్నన జంపిన కృష్ణా॥ కృష్ణా నీవేలా॥
మూడూనెలాలా । పూర్తివయ్యా । ఛండీ శకటూనీ, పిండీగ
భూమీ బడదన్నియూ । యాడాదీరాగా, మండీ తృణావర్తుని
మెడ చీల్చియూ । బండా నీ గట్టా । దుడీ మద్దూలా ధర
గూల్చియూ । మెండుగ గోవుల మేలని గాచుచూ । మొండి
బకుని జీరి । తుండలుజేసినా కృష్ణా॥ నీవేలా॥
దాటీత్రికూటస్థానసూటీ । దప్పాక నిన్నూ । నాటీ ననుదినమూ
గొలువా మేటీ । వాటీగా నీదూ పాదాపద్మము లందెలు నేబెట్టి ।
మాటీకి నీదూ మహిమా నే కనులా జూచీ యిట్టి । బాటతప్ప
కను బాగుగ గొల్చుచూ । తేటగు హారతి తీవ్రిత నివ్వా కృష్ణా॥
వర్ణానా జేయూచూను నీదూ । కర్ణంబులాకూ । భర్మంబు
జోడూ । బెట్టితిగాదూ । కంఠంబూనందూ । కంటే కాసూలూ
నిడగ వాదూ । మర్మం బదేలా మొలకూ । మొలత్రాడూ వుం
చితిరాదు । మణులా కిరీటం । మస్తాకమందూ నిల్పితి లేదూ ।

రట్టుజేయుచును । గట్టిగ నిల్వా నిక । కొట్టితిట్టితినె నెట్టితినె శ్రీకృష్ణా॥ నీవేలా॥

దాసాహ్వ త్కమలాపురనివాసా । సంతాతా సుప్రికాశా । శ్రీగురూవేంకటేశా । దోసా మేమయ్యా । దోసీ లొగ్గితీ నీకు యీశా। వేసాటామాన్పా క్లేశా । భవబంధావినాశా । ఆశపాశముల దీసి వేయు నీ దాసుడ। హనుమద్దాసుని నేలను కృష్ణా॥ నీవేలా॥

జంఝూటిరాగం — ఆదితాళము.

చల్ మోహనరంగా — అను వర్ణమెట్టు.

ప॥ పను లున్నా వనుచు మిమ్ముల । పలుమారూ సౌజ్ఞజేయా పంతం బాదేల । పక్కకు జేరా. వోగోపికలారా । పరకాంతాగూడ మేలనుకోరా॥ పనులున్నా॥

చ॥ పణతూల్లా జూచి యింతా । పలచానా జేయబూనా । పదముల కూ పైన మబ్బెనయేరా । వోముద్దులకృష్ణా పణతులమే మాతో పనిలేదేరా॥ పనులున్నా॥

పను లేమీా గల్గకున్నా । పల్కేమీా లేదటంచూ । పతిసతులా జూడకుందుర యేమే । వోగోపికలారా । పరభావా మేము దెల్య రదేమే॥ పనులున్నా॥

యేమేమీా మించిపల్కా । యిలలో నీమాటలన్నీ । యిల దోచీ నెటుల జేరెద వోయీా । వోముద్దులకృష్ణా । కలపోల్కె కాంత సుఖ మనవోయీా॥ పనులున్నా॥

కలలో గన్పట్టు కాంతకు । యిల కాంతా కెంచిజూడా । యేమేమీా హెచ్చుతగ్గులు లేవా । వోగోపికలారా । యిల కాంతా నెంచ గూడీ పోవా॥ పనులున్నా॥

గూడపూమం చను టదేమో । గుట్టూ దెల్పాకయున్నా । గోప్యా సౌఖ్యమ్ము నీ కెటుగల్గీా । వోముద్దులకృష్ణా । గోపీవల్లభులు గాంచెదరేమో॥ పనులున్నా॥

గాంచాగల్గాన దేమొ । గనుగొన్నా నిల్చే దేమో । ఘనవేంకట
గురుడ నం చని వినరే । వోగోపికలారా । ఘట్టిగా నన్ను జేరా
లేరే॥ పనులున్నా॥
జూటామాటాలు గావ్రా । జూపూడీ హనుమద్దాసుని । సూటి
దప్పక బోధించినవాడా । వోముద్దులకృష్ణా । సుఖమేమో జూపి
నిల్వా వీడా॥ పనులున్నా॥

జంఝూటిరాగం — జుల్మతాళము.

మానరయ్యో మానరయ్యో — అను వర్ణమెట్టు.

ప॥ హరిహరా యనవె మనస । యనిశమూ యేమరక నీవు॥ హరి॥
అ॥ హరిహరులకు భేదమనెడి అల్పజనులపొందు జేయక॥ హరి॥
చ॥ భుజగశయనూ డనగ నెవడో । భుజగభూషుం డెవడో వీరి ।
నిజము దెలియనట్టి సుజన । బృందామూతో కలసిమెలగక॥ హరి॥
వైష్ణవమత మెక్కు వనుచు । వాంఛతో చక్రాంకితముల । వరు
సగాను వేయుశ్రేష్ఠ । వరులచెంత జేరక నీవు॥ హరిహరా॥
విష్ణ్వీశ్వరభేద మున్నా వీరవైష్ణవం బదేమొ । సృష్టిస్థితిలయపను
లకు చోద్యం బగు నెవ రుందురో॥ హరిహరా॥
హరిని గొల్చేభక్తులకూ । అన్యభేద మెటులగల్గూ । సరసంబున
భూతదయా । సరిజూడని జనులగూడక॥ హరిహరా॥
అంతవైదీకంబెగదా । మంతనమున తరచిచూడా । వంతులకై
స్వయంపాకము । వొండితినే దొరల గలయక॥ హరిహరా॥
శివమతమే మాదిగొప్ప । శివశివ హరి దలచ మనుచు । శవము
లావలె నోరుమెద లని। శైవజనులగూడి చెడక॥ హరిహరా॥
పంచరంగులరాతిగుండ్ల । పనివాండ్లే జేసియుండా । మంచిదీశ్వర
లింగ మానీ । మమతతో ధరియించబోక॥ హరిహరా॥
చేతిలోనా నిల్పి లింగము । చిత్తమునకు సిద్ధిలేకా । రాతి గడుగ
నీరు దాగె । నీతిపరులస్నేహముంచక॥ హరిహరా॥

మతభేదము లుంచక నీవు । సతత మెంకట గురువు దెలిపిన ।
హితమా ద్వాదశినియందు । యేహొద్దును గలసియుండియు॥హరి॥
యిప్పుడూ మరెప్పుడైనా । యెన్నకు హరిహరులభేదము । చెప్పి
నాడు హనుమద్దాసుడు । యెప్పుడు యిది మరువక నీవు॥ హరి॥

బేహాగ్ రాగం — ఆటతాళము.

పరమేశ రక్షించవే పాపవినాశ — అను వర్ణమెట్టు.

ప॥ స్థలమేదో దెలియలేవే మనసా నీవు॥ స్థలమేదో॥

అ॥ స్థలమేదో దెలియా । స్థిరమేదె నీకూ । నిలనమ్మిదిరుగుచున్నా ।
నిశ్చయముగా॥ స్థలమేదో॥

చ॥ ఆరింటిగెలచీ । యారింటివిడచీ । యార్గూ రెటుల నేగిరో । యదె
స్థిరమె యనక॥ స్థలమేదో॥

అయిదూనమ్మకనూ । అయిదు నివుగాకా । అయిదింటిజూచి విడ
కా । యానంద మొందక॥ స్థలమేదో॥

మూటీని విడచీ । మూటీని గెలచీ । మూటీలో రెండుగాకా ।
మొద లెరుగలేక॥ స్థలమేదో॥

రెంటిజూడకనూ । రెంటీనంటకనూ । రెంటీసందున నిల్వకా ।
రేబవలుగాకా॥ స్థలమేదో॥

వకటి నమ్మకనూ । వకటీ వొప్పకనూ । వకటేమి గానీ దనీ । వద
లక యున్న॥ స్థలమేదో॥

జాతీని విడకా । జాతీ నేమరకా । జాతీభేదము లుంచకా । జాతంతు
గనకా॥ స్థలమేదో॥

మాధావరాజూ । మావెంకట గురుని । మరిమారీ గొల్చు
చున్నా । మర్మంబు గన్నా॥ స్థలమేదో॥

ఆ రైతోడుతనూ । హామమన్నందు నీవూ । రక్తితో నిలువకున్నా ।
రాకున్నా యున్నా॥ స్థలమేదో॥

జంఝూటిరాగం — ఝుల్మతాళము.

నరకబాధ కోర్వజాల నోపరాత్పరా — అను వర్ణమెట్టు.

ప॥ గర్భనరక మందజాల । నిర్గుణాకరా యీ । దుర్భరంబు గీసివేరా హరాహరా నే॥ గర్భనరక॥

అ॥ గర్భనరకముంచీ నా । యార్భాటంబు దుంచీ నీ । దర్భస్థలము కంచి బల్ । నిబ్బరంబు వుంచి నే॥ గర్భనరక॥

చ॥ యెంతో వేడినారా నా । చెంత నిలువ వేరా నీ। కెంతో పంతమేరా నీ । యంతు దెలియ లేరా నా । చింతదీర్పవోరా యీ। దెంతో భారమేరా నే॥ గర్భనరక॥

మాయదేహమయ్యా నా । కాయ ముండదయ్యా యీ। న్యాయమా మాదు నయ్యా నర్ । బాయకుండ నయ్యా యీ । సాయ మీవు జెయ్యా । వెయిసార్లు మొక్కనయ్యా నే॥ గర్భనరక॥

పచ్చిచర్మపుతిత్తి । పసలేని తనువు యెత్తి నే । వచ్చి నిన్ను బత్తి యొనరించకున్న మిత్తి । నర్ బాటి దుంచె కత్తి నే॥ గర్భనరక॥

యొంటివాడ నంటి నన్నంటి యుండ మంటీ ము। క్కంటి వేల్పు నంటి నా।యింటికే రమ్మంటి నిక్ । నంటి నిల్పు మంటీ నే॥ గర్భ॥

మోహవార్ధి ముంచ యీ । దేహము నా కుంచా నీ । స్నేహ లేమొ గాంచా నా।కూహ లేదు మించా నా । సాహసంబు దెంచా । సరిదైన మీవే నెంచా నే॥ గర్భనరక॥

ఆర్తజనులపాల యిక ర్తవా సుశీలా నీ । కీర్తనలే చాలా నే । నర్తన జెయ్యాలా నా । వర్తన యేమూలా । నర్తించమనో సిలీలా నే॥ గర్భనరక॥

దండివాడవుండీ నీ । యండ జేర్చకుండీ యీ । కొండితనమే మండి యీ । రండి మొరుక ఛండి లేకుండ చేయరాండి యము । దండ కోర్వ నండీ నే॥ గర్భనరక॥

వేంకటగురురూపా దు।స్సంకట హరదీపా నీ। కింకరుని రాపా
యే। వంకలేదు భూపా నీ। పంకజముల జూప। పని చాలులే
ప్రీతాపా నే॥ గర్భనరక॥

చూపు నీదు శక్తి నీ। ప్రాపు నా కనురక్తి నన్ను। లేపి నీదు
భక్తి నే। జేయు మంచి వ్యక్తి హాను।మప్ప కొసగు ముక్తి। హరి
హరి లేదా। సక్తినే॥ గర్భనరక॥

శ్లో॥ సప్తకోటిమహామంత్రా। చిత్తవిభ్రమకారకః
ఏక ఏవ పరో మంత్రో। గురు రిత్యక్షరద్వయం.

మధ్యమావతిరాగం — ఆదితాళము.

పుష్పాలు ముడిచేటి పుణ్యాత్ములారా — అను వర్ణమెట్టు.

ప॥ యీయిల్లు నమ్మాకే। యిల వెర్రిమనసా॥ యీయిల్లు॥

అ॥ యిల్లూ నమ్మిన నీదు। హితు లేరె మనసా ఛీ॥ యీయిల్లు॥

చ॥ ఏకో నారాయణునీ। యెన్నావె మనసా। యెన్నినా నీజన్మ।
సునసిన్నె మనసా ఛీ॥ యీయిల్లు॥

నేత్రయుగచలనామూ। నిలుపావె మనసా। నిలచీన నీ వెందూ।
నిలువావే మనసా ఛీ॥ యీయిల్లు॥

నాతల్లి నాతండ్రి। నాతాత లవ్వా। నాభార్యా సుత హితూలు
నవనీలో గలరా ఛీ॥ యీయిల్లాలు॥

అష్టా పుష్పము లాతో। యర్చించు మనసా। నిష్టాగ పుష్పంబు
ల।నీకూ దెల్పెదనూ॥ యీయిల్లా॥

హింసా జేయకు ప్రథమా। యీపీత పుష్పా। కంసారికర్పించి।
కడురోయు తనువూ ఛీ॥ యీయిల్లు॥

యింద్రియ నిగ్రహామె। వెదకూ రెండవదీ। వెదకి యీపుష్పంబు।
విజ్ఞాన కొసగీ ఛీ॥ యీయిల్లు॥

సర్వాభూతములా దయ । సల్పూ మూడవదీ । సాంబశివ్వూని వేడే ।
సరసూన కిచ్చీ ఛీ॥ యీాయిల్లు॥
నాల్గో పుష్పంబౌను । ననయూము క్షమయూ । ననీత-చోరునాకు ।
నందించి మొృక్కీ- ఛీ॥ యీాయిల్లు॥
శాంతాపుష్పం బైదు । చింతేల మనసా । మంతానంబున వేగ ।
మాధవున కొసగ ఛీ॥ యీాయిల్లు॥
దానాధర్మం బేల । దమ మారో పువ్వు । దానామర్మము దెలసి ।
ధర్మంబె యొసగీ ఛీ॥ యీాయిల్లు॥
తర్కించ పనిలేదు । తప మేడొ పువ్వూ । తర్కించకు గోవిందుకు ।
తత్కాల మిచ్చీ ఛీ॥ యీాయిల్లు॥
యిడుమూ లెన్నొచ్చీన । విడకూ సత్యంబూ । యిదే యెన్మిదో
పుష్పం । బెయ్యేల మనసా ఛీ॥ యీాయిల్లు॥
యీాపుష్పములతోడ । యింపూగ గురునీ । యేపార్చిద్దు పూజిం
చుచు । యిహభ్రాంతు లొసగీ ఛీ॥ యీాయిల్లు॥
అచలూ లెల్లాదూరో । అతిజీవుల జంపా । అన్నీ జీవులె యూత్మ ।
యతడే దేవుండూ॥ యీాయిల్లు॥
మతభేషజములతోడ । మడిగట్టితి ననుచూ । వెతజెందె జీవులాను
యిన్నీ నీళ్ళీయవా ఛీ॥ యీాయిల్లు॥
కన్నాది తిన్నాది । విన్నాది సున్నా । వున్నా దేమో జూడు వట్టిది
మెరుకా ఛీ॥ యీాయిల్లు॥
అభిమానమ్మూలు । జ్ఞానాగ్నిలో వేల్చీ । యూవాలిముచ్చాటలు ।
యేలే గమనించా॥ యీాయిల్లు॥
తరువూలు నా లైపుడు । తనకూ లే వనుచూ । తప్పాక షోడాశి ।
తలపూ గమనించీ ఛీ॥ యీాయిల్లు॥
నాలూగుచేతూల । నైక్యంబు జేసీ । నామారూపగోత్రాములు
నట్టేట గల్పీ ఛీ॥ యీాయిల్లు

వేంకాటగురుడైన। యీాద్వాదశి యుండే। యేడే హనుమద్దాసు।
వెదకీ జూపించా ఛీ॥ యీాయిల్లు॥

ఉ॥ నీదయ గల్గగాదె యిపు ♦ డెన్ని యపాయము లుద్భవించినన్
పాదును లేపి వాటి నెటొ ♦ బారగదోలితి వాగదయ్య నీ
మోదము జూపి యిప్పుడె మ♦మ్ముఁ దయ నేలగ రాదటయ్య నీ
పాదములన్ నుతింతు కడు♦పాపుడ గాను నృసింహ ధీవరా!

నాదనామక్రియరాగం — జుల్మతాళం.

యోరందకాడ బంగారిమాామా — అను వర్ణమెట్టు.

ప॥ మెరుకగుట్టూ దెలసి చచ్చీ। యెల్లకార్యము లెల్ల జేయ। యేమి
రా యా పాపపుణ్యములూ। వోమాయజీవా। యేవిరా యా స్వర్గ
నరకములూ॥ మెరుకగుట్టు॥

మాాయతనువూ। జేయుపనులూ। మాాయపనాని తలచకున్నా।
న్యాయమైనా మార్గ మబ్బేవా। వోమాయజీవా। మాాయపను
లకు భీతిజెందేవా॥ మెరుక॥

లేవురా సుఖకష్టమూాలూ। లేవురా మోదఖేదమూాలూ। లేవురా
యాభేదభేదములూ। వోమాయజీవా। లేవురా పరధాత్రి సౌఖ్య
ములూ॥ మెరుక॥

అండలేని జగము యెప్పటి। కుండబో దని యెంచలేకా, దండి
భ్రాంతుల కెల్ల జిక్కెదవా। వోమాయజీవా। మొండిమమతల,
మొదలె దుంచావా॥ మెరుక॥

మొద్దుముండకు బుద్ధిజెప్పా। పెద్ద లెంతో శ్రద్ధజేయా। మొద్దు
ముండకు బుద్ధిగల్గూనా। వోమాయజీవా। మొద్దుముండకు మొదలె
జెప్పకురా॥ మెరుక॥

భేదభేదము యుంచబో కని। మోదమూాతో। ముండను గలయ।
ముండభేదము లొాదవి గలసేనా। వోమాయజీవా। ముండజన్మమె।
ముండకొచ్చునురా॥ మెరుక॥

ముండగర్భము ద్రుంచివేసే | మూలమేదో దెలియలేకా , నిండు
భ్రాంతిలో | నిలచియుండెదవా | వోమాయజీవా , మొండికర్మము
లెల్ల విడలేవా॥ మెరుక॥

బుద్ధిలేనీ దానితోనూ | హద్దుమీరే పనులు జెప్పా , హద్దుమీరక
రద్దిజేసునురా , వోమాయజీవా | దిద్దజేసే పద్ధతుంచకురా॥ మెరుక॥

మూటిమూటీ మీటివేసీ | మూటిగలసేబాట దెలిసీ | మూటి
మూటికి భీతిజెందకురా | వోమాయజీవా | మూటిదాటీ బోటిగల
యూరా॥ మెరుక॥

మింటిమంటీ కంటి కెన్నటి | కంటకున్నా యింటిదానిలో | జంట
లేదని | నంటియుండారా | వోమాయజీవా | తంటబాసీ యుంట |
నిజమూరా॥ ॥మెరుక॥

ముండ మోమూ | పండిలేచీ | దండిగానూ గాంచెవాడూ |
పుండరీకాక్షుండెయౌగాకా , వోమాయజీవా | నిండు ఋదుములె
నిక్క మొచ్చునుమూ॥ మెరుక॥

చక్కగా శాస్త్రంబులెల్లా | నిక్కమానని బల్కుచుండెను |
నిక్కమే యామక్క గాదనుచూ | వోమాయజీవా | నొక్కి
దెల్పిన | మక్కువతో వినదూ॥ మెరుక॥

గాంచవల దని పల్కెపల్కూ | లెంచ నీకూ మంచిలే దని | మించె
ప్రేమతో మెలగబోయిననూ , వోమాయజీవా , కించగుణములె
యెంచె | ముండారా॥ మెరుక॥

ఆగుమాలినముండతోనూ | బాగుగానూ రతిని జేయ | రాగద్వేష
ము లందె నిలచునురా | వోమాయజీవా | రాకపోకలె | దాని
కుండునురా॥ మెరుక॥

రాకపోకలు లేనిదానితో | రాత్రిపగలును గలసి యుండా | నాక
సౌఖ్యమె నందబోవూనా | వోమాయజీవా | నాకసుఖములు నమ్మ
బోకూరా॥ మెరుక॥

నిలలోగల్గూ భ్రాంతులెల్లా । నిక్కముగా దీర్చి పోగా, మక్కువాదే నందు నిలువదురా । వోమాయజీవా । మక్కువదలుటె మిక్కిలౌ పనిరా॥ యెరుక॥

బట్టబయ లని గుట్టుదెలసీ । చట్టువలెనే గట్టిగాను, దిట్టమూగా యున్న చాలూరా । వోమాయజీవా । బట్టబయలే స్పష్టమా గదరా॥ యెరుక॥

లేనిషోడశిగుట్టు దెలసీ । పూని ద్వాదశి యందె నిలువా । లేని షోడశి లేక పోవూరా । వోమాయజీవా । లేనిదే లేదనుచు నమ్మారా॥ యెరుక॥

సాటిసాటీ గురుడు దెల్పిన మాటయిదెరా । బాట దప్పక కోటిసార్లిదె తేటపరచారా । వోమాయజీవా । కోటిమార్గకు । మేటిజ్ఞప్తుంచూ॥ యెరుక॥

కులముచెడ్డది గుణము లేదని । గుణముగల్గూ వార లనగా । గుణము లుండిన । చెడని కులమేరా । వోమాయజీవా, చెడ్డకులములు । చెడును రావూరా॥ యెరుక॥

లోకమందరు మెచ్చ రనుచూ । లోభగుణముల మానకున్నా । లోకతీతుని జేరి నిలచేవా । వోమాయజీవా । లోకదూరులు రాక యుందూరే॥ యెరుక॥

లోకనడవడి త్రోటి నడువక । లోకనడతను మించినడువక, లోక మందరితోటియుండీనా । వోయమాజీవా, లోకమునకే । రాక యుండావే॥ యెరుక॥

రానిపోనిదానిలోనూ । లేనిదానీ లేకజేసీ, రానిపోనిదానిలో గలసీ । వోమాయజీవా । లేని దిప్పుడె లేదనీ దెలసీ॥ యెరుక॥

యొంటి స్తంభము మేడపైనా, జంటనాగాస్వరము యూదే । చంటి పిల్లను కంట జూడకురా వోమాయజీవా । కంటిచూపులె మంట గలయును రా॥ యెరుక॥

వేడ్క లేకా వేంకటగురునీ । కోర్కెవీడి గొలువకున్నా వేడ్క జగ
ములు । యెటుల దొలగునురా । వోమాయజీవా । చూడ్కిచూ
డ్కులకంద కుండునురా॥ యెరుక॥

హద్దుపద్దూ హనుమద్దాసుకు । వద్దయుండీ యుండకేగా । శుద్ధిబుద్ధీ
యేల నిల్చునురా । వోమాయజీవా । హద్దుయుండని, పద్దు చెల
సెనురా॥ యెరుక॥

మోహనరాగం — ఆటతాళము.

దాశరథివంటిసరిదైవమేడే — అను వర్ణమెట్టు.

ప॥ నారాయణ నీనామము । పారాయణ జేసెదను॥ నారా॥

అ॥ ఘోరదురితములనెల్ల । బారాదోల రాదా వేగా॥ నారా॥

చ॥ యిలభ్రాంతులలోనా జిక్కి । యెంచానైతి నీనామము । కలకాల
మీమాటలు నీ । కడుపూలో నుంచాకుము॥ నారా॥

నొందజాల భవబాధ నా।డెందామున భీతిగల్లె । మందిమాట
లినకా నన్ను । తొందారగ నేలా వేరా॥ నారా॥

యెట్టి ఘోరపాపీయైన । గట్టిగ నీనామమే । పట్టి స్మరియించె
వానీ । దిట్టాముగ బ్రోతూ వట॥ నారా॥

ఆశాలెల్లదీసి నీకు, దోసిలొగ్గితి నో, యీశా । జన్మనొందాకుండ,
నాశానము జేయూ తండ్రీ॥ నారా॥

చింతలెల్లా వీడి నీ।చెంతా నే నుంటినీ । పంతమేలవీడి రా । యింతా
జాగేలానుర॥ నారా॥

శ్రీ వేంకటగురురూపా ।, చిత్ప్రకాశా భూపా । రావే హనుమద్దా
సుని, రక్షించను యీప్రాణమె॥ నారాయణ॥

జంఝూటిరాగం — జుల్మతాళము.

బ్రాలు జెందూ గానరాడె కాననంబునా — అను వర్ను మెట్టు.

ప॥ మాయతనువు నమ్మబోకుమా । జీవమా యీ॥ మాయ॥

అ॥ పాయరానీ భ్రాంతులాలో । బడీ పోకుమా యీ॥ మాయ॥

చ॥ భేదభేద మేదె సిదు । భయము బాయుమా । మోద ముంచకె
పనులయందు । మోహ మీడుమా యీ॥ మాయ॥

చపల త్రిపుటిరహిత । మందియుండుమా । విపరీతపు భ్రాంతి
చర్య । విడచి యుండుమా యీ॥ మాయ॥

పది రెండూ బీజములలో । పండియుండుమా । పదియారూబీజము
లను । పలుకాబోకుమా యీ॥ మాయ॥

కలలో జూచు తనువు లెపుడు । గట్టిగుండునా యీ । యిలసామ్రా
జ్యమింతెగాదె । యెరుగు నాయనా యీ॥ మాయ॥

బయలులోన బయలు దెలియ । బయలు వీవెగా । బయలు బ్రహ్మ
గాదె జూడ । భ్రాంతిదోచెగా యీ॥ మాయ॥

వేంకటగురుసేవ నీవు । విడువ బోకుమా । శంక లేదే హనుమద్దా
సుకు । నింకా జూడుమా యీ॥ మాయతనువు॥

శంకరాభరణరాగం — ఆదితాళము.

యేర తనయా లోహితాస్య — అను వర్ను మెట్టు.

ప॥ మాట వినవే । మాయమనసా । బూటకంబున కురికెదేలా॥ మాట॥

అ॥ చేటుగల్గూ తెలియు మనసా । మాటిమాటికి జెప్పనౌనా॥ మాట॥

చ॥ కంటిపాపలోన యుండే । నంటి సూక్ష్మద్వారమూలో । వొంటి
చిన్మయు గలసి నీవై । తంటబాయుము । తాల్మితో నా॥ మాట॥

ఆరుమేడల యెక్కుమెట్లో । దారి గురుచే దెలిసి నీవూ । మేలుగా
యా । యేడోమేడలో । బాల నందీ భ్రాంతివిడ నా ॥ మాట॥

పాపహారమా । కోప మిడచీ । యాపాజ్యోతిలో । నైక్యమండీ ।
తేపకును వైరాగ్యముండే । దివ్యస్థలమూ । డెలియు కొరకై ॥
మాట॥

నిదరవిడి నీనిర్నిదరిలోనా । భదరిమూతో భయము లేకా । నిదరి
లోకం బిపుడె విడినా । సద్గురునియెల్లపుడు గలయా॥ మాట॥

వేంకటేశ్వరప్రభుని మించు । వేల్పు లెందూ లే రటంచూ ॥
శంకలేకా హనుమద్దా సనె । చక్కనీ పలు కిపుడె వినినా॥ మాట।

ఫీల్ రాగం — జుల్మతాళము.

బంతులాడుదాము రావె । పణతి జానకీ — అను వర్స మెట్టు.

ప॥ దైవమా మమ్మెల్ల నిపుడె । దయతో బోధవరా । నీవుగాకా
వేరెవ్వా రీ । యిలలో లేరు రావో॥ దైవమా॥

చ॥ బాలుర మేమయ్యా మాకు । భయము బాపరా । చాలగా నిను
నమ్మియుంటిమి । సామీ వేగ రావో॥ దైవమా॥

యెన్నోసార్లు నిన్నరాత్రి । యెల్లపాఠముల్ । నెంతోజదివి యుండి
వాని । నెమ్మదుంచరావో॥ దైవమా॥

మేలుగుణము లందు మమ్ము । మెలగజేయరా । చాలవిద్యలొసగి
మమ్మూ । సాకి బోధవరా వో॥ దైవమా॥

యుదయమందు బడికివెళ్ళే । యూహ లివ్వరా । ముదముతో నీ
పదములాకు । మొక్కెదమయ్యా వో॥ దైవమా॥

దేహబలము మాకు నిచ్చి । దీనుల గాచీ । యూహామారకుండ
జూచీ । యోర్పుతో లేచీ వో॥ దైవమా॥

హనుమద్దాసురక్ష ణార్థ । మవతరించినా । వయ్యా వేంకటేశ్వర
గురో । వదలము మేమూ వో॥ దైవమా॥

జంఝూటిరాగము — జుల్మతాళము.

దశకంఠా నామానవీ వినుమా దొరా — అను వర్ణమెట్టు.

ప॥ వినుడీ యోజనులారా, వెళ్ళిరా నికనూనే॥ వినుడీ॥

అ॥ వేడ్కతో నాగురుమూర్తిని, యెన్నో విధములా, వినుకులేక, ధ్యానించియు, నెంతో గొల్వగా నింక॥ వినుడీ॥

చ॥ కల్లయుగం బనుచు గురుడా, కల్లదెల్పగా, నుల్లమందు నిల్పుకొనీ యుల్లసిల్లితీ నే॥ వినుడీ॥

జీవు డెవడో దేవుడెవడో, జెప్పి జూప నా, భావగుణములెల్ల, దీశా, భయము బాసితీ నింక॥ వినుడీ॥

మూలముండని తనువటంచూ, మూల మివ్వగా, మూల మరసి సాక్షి జూచి, కీలుదెలియగా నింక॥ వినుడీ॥

భయము బాయు బాలయంచు, భ్రాంతి బాపి యీ, యిలను నమ్మబోకు, కలతొ నెంచు సమ మనానె॥ వినుడీ॥

ద్వాదశీ భావార్థ మొంతో, బోధజేయ యే బాధలేని, పరిపూర్ణ భావమందితీనే॥ వినుడీ॥

నల్లగుడ్డులోన యున్న తెల్లదేవునీ నే, నెల్లవేళ గాంచిమ్రొక్కె, నేర్పెరింగితీనే॥ వినుడీ॥

వాదభేద మందెదాని, పాను దుల్పియూ, ఆదిమధ్య చివరలేని దేదొ దెల్పగానె॥ వినుడీ॥

అటుల యిటుల నెటుల జూడ, పటుతరంబుగా, పావనగురు వేంకటేశ్వరు, ప్రాపు గల్గగానే॥ వినుడీ॥

హనుమద్దాసు, లనెటిమాట లన్ని శూన్యమై అందు నెందు యుండెదాని, యందెగలయ గానే॥ వినుడీ॥

హిందుస్థానితోడిరాగము — ఆదితాళము.

ప॥ పరిపూర్ణ భావ మిదె గనరా । జీవ॥ పరిపూర్ణ॥
అ॥ యీయెరుకె జగంబెల్లా । యేమీ లేదను చాలు॥ పరి॥
చ॥ ఆత్మానాత్మలసంధి । యనిశమ్ము గమనించీ । అహం బ్రహ్మను
పల్కు । నణగా ద్రొక్కిన వేగ॥ పరి॥
నిర్గుణసామీకి । నే వే గుణంబూలు । నిందారోపిత మాయ ।
నింకేమి లే దనుము॥ పరి॥
నామారూపము లేని స్వామీ। మెవరో యనినా। నీమా నిష్ఠలు లేని।
సోహం బంసోహ మన॥ పరి॥
వట్టిరజ్జువునందు । గట్టిగ దోచు సర్పం । బెట్టు లడంగు దెలియ ।
నిట్లే జగద్భ్రాంతి తొదల॥ పరి॥
మెన్నో నామములతో , యేర్పడి యీయెరుకే । సున్నైనంచని
దెలసి । చూపు లేకుండీన॥ పరి॥
పల్కుపల్కనిముందూ । పల్కి నొదలిన వెనుక । పట్టా నేముండూ
నో । దిట్టాముగా దెలియ॥ పరి॥
నిక్కముగా నీవు । నెంచీ తెలియలేవూ । నిద్రా కలవరింత , ని
భ్రాంతి యని గాంచు॥ పరి॥
శుక్తి రజితంబౌనా । చూచేది నిల్వూనా। యుక్తి యని తా గనిన ,
యుత్త దని తెలసీన॥ పరి॥
వంధ్యాసూను సెంతో । స్థాణు పురుషునిగూడీ , తర్కంబు లాడీ
రన । తథ్యం బెట్లో దెలియ॥ పరి॥
నీవూ నే నను పల్కు । నీమది లేకుండి । భావించి పైదాని ।
భద్రాపరచూ చాలు॥ పరి॥
హనుమద్దా సను పల్కు । అంతా శూన్యం బౌను । హాయిగా
గురువెంకటార్యాసం దైక్యమైన॥ పరి॥

బిలాహరిరాగం — ఆదితాళము.

ప॥ క్షణకాలములో । సమసిపోవు తను । సాయ మేదె జీవా॥ క్షణ॥

అ॥ కలికాలము నీ । కల్పన । కథలను । కాల్చివేయలేవా జీవా॥ క్షణ॥

చ॥ ధనగృహధాన్యము । దారపుత్రిలకు , ధావంతమునేలా । జీవా ।
మనము బోవుసమ।యంబున వీరలు , మరివత్తురె జీవా॥ క్షణ॥
పాపపుణ్యములు । బాధింపించును భువి , భ్రాంతిపడకే జీవా । వ్యా
పిత మెరుకను । నెగరగొట్టగా । పాప మేదె జీవా॥ క్షణ॥
యెరుకబయలులను । నెంచిచూడ నా । యెరుక కేదె జీవా ।
మరువక గురునీ । మరిమరి గొలచీ । మరుగుదెలియు జీవా ॥ క్షణ॥
అష్టతనువుల కన్వలదానిని । నిష్టగాంచు జీవా । స్పష్టముగా యీ ।
గుట్టుదెలియవా । భ్రిష్టువాను జీవా॥ క్షణ॥
ద్వాదశిమంత్రాభావము గురుచే । పాదు దెలియు జీవా । మేదిని
షోడశి । యేదో దెలుసుకొని । మోద మిదువు జీవా॥ క్షణ॥
కలకు యిలకు యే భేద ముండ దని , పలుక వేమె జీవా । తెలుప
లేదె గురు । పంచదశిని యిది । వలసి తెలియు జీవా॥ క్షణ॥
వేంకటగురు నేప్రొద్దు దలచకా । వెతలుబడకు జీవా । యింక
హానుమద్దా సిపుడు దెల్పా సీ । శంకనొదలు జీవా॥ క్షణ॥

శ్రీరాగము - ఆటతాళము.

నే డేలర యీజాలము - అను వర్ణమెట్టు.

ప॥ చాల్ చాలుర నాసామిర చాలించర నీసొజ్ఞలు॥ చాల్॥

అ॥ పాలుమాలాకా వెంట । పదేపదే రానేలానుర॥ చాల్॥

చ॥ యెన్నాళ్లైన నీతో నాకు , చిన్నాసుఖ మున్నాదిర । చవ్వనంపు
పనిమాటకు । చివ్వావ నిట కొచ్చావేటిర॥ చాల్॥
నీకూటమి నా కెందుకు । నీకూ యది లేదని విన్నా । చీకాకుగ
నాతో వారు । ఛీకొట్టుచు నవ్వారటరా॥ చాల్॥

స్నానసంధ్యాజపతపమురా । సంపర్కమునంద నీ । వేళ్ళాగోళ్ళ
గిల్లాకుంటు । యెన్నోసార్లు నావెంటరా॥ చాల్॥
పై సామాను జూచూకోని । పైసాలేని మాటా నాతో । పల్కే
దవు నీచితరిముకు । వొల్కి మెచ్చి వొచ్చెదర॥ చాల్॥
శ్రీవేంకట గురుసేవయు । శ్రేష్ఠమూగ జేయూ మని । చెప్పూ
హనుమద్దాసూ పల్కు । లిప్పూ డింటి నే నొప్పర॥ చాల్॥

తోడిరాగం - ఆదితాళము.

ప॥ సామి నే గోరితిరా । సరసకూ రావేమిరా నా॥ సామి॥
అ॥ నేరమే గూడాదురా । నెమ్మి నాయం దుంచూమురా॥ సామి॥
చ॥ మిక్కిలీ సొక్కితిరా । చిక్కులూ బెట్టాకురా॥ సామి॥
వెక్కసం బెందూకురా । చక్కనీ నాసామిరా॥ సామి॥
కాము డా పాపాత్ముడూ । గాసిలా జేసేనురా॥ సామి॥
సుందరాస్వరూపాక నా । యందు కోప మెందూకురా॥ సామి॥
హనుమద్దాసూనీ జేరా । అయ్యారా గురువేంకటా॥ సామి॥

శంకరాభరణరాగం - ఆదితాళము.

నిన్నే నామ్మినారా - నీరాజా నాయానా - అను వర్ణమెట్టు.

ప॥ నీయందు వలపూ । నెంతో నిల్చెరా సామి॥ నీయందు॥
అ॥ నీరాజాక్ష యొకా । నిముషా మోర్వలేవా॥ నీయందు॥
చ॥ యింతాసేపులో నీ । కెంతో తొందరేరా । పంతాగించి నన్నూ
పట్టారా మేలారా॥ నీయందు॥
సమయ మెంచి జూడూ । సందా డెంతో యుండే । సరస మాడ
రాకు। సామీ నే మొక్కేదా॥ నీయందు॥
పందె మేల నాతో । బ్రతిమాలాడుచుంటి । సుందరాంగ నాకూ ।
సుఖ మెచ్చో టుండేరా॥ నీయందు॥

దాగూమూతలానా । దాగీ దూక నీవు । ఆగా మేల కొంతా
అగిప్పా డొచ్చేదా॥ నీయందు॥
చక్కానీ మోపీ చు । రుకూ్కానా నొక్కేవు । వెక్కసం బదేలా।
వేంకటేశ్వరార్యా॥ నీయందు॥
హనుమద్దాసు నెంతో । అర్తితో బోవ్రివాను । అయ్యా నిల్చి
యుండూ , అనుమానా ముంచాకు॥ నీయందు॥

కళ్యాణిరాగం - ఆదితాళము.

సోమూ యింతా పామూరామూ - అనువర్న మెట్టు.

ప॥ నామూనోహరా , నిన్నే నమ్మి యున్నాదానారా॥ నా॥
అ॥ యేతీరూ న న్నిడువా వనుచూ । వేడ్కా మది పురికొల్పేరా॥నా॥
చ॥ చక్కానీవాడావే యనీ , మిక్కిలీ నిను గూడితి నీ । వక్కామా
టా బల్కాకర విడి , కెక్కుడి మోహామొ గూడితివీ॥ నా॥
పంచాశరు జేయూ బాణములకు , కొంచా మూగా జాలనురా ।
పంచాదారె నీమో విచ్చి । పట్టిపొందూ దుండారా॥ నామూ॥
పూలాచెండ్లాబోలూ కుచముల , పోకాముడి విడు తంటారా ।
చీరారెవికె జూడాబోవా । సిగ్గూ దాగబోదూరా॥ నామూ॥
బంధానములా సంధీ దెలసీ । బాపరా నాతాపములా , పందే
గాడా వీవేరా యూ । పట్టూవిడువా బోకూరా॥ నామూ॥
హనుమద్దాసూ నేలూవాడా , ఆర్యా వేంకటేశ్వరుడా । అలకా
లేలా నాపొందూకూ । అందీయిందే గలయూరా॥ నామూ॥

శంకరాభరణరాగం — ఆదితాళము.

ప॥ పరాత్పరా విను నీదయా। నాప్రజ్ఞావిశేషమె లేదయా వో॥ పరా॥
అ॥ దొరా నాదేహాము । బిరాన దీయుము । పరాకు మానుము ।
పాలించి బోవ్రుము॥ పరా॥
చ॥ ముల్లోకములనూ। ముఖ్యంబు జేయను। మెల్లానీ హృదయమూను।
మిక్కిలి మెలగగను॥ పరా॥

యాలస్య మెందుకు । యసహ్యాతనువుకు । మేధా నీ దెబ్బకు ।
మెలగంగ జేయకు॥ పరా॥
యున్నాళ్ళి దుండునో । యెప్పూడి దెళ్లునో । తిన్నాగ జూడానో।
దీపా నీతేజమూనో॥ పరా॥
యింతా నను బాధించ । యెవరీదా జేయించ । అంతేమి జూపించ।
వెంతో నిన్ ధ్యాన్నించ॥ పరా॥
గురువెంకటేశ్వర । గోప్యా మహేశ్వర । హనుమత్కవి నే లీశ్వర ।
ఆపాకు విశ్వేశ్వర॥ పరా॥

కాంభోజిరాగం - రూపకతాళము.

ప॥ ఆనందమె జెందు మనస । యువనిలో గురుధ్యానసేవచే॥ యానం॥
అ॥ ఆనందమె బ్రహ్మం బని । ఆర్యోత్తమోత్తములె యనరా ॥నంద॥
చ॥ రెండుకొండల నట్ట నడుమా । దండిగా వెల్గేటిపరమా॥ యానంద॥
ఖండతేజా లీన మేదో । దండిగురుచెం తుండి సీలో॥ నానంద॥
చేసిచేయని దేదొ దెలసీ । గాసి జెందా నేదొ గాంచీ । పేచీలేకా
రెంటిపైనే । దోసమందక యున్న పరిపూర్ణా॥ నందమె॥
నేననే నహంకారమెల్లా । నిల్పియుంచక నీటగలిపీ । గాన నేనూ
లేదటంచా । పూని షోడశి పొందు మరచీ॥ యానందమె॥
భేదవాదుల మోద మడచే । గాథలేసీ యచలబ్రహ్మ పాదు
దెలియూ । కొరకు యెపుడూ । ద్వాదశిని స్మరియించి యాత్మా॥
యానంద॥
నిత్యసత్యానిర్మలంబై । నిండి నెందూ నెలతిలేక మై । యుండు
శ్రీగురు వేంకటేశ్వరు । నండయుండే దండి నిర్గుణా॥ నందమె॥
స్వప్నతుల్యా సమమె జగ మని । వప్న భావమె తను వటంచా ।
జెప్పెహనుమద్దాసు నాజ్ఞలో । యిప్పుడే నిలుచుండి యెపుడా యా॥
॥నందమె॥

దేశీయతోడిరాగం - ఆదితాళము.

ప॥ చరణములే నమ్మితీ శ్రీగురు నీ॥ చరణము॥

అ॥ చరణములె నమ్మీతి । స్థిరముగ నీమ్మాదు । జలజాయుగ్మము
హృదయ। స్థలమూన నిల్పియు॥ చరణములే॥

చ॥ మనసు నిలుపుట యనేటి । మల్లేపుష్పము దెచ్చి । మక్కువతో
గురుని । మరిమరి పూజించే॥ చరణములే॥

మోహంబు విడుమనేటి । మొగలీచెండులతోటి । మురయుచు
పూజించె । ముద్దూపాదములానే॥ చరణములే॥

పూర్ణవైరాగ్యం బనె । పొద్దూతిరుగుడుపూత్తో । పొలుపుగ
సేవించి । పూర్తిగ మోక్కేటి॥ చరణములే॥

చిత్తనిశ్చయమానే । శ్రీస్థానం పెంగలాతో । శ్రీహరియె గురు
వంచు। చెప్పూచు యర్చించే॥ చరణములే॥

యీర్ష్యానొదలుట యనెటి । యెర్రికలువలాతో । యెప్పుడు శ్రీ
గురుని। విడువక పూజించె॥ చరణములే॥

అంతా శ్రీహరి యానె । అతినిశ్చయం బనెటి । ఆత్తీపుష్పము
లాతో। ఆర్తితో గొల్చేటి॥ చరణములే॥

కోపంబు విడు మనెటి । గులాబిపుష్పమూతో । కోర్కెతో ప్రతి
దినము। కోరి నే పూజించె॥ చరణములే॥

దాసోహ మనియేటి । దాసాన కుసుమముల । దప్పక సమకూర్చి।
దయనిల్పు మని మొక్కె॥ చరణములే॥

నిర్వికారుండయ్యు । నిల హనుమద్దాసూడు । నెమ్మదిలో నిల్పు।
నీ వేంకటాగురుని॥ చరణములే॥

భైరవిరాగం - ఆటతాళము.

ప॥ శ్రీవేంకటావాసు । శ్రీతిరుపతి నివాసూ । సేవాజేయుచు నుండవె,
వో మనసా । సేవాజేయుచూ నుండవే॥ శ్రీవేంకట॥

అ॥ చేతులెత్తుచ్చు చిత్తమూలో । శ్రీహరే నరహరి యటంచును,
శ్రేష్ఠముగ మన । సిపుడె లయమును । జేసియుండవె మమత
మానునూ॥ శ్రీవేంకట॥

చ॥ యేడూకొండలపైనీ, యేరూపకుడు గాకా । యేప్రొద్దూ నివసించియూ । యెల్లాలోకములందు । యెక్కాడ జూచీనా । వక్కాడే ప్రిభువయ్యా । పిక్కాటిల్లుచు యున్నా॥ శ్రీవేంకట॥

చూపూల కందాక । ప్రాపూ లేకుండాక । దాపులోన జిక్కాకా । దీపాము యిరుప్రిక్కాల । దాపైన బయలూవలె । వ్యాపించినం దెందూ । ప్రాప్రైసెండియె యుండు॥ శ్రీవేంకటా॥

భ్రిమచె గల్పించిన । భ్రాంతేగద జగ మనుచూ । భ్రిమలేని వాడామెనే, భ్రిమచే యుత్పత్తయ్యె । భ్రిమచే వృద్ధియు పొంది। భ్రిమచేత లయమయ్యా। భ్రిమసీయుండకయున్నా ॥శ్రీవేంకటా॥

మాయగద లోకంబూ । మాయగద నరులెల్లా, మాయగద పశు పక్షులూ । మాయగద మృగమూలూ । మాయే సచరాచరములు। మాయే జలచరమూలూ । మాయె తరువులు గిరులూ । మాయ యన యేమని । విచారణ జేయలేనిది । మాయ గద యూలేని దానిని నమ్మకను । లేశమ్మైయెనను మరువ కెప్పుడు॥ శ్రీవేంక॥

పరిపూర్ణమును దెల్పు, పదిరెండు బీజములా । భావామే ధృడపరచీయూ । పదియూరు బీజములా । పదభావమును దెలసీ । పదిహేనుసాక్షీని । పట్టూగ దెలసీయు । పదిల భావుడ వగుచు । వీటిని పట్టుగా నమ్మకను। విడచియు పదిలపరచుము। ద్వాదశంబున । భావమే లేకుండజేయును॥ శ్రీవేంకటా॥

నై కుంతపుర మీాడి । వసుధలో ఆక్కేనే। పురమందు నివసించియూ వరమూ లోసంగెద । వరభక్తులకు యనుచూ । వాంఛాతో

చలుకా శ్రీ। వరవేంకటేశ్వరుని । వదలకను మానసిక పూజలు ।
వరుస దప్పక జేయు సుజనుల । వదల కెప్పుడు వెంబడించియు ।
వైఖరిగ బ్రోచెద నటం చనె॥ శ్రీవేంకటా॥
మాధవారాట్కాల ।మణి యన బరగినా । మావేంకటాగురుని ।
మతభేద మిడచీయూ । మంచిగ మొ్రక్కుచునూ । మము పాలన
జేయావే । మాధవా హరి యనుచూ । మరువకను జూపూడి ।
హనుమద్దాసు నెమ్మనమందు । స్మరణయు ననిశ మేమరకుండ
జేయగ । నావహించిన మెరుకదు్రించే॥ శ్రీవేంకటా॥

శ్రీరాగం - జంపెతాళము.

ప॥ వెతజెందె జన్మము యెందు కిచ్చితి వోతండ్రి నే॥ వెత॥
అ॥ అతిరోగములచేత । అలసాట జెందేటి॥ వెతజెంద॥
చ॥ మతినిబ్బరములేకా । మందుమాకులు లేక । గతులుగల్గిన వనే ।
మతిహీనజన్మానే॥ వెతజెందె॥
హితులు బంధువులెల్లా । యెల్ల పురుషస్త్రీలు । మతి నిబ్బరము
చెరచీ । మందే తిను మన వినే॥ వెతజెందె॥
యెన్నివిధంబూలా । నెంతో పోషణజేయ । యెపుడో జెప్పక
పోయె । యీ దేహమం దుండె॥ వెతజెందె॥
శ్రీవేంకటగురు డిచ్చూ। దివ్యౌషధం బొదలీ। దినున హనుమద్దాసు ।
శ్రీమాతితో మందు॥ వెతజెందే॥

మధ్యమావతిరాగం - ఆటతాళము.

ప॥ యింతా కఠినమేమి రామా। నన్నేమి జెసెదో సుగుణధామ॥ యిం॥
అ॥ సంతతము నీధ్యానసేవయు । నెంతో జేయుచు నుండె దాసుని ।
మంతనంబున జేరియుండక । మాయలో బడవై చిచూచుట॥ యిం॥
చ॥ పతితపావన బిరుదు లేదా నన్నూ । పరిపాలనజేయరాదా ।
గతివి నీవే నా కటంచును । నతు లొనర్చుచు। నమ్మియున్ననూ ।

మతికి యేమాత్రింబు దోచక । మరచెదవు నామాట యెప్పుడు ।
॥యింతా॥
తనయూనీ దుందుడుకు జూచీ, తండ్రి దరిజేరు మని సుతుని బిలచీ,
మతిలో నెంతయు ప్రేమయుంచక। మహదహంకారముతో శిరసును,
మట్టుజేయూచంద మమరగ । బట్టి కుతుకయు గోసిచంపున॥ యింతా
కఠినమేమి॥
నెపుడూ నన్యుల దలచబోనూ నే। నెపుడూ నిను విడువాడ గాదూ ।
కపటభావము బూని నన్నూ । కన్నులను నివు గాంచకుండిన ।
నెపము నీదగు సుమ్మీ । దాసుని నీళ్లముంచెదో । పాలముంచక॥
యింతా॥
యెల్లాలోకములందు నెందూ నీవూ । యెపుడూ యుందువటంచు
విందూ । కల్లగా దామాటలన్నియు । నెల్లవేళల నీవె యున్నను ।
నెవ్వరికి గనరాక దిరుగు ట । దేమొ దొంగవో దెల్పు నాతో॥యిం॥
ముచ్చుతనమున యుండి నీవూ । యిటులా మోసాగించుటా ,
నీకా గావూ । పచ్చిచర్మము మాంసరుధిరము । పిచ్చిదేహాము
లందు నుంచియు । నుచ్చరించిన బల్కుకుండుట । సచ్చరిత్రిమే
సార్వభౌమా॥ యింతా॥
భవబంధముల గోయలేవా నీవూ । భక్తాపాలన జేయూరావా ।
నెవ్వ రెరుగ రటంచు నెప్పుడు । నీవు నాలో నిలచియుండియు ।
నెల్లపని జేయించి నాపై । నేరముంచుట నెటుల తగినదో॥యింతా॥
వెంకాటేశ్వర వేషధూపా , నీకింకరుని విడదీయ రాపా । నింక నెందరి
నిటులజేసితో , ఝంక డని విను హానుమద్దాసుడు , శంకలన్నియు
దీర్చి నీలో । జేర్చుకో నీ బిరుదు చెడదా॥ యింతా॥

బేహాగ్ రాగం — ఆదితాళము.

ప॥ యిదిగోరా ముక్తికి మంచి త్రోవా॥ యిదిగోరా॥
అ॥ యిదిగోరా యిదెదారి బోవా॥ యిదిగోరా॥

చ॥ చూడూ సద్గురుని జేరి గూడూ । చోద్యం బిదేమో వేడూ । చెదరాక నిల్చేవాడు । శ్రీహరి నెవరో నేడు । శ్రేష్ఠంబె గురుని పాడు । జన్మంబు నొదల నోడూ । తలపండూ దినుచుండూ లేకుండూ॥ యిదిగోరా॥

కట్టూ లక్ష్యము గురుపై పెట్టు । కిడలాక మనసుపట్టు । నొదలీన గల్లు రట్టు । యిదియేమొ యనక కొట్టు । పదిమంది యుండ నెట్టు । లక్ష్యంబు తగలబెట్టూ । యిదిగుట్టూ విడనొట్టూ చెర కెట్టూ॥ యిదిగోరా॥

హద్దూ గురువాజ్ఞ మీార సద్దు । గురుసేవే మిగు లేపొద్దు । గురు స్మరణరుచియె కద్దు । గురునుతే నీకు ముద్దు । యికజన్మ లేదు రద్దు । యిదెగద్దూ యిదెపద్దూ విడ కెడ కెద్దూ ॥యిదిగోరా॥

యీావు తనుఘనమన గురున కీవూ । దురితంబులెల్ల బోవు । దుర్గాత్రి జెందలేవూ । పరిపూర్ణముండెతావు మెరుకెట్టు లుండు పోవూ । యీాగుర్తుజూడగావు । యీాజన్మ లింకరావు । యిక లేవూ యికరావు యిదె పోవూ॥ యిదిగోరా॥

సారం హనుమద్దాస్మాట బేరం । శ్రీవేంకటప్రభు వాధారం । జగ మెల్ల తనదె భారం । జగద్భ్రాంతెల్లా నిస్సారం । యీాగుర్తె సువిచారం । యిది మరువ కెపుడే వారం । యీావివరం చోరనగరం గన కితరం॥ యిదిగోరా॥

ఫీల్ రాగం — ఆట తాళము.

కాశీ విశ్వనాథా । కామవిరోధా - అను వర్ణమెట్టు.

ప॥ నే నెవ్వరో నెరుగాకా । నెనో్న జన్మము లెత్తితి । నికలేదు జన్మంటి । నిశ్చయము గురురాయా॥ నే నెవ్వరో
నిండూపరిపూర్ణంబె । నిఖిలాదిక్కులయందూ । నే నంత అదే యాడె । నీ కన్ను సాక్షాచే॥ నే నెవ్వరో॥

అంతర్బాహ్యములందూ । ఆత్మస్వరూపామే । యతఁడే నారాయ
ణుం । డని దెల్పితిరి నిజమూ॥ నే నెవ్వరో॥
నణువూలో యణువయ్యా । యధికంబుకు మిగులయ్యా । వెల
యూ వాడవు నీవె । వే డ్కొదలి జూడన్నా॥ నే నెవ్వరో॥
నీరె దైవం బనుచూ । నీవూ వొడిగం బ్లనుచూ । నీప్సితంబుతో
నెరుగు । నీరెంటి మరు గనినా॥ నే నెవ్వరో॥
నేనే దైవం బైతి । నే నది గా నైతీ । నేదైవము విడనైతి
యది యదె యిపుడైతీ॥ నే నెవ్వరో॥
చావూపుట్టుక లేని । చదువెల్ల జదివించి । సయ్యాన నను నీలో ।
చక్కాగ జేర్చితివి॥ నే నెవ్వరో॥
శ్రీవెంకటప్రభుని । చిత్తంబులో నిల్పు । చేరే హనుమద్దాసూ
శ్రీవిష్ణుసన్నిధిలో॥ నేనెవ్వరో॥

సాదనామక్రియరాగం — ఆదితాళము.

మందయానా వోమందయానా- అను వర్ణమెట్టు.

ప॥ వుండదు దేహమూ । వూండుట నిజమూ॥ వుండదు॥
అ॥ వోగుండగోయ్యా రామస్మరణ । వుండిజేతామూ యి॥ దుండదు॥
చ॥ వుండిలేకానూ తా । మొండి గాకానూ । కుండా బగులాగొట్టి
లోసీ । పండూ దిందామూ యి॥ దుండదు॥
ఖండితముగా గురు । మెండలిలో వేగా । నుండె మరుగంది మనమే ।
నిండి యుందాము యి॥ దుండదు॥
వుండిపోదామూ పో । కండా యుందామూ । వుండిపొమ్యోదాని
యిపుడే । వూహతో గందామూ యి॥ దుండదు॥
లేకయుందామూ యిా । కేక మానుదమూ । పోకలేకయుండే
శ్రీగురు । దాపూ జేరుదమూ యి॥ దుండదు॥

జననీజనకూ లానా । తనయసోదరులా । మనమునందే ప్రేమవీడి ।
మనమె యుందామూ యి॥ దుండదు॥
వేంకట శ్రీగురునీ । విడువక దలచినను । శంకలన్నీ హనుమద్దా
సుకు । యింకా వోలగేను॥ వుండదు దేహము॥

ఫీల్ రాగము — జుల్మా తాళము.

అపనా తనాపనా మారోరీ బైరన్నా- అను వర్ణ మెట్టు.

ప॥ అననా నే నన్నానా, విననా నే విన్నానా॥ అననా॥
అ॥ గననా నే గన్నానా, జననా నేజనీనానా॥ అననా॥
చ॥ లేనూ నే లేకున్నానా, పోనూ నే పోకున్నానా, రానూ నే
రాకున్నానా । తేనూ నే తేకున్నానా॥ అననానే॥
తినవా నే తినుచున్నానా । మననా నే మనీనానా, కానూ నే
కాకున్నానా। విడనా నే విడి యున్నానా॥ అననానే॥
పడనా నే పడియున్నానా । ఆడనా నే నాడీనానా । నోడనా నే
నోడీనానా । కూడనా నే కూడున్నానా॥ అననానే॥
యీసంధీ తెలయు సుజన । బృందంబు లెల్ల నిపుడే । యీప్సితంబు
లెల్ల బాసి । యీజన్మం బంధ రనీ॥ అననానే॥
అందాం శ్రీవేంకటగురు నన । కుందాం యీతనువు స్థిరమా ।
నందాం యీ హనుమద్దాస్ను । గందాం గని గనపు దుందాం॥
అననా నే నన్నానా॥

బేహాగ్ రాగం — ఆదితాళము.

ప॥ వికలత్వము నీ వందకె మనసా । వికలయోపధులు యె న్నోసం
గినా॥ వికలత్వము॥
అ॥ సకలము దెల్పిన । సద్గురుమూర్తిని । ప్రకటించవె మనసా॥ వి॥
చ॥ సత్యాసత్యములా । సూజ్ఞ దెల్పినా । సౌజ్ఞందవే మనసా । నిత్య
ముక్తుడా నీవని దెలియుము । నిశ్చయముగ మనసా॥ వికలత్వ॥

యెంచరాని యీజగ మనిత్య మని । యెరిగి తెలియు మనసా । కొంచె
మనుచు యిది । కొదువగా దనియు । నెంచబోకే మనసా॥ వికల॥
దేహి దేహములా । తెరవు దెలసి వి । దేహియా నేమనసా । మో
హబ్రృందమును । ముంచివేసి తని । మురయుచుండె మనసా॥ విక॥
లింగమూంబ యని । సంగ తెరిగి ని । స్సంగుడౌ వే మనసా । దొంగ
గురుడ గానంచు దెలిపి యా । లింగమందే జీవా॥ వికల॥
కై పాసంగెటి । ఘనయోషధులకు । గంపమొందకె మనసా । కైపు
కైపు లాగని । గనకుండె కైపు దెలియు మనసా॥ వికల॥
శంక లొదలె హనుమన్న కనుచు దు । శ్శంక వీడె మనసా । యింక
శ్రీ గురూ వేంకటేశు దయె । యిదిమరువకె మనసా॥ వికలత్వము॥

సావేరిరాగం — ఆదితాళము.

ప॥ నీలోనే గనరా వికారరూపం॥ నీలోనే॥

అ॥ నీలో నీరూపమంతా । నెపుడూ నేమరకజూడా । నీవే నేనౌదు
వేగా । నీ వెట్లూ నన నుందూవో॥ నీలోనే॥

చ॥ నీవున్నా నేనుందును । నేనున్నా నీవుందువు । నీవుండవు నే నుండను ।
నేనుండను నీవుండవు॥ నీలోనే॥
నీవనినా నేననుదూ । నేననినా నీవనుదూ । నీవనవూ నేననూ ।
నేననూ నీవనవూ॥ నీలోనే॥
నీరూపమె నారూపము । నారూపమె నీరూపము । నీరూపంబును
బాయగ । నారూపం బదె యగునని॥ నీలోనే॥
నీపాటే నాపాటా । నాపాటే నీపాటా । నివుబాడవు నేబాడను ।
నేబాడను నివుబాడవు॥ నీలోనే॥
నీనిష్టే నానిష్టా , నానిష్టే నీనిష్టా । నీ వానిష్టను నొదలిన । నే నా
నిష్టను నొదలుదు । నే నొదలిన నానిష్టను నీ వొదలుదు వానిష్టను॥
నీలోనే॥

నీవాడిన నేనాడుదు । నేనాడిన నీవాడుదు । నీవాడవు నేనాడను ।
నేనాడను నీవాడవు॥ నీలోనే॥
నీవినినా నేవినుదూ । నేవినినా నీవినుదూ । నీవినవూ నేవిననూ ।
నేవిననూ నీవినవూ॥ నీలోనే॥
నివుజూచిన నేజూచుదు । నేజూచిన నివుజూచుదు , నివుజూడవు
నేజూడను । నేజూడను నివుజూడవు॥ నీలోనే॥
నీవు నవ్విన నేనవ్వుదు । నేనవ్విన నీవు నవ్వుదు । నీవు నవ్వవు
నేనవ్వను । నేనవ్వను నీవు నవ్వవు॥ నీలోనే॥
నీకోపమె నాకోపము , నాకోపమె నీకోపము । నీకూ కోపము
బోయిన । నాకోపంబును బోవునూ । నా కోపంబును బోయిన ।
నీకోపంబును బోవును॥ నీలోనే॥
నీయాకలె నాయాకలి , నాయాకలె నీయాకలి । నీకోరికె నాకోరికె ।
నాకోరికె నీకోరికె॥ నీలోనే॥
నీ నా భేదములేదూ , నా నీ భేదములేదూ । నీభేదమె నాభేదము ।
నాభేదం బేదిలేదు॥ నీలోనే॥
రంగంబె రంగంబా , సంగంబె మంగంబా । రంగం సంగం మంగం।
లింగంబే గంగమ్మని॥ నీలోనే॥
వెంకట శ్రీగురు వుండెను , బింకముతో జగమంతయు , నింకా
మానుమద్దాసా । యిది వినరా నే లే నని॥ నీలోనే॥

జంఝూటిరాగం - ఆదితాళము.

ప॥ నిన్నే నమ్మితీ నీరజనాభా॥ నిన్నె నమ్మితి॥
అ॥ నమ్మివిడచితినీ నాగురుదేవా॥ నిన్నెనమ్మితి॥
చ॥ యెటులైన మీ రేగతి చేసిన । కొట్టిన తిట్టిననూ యిపుడే ।కోయ
బూనినానూ॥ నిన్నెనమ్మితి॥
వెరి వానివతు చిరునిజేసియు । బురునవ్విననూ । నినేను
కురైనను విడనూ॥ నిన్నెనమ్మితి॥

మోహనరాగం — ఆదితాళము.

ప॥ బొక్కలో బెట్టె। చిక్కులుబాపే। టక్కరివాడనో నే। టక్కరి వాడనో॥

అ॥ నిక్కము నమ్మెడి। మక్కువ నొదలిం। క్కెడివాడనో ॥బొక్క॥

చ॥ కామలోభమోహాదులనెల్లా, కాల్చినాడనో, నీమనిష్ఠ లనే। నిప్పుమంటలో, నీరేబోయుదునో॥ బొక్కలో॥

పణతిదర్వ్యమును। పాతాతే యని పలుక్కువాడనో। కులుక్కుపలు కులకు। నొల్కులు పడకను। కులేక్కువాడనో॥ బొక్కలో॥

మామా మామా మా మనె పలుక్కు। మాటెవాడనో, రామం రా మని రామస్థానా, లాహిరినందితినో॥ బొక్కలో॥

రాముని రాముని దేముని దేవనె। దిద్దియు దెల్పెదనో। లేమని లేమని దేవుని జూపగ। లేనని నమ్మితినో॥ బొక్కలో॥

జాతిభేద మనె లోతు నూతిపై। మూతె వేయుదునో, పాతక భీతిని మూతిని గోసి। పండై నాడనో॥ బొక్కలో॥

పుట్టదు హనుమన। ఘట్టిగ విను మన। నెట్టెవాడనూ। పెట్టు పేరిదీ వొట్టిదిరా యని। గుట్టుగ వేంకటగురులో గలయుగ॥ బొక్క॥

మధ్యమావతిరాగం — ఆటతాళము.

యెంతటీవాడే రాముడూ - అను వర్ణమెట్టు.

ప॥ ఎంతటీ వాడే నాగురు డీ, తంతు లన్నీ వింతా లనియే॥ ఎంతా॥

అ॥ అంతు దెలియరాదే కొమ్మా। మంతనములో నంతై నాడె॥ ఎంతాటీ॥

చ॥ చూపులోనా చూపు జూచీ। చూపూరూపూ మాపూజేసీ। చూపూ లేపే, చూపూలోనా, దాపైనా డమ్మా॥ ఎంత॥

వాడవాడా యాడా। జూడా। యీడువాడై యున్నా డమ్మా। జోడుగూడి వీడా కమ్మా। నేడవాడై యాడే నమ్మా॥ ఎంత॥

నన్ని నెన్నైన గన్నా సున్నైన । మన్ను మిన్నైన నెన్నా గన్నైన॥
తన్ను తా నన కున్నా వానీ । తాన తానే తాన తానా॥ ఎంత॥
యిందుడే నీకన్నా మిన్నా । అందుడే వోకుందారదనా । యిందు
కే నీడెందామందే । నంది యందే పండై యున్నా॥ డెంతటీ॥
సుందరీ యీమందీ మీరీ । అంది అందాకున్నా డమ్మా । మంద
మతితో నందాడమ్మా । ముందు తానై యుండూనమ్మా॥ ఎంత॥
పక్కలో నా డొక్కాడించా । నొక్కడై యున్నాడే యమ్మా ।
చక్కనీ శ్రీవేంకటగురుడై । నొక్క డుండే హనుమన్న లేడే
॥ఎంతటీ॥

రేగుప్తిరాగం - అటతాళము.

ప॥ రామా జగాదభిరామా । నన్ను రక్షించరా పరంధామా॥ రామా॥

అ॥ కామాజనక ముని । స్తోమా సద్గుణధామా॥ రామా॥

చ॥ అందారిలో యున్న వంచూ జను । లెందారో జెప్పాగ వించూ ।
ముందు దాసుడ నీకు నేనై । మందిమాటలు వినక నా । డెంద
పీఠముపైన నునిచీ । తొందరగ పూజించ నిల్వవు । తొందర
యేమీ॥ నీకుండిన పందె మదేమీ । నను బోధివను । చిందర
దేమి । యీ నిందెను పొందు టదేమీ । యే సుందరి బోధో ।
నాతో ముందుగ జెప్పము నిప్పుడే । సందిట బట్టియు బంధన
చక్కగ భక్తితో గట్టి । పొందుగ నాలో యుంచగ । తండ్రి రానీ ।
లేక నీతాతే రానీ । భయముతో నీ భార్యే రానీ । నిను గనినా
తల్లియె రానీ । యెందరో వచ్చియు జెప్పిన । సం దే మివ్వక నిక ।
నందిపొంది ముచ్చటాడక । యెందుకు విడుతును । విడునను॥ రామా॥
ఆత్మాత్వం బనుమాటా నే । సమ్మోతి ననుకొనుట జూటా ।
కమ్ముకొని బ్రహ్మండ మంతయు । దొమ్మిజేయూ వానివలె నీ ।
ఇమ్ముహిని నను । స్థూలదేహము । సమ్మతితో గల్పించి నాలో ।
శిరసే నీవై । తమపరి నా మోహమే నీవై । నావెంటనె కన్నైన పన్నైన ।

యానెనుకను జిహ్వామాలై । నంతలోనా గొంతై గుండై । వేగి రముగ యెముకలు వెన్నై । సత్వరములో గోళ్లై కాళ్లై । గుండెలు రొమ్ములు చేతులు దండిగ । పొట్టయు డొక్కలు నాడెటి నరములు । వేళ్ళును ఆడను పాడను వోడను । వేడను కూడను జూడను వేడుకలన్నియు నీవై । వాడవాడ యాడజూడ । నేడకూడ నీవెగాక । అన్యము లేదని యంటీ యీా । గుట్టునె గట్టిగ గంటి నే । నెచ్చట లేదని యంటి । నాముచ్చట నణచియె యుంటి । యిది యందరు విను మని యంటీ । మందుడ నేనై తెలియక నందముగా నావల్లా । నెందరినో పోషణ నా । డెందమందు జేసి తంచు । పొందుగ మురసి తింక మురవను॥ రామా॥

వాదంబుచేయూట తగదూ నాపై । మోదంబు వీడూట కాదూ । శ్రీధారా గోవిందా శ్రీజనార్దన కృష్ణా । మాధావా హరిహరా మమ్మేలి నీ వగుదూ । యేది నీదయ రాకయుండు । టదేమి కారణ మేగ దెల్పు । మురారి రామాచ్యుత కేశవ । పోదు నిక విడ చెటకొ యంచన । బోకర సామీా నేజేసిన నేరమదేమీా , యీా స్థూలము నీదే యనుమీా , నా దేమియు లేదని యనుమీా । యీా లీలలు నీవే గనుమీా । యాటపాటలాట మాటతేట । నీటుకాడ నీవెగాక । చోటులేదు ముమ్మాటి కింక నేమని దెల్పా నీమది కిదె । తెలసియు నిల్పా । వదేమిర పొట్టలు దుంపా । యిది న్యాయమ , తిన్నకుక్క తిని పోవ । జూడకయే । కన్నదాని బట్టి కొట్టినట్టు । లన్ని నీవె యయ్యు । హనుమన । పన్నుగ నావా డంచనక । చిన్నచూపు జూడకు । నను గన్నతండ్రీ వేంకటేశ్వరా॥

రామా॥

—◆ కందార్థదరువు ◆—

కం॥ తనవీపు తనముఖం బని । తనమనమున బల్కుచుండు తా మనుజుండే । తన కౌసరంబు గలిగిన । తన వని మురయుటయెగానీ । తన కగుపడునా । తద్వతు దేవ్రు । పసుపడ నగునా । తనలోన తనబైట ।

తనపైనా। తనక్రిందా। తనప్రక్కలను యుండీ। తానందరిని గనుచూ। తనకు వేరై। తనువునంతయు, తాను తానై జేసియుండీ। తాను దానికి, నంటకను। తానావలై। తను నవ్వుచుండే। తన కనుపడునా। తద్వతూ దేవు డగుపాడ నగునా॥

సీ॥ శ్రీదేశికాఖ్య వో శ్రీవెంకటేశ్వరా స్థిరబుద్ధితో నీకు సేవ జేతు। మందప్రాజ్ఞుడ నంటె మమతతో గూడుంటె మనసు నాపై యుంచి మధురభాష। లొల్కజేసియు నాకు లోటు లేకుండ గా పలుకులు పలికించు పరమపురుష। నీవు నేర్పని చదువులెల్ల సూత్రంబులు నెటుల నా కొచ్చునో నేర్పుతోడ। దేవ ని న్నెంచ నే నెంత ధీరవరుడ। దీన నీచుడ పాపుడ దిమ్మరుండ। దేవ శ్రీగురువేంకట దేశికేంద్రా। ఆర్తి తొలగించి హనుమప్ప నయ్య గావు॥

సీ॥ ఎన్నో రూపములతో నెల్ల నీవై యుండ యేరూపువా డని యెన్న గలనూ। వేలు లక్షలు కోట్లు లెన్నో వింతలు సలుప యేవింతవా డని యేర్పరించ। సర్వస్థలంబుల సంచరించుచు నుండ సాధ్యంబె యేస్థలం సాటిజెప్ప। సర్వపాలకత్వ సంబంధుడౌ నిన్ను యెవరి రక్షకు డని యెంచగలను। సర్వవ్యాపకములు సలుపుచు నీవుండ యేవ్యాపకుం డని యనెడివాడ। దేవ ని న్నెంచ నే నెంత ధీరవరుడ। దీన నీచుడ పాపుడ దిమ్మరుండా। దేవ శ్రీగురు వేంకట దేశికేంద్రా। ఆర్తి తొలగించి హనుమప్ప నయ్య గావు॥

సీ॥ యెంచ శక్యముగాని యెల్లపలుకులు నీవే యేపలుకు నీ దని యెన్ను వాడా। యెల్లజాతులు నీలో యేర్పడి యుండగా యేజాతివా డని యెటులజెప్ప। యెల్లగోత్రంబులు వెలసె నీయందున యేగోత్రిజుం డని యేరి యుంచా। సర్వశక్తుండవై సాహసంబుతో యుండా యేశక్తి నీదని యెటుల యందు। యేమి యని బల్క నానోరు యాడ దయ్యా। దీన నీచుడ పాపుడ దిమ్మరుండా। దేవ శ్రీగురు వేంకట దేశికేంద్ర। ఆర్తి తొలగించి హనుమప్ప నయ్య గావు॥

—♦ సీసమాలిక ♦—

పగలు కష్టము జేసి బహుళదారిద్ర్య మార్జించ నంత బోవును నిద్ర మతిశాంతి నొసగు । బంధువుల్ మిత్రులు బహుమాన్య హానికారుల గౌరవింపదు నిద్ర ఘన మదెంతో । భార్యాబిడ్డల చెరచి బాధించి చంపినా భద్రమే మొసంగు నిద్రాసుఖము । తనగృహంబులను నిప్పు తగిలించు శత్రువుల్ వచ్చిన పోనాడు నిద్ర విడదు । దేవస్థలంబుల దివ్యతీర్థంబుల దిరుగ నియ్యదు నిద్ర నీగ దేహంబు । జ్ఞానభక్తి సుగభక్తి తర్కించు రతియందు తలియమానె నెలకి వాల్వ దీయు నిద్ర । కోపత్రిత్త్రయు నెక్కి కోపంబు మిగిలించి నిష్ఠురుగ నన జేయు నిద్రబలము । తనసుఖము పరసుఖము తప్పించి తపసుగాను భూతదయ దీసేయు ఘనము నిద్ర । యూనాథసేవచే యింక విన్నుంచ గర్త యాన్న మిమ్మస నిని వినదు నిద్ర । నిత్యం బనిత్యమని నిజసౌఖ్య నెల్లపుడు నరుగ నివ్వదు నిద్ర నీతియెంతో । జననమరణాల బాసి జలధి దాటగ జేయు సద్గురుని పల్కెడగ నిద్ర జేయు । సర్వంబు నాస్తి యని సర్వకాలం విరుగు జ్ఞానరత్నము నపహరించు నిద్ర । ఇల యెంత నిద్రచే నీ మురుంగక జేసి నెప్పుడు పుష్టిగ జేయు నిద్రగుణము । నిద్రపుడు బోయుటె నిల గురుశిష్యులు నిజపదం బెరుగరు నెంతటైనను । భేదభావము మాని । భేదవర్తనులైన భేదవర్తుల జేయు ఘనము నిద్ర । నిట్టి నిద్రను నమ్మ నీతిగాదని బల్క । నిల బుధశ్రేష్ఠుల పల్కు లింతెగాక । సరిగి నమ్మియు సేవింద్దు నిద్ర నణచి । నిద్రబోవలె జగమంత నిద్ర యనియు । సరిగ దే యుండునో నిద్ర యనియు నిద్ర । యిట్టి నిద్రను సేవించు నిద్ర దెలసి । నిద్ర నినయ్యు నిద్రించు నిలలో శిష్య । యనుచు దెలిపిన నాగురు వేంకటేశు, పలుకు లన్నియు నమ్మనం బందజేసి । నిదియు వ్రాసెను హనుమప్ప నింపు నెసగ । గర్భనరకము దాటను కాంక్షగలుగు స్త్రీలు పురుషులు నేర్పుతో నిద్ర నణచి, నిద్ర జేసట్టి నిద్ర నెప్పుడు బొందరా॥

నాదనామక్రియరాగం — ఆదితాళము.

అక్షయపాత్రకు వచ్చినాము మమ్మాదరించరమ్మా - అను వర్ణమెట్టు.

ప॥ చూడుడి చూడుడి నాగురు సూత్రము । సూటి మహాత్మమ్మా॥

అ॥ వేడుడి వేడుడి యేమర కెప్పుడు । యేమానో యమ్మా॥ చూడు॥

చ॥ రెండు లవంగము లూహా జేసితిని । లొంగదీ స్తితినమ్మా । దాడివాడ
నే పేరుదీసి నే। దండిస్థి నోయమ్మా॥ చూడుడి॥
పెద్ద వాడయూ గద్దరి పల్కన। దిద్ద జేస్తినమ్మా। కొద్దిది గొప్పని
గొప్పది కొద్దెని। గుద్ది దెల్పితమ్మా॥ చూడుడి॥
పాలి వాడ యూ । పాలు గొనక బహు । పాలా యనె యమ్మా ।
పాలని జూపియు । పాపమడంచీ । పాలు జేసి తమ్మా॥ చూడు॥
యెన్నొ వత్సరములు । గురు సేవించిన ని । య్యా నచల మమ్మా ।
నయ్యాన దీసుకవచ్చి వాని కి । సంధి జూపితమ్మా॥ చూడుడి॥
యెంత దయర గురు డింత వాడని । సంతసించె నమ్మా । కాంతు
జనకు నీకన్న మిక్క లని । చెంత జేరెనమ్మా॥ చూడుడి॥
యెల్ల లోకములు చల్లనయ్యె యీూ । మల్లన కొరకమ్మా । యు
ల్లము లోపల । వెల్లడియై వెలికాయె ప్రేమయయ్యా॥ చూడు॥
పాపలోని నీవ్యాపితమే తన । దీపాయెనె కొమ్మా । కాపరి మా
పయి నీతెరుంగ తా। రూపాయె గదమ్మా॥ చూడుడి॥
యేడొకొండపై వెలసి నిల్చినా । వేంకట గురుడమ్మా। యెంతో
ప్రేమతొ యేలె , హనుమనను । సంతసించి యమ్మా॥ చూడుడి॥

బేగడ రాగం — ఆట తాళము.

అమ్మగారిని జూడబోదామ - అను వర్ణమెట్టు.

ప॥ నన్నూ నీలో జూడరా। నీలో నే నున్నా వాడని దెలియూరా॥ నన్నూ॥

అ॥ నన్ను నీలో జూచి నిల్పియు । నన్నినున్నని క్రిన్న నెరిగీ । తన్ను
మరచీ । తత్వమంతయు । తానె తాననె తలపు మరచీ॥ నన్నూ॥

చ॥ అంటూ లోనే యుంటిరా, అంటిని యంటి నంటూక నే నుంటిరా।
తుంటూరి కాడనై । కంటిలో కనుగనై । నొంటివానిలో నే।
జంటా బాయక యుండీ। కంటి కంటీ కన్నులో న్గన। గంటి చిత్కళ
లంటి మింటీ। వొంటి చిన్మయ తీతమై నే, నుంటి నన్నిట తంట
బాసీ॥ నన్ను నీలో॥

మయలా వాడను నేనెరా। మయలలో యుండీ మయలాబయలుగ
జేస్తిరా, బయలు మయలున భేదమెరిగీ। బయలుజేసీ భవ
మడంచీ బయలు నేనై భద్రమండీ। బయలులోపల భయలు
నందీ॥ నన్నూ॥

సూతకుండను నేనెరా, జాతకము జెందీ। సూతకంబనెవాడరా।
నీతిదెలసీ నీతిలేకా నీతివిడచీ। జాతకుల గని ప్రీతిగా నను దాక
వలదని। ఖ్యాతిమీరగ కోతి గాకను॥ నన్నూ॥

తాకుతావన నేనెరా తావునకు జేరి। తాకాక తనువాయరా।
తాకుతావని తాను దెలసీ। తాకకను తనువెల్ల గోసీ తాకు తను
వును మించియుండీ। తాకక నె తనతావునందీ॥ నన్ను నీలో॥

దేవ్రూని నని దెలియ రా, దేవుని జెలసీ దేహీరూపము మారరా।
దేవు నే నని దేవి జూచీ, దేవు వేరన మాపుజేసీ। దేవుని లో
తా గలసి లే నని। దేవు డను డటలు దిద్ది లేకను॥ నన్ను నీలో॥

చావుకన్న ముందు చావరా। చచ్చి నీవున్నా। చావేమి తా
జేయురా। చావు లేదని చచ్చివెంటనె। చావు యనదా నిచ్చి
జూచీ చావు లేదని, చచ్చియున్నను। చావుచావ వదేమొ
నెప్పుడు॥ నన్నూనీలోజూడరా॥

పోవు పో వని దెలియరా। పూర్ణుండ వయ్యూ। పోవూను భ్రమ
లేదురా, లేవు తనువు లటంచు, షోడశి లేపి జెప్పిన, వెంక
టేశ్వర దేవునీలో గలసి। హనుమన। ధీరపదమును నొందలె
నంచని॥ నన్నూనీలోజూడరా॥

జంఝూటిరాగం — ఆటతాళము.

ప॥ యీడే వాడూ । వా డీడు గాడే॥ యీడే వాడు॥

అ॥ నేడా వాడే , కాడే వీడే॥ యీడే వాడు॥

చ॥ జోడూ గాడే , జోడేడ లేడే । జోడౌ వాడే । జోడీడ జోడే॥
కూడూ వీడే । కూడును పోడే । కూడను రాడే । కూడౌ వీడే॥ యీడే॥
రాడూ రాడే , రా డన బోడే । రా డను వాడే । రాడౌ వాడే॥
చూడౌ వాడే । చూడను యీడే । చూడను కాడే । చూడౌ లేడే॥ యీడే వాడు॥
పోడే పోడే , పో డను వాడే । పో డన వీడే , పోడూ వాడే॥ యీడే॥
భవరోగ మీడే । భవ మంద లేడే । భవ మను వాడే । భవు డై నాడే॥ యీడే వాడు॥
వేంకటగురుడే । శంక విదూరుడే । కింకరు హానుమత్కుని । సంకట మీడే॥ యీడే వాడు॥

జంఝూటిరాగం — ఆటతాళము.

ప॥ సర్వము నీవే । సమయుట నేనే॥ సర్వము॥

అ॥ సద్గురు దేవా । సత్యస్వభావా॥ సర్వము॥

చ॥ దేవుడ వీవై । జీవుని పేరుతో , భావము కందకా , బయలై యుండియు॥ సర్వము॥
వృక్షములోపల । వుండు బీజంబుగ । వీక్షించుచుండియు । నేమియు నంటక॥ సర్వము॥
ద్వాదశి నీవే । షోడశి నేనే । చూడ నసాధ్యమై । సాధ్యము వీవై॥ సర్వము॥
సూదిమొన మోపను । చోటేమి లేకను , చూడను నిండియు వోద్యమై వెల్గుచూ॥ సర్వము॥
వెలుతురు చీకటి । యేమియు గాకనే । యేకమై యేమర కీవై॥ సర్వము॥

వేంకటగురు । దాతవై యుండియు । దయతో హనుమత్కవి ॥
...లో యుండియు ॥ సర్వము॥

యాలపాట — జంఝూటిరాగం — ఆదితాళము.
వసుదేవకంససంవాద భావార్థము.

... రాజా । దయనూ మానీ । హింసాజేయా యేలా జెప్పుమా।
...యంబూ నందా పని యేమీ । వోవోకంసరాజా । హింస
...ముననూ । జేర్చ్వరా॥ కంసా॥
...లీలో జననా మొందూ । భూతాకోటి నెల్లా నిప్పుడే । భీతి
... చావా జూచూనా । వోవసుదేవా మూర్తీ। ధాతయిటులా
... వ్రాసెనా॥ కంసారాజా॥
...నా డేమీ నీకూ గల్గె । చక్కాగా నీతోడా బుట్టే । నీవిధీ
...టులా దెలసెనూ । వోవోకంసారాజా । నేర మేమీ నాతో
...మూ॥ కంసారాజా॥
...నా ఫల మేమీ లేదూ । మొలకా నుంచా మోసానూ
... । కల్కిమోమూ గాంచా నోపానూ । వోవసుదేవామూర్తీ।
... నన్నూ యుద్ధూ పరచాకూ॥ కంసా
... యేమీ విలయూమాయే । వూహా దెల్పక పురిదీయూటా
...సముకూ నాకూ లొప్పేరా । వోవోకంసారాజా । మోహా
...టీ కేగ దెల్పారా॥ కంసారాజా॥
...హా మగ్గిలోనా గలసే । మొదటా నాకే మోసా మొచ్చె।
...కుచున్నా మోమూ యెత్తాను । వోవసుదేవమూర్తీ। నిక్క
...టూ దుర్మించీ వేసేనూ॥ కంసారాజా॥
...టూ నాహ్లాదంబూ నందీ । వంటా భూషా లెన్నో వేశీ ।
...పాలే జేయా బూనూట । వోవోకంసారాజా । మింట నేమీ
... గలిగేను॥ కంసారాజా॥
... కేమీ నభమూ పల్కే । రూఢీగా నీకాంతకు గల్గూను

యేడుమించిన గర్భాముందూనా ॥ వోవసుదేవామూర్తీ । జన్మ
మందీ జగతీ సర్వ గూల్చా॥ కంసారాజా॥
వింతాగా దోచేటీ మాటా । లెంతో బల్యాకే నేమీ ఘానమూ ।
మంతనమునా వ్రాహోచే జూడూ । వోవో కంసారాజా । చింత
దొలగే సూత్రామిచ్చేనూ॥ కంసారాజా॥
చెప్పామయ్యా చేతే మొచ్చా । ముప్పా దొలుగా నొప్పా
సుందూ । తప్పకున్నా చెప్పీ గోసేదా । వోవసుదేవామూర్తీ ।
తప్పనయ్యా గురునీ సాక్షీగా॥ కంసారాజా॥
ఆడీ దొలుగా నే నెప్పాడూ , వీడా జాల కాంతా నిపుడూ ।
వోడకా నాసుతులా నిచ్చేనూ । వోవో కంసారాజా । నేడె వాంఛా
నిలపై కూల్చమూ॥ కంసారాజా॥
వదలూ చుంటీ వనితా నిపుడే । వాంఛాతో నీపలుకూ లినుచూ।
వైభవంబూ నొందూచుండూము । వోవసుదేవామూర్తీ । వగపు
లేకా వారీ నిప్పావము॥ కంసారాజా॥
నిలయందూనా నెవరూ లేకా । నిలచీనా హానుమద్దాసూ నీ ।
నెలమి బోధించు హరి దా గల్గాడా । వోవో కంసారాజా । నెల్లా
గెలుగూ వగపూ నిలపైనా॥ కంసారాజా॥

జోలపాట — మధ్యమావతిరాగం — ఏకతాళము.

పుష్పాలు ముడిచేటి । పుణ్యాత్ములారా-అను వర్ణం.

ప॥ జోజో శ్రీగురురాయా । జోసుగుణాధేయా । జోజో యని నీ
కెపుడు । జోలా బాడెదను॥ జోజో॥
అ॥ జోలా బాడెటివేళ । జోకొట్టు వేళా , జోలేమి గల దయ్యా ।
జోముద్దులయ్యా॥ జోజో॥
చ॥ జోసజ్జనస్తోత్రా । జో ధైర్యగాత్రా । జోజో సచ్చారిత్రా ।
జోకంజనేత్రా॥ జోజో॥

జో భక్తమందార । జో సూశరీరా । జో మేరుసమధీర జో సూవిచారా॥ జోజో॥
జోత్రిమూర్త్యాతీతా । జో పాపరహితా । జోపురాణాతీతా । జో భ్రాంతిరహితా॥ జోజో॥
జోశిష్యజనపోషా । జోమధురభాషా । జోచిత్రములవేష । జో కాయదూషా॥ జోజో॥
జోజో నీమహి మెంచ । జోభవమూ దుంచా । జో నీసూత్రము గొంచ । జోలె నే నుంచా॥ జోజో॥
జోజో నీసేనజేయ । జోకాంక్షా బాయూ । జోజన్మరాసీ యూ । జో లుంచకయ్యా॥ జోజో॥
జోమాయరహితాయ । జోసిద్ధకాయూ । జోసూత్రధారాయ । జోజోసుశ్రేయా॥ జోజో॥
జో నిర్గుణాకారా । జోమానసచోరా । జోశిష్యసంచార । జో మూలాధారా॥ జోజో॥
జోత్రికూటస్థాన । జోనిరిధ్యానా । జోమూర్తిస్థాపన । జోనీపాదమానా॥ జోజో॥
జోవేంకటగురుదేవా । జోహార్ బోధవరావా । జోహనుమద్భావ । జోజో నే సేవా॥ జోజో॥

— మేలుకొలుపు —

సావేరిరాగం - ఏకతాళము.

ప॥ జీవా మేలుకొనరా । జీవా మేలుకొనరా॥ జీవా॥

అ॥ మేలుకొనరా యెరుక జీవుడ । మేలుకొను నిశ్చలస్వభావుడ,
మేలుకొని సద్గురునిసేవయు । చాలజేయుటకై॥ జీవా॥

చ॥ కర్మవల్లను గల్గె జన్మనీ । గట్టిగా జనులెల్ల బల్కిరా । కర్మ
మర్మధర్మ తెలియను । గట్టి గురుజేరా॥ జీవా॥

వేదశాస్త్రపురాణములచే । వాద మాడేటివారి జేరక । వేదశాస్త్ర
పురాణాతీతా । బోధ దెలియుటకై ॥ జీవా॥
తొమ్మిదీరంధ్రములచే బహు । తోలుగప్పిన దొడ్డకొంపలో ।
దొమ్మిజేయుచు నుండె వానిని । కమ్మిపట్టుటకై ॥ జీవా॥
చెప్పసిగ్గును గల్గుస్థళమున । జేరి నిల చిట కొచ్చితివి యీ । తిప్ప
లెప్పుడు లేకయుంచే । ధీరగురు జేరా॥ జీవా॥
మలముమూత్రము । మాంస మెదడును । మైల రక్తా చీము నర
ములు । మేలె యీదేహంబు చూచుక । చాల మురియకనా॥
జీవా॥
మూలమూ లేనట్టితను వని । గోలజేయుచు గురువు దెల్పగ
మేలుగా యాపలుకులెల్లను । చాల నుడువుటకై ॥ జీవా॥
జంటలేకను కంటిలోపలా । నంటియుండే వేల్పు గనుటకు । అంటి
శ్రీసద్గురునిపాదము । లాశ్రయించుటకై ॥ జీవా॥
మున్ను యెన్నో జన్మలొచ్చియు । మోసమయ్యా । బోవ దెలశియు
తిన్నగా వాక్యత్రయార్థము । దెల్పె గురు జేరా॥ జీవా॥
ద్వాదశీషోడశిని యెప్పుడు । యాది మరువక వీవు దలచిన
మోదముతో । జన్మించుతనువుది । పాదు విడిపోవ్వా॥ జీవా॥
జ్ఞానసూర్యుం డిపుడు రాగ । జ్ఞానచీకటి బోవజూడమె । పూని
నిర్గుణ బ్రహ్మమందే । లీనమును జెందా॥ జీవా॥
నిద్రలేచీ గురునిపాదము । లద్దుకొను యాశిష్యఫలితము । నద్ది బో
ల్చిన బోల దంచని । పెద్దలన వేగా॥ జీవా॥
వేంకటేశ్వరగురునిగొలచెను । మంకుగుణములు మాని త్వరలో ।
నింక హనుమద్దాసు దారిన । నిపుడె గలయుటకై ॥ జీవా॥

జంఝూటిరాగం — త్రిశ్రగతి.

రాజరాజగజాననా । రారలోకపావనా — అను వర్న మెట్టు.

ప॥ కాంతలార దేగిదే । కర్పూరహారతు లిపుడే॥ కాంతలార॥

। వింతావింతలుగా మీా । చెంత చెలులతో । దంతివరదున కిపుడే । దాసోహమనుటాకు॥ కాంతలార॥

పచ్చిదాక్షిఫలములూ । మెచ్చుభక్ష్యభోజ్యములూ । తెచ్చివిూ రిచ్చి । యెంతో తెలివి దప్పకా । మత్స్యస్వరూపుని । మనసందు స్మరియించా॥ కాంతలార॥

మల్లెమొల్లసుమములా । మంచివిరజాజులా । కొల్లగ మీా రిపుడె దెచ్చి । కూర్చిదండలూ । యిల్లిల్లె తను వనుచూ యెంచి సామికి వేయ॥ కాంతలారా॥

కోటిమాట లేలనే । బోటులార వినగదె వేగ, మాటీమాటికిని మిగుల, మాధవు భజనా । సూటిదప్పక జేయ । సుఖపథము జెందేము॥ కాంతలార॥

శంక లేల చూడరే । వేంకట గురురూపుడె తాను, మంకూ గుణములను నిపుడె, మాపు జేసునె, యింకేల జూచూట నిల హనుమద్దాస్నలే॥ కాంతలార॥

ముఖారిరాగం — జంపెతాళము.

యమంగళం, నిత్య శుభమంగళం జయాజయ॥ మంగళం॥

యజయా ధ్వనులచే । జనులెల్ల గుమిగూడి । సుమనస్కులై మంతో, సుస్థిరముగా । గుజగుజలు చాలించి కోర్కెలన్నియు ాని, నిజసూత్రి మిచ్చూచ మా, నిజగురునకూ॥ జయాజయ॥

ధారచక్రిమున । ఆర్యూరు హంసలను, ఆడింపగల్గినా, అధిపు మ్యూ । నాణెముగ గణపతిని, నాస్థా నధిపుజేసి, నంటకను గ్రేటి, నార్యునకునూ॥ జయమంగళం॥

ధంబులై నట్టి, వేడ్కసుఖముల జెంద, విధినామమును గల్గి । ుకులేకా । స్వాధిష్టచక్రిమున । స్వామినై యార్వేలు । చక్కగా పించు సద్గురునకూ॥ జయమంగళం॥

మణిపూరచక్రమున । మహావిష్ణువై నిలచి । మహాదహంకారములు మానివేగా । మానకను యార్వేలు । మంచిమరాళమును మక్కువతో । నడిపించు మాగురునకూ॥ జయమంగళం॥
ఆనంద ముఖ్యాంగి । ననహాతాచక్రమున । నధిపతిగ రుద్రుని । నందు నిల్పి । నార్వేల హంసలను । నాణెముగ దిప్పేటి । నశరీరుడై నట్టి నాగురునకూ॥ జయమంగళం॥
విశుద్ధచక్రమున । వెయ్యి హంసల నడుప । యెంచి జీవాత్మను । యేరి నిల్పి । యెవరి కందకయుండి । యేరూపమునుగాకా । వెలయుచున్నట్టి మా । యయ్య కిపుడూ జయమంగళం॥
యణురూపముగ యున్న । యాజ్ఞేయచక్రమున । యందు పరమాత్మనీ । యధిపు జేసీ । వెయ్యిహంసల నడుప । యేర్పాటుగావించి । యే మెరుంగక యున్న యార్యునకునూ॥జయమంగళం॥
సహస్రారపురముకూ । సాటేది లేదనుచు । సంతతము గురుమూర్తి । స్థాయిగుండీ । చక్కగా హంసలను । సహస్రమారులుగ । దిరుగ జేయించేటి । దేశికునకూ॥ జయమంగళం॥
వేల్పులకు వేల్పైన । వేంకటేశ్వరగురుని । యెన్నో విధముల నెంతో । వేడి గొల్వ । పొలుపుగా ద్వాదశీ । పూర్ణ సౌజ్ఞల దెలిపి । హనుమప్ప నేలు మా । యార్యునకునూ॥ జయమంగళం॥

సురటరాగం — ఆదితాళము.

ప॥ మంగళ మని పాడరె । భావాంగులార । మీరు మాగురునకు॥
మంగళమని॥
అ॥ మంగళాంగనలు చెంగులు జారగ । పొంగుచు తనువను । పళ్లెము చుకొని॥ మంగళ॥
చ॥ సత్తుచిత్తనూ । తైలమందునా । మిత్తివొత్తిగా । మెత్తగదాలిచి । చిత్తు లేదు యీ । క్షితిలో యించు బల్ మొత్తముగా । నానంద మెల్లగా॥ మంగళ॥

చూపురూపు మన। సేక మొనర్చి। వ్యాపక మప్పుడె లేపి।
ధాత్రి యేరూపు పోల్చనను। నోప దంచు మీ। రాపక నెల్లరు।
మోపుగ వచ్చి॥ మంగళ॥

సంగ మంది నిస్సంగు లగుచు యే। సంగతి లేనిది। సమరసైక్య
మగా। సంగ తేదో యాసంధి దెలుసుకొని। సంగరహితుడా।
చక్కని గురునకు॥ మంగళ॥

ధాటిగాను త్రికూటస్థలముకు। నేటి కావలా మేటి పురములో।
నీటులేక వెల్గేటి। వెల్గుపై కోటిరే వెలుగు। మీాటె ప్రభువునకు॥
మంగ॥

కామియగుచు। నిష్కామి తా ననుచు। కామికులను తా। గలసి
మెలగి యే। కామ మంటకను। గల్గె హనుమద్దాస్ భామలార।
భ్రమగ్గల్గి లేకనె॥ మంగళ॥

భావాభావకీర్తనలు — సంపూర్ణం.

ఏతత్సర్వంబును శ్రీనిజగురుచరణారవిందార్పణ మస్తు.

దీక్షాత్రయము

దీక్షాత్రయము.

సీ॥ సద్గురుపాదకంజాతముల్ సేవించి, వారిచే నుపదేశవర్తి యగుచు। త్రివిధదీక్షలు పొంది భవము లన్నియు గుంది, త్రివిధ లక్ష్యార్థముల్ తెలియజూచి। త్రివిధవర్ణంబుల వివిధమంతయు దెలిసి, త్రివిధక్రియలను మది ద్రిప్పనీక। త్రివిధప్రసాదముల్ స్థిరమతి భుజియించి, త్రివిధసూత్రాచార మవిరళముగ। గీ॥ దెలియకున్నను నద్వైత దివ్యసుఖము। గలుగనేరదు నిత్యాత్మ గనగ రాదు। యనుచు దెలిపిన గురుగుణ మెంచి ధిక్కరించునట్టి। నరునకువచ్చు హేతువు వినుడి మీరు॥

తాత్పర్యము :— సద్గురుపాదకంజాతముల్ సేవించి యనగ సద్గురు వనగా పరమాత్మస్వరూపము, పాదము లనగా సర్వప్రపంచము నడిపిస్తూ యున్న బ్రహ్మశబ్దశివాత్మ్యమైన హంస యనే రెండక్షరములు పరమాత్మయొక్క పాదములు. ఆపాదములు నడిచే మార్గమందున కంజాతములు యనగా ఆధారస్వాధిష్టమణిపూరకఅనాహతవిశుద్ధఆజ్ఞేయము లనే ఆరుచక్రములమీదుగా నడుస్తూ యుండే హంసతో చేరి చలనము లేకుండా మనసును పాదములతో గూర్చి వుంచడమే సేవించడము. వారిచే యుపదేశవర్తి యనగ మనోపవనములు రెండును వకటైనందున యీ రెంటిని వకటిగా చేయటముతోనే అన్నమయాది పంచకోశము లనే దేశములను విడచి వుపరియైన అచలస్వరూపమై యున్న వుపరిదేశమందు వర్తించడమే వుపదేశ మని పేరు. త్రివిధ దీక్షలు పొంది భవములన్నియు గుంది యనగా త్రి యనగా మూడు శబ్ద దృష్టి సంకల్పము శబ్దములో యుండే అర్థభేదములను విడచి సర్వశబ్దములు ప్రణవశబ్దములుగా భావించటమే వకదీక్ష. దృష్టిగోచరమైన రూపభేదములను విడచి సర్వం ఆత్మగా భావించటమే వకదీక్ష. సంకల్పమున బుట్టే సర్వకోరికెలను విడచి మనసును ప్రణవములందున

జేర్చియుంచటమే వకదీక్ష. యీమూడుదీక్షలవలన భవ పుట్టట మనే పాపము నశించి, శాశ్వతమై యుంటా మని చెప్పుట. త్రివిధలక్ష్యార్థముల్ తెలియజూచి యనగా అంతర్లక్ష్యము, మధ్యలక్ష్యము, బాహ్యలక్ష్యము అని కలవు. ఈమూడింటిని సాకారలక్ష్యమును విడచి, నిరాకారభావముచెప్పేది యేమంటే అంతర్లక్ష్య మనగా నే ననే తెలివిశూన్య మనిన్ని, శూన్యమైన నావలన గలిగే వ్యాపారములు శూన్య మనిన్నీ తోచేది అంతర్లక్ష్యము. మధ్యలక్ష్య మనగా సర్వప్రపంచము మాయ యనిన్నీ, మాయ యనగా యేమిలేదనిన్నీ, యేమి తెలియదనిన్నీ సర్వవేదాంతశాస్త్రములు నిశ్చయించినందున యీ దేహప్రాణేంద్రియములు నేను కాననేది మధ్యలక్ష్యము. బాహ్యలక్ష్యమనగా ఏక మే వాద్వితీయం బ్రహ్మ అనే ప్రమాణము చొప్పున యీస్థావరజంగమాది సర్వప్రపంచమున్ను వక్క కుక్షి యందే యిమిడి వకటై యున్నందున వక్కడే యని చూడబడేది బాహ్యలక్ష్యము. త్రివిధవర్ణంబుల వివిధమంతయు గన అనగా మూడక్షరములు, మూడక్షరములు యనగా అకార వుకార మకారములు. ఇదే తామస రాజససాత్వికములు. యిదే నాదు బిందు కళలు. నాద మనగా శబ్దము, బిందువు యనగా భ్రమ, కళయనగా చూపు. వీటిలోయున్న యనేకవిధములైన నామరూపకోరికెలను విడచి 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనే శ్రుతి ప్రమాణమునుబట్టి సర్వం మనఃకల్పిత మని యెంచి మనస్సు మాయగా నెంచి నాదుబిందుకళాతీతుడైన యాత్మ యొక్కటిగా భావించునదే త్రివిధవర్ణముల భావము. త్రివిధక్రియలను మది దిరుగనియక త్రి యనగా మూడు క్రియ లనగా చేసేవ్యవహారములకు పేరు. మూడు వ్యవహారములు యేవియేవి యనినా కన్నులతో చూచేదిన్నీ, చెవులతో వినేదిన్నీ, మనస్సుతో సంకల్పించేదిన్నీ. యీమూడింటిచేతనున్ను మాయారూపమైన జగత్తు సత్య మని తోస్తూయున్నది గనుక 'సత్యం జనవిరోధాయ అసత్యం జనరంజకం' అని యున్నదిగనుక సత్యమైన పరమాత్మ

యనగా దృక్కు శబ్ద సంకల్పముచేత నిర్వికల్ప యేకో నారాయణా యనే శ్రుతిప్రమాణముకనుక ముట్టిన వన్నియున్ను మూర్కొన్న వస్తువయున్ను విన్నశబ్దవస్తువుయున్ను పలికిన పలుకున్ను పరమాత్మునిగా భావించటమే. క్రియలతో మనసు తిరుగకుండా పట్టుట త్రివిధ క్రియ లనబడును. త్రివిధప్రసాదముల్ స్థిరమతి భుజియించి యనగా శ్లో॥ గురుపాదోదకం పీత్వా గురోరుచ్ఛిష్టభోజనం, గురుమూర్తిం సదా ధ్యాయే ద్గురుమంత్రం సదా జపేత్॥ యిందుకు అర్థము గురుపాదోకం పీత్వా గురువాచకం శేషవాచకం 'న గురో రధికం' అన్నారుకనుక గురు వనగా సర్వప్రపంచాతీతుడైన పరమాత్మ. ఆపరమాత్మకు పాదములనగా యే ఆధారముచేత నడుస్తూ యున్నాడో అట్టిపాదాక్షరములకు 'శ్లో॥ ఏకాక్షరం ద్వ్యక్షరంవా షడక్షర మథాపివా, అష్టాక్షరంచ మోక్షాయ మంత్రయోగఫలం భవేత్॥' అన్నారుగనుక యట్టిమంత్రాక్షరములు రెండున్ను వానిపాదములు. అట్టిపాదములవలన జారుతూ యున్న యుదకము అనగా అకార వుకార మకారములవలన త్రిగుణాములవలన కలిగే సర్వప్రపంచము మన స్సనిన్ని అట్టిమనస్సును బహిరంతమున దిరుగ నివక తానైన రెండక్షరములతో యిమిడింపజేసుకోవటమే గురుపాదోదకమును పుచ్చుకోవటము. గురూచ్ఛిష్టాన్నభోజనం గురు వనగా పరమాత్ముడు. 'శ్లో॥ గురు బ్రహ్మ గురు ర్విష్ణుః గురుదేవో మహేశ్వరః, గురు స్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురువే నమః' అన్నారుగనుక ఆపరబ్రహ్మ విడచిపెట్టినదే వుచ్ఛిష్టాన్నభోజనం గనుక నేతినేతి మహావాక్యముల చేత అవికా వనటమే ఉచ్ఛిష్టాన్నభోజనం. గురుమూర్తిం సదా ధ్యాయే యనగా 'సీ॥ ముట్టినచూచిన మూర్కొన్నవిన్ననూ, పలికిన బ్రహ్మమై బరగవలయు' అని పెద్దలవాక్యములు కాబట్టి సత్తాద్వయము లేనందున సర్వము వక్కటి యని మనస్సు బుద్ధికి గలుగజేసుకోవటమే ధ్యానముసేయుట. గురుమంత్రజప మనగా ప్రకృతి యన మాయాశబ్దము. సోహం అని గీర్వాణవాక్యముచేత నీవే నేను యని

పలుకుచున్న సాధారణమును గురుముఖముగా మరలదెలసి తిరుగ దీసి నీ హంసను చేసి నాదుబిందుకళలు అందున జేర్చి ఆకాలమునందు పుట్టబడిన నాదమును జపించుటే సదా గురుమంత్రజపము. 'వాసుదేవ సర్వ మితి సమహాత్మ సదుర్లభః' అని భగవద్వాక్యము ప్రమాణ ముగనుక త్రివిధసూత్రాచార మవిరళముగా అనగా 'ఆత్మసత్యం జగన్మిథ్య సోఽయం దేవదత్తః' సో యనగా యచల మనిన్నీ అయం అనగా ప్రకృతి యనే ఉచ్ఛ్వాసనిశ్వాసము లనగా మన నసిన్ని ఆ వాయువులోనే పుట్టిన దనిన్నీ గురుసంధిని యభేదము గలిగినే ఆత్మ స్వరూపము తానే ననిన్నీ మహావాక్యార్థము. సో నీవు; అయం నేను దేవా తెలివినిగూర్చి దత్తాః యివ్వబడెను. గంగాయాం ఘోషః ఘోష యనగా గంగలో గొల్లపల్లె యున్న దనే అర్థము కాను లోక సాధారణవాక్యము. తాము మునిగినదే గంగా తామునలచినదే రంభ అని యున్నదిగనుక తా నెక్కడైతే మునుగుచున్నారో, ఆదే గంగ యని అర్థము. సర్వప్రపంచము అందులోనే యున్నది. తానలచినది రంభ యనగా ప్రాణముకంటె తీపిలేదు గనుక ప్రాణము లనగా పృథివి ప్రకృతి యనగా స్త్రీ కాబట్టి తా నలచినది రంభ. ఇది జహ ల్లక్ష్యం. జః అందే పుట్టినదానికి పేరు యేమి పుట్టినది హా పుట్టినది. హా యనగా ప్రకృతి. అ లక్షణ మనగా తనవలన పుట్టబడిన సర్వప్రపంచము, జహల్లక్ష్య మనబడును. అజహల్లక్ష్య మనగా అజః అనగా పుట్టలే దన్న అర్థము. ఆదిమధ్యాంతశూన్యం బని పరబ్రహ్మమును చెప్పబడి నది. ఇందుకు లక్షణ మేదంటే జహాః లక్షణమును విడచి అజహల్ల క్షణము పుచ్చుకోవటమే లక్షణం. యేమన '౹శ్లో॥ అశరీరం సర్వదా నాస్తి శరీరరహితం సదా, యిదమేవ సదో ముక్తిః సర్వదా భ్రమ కారణః' అనే న్యాయమే లక్షణము. గుడ్డులలో పిల్లకు పాపపుణ్య ములు కల వని యేశాస్త్రము చెప్పదు గనుక అజహల్లక్షణ మని తెలసేది. యిందుకుప్రమాణము 'సత్యజ్ఞానా మనంత మానందబ్రహ్మ' అనే ప్రమాణముచొప్పున మాయ పుట్టిన దని చెప్పరాదు. యేమి

చెప్పవలె నన్నా మాయ అనే చెప్పవలెను. మాయ అయినప్పుడు మాయకు కార్యము వకటికలదా? యిందువలన యేమాయె నంటే జగత్తనే శబ్దము లేనట్టాయెను. 'ఏక మే వాద్వితీయం బ్రహ్మ సర్వం ఖల్విదం బ్రహ్మ' అనే అర్థము నిల్చును.

శ్రీసద్గురుభ్యోన్నమః.

శ్రీమత్పిల్లానా శంకర దేశిక ప్రభుల వారి విరచిత దండకము భక్తులు కోరినందున యీగ్రంథమున జేర్చనైనది.

దండకము.

శ్రీ శేవధీ శ్రీచిదోల్లాసుడై నిత్యనిర్లేప్య నిస్సంశ యాత్యంత మాహాత్మ్యమును జెంది శ్రీ భాగవద్వంశ క్షీరాబ్ధిసంపూర్ణ చంద్రస్థితిం మించు శ్రీమద్గురుస్వామి కృష్ణాఖ్య ధీరోత్తమా నా మనోవిత్తమా చిత్తమానందమును బొందగా ప్రాణులం బ్రోచుదేవా దురంత ప్రభావా సుమంత్రానుభావా పరశ్వాఖ్య రామాంఘ్రిసేవా నివాసైక భావా భువిం నేను మీవారిలో వాడనై మిమ్ముసేవింతు భావింతు ధ్యానింతు పూజింతు పూర్వంబునం మీరనేక ప్రజాసంఘముల్ జ్ఞానదీపంబు గల్పించి గుర్వంఘ్రి గొల్పించి లక్ష్యంబు దాల్పించి యుద్వృత్తమంబెల్ల నిర్మూలమును వేడ్కగావించి యుండంగ తద్వార్త లాలించి మీపాదసాన్నిధ్యముల్ గాంచి హర్షించి యర్చించి యుండంగ నానా జనశ్రేణి జూడంగ నన్నుండ జారంగ నేమించి యోరోరి ఫీల్లానయుం పేరెలర్పంగ నాంపల్లిలో నుందు వోశంకరా భిక్ష్యరాయా భవన్మానసాయాస మేమయ్య నీయాత్మలోనున్న భావంబికన్ దాచగా నేటికిం దెల్పరా నిల్పరా చిత్తముల్ గూల్పరా యార్వరం స్వాల్పరా గంబులన్ బూనగా నేటికం చాడగం భక్తిసాష్టాంగముల్ జేసి యోస్వామి నిష్ఠామి చామీ కరాభాస మీచీవగాత్రా పవిత్రా భవత్రా

సజ్జ త్రాతృ విచిత్రాకృతి చారిత్ర మీసత్కృపాదృష్టి సంలబ్ధికై వచ్చి
యున్నాను నన్నెట్లు రక్షించెదో యింద్రిగా గోచరానేక రూపంబు
లెల్లం సుఖాద్యంత దుఃఖంబులం దేహసంబంధముఁ జీవ సంబంధ
ముఁ నిత్యమందుం నిజంబంచు నే నమ్మి యున్నాను నేనెవ్వడో
యీదృగా గోచరవ్యక్త వస్తు వ్రజం బెప్పుడుఁ నిత్యమో కాదో
భావింపగా దీనలా;ంబు చేకూరుటల్ చూడగా నెన్నడో ప్రేమ
బోధింపవే యాత్మ శోధింపవే ప్రీతి సంధింపవే దింపవే శంక పొం
దింపవే తాల్మి నొందింపవే తెల్వి నందింపవే చేతికిఁ నీప్రసాదార్థ
ముఁ నాకు నిక్షేపమా బ్రహ్మదీపమా జ్ఞాన దుర్గపమా యింక
తత్త్వోప దేశంబు గావించుమా ద్రుంపు మా క్లేశముఁ దెంపు మా
జన్మపాశంబులఁ మంత్రమూర్తి దయాసారవర్తి దిగంతస్థకీర్తి సదా
భంజితార్తిఁ జ్ఞానేక్షణ ప్రాప్తితో మూడు నేత్రంబులం మించు
వౌశంకరా పావనా శంకరా శంఖ చక్రాంక హస్తంబులఁ మించు
దామోదరా సల్లలామోదరా నిత్యసత్యాధి కారత్వముఁ బూను
భాషా విలాసా తితీక్షా నివాసా జనాశ్చర్య చర్యా హిమా హార్య
స్థైర్యా మహౌదార్య దుర్యా అనిందా ముకుందా సనందా మరింతా
వక ధ్యానముఁ మీసమస్తాఘమామోఘ వాక్యంబులం స్తోత్ర
ముఁ జాయగం రెండు వేల్నాల్కలున్నట్టి గర్వీకర స్వామికైనం వశంబే
మహీదేవ తాముఖ్య నేనెంతవాడఁ నరుండం జడుండం ఖలుండం
విటుండం శఠుండం కుబుద్ధిం దురాచారుడం నీచుడం తామసుండం
నృశంసుండ నత్యంత చోరుండ నైయ్యా మృషా భాషణుండం విషా
దంబు లంజెందు దుర్మార్గ శీలుండనౌ పాప కృత్యుండ నే మందునో
దేవ నా చిత్తసుదేహముఁ బాపవే శీర్షమందుం భవత్పాదముల్
మోపవే నీదయా దృష్టియుఁ జూపవే యోపవే నాదుతప్పుల్ ప్ర
పంచోపకారా స్మరాకార ధీరా అహంకార దూరా సుధీరా జరాజా
మహారాజ యోగాను కారా వికారార్తి ఘోరాంధ కారాళినూరా
దొరావిఁ పరాకీ మొరాలింపరాదా యటం చామహాభాగునిఁ చిత్ర

సింహాసనంబందు పొందించి యా వాహనంబుఁ వెసం జేసి గంగాం
బురేఖా ఘట శ్రేణితో పాద్యమర్ఘ్యంబు శుద్ధా చమానంబు స్నానం
బు వస్త్రోపవీతంబులుఁ గంధ మాల్యంబులుఁ భూషణ వాతముఁ
దీపముఁ దూపముఁ మంచి నైవేద్యముఁ దక్షిణా స్వీత తాంబూల
మెల్లఁ సమర్పింపు చుఁ జుట్టుగా వచ్చి వేడ్కఁ నమస్కారముల్
చాల పన్నంపు గావించి భక్తిఁ చతుర్ముఖ్య శిరోపలఁ జేసి
బద్ధాంజలవ్యక్తహస్తుండ నై నిల్చి యున్నట్టి నావిన్నపంబెల్ల నాలించి
ప్రేమఁ విలోకించి తామిట్లు భాషించి రోవత్స నీప్రశ్న మేలైనదా
నీప్రకారంబుగా నీ కలక్షోణిలో దెల్పు మంచాడగా నెవ్వరుఁ లేరు
సదోఘుప్రితం బింపు శ్వానాళికిఁ గాని చందాన సాధో క్తులుఁ
సొంపుగానంచు తాముండు రేమంచు నీవిందు విచ్చేయుటల్ పొందు
గా ముచ్చటా నాకు యీపెంపు బోధింపుదుం రక్తి బోధింపుదుం
యుక్తి రెట్టింపుదుఁ వింటె వా వత్స లోకా చలంబుఁ చలంబీ
యుగంబుఁ విమర్శించి యీరెంటి యాద్యంత మెల్లఁ గురు శ్రీ
కటాక్షంబునఁ దానెరుంగం మదోన్మత్త మాతంగముఁ సింహముఁ
స్వప్న మందుఁ విలోకించి తానాశముఁ బొందు చందాన మాయా
వికారంబు నిర్మాలమై పోవు నీరీతియుఁ గానకఁ తాము వేరొండు
రీతిఁ పరీక్షించితే తద్వివేకంబె హీనంబగుఁ తాల్మి నాలింపు మం
చన్న తత్పాద ధూళిఁ తలందాల్చి విజ్ఞాపనం బల్లనం జేసితిఁ దేశి
కా యీ చలం బెట్టిదో యా చలం బేమియుఁ లేని వస్తుప్రిజం బెట్టి
దో వీని పుట్టించు వాడెవ్వడో స్వామి యీ రెండు నెందుండు నో
యాడకుఁ బోవునో ప్రశ్నలఁ జేయునే నెవ్వడో నేడు నిత్యాది
సందేహముఁ దెల్పి డెందంబు నంటంగ వేర్వేరు నేర్పాటుగా
నాన తియ్యంగ దేయంచు ప్రార్థింప నిట్లాన తీసాగిరోయన్న
యష్టాంగ యోగంబులుఁ లెస్సగా నష్టసిద్ధుల్ మత ప్రక్రియా
జాలముల్ జూడగా నన్నియుఁ నిత్య మం చున్నవారందరుఁ
శాస్త్ర జాలంబనే తాళముల్ పెక్కులుఁ గల్గి జీవేశ్వర వ్యక్త

యైనట్టి ప్రాకార మహా దుర్గ మంబా మహా ద్వార భాగంబునన్
మ్రొక్కుటే కాని తద్వారమున్ దగ్ధమున్ జేయుచున్ వచ్చి యానిర్వ
వస్తుక్రమం బంతయున్ గాంచినట్లైన యాతాళముల్ గూర్పగా దీర్ప
గాజాలు ధీమంతు డే సద్గురుం డౌను పాటింపగా నాతడే నామరు
ద్దేను చంచత్తమోభానుబల్ తాళిమిన్ బూను విశ్వ ప్రియుం డౌను
వేశెవ్వ రైనన్ వెసన్ దియ్య బోతె అసాధ్యంబు తానొక్కటిన్
దియ్యబోతే బడున్ తాళముల్ కోటి లక్షల్ సహస్రంబు తియ్యంగ
కేలాడ దెవ్వారికిన్ నొచ్చి వేసారియున్ నిల్వకన్ బారియున్ బుద్ధి
నిన్ దూరియున్ తెల్వి నేమారియున్ తాము నేదారియున్ బట్టకన్
గుందుచున్ చచ్చుచున్ బుట్టుచున్ భ్రాంతులై యుందురౌ మేలు
వీక్షింపరౌ భూమిలో నింకవింటే అహం బ్రహ్మమస్యాది భాష్యోక్త
మౌ నీ మహావాక్యముల్ బట్టు వారందరున్ మాయయె గాని
వేరెందు గాదయ్య వీక్షించు మీవియ్యడం తండ్రి యింక స్మదిం
దెల్పుదున్ శరీ అష్టాంగ యోగంబులన్ ముద్రలున్ గాంచి
యజ్యోతి ముఖ్య ప్రలక్ష్యంబులన్ జూచి యానాని దే బ్రహ్మ
మంచున్ లయా తీతమంచున్ స్థిరా పూర్ణ మంచున్ భవ క్లేశ
నాశ ప్రదారం బటంచున్ పునర్జన్మ నిర్హేతువంచున్ నిరంతం
బమాయా స్ఫుటంబంచు నేతత్ప్ర భావచ్చటా పూర్ణ మంచుబ్బి
యదుష్టత్ నష్ట వాక్యంబు పై జ్ఞప్తి లేకన్ ప్రవర్తించు వారం
దరున్ మాయలో జేరువారె తలంపంగ నా జ్యోతి యే యాదిగా
గల్గు వస్తు వ్రజం బెల్ల బైలంచ నంతం బటంచున్ మది నమ్మ
విభ్రాంతియున్ వీడియున్ మాయ యైనట్టి నేనంచు నుల్లంబు లో
నమ్మి నా కెంతయున్ మీదుగా నిండియుండె నిరాకార నిర్లక్ష్య
నిర్వంచ నాద్యంత శూన్యంబు నా బట్టబయలై స్వత స్సిద్ధమై నిత్యమై
సత్యమై సర్వ కర్తృత్వ భోక్తృత్వ మంతృత్వ యంతృత్వ రక్షత్వ
శిక్షత్వముల్ లేనిదై యున్న దానిన్ గుహోక్త ప్రకారంబునన్ దా
నెరింగిన్ మరిం దాను నేనంచు భాషించు వాక్యాళితో తాన లేసుంటు

పై మాట బల్కంగ రాదెన్న డెట్లంటె గాఢాంధ కారంబు విశ్వాస సంసిద్ధికిన్ మ్రొక్కి తా నాశ్రయించన్ సహస్రాంశు మందుం నిలం బోయి యేమి లేనట్లు తా నేమియున్ లేక పోతే గణింపంగ తారాక ముందున్న చందాన నే యెప్పు డున్నట్లుగా నుండు యీ తెల్వి రీతిన్ ప్రవర్తించకన్ తమ్ము తా మెప్పుడున్ జూచుచున్ నిక్క చున్ నీల్గుచున్ విర్రవీగంగ నున్నట్టి వారిన్ గనం జోలి నీకేల నా మాటలన్నమ్మి నీవున్న దున్నట్లు మున్నుం న్నదే నిశ్చయంబంచు సందేహమున్ హానుమా లేక నేతత్ప్ర కారంబునన్ నీవు వర్తింప వైతేని నానాపురాణేతి ఆసార్ధ శాస్త్రిక శబ్దంబు వీచీ మహా బుద్బుద గ్రాహ బిందుచ్ఛటా యుక్తిచే గాన నైనట్టి బల్ సుళ్ళలో జిక్క బొయ్యేవు మున్నెన్నదిన్ నాల్గు లక్షప్రజన్మంబులన్ బడ్డ ఖేదంబులన్ వేరి మోహంబులన్ తెల్వి లేదా మహా చింతగాదా మనభ్రాంతి బోధా యమర్యాద గాదా పరీక్షించ రాదా సదాయాస మింకేల నోయన్న నీకింతగా సత్కృపా దృష్టితో జెప్పినన్ జుల్కగా నందరున్ దెల్పు వాక్యంబు లట్లెంతయున్ నేడు నామాన్య రీతిన్ విచారింతువో వ్రాసరక్షేత్రమందున్ సుబీజంబులన్ గూర్చు చందంబునన్ నాదు సల్లాపముల్ నిష్ఫల ప్రాయమున్ జేయకో యయ్యా యీనెయ్య మయ్యో వృధారీతిగా త్రోచెనా శేయు మాలోచనన్ జక్కగా నెట్లుగా నేర్పడున్ నీకు నేనర్ధ కామంబునన్ ఖ్యాతిలాభాభి రామంబునన్ దెల్పుటల్ గాదు నాసద్గురు శ్రేష్టుడున్ నీచ మార్గంబుతో మానతీ లేమరా రాజ మార్గం బనుష్టింపగా జేశినారయ్య వారంటి వారెవ్వరుం లేరు భూమండలిన్ వారికిన్ సాటి వారేకదా మింటికిం సాటెమిన్నే సముద్రంబు బోలం సముద్రంబె యిబ్భూమికిన్ సాటి యెభ్భూమి యేగాని యింకొక్కటిం లేని చందాన తా ముండి కారుణ్య సంశీలులై యానతీ జాలు వాక్యంబులన్ కొంద రాలింప రారీతి యట్లంతె లోకంబునన్ వ్యాఘ్రమున్ జేరి నన్నీవు భక్షించుమంటే రవంతైన భక్షింపదో తానెతా వొచ్చి భక్షించునే

గాని బల్కిం పరిబోధింప గా బుట్టునే తెల్వి చాలా మనః శ్శుద్ధియుఁ గల్గి యత్యాతురుండైన ధీశాలి కే లబ్ధమవు గాక సందేహాయా వానికిఁ పెక్కు రీతుల్ విజృంభించు శాస్త్రంబులుఁ సత్య మంచుం డు నెవ్వండో యా దేవతా భ్రాంతిలో నుండు యన్వండో పల్మారు వాదించు నెవ్వండో గుర్వంఘ్రి సంపూజనల్ శాయడెవ్వండో తానె ట్లు బల్కునో తద్విధానంబుగా బల్కు నెవ్వండో నారిజన భ్రాంతుడెవ్వం డో విజ్ఞాన విభ్రాంతు డెవ్వండో సద్భక్తి విభ్రాంతు డెవ్వండో వైరాజ్ఞ మే శ్రేష్ట మంచాడు నెవ్వండో బల్ మోక్ష విభ్రాంతు డెవ్వండో బద్ధుండ నంచుండు నెవ్వండో యంతో భయంబొండు నెవ్వండో బయలై ప్రవ ర్తింతు నంచుండు నెవ్వండో నిత్యంబదే నైతి నంచుండు నెవ్వండో ని త్యాను భావంబికఁ గావలెఁ నేడటంచుండు నెవ్వండో నేన్నె నవే రొండు లేదంచు భాషించు నెవ్వండో లోకంబు నఁ నామతం బెక్కు వంచుండు నెవ్వండో అద్వైత విభ్రాంతు డెవ్వండో యాద్వైతవిభ్రాంతు డెవ్వండో అకర్ణనభ్రాంతు డెవ్వండో దుర్బుద్ధి యన్వండో ఉత్యాదు లౌవారికిఁ జెప్ప రాదంచు నిర్దేశముఁ జేశిరా విన్ము నేఁ జెక్కుటైనఁ సదా భ్రాంతియుం బుట్టకుండ నిజం బెవ్వరుఁ సూచనఁ జేతురో యంచు నత్యంత మా సక్తియుఁ గల్గి సందేహముల్ లేక బల్ సూ క్ష్మ బుద్ధిఁ విజృంభించియుఁ సూచనం జేయుచుండంగ నే యింగి తం బింతయుఁ గాంతమైనఁ భురిఁ పూరుష ప్రాణులైనఁ తదీయా శయం బంతయుఁ గాంచు సన్మానస శ్రేణికిఁ ద్వాదశాబ్దంబు లెల్లఁ అంత న్మనో నిష్టలెల్లఁ పరీక్షించి యీరాజ మార్గం బోధింతు రం చుం వశిష్టుండు సాందీపుడుఁ భూమిపుత్రి పితుః శ్రాత్మ లేశుండు ప్రహ్లాదుడుం నారదుండుఁ మరిఁ దేవకీ పుత్రుడా యాదిగా గల్గు వారందరుఁ బల్కిరా చాలవిద్యైక శూన్యం బలిద్యైక శూన్యంబు నై నట్టి మార్గం బొగిం దుర్లభం బంచు ఘోర స్థితిఁ వచ్చినం జెప్ప రాదంచు బోధించి కారుణ్య దృష్టిం విలోకించి నఁ చంతకుఁ జేరరా వించి వేడ్కఁ చతుస్సాధన స్ఫూర్తియుఁ గల్గువాడంచు నుల్లంబులో

మెచ్చి యిట్లాడె నోవత్సా నీచిత్తముఁ నిచ్చలం బందగా నిన్ని చం
దంబులఁ జెప్పితిఁ దీనికన్నఁ బరం బెద్దియుఁ లేదు లేదయ్యె
న్నాసద్గురు స్వామి పాదంబు లానయ్యా యంచుం ద్రిదీక్షావిధిఁ గల్గగా
జేసియుఁ హస్తమస్త ప్రసం యోగముఁ జేసియుఁ సుప్రసాదంబు
లుఁ మూఁడు గల్పించి వేడ్కఁ జతుర్వేద యుక్తంబులౌ నాల్గువా
క్యంబులెల్లఁ గటాక్షించి తర్వాత సంపూర్ణ బోధాస్థితిఁ ద్వాదసీ
షోడసీ ధారలఁ వేడ్కమేల్కొల్ప పన్నెండులో నున్న యర్థంబిదే
చూడుమయ్యా స్వతస్సిద్ధమై నిత్యమై సత్యమై వెల్తియుఁ లేనిదై
పూర్ణమై యున్న దంచుఁ గనం జేసి తర్వాత తామిట్లు భాషించిరో
యప్ప నీ విప్పుడుఁ జూచుటెల్లఁ దయం నేను జూపించు టెల్లఁ
వెసం షోడసీ మంత్రరీతిఁ భువిం దానసన్నం విచారం బొకింతైన
యుం లేక తా నున్న దంచెంతయుఁ దెల్పి నీరీతి దా దెల్పుచుం బ
ల్కు నీమాయ మేలా ఘనం బందులం బుట్టలే దబ్ధిఁ మీనముల్
బుట్టకఁ మించి తా మేమిలేనట్లు నీవెప్పుడుఁ మూలముఁ లేనివా
డయ్యు నుత్పత్తి ముఖ్యాదులఁ లేకయుం గల్గినట్లంతయుఁ నీకెతో
చుఁ గదా కుర్రియంచుఁ బ్రబోధించి నీనప్పుడుఁ జేయు ప్రశ్నాళి
కిఁ మూఁడు వాక్యంబులఁ దెల్పెదఁ బాలకా విఁ చలంబంటె యా
మాయ నిత్యాచలం బంటె నిర్మాయ పుట్టించువాడెవ్వడుఁ లేడు
విఁ తెల్వి దానే యనేక ప్రకారంబులుఁ జేయు పాటింపగా నాది
వాక్యార్థమే శాశ్వతం బౌను లిఁ మాయ తద్వ్యాప్తి తానే యనేక
ప్రకారంబులుఁ జేయు వాక్యార్థమా పోదు విఁ మాయ తామాయ
మై పోవు లిఁ ప్రశ్నలఁ జేయు నీవెప్పుడుఁ మాయవే ద్రుష్టికిఁ
గోచరంబైన యల్లఁ వెసఁ మాయ యైనప్పుడుఁ లాభమే లేదు
లేదంచు బోధించి యున్నట్టి తద్వాక్య మేమంచు వర్ణింతు వర్ణింపగా
నెద్దియెుఁ లేదు నేనేమియుఁ లేదు నీవేమియుఁ లేదు లేదుగా కొంద
రల్పుల్ భువిఁ దీనినాలించి గర్వింతురా వారుగర్వించగా నేమియా
సంపంగముఁ భృంగమున్ వీడితె దానికిఁ దక్కువే మాను నీబోధ

యుత్తుంగహూదీనినీ విప్పుడుఁ బోధయుఁ జేయుమంచాడగా నిశ్లైరింగిం
చితిఁ దిన్నగా దీని మేల్పెద్దలుఁ జేరి తత్పూజ గావించి ఈతీరెరుంగఁ
మిగుఁ వింటివా మిత్రి మద్దేశుకుఁ ధ్యానముఁ జేతు । కృష్ణాఖ్య
గురు వగ్రిగణ్యా యగణ్యా ప్రిపుణ్యా సువాణ్యాద్య కారుణ్య తారు
ణ్య మూర్తి ప్రముఖ్యా సువిఖ్యాత సాఖ్యా నిరాకార నిర్లేప్య నిష్కా
ర్య నిష్కామ్య నిర్దోష నిఃసామ్య నిర్వాత్య నిశ్చింతయోగి నమస్తే
నమస్తే నమః

దండకం సంపూర్ణం.

సీ॥ నియతి రామా యంచు నీనామమము స్మరించు భాగ్యశాలికి వేద పాఠమేల । నిను నొక్కసారైన గనుగొన్న సుజ్ఞాన నిధికి బ్రిహ్మ జ్ఞాన నిష్ఠయేల । నీకటాక్షము దారి నిముషమాత్రము కోరి చెలగు మేటికి తీర్థ శేవయేల । నీమూర్తి గనుగొన్న నిపుణుజేరి భజించు స్థిరబుద్ధికి తపంబు శేయనేల॥ గీ॥ నిన్ను వినుతింపుచుండె నా నిష్కపముగ । చింత శేయంగ మణిమాది సిద్ధులేలా । జానకీనాథ నీపాద జలముగ్రోలు । ఘన గుణాబ్ధికి దేవత్వ కాంక్షయేలా॥

యని వుత్తర రామాయణములో నాభక్తుడు వచించు పక పద్యము యెన్ని వేలకోట్ల విలువను పోల్చినా నాపద్యవెలకు సరితూగదు. గాన నోపుజనాత్మ విచారణీయులారా మన మెల్లరము నా సద్గురుమూర్తి యగు శ్రీ వేంకటేశ్వర దేశికప్రిభువు స్వాముల వారిని యహోరాత్రిలు నిష్కపటచిత్తులమై యీర్ష్య యసూయ డంబ దర్ప శోక మోహములను మిక్కిలి కపటచేష్టలొనర్చుట కునికి పట్టగు యీదేహమును శ్రీ సద్గురుస్వాములవా రానతిచ్చు నిస్సంశయాత్మకమగు సద్బోధను చిత్తచలనమీాడి విని అనుభవంబు చూచి నంది రహితులమైతి మని నిశ్చయించి నిశ్చయించుచానిని నెమ్మనం బందెపుడు జ్ఞప్తికి రానీయకయుండి లేనివారలమై పోయిన అనాద్య

విద్యమా యను తిరిగి మనపైకి రానీయకుండె సౌజ్ఞనంది స్థిరబుద్ధి స్థిరభక్తి స్థిరధ్యాన స్థిరశేవ జేయుచు మనలవతు జనులందరు చేయ దగినంత సదుపాయముల జూపుచు సత్యమగు భక్తిచే మేనుమరచి సమస్త దృష్టిగోచరమగు వస్తువులు దృఃగోచరము గాకుండాయుండి నిర్మలచిత్తత గల వారల చెరచి సద్గురువాజ్ఞ నుల్లంఘించి జనన మరణ ప్రవాహామునందు బడిపోక సద్గురుమూర్తి పరమేశ్వరు డని నమ్మి యుండుద మని యీాదాసుని ప్రార్థన. తదుపరి మీాయిష్టము. యింకా ఆదిశంకరు లగు శ్రీ శంకరాస్వాములవారు సద్గురుమూర్తియే మిగుల శ్రేష్ఠులని వారు ప్రార్థించుచు వారొనర్చు ద్వాదశ శ్లోకముల మరు వక మనమెల్లరము ప్రార్థించుకొనుటకు యీాక్రింద వ్రాసుకొనుచుంటిని. యిదే నావందనము.

శ్లో॥ శ్రీ సమంచిత మద్వయం పరమప్రకాశ మగోచరమం
భేదవర్జిత మప్రమేయ మనంత మాద్యయే కల్మషం
నిర్మలం నిగమాంతమద్వయ మప్రక్యామిబోధకం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 1

శ్లో॥ నాదు బిందు కళాత్మకం దశనాద భేద వినోదకం
మంత్రరాజ విరాజితం నిజ మండలాంతర్భాసితం
పంచరత్న మఖండ మద్భుత మాదికారణ మత్యూతం
ప్రాతరే వహి మానసాంతర్భావయే గురు పాదుకాం. 2

శ్లో॥ హంసచార మఖండనాద మనేక వర్ణ మరూపకం
శబ్దజాల మయం చారాచర జంతుదేహ నివాసినం
చక్రరాజ మనాహతోద్భవ మేఘవర్ణ మితఃపరం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 3

శ్లో॥ బుద్ధిరూప మబుద్ధికం త్రితయైక కూట నివాసనం
నిశ్చలం నిరతఃప్రకాశ మనేకరూప మరూపకం
పశ్చమాంతర ఖేలనం నిజశుద్ధ గుహ్యామగోచరం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 4

శ్లో॥ స్థూల సూక్ష్మ సకారణాంతర హేలనం పరిపాలనం
విశ్వతైజస ప్రాజ్ఞచేతం సమంతరాత్మ నిజస్థితం
సర్వకారణ మీశ్వరం నిటలంత రాళవిహారిణాం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 5

శ్లో॥ పంచ పంచ వృషీక దేహ మనోచతుష్క పరస్పరం
పంచకోశ జగత్రియాది సమస్త ధర్మ విలక్షణాం
పంచకోశ సకామ షడ్గుణ మీశశబ్ధ మచేతనం
ప్రాతరే వహిమాన సాంతర్భావయె గురు పాదుకాం. 6

శ్లో॥ పంచముద్రి సులక్ష్యదర్శన భావమాత్మ స్వరూపిణాం
విద్యుదాది ధగద్ధగిత సవేదశాస్త్ర వినోదకం
బిన్నమార్గ నవరత్నం సద సద్విలాస మనామయం
ప్రాతరే వహి మానసాం తర్భావయే గురు పాదుకాం. 7

శ్లో॥ పంచరత్నసుఖం సముస్థః ఋషివిచారణ కారకం
చంద్రి సూర్య చిదగ్నిమండల మండితాం ఘనచిన్మయం
చిత్కళా పరిపూర్ణమాంతర చిత్సమాది విలక్షణం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 8

శ్లో॥ తప్తకాంచన దీప్యమాన మహాణురూప మరూపకం
చంద్రికాంతర తారకైరవ ముజ్వలం పరమీశ్వరం
నీలనీరద మధ్యసంస్థిత విద్యుదాది విభూషితం
ప్రాతరే వహిమాన సాంతర్భావయే గురు పాదుకాం. 9

శ్లో॥ హృదతం విమలం మనోగ్రి విభాసితం పరమాణుకం
నీలమధ్య సునీలసన్నిభ మాదిబిందు నిజాంశుకం
సూక్ష్మకర్మిక వాసినం జల వహ్ని రూపక మీశ్వరం
ప్రాతరే వహి మాన సాంతర్భావయే గురు పాదుకాం. 10

శ్లో॥ జన్మ కర్మ తిహీనకారణ హేతుభూత మభూతకం
జన్మకర్మ నివారకం రుచిపూరకం భవతారకం

నామరూప వివర్జితం నిజ నాయకం సుఖదాయకం
ప్రాతరే వహీ మాన సాంతర్భావయే గురు పాదకం 11

శ్లో॥ వ్యోమవ ద్బహిరంతర స్థితమక్షరం నిఖిలాత్మకం
కేవలం పరిశుద్ధమేకవు జన్మహీ ప్రతిరూపకం
బ్రహ్మతత్వవి నిర్ణయం నిరతాను మోక్ష మబోధకం
ప్రాతరే మహీ మానసాంతర్భావయే గురు పాదుకాం. 12

ఇది శ్రీ శంకరాచార్య విరచిత గురు పాదుకా
ద్వాదశాష్ఠనము సంపూర్ణం.

మానస పూజా కీర్తన.

కరహార ప్రియరాగం — ఆటతాళము.

ప॥ ఆరా •దయామి శ్రీ । నారాయణా నంత । ఘోర సంసార । వి
దూర నివారిమం । ఆరా దయామిా శ్రీరఘురామ మిాకు ।
ఆరదయామి శ్రీమహదేవా॥ ధ్యానం సమర్పయామి॥

ఆవాహనాది షోడశ వుపచారాలు । దేహబుద్ధులు మానీ ; సో
హాం బ్రహ్మం బాని । ఆవాహాన మిదుగో శ్రీరఘురామా
మిాకు ఆవాహానమిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

ఆవాహానం సమర్పయామి.

భాసూర మైన నాహృదయ । కమల మందు । నివాసుడై యున్న
శ్రీ । వాసుదేవ నీకు । ఆసా నామిదుగో శ్రీరఘురామా మిాకు ,
సింహాసా నమిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

రత్న సింహాసనం సమర్పయామిా.

విద్య ప్రకాశా విద్య నాశన సర్వా । బుద్ధిప్రేరణ సం । వేద్య
చిదూప సు । పాద్యామిదుగో శ్రీరఘురామా । మిాకుపాద్య
మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

పాద్యం సమర్పయామి.

సర్గాది భోగములు । దుర్గాతి గావించి । అర్ఘ్య పాణేంద్రియ ।
బుద్ధ్యాదులు మీకు । అర్ఘ్యమిదుగో శ్రీరఘురామ । మీకు అర్ఘ్య
మిదుగో శ్రీ మహాదేవా॥ ఆరాదర్ఘయామి॥

ఆర్ఘ్యం సమర్పయామి,

వాచామ గోచార వో చిదాత్మక రూప వాచ్యార్ధములు మాని
మీచెంత జేకూట । ఆచమానము శ్రీరఘురామా । మీకు ।
ఆచమానము శ్రీమహాదేవా॥ ఆరాదయామి॥

ఆచమానం సమర్పయామి.

కుమురుగ మీదివ్య । మధుర రామామృత । మొదలాక యెప్పుడు
హృదయ మందుంచుట । మధుపర్క మిదుగో శ్రీరఘురామా
మీకు । మధుపర్క మిదుగో శ్రీమహాదేవా॥ ఆరాదయామి॥

మధుపర్కం సమర్పయామీ.

పంచ భూతోత్పన్న । పంచేంద్రియ మాని । చంచాల మిడిమీ
యందుంచుట । యిదిమీకు పంచామృతము శ్రీరఘురామా మీ
కు । పంచామృతము శ్రీమహాదేవా॥ ఆరాదయామి॥

పంచామృత స్నానం సమర్పయామి.

మానాభి మానములు మానుచు సుజ్ఞాన । స్వానూభావ మృతలీల
మగుచు శుద్ధ ॥ స్నాన మిదిగో శ్రీరఘురామా మీకు । శుద్ధస్నాన
మిదుగో శ్రీమహాదేవా॥ ఆరాదయామి॥

శుద్ధోదక స్నానం సమర్పయామి॥

చిత్రి విచిత్రి కల్పన మాయ రహితా । చిన్మాతూర్తిడై వేదాంత
శాస్త్రవర్తులు మీకు । వస్త్ర మిదుగో శ్రీరఘురామా । మీకు
వస్త్ర మిదుగో శ్రీమహాదేవా॥ ఆరాదయామి॥

వస్త్రం సమర్పయామి.

అజ్ఞాన నాశాన । ప్రిజ్ఞనాశన సర్వ । యజ్ఞోపాలక మీకు ।
సుజ్ఞానసూతాగ్రిము । యజ్ఞోపమీత మిదుగో శ్రీరఘురామా ।
మీకు యజ్ఞోపవీత మిదుగో శ్రీమహాదేవ॥ ఆరాధయామి॥

యజ్ఞోపవీతం సమర్పయామి.

బంధ మోక్షములేక అందారి యందున్న । సుందార యానంద నంద గోవింద సు । గంధ మిదుగో శ్రీరఘురామా , మీాకు సుగంధ మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

గంధం సమర్పయామి.

యెరుక మరుపులు లేక । స్థిరకాలమై యున్న తిలకు । తిలకున సిరు లొలకి చిదానంద । తిలక మిదుగో శ్రీరఘురామా , మీాకు తిలక మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

తిలకం సమర్పయామి.

ఆజరత్వ యమృతత్వ । ఆధ్యాంత రహితత్వ । ఆజరత్వ ఆమృతత్వ । ఆగణి సునందాది , ఆభరణమూ శ్రీరఘురామా । మీాకు ఆభరణ మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి,

ఆభరణము సమర్పయామి.

పాపనాశన నామరూపా రహిత సర్వ । తాపానివారాణా ॥ వ్యాపాక మజ్ఞాన । దీపా మిదుగో శ్రీరఘురామా । మీాకు దీపా మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

దీపం సమర్పయామి.

దుష్ప్రిజ్ఞములు మాని । తప్పజ్ఞ గై కొని , నిష్ప్రిపంచుడ మీాకు । స్వస్వరూప జ్ఞాన పుష్ప మిదుగో శ్రీరఘురామా మీాకు । పుష్ప మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

పుష్పం సమర్పయామి.

నాపాలి దైవమా । వో పరమేశా నే । నీపాల బడితి నను గాపా డుడే నీకు । దూప మిదుగో శ్రీరఘురామా । మీాకు దూప మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

దూపం సమర్పయామి.

దేవాదిదేవా సుపౌన చారిత్రాది । జీవ పరమాత్మైక్యస్వాను । భావమగుట నైవేద్య మిదుగో శ్రీరఘురామా మీాకు । నైవేద్య మిద్దుగో శ్రీమహదేవా॥ అరాదయామి॥

నైవేద్యం సమర్పయామి.

డంబదర్ప దేశాహాం భావములు మాని । శంభు పూజిత చిద్బిం బాము లనియేటి । తాంబూల మిదుగో శ్రీరఘురామా మీకు । తాంబూల మిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

తాంబూలం సమర్పయామి.

దారిద్రినాశానా । దామోద రానంత । దీన పోషణ మీకు । దానమె సన్మాన । దక్షిణ యిదుగో శ్రీరఘురామా । మీకు దక్షిణ యిదుగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

దక్షిణ సమర్పయామి.

వీక్షణములు వీడి దీక్షాలుగావించి , పక్షివాహన మీకు , చిత్కళలనియేటి , అక్షింత లివిగో శ్రీరఘురామా మీకు , అక్షింత లివిగో శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

అక్షింతలు సమర్పయామి.

సంతతమును యేకాంత భక్తి తోను । నిరంతా రునకు । శుద్ధాంతఃకరణా దివ్య । మంత్రి పుష్పము శ్రీరఘు రామా , మీకు మంత్రి పుష్పము శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

మంత్రి పుష్పం సమర్పయామి.

నాతత్రి సూర్యోప నాతి । చంద్రి మాతార । నిత్యప్రికాశా నిరంజాన । నిర్గుణ నీరాంజనము శ్రీరఘు రామా మీకు నీరాంజనము శ్రీమహదేవా॥ ఆరాదయామి॥

నీరాంజనము సమర్పయామి.

ఛత్రి చామర రుభ్యనుక్షి దర్పణ తార , నిత్య పూజలు మీకు వుత్తర గీతాలు సమస్థోపచారములు శ్రీరఘురామా । మీకు షోడశోపచారములు మహదేవా॥ ఆరాదయామి॥

షోడశోపచారములు సమర్పయామి.

రామ బ్రహ్మానంద స్వామి కింకరదాసు । రామదాసు కు నేనూ మానాసా పూజాలూ । నీమూము గడుపింతూ శ్రీరఘురామా మీాసు । నీమామగడుపూాదు మహాదేవా॥ ఆరాదయామి॥

శ్రీనారాయణానంత.

మానస పూజా సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీ నిజగురు పూజావిధానము.

శ్లో॥ శ్రీమద్భాను శశాంక సంగతపరం చిద్బిందు మధ్యస్థితం
నిష్కామం నిరుపద్రవం ప్రవిమలం నిర్ఘోషః నిర్లేపనం
భక్తాభీష్ట ఫలప్రదం సుఖకరం ధ్యైకనిత్యాకం
శ్రీమన్మాధవ రాజవంశ జనితం శ్రీ వేంకటార్యం భజే
శ్రీకృష్ణ శంకర వేంకటేశ్వర ప్రభు నిజగురుస్వామి నేనమః.

శుభంభవతు.

శ్లో॥ హృత్పుండరీక మధ్యస్తం సకలామ్నాయ సంస్థుతం
ధ్యాయామ్యహంసదా భక్త్యా సకలాభీష్ట దాయకా
శ్రీమన్మాధవ రాజ వేంకటేశ్వర ప్రభు నిజగురు పరమగురు
పరమేష్టిగురు పరబ్రహ్మణేనమః.
ధ్యానం సమర్పయామి.

శ్లో॥ ఆగచ్ఛానంత దేవేశా భోగ మోక్ష ప్రదాయకా
నాకేశా ముఖలోకేశా వందితాంఘ్రిద్వయాంభుజ.
శ్రీమన్మాధవ రాజ వెంకటప్రభు ఆవాహనం సమర్పయామి.

శ్లో॥ రత్నసింహాసనం దేవా సంగృహాణ మయార్పితం
చంద్రమండల సంకాశా సంస్మితానన పంకజ.
శ్రీమ॥ అనేకమణిమయరత్న ఖచితసింహాసనంసమర్పయామి.

శ్లో॥ పాద్యం గృహాణభో స్వామిం మయానీతం సుభప్రదం
కృష్ణవేణీ జలం భక్త్యా తీర్థపాద జగద్గురో.
శ్రీమ॥ పాదయోః పాద్యం సమర్పయామి.

శ్లో॥ అర్ఘ్యం దాశామ్యాహం భక్త్యా । తవపాణి తలే విభో
గోదావరీజం । హేమకలశస్థం సువాసితం.
శ్రీమ॥ హస్తయో అర్ఘ్యం సమర్పయామి.

శ్లో॥ ఆచమ్యతాం సయాదత్తం । హేగురోయమునాజలం
త్వదర్థం కృపయాభావ । భవబాధనివృత్తనం
శ్రీమ॥ ముఖే ఆచమనీయం సమర్పయామి.

శ్లో॥ శర్కరా దధి మద్వాద్య క్షీర మిశ్రిమిదం విభో
పంచామృతం మయాదత్తం స్నానం కురుజగత్పతే.
శ్రీమ॥ పంచామృత స్నానం సమర్పయామి.

శ్లో॥ తప్త కాంచన కుంభస్థం కించిదూష్ణం సువాసితం
మయా నీతం జహ్ను కన్యా జలస్నానం కురు ప్రభో
శ్రీమ॥ శుద్ధోదక స్నానం సమర్పయామి.

శ్లో॥ వస్త్ర యుగ్మం మయాదత్తం త్వదర్థ స్వర్ణతం తున
నిర్మితం నిర్మలం స్వామిం నిత్యకళ్యాణ పావనా-
శ్రీమ॥ అలంకారణార్థం వస్త్రయుగ్మం సమర్పయా॥

శ్లో॥ కార్పాసతం తునాశుభ్రిం రచితం తేర్పితం మయాసం
గృహాణమిదం యజ్ఞా సూత్రం పాత్రం దయానిధే.
శ్రీమ॥ యజ్ఞోపవీతం సమర్పయామి.

శ్లో॥ కిరీటం కుండలం రత్న కంకణాది నితేమయాసంగృహ్య
తాం భూషణా నీ అర్పితాని నిరంజనా.
శ్రీమ॥ సర్వాభరణ భూషణాః సమర్పయామి.

శ్లో॥ మలయాచల సంభూతం కర్పూరకలితం విభో
విలేపనం త్వదర్థం భోగృహ్యాతా మర్పితం మయా.
శ్రీమ॥ గంధం సమర్పయామి.

శ్లో॥ తండులాన్ ధవళాకారాన్ హరిద్రాచూర్ణమిశ్రితాన్
గృహ్యాతా మక్షతాన్ దేవ మయా దత్తాన్ మనోహరాన్.
శ్రీమ॥ అక్షతాం సమర్పయామి.

శ్లో॥ పుష్పా ణ్యనేకాని సుపల్లవాని సుగంధయుక్తాని మనోహరాణి
త్వం గృహ్యతాం దేవ మయార్పితానిజలాశయస్థాని జపాదికానీ.
శ్రీమ॥ పుష్పం సమర్పయామి

అథ అంగపూజా.

తీర్థ పాదాయనమః పాదౌ పూజయామి ౧
నిగమ మంజీరాయ నమః గుల్ఫౌ పూజయామి ౨
స్మర తూణీర జంఘాయనమః జంఘౌ పూజయామి ౩
ముక్తి కాంత సేవితాయై నమః జానునీం పూజయామి ౪
రత్న స్తంభోరు యుగళాయై నమః ఊరూ పూజయామి ౫
పులినతల జఘనాయనమః జఘనౌ పూజయామి ౬
మణి కాంచికలాప శోభితా యై నమః కటిం పూజయామి ౭
విశ్వో దరా యై నమః ఉదరం పూజయామి ౮
దయార్ద్ర హృదయాయై నమః హృదయం పూజయామి ౯
విశాలవక్షా యైనమః వక్షస్థలం పూజయామి ౧౦
కంబు గ్రీవాయై నమః కంఠం పూజయామి ౧౧
వరదాన ధురీణాయై నమః హస్తౌ పూజయామి ౧౨
ఉన్నత స్కంధాయై నమః భుజౌ పూజయామి ౧౩
స్మిత వక్త్రాయై నమః వక్త్రం పూజయామి ౧౪
చంపక నాసికాయై నమః నాసికం పూజయామి ౧౫
పల్లవాధరాయై నమః అధరం పూజయామి ౧౬
పుండ్రేక్షు కార్ముక భ్రూవే నమః భ్రూయుగ్మం పూజయామి ౧౭
కరుణా కటాక్ష వీక్షణా యై నమః నేత్రౌ పూజయామి ౧౮
కృష్ణ కర్ణా యై నమః కర్ణౌ పూజయామి ౧౯
రాకా సుధాంశు వదనాయై నమః ముఖం పూజయామి ౨౦

సులలాటా యైనమః లలాటం పూజయామి ౨౧
నీల కుంచిత మూర్ధజాయై నమః కేశాన్ పూజయామి ౨౨
సు వృత్త శిరస్కాయై నమః శిరః పూజయామి ౨౩
సర్వాత్మనే నమః సర్వాంగాని పూజయామి ౨౪

అథపత్రపుష్పపూజా.

అచింత్యా యైనమః బిల్వ పత్రం సమర్పయామి ౧
బృందారక వందితా యైనమః తులసీ దళం సమర్పయామి ౨
భువన రక్షణ తత్పరాయై నమః వకుళ పుష్పం సమర్పయామి ౩
భూరి విభవా యైనమః పున్నాగ పుష్పం సమర్పయామి ౪
జగజ్జనన కారణాయ నమః కేతకీ పత్రం సమర్పయామి ౫
చరాచర గురువే నమః చామంతికా పుష్పం సమర్పయామి ౬
సుప్రభావా యనమః చంపక పుష్పం సమర్పయామి ౭
సు ప్రసన్నాయ నమః పాటలీ పుష్పం సమర్పయామి ౮
అప వర్గ ప్రదాయ నమః శత పత్రి పుష్పం సమర్పయామి ౯
అనంతా యనమః జాజీలీ పుష్పం సమర్పయామి ౧౦
మోహ వర్జితా యనమః కరవీర పుష్పం సమర్పయామి ౧౧
ముకుందాయ నమః రసాల పుష్పం సమర్పయామి ౧౨
ప్రకృతి పురుష విలక్షణాయనమః మాలతీ పుష్పం సమర్పయామి౧౩
నిత్యా యైనమః కల్హార పుష్పం సమర్పయామి ౧౪
ఆజ్ఞేయ చక్రనిలయా యనమః అతసీ పుష్పం సమర్పయామి ౧౫
నాద బిందు కళా తీతాయనమః పారుజాత పుష్పం సమర్పయామి౧౬
భూతాత్మనే నమః అశోక పుష్పం సమర్పయామి ౧౭
మండల త్రయా తీతాయ నమఃనీలోత్పల పుష్పం సమర్పయామి ౧౮

అథఅష్టోత్తరశతనామపూజా.

ఓం సద్గురవే నమః ౧
ఓం పూర్ణాయ నమః ౨
ఓం సంశ్వాధరాయ నమః ౩
ఓం స్వచ్ఛాయ నమః ౪
ఓం శుద్ధాయ నమః ౫
ఓం నిర్మలాయ నమః ౬

ఓం విశ్వోదరాయ నమః ౭
ఓం నిరాలంబాయ నమః ౮
ఓం రమ్యాయ నమః ౯
ఓం నిర్వాసనాయ నమః ౧౦
ఓం నిర్లేపనాయ నమః ౧౧
ఓం నిర్గంధాయ నమః ౧౨
ఓం స్వప్రకాశాయ నమః ౧౩
ఓం నిత్యతృప్తాయ నమః ౧౪
ఓం అనంతాయ నమః ౧౫
ఓం అద్వితీయాయ నమః ౧౬
ఓం వేదవాచామవేద్యాయనమః
ఓం పరంజ్యోతిషే నమః ౧౮
ఓం ప్రణవాతీతాయ నమః ౧౯
ఓం అచలాయ నమః ౨౦
ఓం అపరిమితాయ నమః ౨౧
ఓం అప్రమేయాయ నమః ౨౨
ఓం అవ్యయాయ నమః ౨౩
ఓం అచ్యుతాయ నమః ౨౪
ఓం అహంకార వివర్జితాయనమః
ఓం విశ్వాత్మనే నమః ౨౬
ఓం ప్రపంచాతీతాయ నమః
ఓం మాననీయాయ నమః ౨౮
ఓం క్షరాక్షర విలక్షణాయ నమః
ఓం దృగ్దృశ్యాతీతాయ నమః
ఓం ద్వైతాద్వైత వినిర్ముక్తాయ నమః ౩౧
ఓం అఖండాయ నమః ౩౨

ఓం ఖండాఖండ విరహితాయ నమః ౩౩
ఓం ఆదిమధ్యాంత శూన్యాయ నమః ౩౪
ఓం నిరంజనాయ నమః ౩౫
ఓం నిర్వికల్పాయ నమః ౩౬
ఓం నిరాకారాయ నమః ౩౭
ఓం నిరాఖ్యాతాయ నమః ౩౮
ఓం పరమానంద స్వరూపాయ నమః ౩౯
ఓం సగుణ నిర్గుణాతీతాయనమః
ఓం సర్వసాక్షిణే నమః ౪౧
ఓం సాక్ష్యాతీతాయ నమః ౪౨
ఓం త్రిగుణాతీతాయ నమః ౪౩
ఓం సర్వభూతాంతరస్థాయ నమః
ఓం సుఖదుఃఖ విరహితాయనమః
ఓం జన్మజరా మరణ వర్జితాయ నమః ౪౬
ఓం క్షేత్రజ్ఞాయ నమః ౪౭
ఓం సర్వోపనిషత్సారాయనమః
ఓం నిష్కళంకాయ నమః ౪౯
ఓం నిరాభాసాయ నమః ౫౦
ఓం స్వప్రకాశాయ నమః ౫౧
ఓం సృష్టిస్థిత్యంత కారణాయనమః
ఓం సచ్చిదానందాతీతాయ నమః
ఓం కర్తృత్వ రహితాయ నమః
ఓం అపరోక్షాయ నమః ౫౫

ఓం సకలమంత్రస్వరూపాయ నమః
ఓం ఆకాశతనవే నమః ౫౭
ఓం నిరాధారాయ నమః ౫౮
ఓం నిస్తేజసే నమః ౫౯
ఓం అవికారాయ నమః ౬౦
ఓం అమలాయ నమః ౬౧
ఓం పరతత్త్వాయ నమః ౬౨
ఓం పరంధామ్నే నమః ౬౩
ఓం అజాయ నమః ౬౪
ఓం అగమ్యాయ నమః ౬౫
ఓం షడ్గుణైశ్వర్య సంపన్నాయ నమః ౬౬
ఓం సనాతనాయ నమః ౬౭
ఓం త్రిమూర్త్యాత్మనే నమః ౬౮
ఓం అనాద్యంతాయనమః ౬౯
ఓం సర్వోపాధినిర్ముక్తాయనమః
ఓం భక్తాభీష్ట ఫలప్రదాయ నమః
ఓం భవరోగ భైషజ్యాయ నమః
ఓం సహస్రార చక్రమధ్యస్థాయ నమః ౭౩
ఓం సనకాదిమునివందితాయనమః
ఓం కామక్రోధాది శత్రునికృంతనాయ నమః ౭౫
ఓం కరుణారసార్ద్రహృదయాయ నమః ౭౬
ఓం బ్రహ్మ విష్ణు మహేశ్వర స్తుత్యాయ నమః ౭౭

ఓం బ్రహ్మాండ జనకాయనమః ౭౮
ఓం పరమ పావనాయ నమః ౭౯
ఓం దీనజనానుగ్రహాయనమః ౮౦
ఓం దివ్యపురుషాయ నమః ౮౧
ఓం ప్రపన్న పారిజాతాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః ౮౩
ఓం నిరుపద్రవాయ నమః ౮౪
ఓం నిత్యకళ్యాణాయ నమః ౮౫
ఓం సర్వోపనిషత్పంజర కీరాయ నమః ౮౬
ఓం శబ్దాతీతాయ నమః ౮౭
ఓం జగన్నాథాయ నమః ౮౮
ఓం జగద్గురవే నమః ౮౯
ఓం విష్ణవే నమః ౯౦
ఓం సర్వతోభద్రాయ నమః ౯౧
ఓం నిగమార్థ ప్రతిపాదకాయ నమః ౯౨
ఓం నిస్సంగాయ నమః ౯౩
ఓం సహజానందాయ నమః ౯౪
ఓం చిన్మయాయ నమః ౯౫
ఓం శ్రీమతే నమః ౯౬
ఓం సహజామనస్కాయనమః ౯౭
ఓం సాయుజ్యప్రదాయ నమః ౯౮
ఓం పంచబ్రహ్మమయాయ నమః
ఓం అజడాయ నమః ౧౦౦
ఓం జడాజడ విలక్షణాయ నమః

ఓం భావాభావ మధ్యస్థాయ నమః ౧౦౨
ఓం అష్టునస్కాయ నమః ౧౦౩
ఓం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకాయ నమః ౧౦౪
ఓం సర్వాత్మనే నమః ౧౦౫
ఓం పరాత్పరాయ నమః ౧౦౬
ఓం లక్ష్యాతీతాయ నమః ౧౦౭
ఓం మనోవాగగోచరాయ నమః

శ్రీమ॥ నానావిధ పరిమళ పత్రి పుష్పాణి సమర్పయామి.

శ్లో॥ చందనాగరు కర్పూర శర్కరాజ్య సమన్వితం
ధూపోయం గృహ్యతాం స్వామి త్వ మిదం తే మయార్పితం.
శ్రీమ॥ ధూప మాఘ్రాపయామి.

శ్లో॥ వహ్నినా యోజితం సాజ్యం దీపం వర్తి త్రియాన్వితం
గృహాణ జ్ఞాన తిమిర హార జ్ఞాన ప్రివర్ధనం.
శ్రీమ॥ దీపం దర్శయామి.

శ్లో॥ శాల్యన్నం షడ్రసోపేతం పంచభక్ష్యాది సంయుతం
నైవేద్యం దేవదధ్యాజ్య సమ్మిశ్రం ప్రతిగృహ్యతాం.
శ్రీమ॥ మహా నివేదనం సమర్పయామి.

శ్లో॥ పానీయం శీతలం స్వచ్ఛం మధ్యేమధ్యే మయార్పితం
సుగంధయుక్తం మధురం పిబ త్వం పురుషోత్తమ.
శ్రీమ॥ మధ్యే మధ్యే ఉదకపానీయం సమర్పయామి.

శ్లో॥ సుపక్వానేకాని రంభామ్రిజంబూపనస ఖర్జుర
నారంగదాడిమ్బాదికాని త్వ మేతానిసంగృహ్యతాం.
సప్వకాశా ఫలాని ప్రిదేయాని సర్వాణి తేద్య.
శ్రీమ॥ ఫలోపహార నైవేద్యం సమర్పయామి.

శ్లో॥ తాంబూలం గృహ్యతాం పూగీఫల కర్పూర సంయుతం
నాగవల్లి దళాద్యంతం గురో తుభ్యం మయార్పితం.
శ్రీమ॥ తాంబూలం సమర్పయామి.

శ్లో॥ సువర్ణోదరగర్భస్త్వం స్వర్ణబీజం మయార్పితం
అనంతపుణ్యదం స్వామిన్ తే గృహాణాత్మ మచ్యుతం.
శ్రీమ॥ సువర్ణ పుష్ప దక్షిణాం సమర్పయామి.

శ్లో॥ నీరాజనం మయా దత్తం రాజరాజేశ్వపూజితం
గృహాణ జగదుత్పత్తి హేతుభూత గణాశనః. ౧౩
శ్రీమ॥ మంగళ నీరాజనం సమర్పయామి.
శ్లో॥ సుకేతకీ పాటల పారిజాతా చాంపేయకింజాతరసాల మల్లికా
చామంతికాసంయుతమంత్రపుష్పగృహాణవిష్ణోశివశంకరాచ్యుతః.
శ్రీమ॥ దివ్య సువర్ణమంత్రపుష్పం సమర్పయామి.
శ్లో॥ జన్మాంతరకృతా న్యాని యాని పాపాని మేపరిభో
నశ్యంతు తే తానితాని ప్రదక్షిణ పదేపదే. ౧౪
శ్రీమ॥ ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.
శ్లో॥ యస్య స్మృత్వాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణ తాం యాతి సద్యోవందే తమచ్యుతం.
శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుమే. ౧౫
శ్లో॥ గత్వాద్య పునరాగత్య మామకాభీష్టసిద్ధయే
గురోర్యక్కృపయా పీత్వా పూజా స్వీకురుమత్కృతం. ౧౬
శ్రీమ॥ ధ్యానం సమర్పయామి.

—♦ తీర్థగ్రహణం ♦—

శ్లో॥ అజ్ఞాన మూల హరణం జన్మ కర్మ నివారణం
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం గురు పాదోదకం పిబేత్. ౧౭
శ్లో॥ గురు పాదోద్ధతం తీర్థం పీత్వా త్రిపుటి నాశనం
సర్వద్వంద్వవినాశంచా విద్యతే నపునర్భవం. ౧౮
ఇతి శ్రీమద్భాగవత శ్రీకృష్ణ దేశిక విరచిత శ్రీగురు
పూజావిధానం సంపూర్ణం.

మానస పూజా విధానం.

శ్లో॥ లఘు పూజా విధిం భాగవత కృష్ణ ద్విజన్మనా
రచితం శ్రోత్రువక్తౄణా మిదం మోక్షకరం పరం.

శ్లో॥ ధ్యాన మావాహనం సింహాసనం పాద్యంతథైవచ
అర్ఘ్య మాచమనీయంచ స్నానంపంచామృతై స్సహ
శుద్ధోదకం వస్త్రయుగ్మం యజ్ఞసూత్రం విభూషణం
విలేపనం చాక్షతాంశ్చ పుష్పం స్వర్ణవినిర్మితం
ధూపం దీపంచ నైవేద్యం పానీయం ఫలమేవచ
తాంబూలం దక్షిణార్తిక్యం మంత్రపుష్పం ప్రదక్షిణం
నమస్కారం శ్రీదేశికేంద్ర మయా తుభ్యం నివేదయేత్
కృపయాగృహ్యతాం స్వామిన్ న్యూనాధిక్యం నచింతయ.

ఇతి మానసపూజా సమాప్తం.

కైవారం.

శ్రీభక్తకార్యకల్పద్రుమా శ్రీమద్గురుసార్వభౌమ శ్రీమద్రాజాధిరాజయోగిమహారాజా త్రిభువనానందఅద్వైతఅభేదనిరంజననిర్వికల్ప నిరాలంబా సదోచిత అశరీరప్రవర్తక సకలసామ్రాజ్యలక్ష్మీవిలాస పరిపూర్ణసాగరసుధాకరా వాయువేగమనోవేగసంచార నిగ్రహానుగ్రహాది సమస్తసిద్ధకామస్వరూపా సమర్థతాధురీణా శ్రీమంతుకీర్తినా శ్రీశంకరదేశికప్రభుకరకమలసంజాతా బ్రహ్మశ్రీ మాధవరాజు వెంకటేశ్వరప్రభునిజగురుమహారాజుకూ జై.

అనాద్యవిద్యామాయానిర్మూలనా అఖండసచ్చిదానందాతీత
సద్భక్తజనపరిపాలన నమో నమః.

శ్రీమద్భవానీచంద్రమౌళీశ్వరపదకమలపూజాధురంధరా పరాక్.
శ్రీజానకాంబామనోరంజనా బహుపరాక్.

(22)

శ్రీ

సాంఖ్యవిచారణ

శ్రీగురుభ్యో నమః.



సాంఖ్యవిచారణ.

పెద్దలు తెలుప వ్రాయ బడినది.

శ్లో॥ గురు బ్రహ్మా గురు ర్విష్ణు గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్పరబ్రహ్మం తస్మై శ్రీ గురువే నమః.

శ్లో॥ గువర్ణంచ గుణా తీతం రువర్ణం రూపవర్జితం
గుణరూపవినాశాయ తస్మై శ్రీగురువే నమః.

యీ కల్లయుగంబున యుండు జనులు కల్ల యని నమ్మక స్థిరులనై యుందు మని అత్యాసక్తితో యెల్లరు తమవంటివార లని తలంచక యితరుల మోసముచేయు ప్రియత్నములలో నుందురుగాని యీ ప్రియత్నముచేయువారలు యెట్టివారో గమనించరు. తనయుత్పత్తికి మూలం బెద్దియో గమనించనికారణం బేమైయుండునో తెలుపగల సమర్థత లేనివానినైననూ యించుక యితరులకొరకు కొంచమి చార యుంచ కర్తృత్వము పూని తెలిపి పూని తెలిపిన దానిని మరచు సాధనాతీత మేది కద్దో దాని నే నవలంబించెద. తమ యుత్పత్తిస్థితిలయము గమనించి తెలిసి తెలియు దానిని అనుభవముకు తెచ్చుకొని తెచ్చుకొనిన దానిని యాచరించి యాచరించుదానిని విడువక నిదుర వచ్చువరకు తాను తనదేహసంబంధంబొదలువరకు వుంచుకొని యుండు సద్బోధ, తెలిపి చూపు సద్గురుమూర్తిని సంపాదించుకొనిన కారణమే తెలియుచున్నది. సద్గురుమూర్తి సంపాదించుకొని తనమరుగు తెలి

యువా రితరుల మోసం బించుకయైన గమనించ రని తేటపడు చున్నది. మనయుత్పత్తి యెటుల గల్గియుండెనో యించుక యీదాసుడు పెద్దలవలన గ్రహించు దాని నాకు తెలియు ననే గర్వం బించుకయైనలేక యెల్లరు దీనిని గమనించి జననమరణప్రవాహము దాటుదు రేమొయని తెలుపబూనితిగాన సద్వర్తనగల సద్బుద్ధిగలవారలందరు యీగ్రంథం బాపాంతము చూచి తెలసి నమ్మి సర్వజనహితంబుగా యుండి సర్వ జనులకు భయపడక సర్వవ్యాపకుడగు శ్రీసద్గురుమూర్తియె దిక్కని నమ్మియుండి లేనివానివలె యుందురుగాక యని నా మనోభీష్టత యని తలంచక సాంఖ్యవిచారణ క్లుప్తముగా వ్రాసి ముగించదలచినాడ. క్లుప్త మొందుకన పూర్వమునుండియు యింతవరకు యనేకమంది మహాత్ములనేకగ్రంథములు మనయెల్లరియందు ప్రేమతో వ్రాసియుంచిరి. వ్రాసియుండ నీ వెందు కొనర్చితి వంచని యలుగవలదు. యేలయన ఆమహాత్ములు యనేకమందికి మేలుజేయుశక్తిగలవారలు. నే నంత సమర్థతలేనివాడ గాన నాకు శ్రీసద్గురుమూర్తి యొసంగిన బల మెంతో అంతకే ప్రపంచమునకు ఉడుతాభక్తిగా యించుక తెలుప నాసక్తిగల వాడనై తెలుపబూనితిని. వీటియందు యేవిషయము లున్నను హంస క్షీరన్యాయముగా జూడ ప్రార్థించువాడ.

సర్వాంగలక్షణము.

ఓం నమశివాయ.

శ్లో॥ ప్రథమం తారకంచైవ	౧ ఆకాశము	○
ద్వితీయం దండ ముచ్యతే	౨ వాయువు	—
తృతీయం కుండలాకారం	౩ అగ్ని	○
చతుర్థం అర్ధచంద్రికం	౪ జలము	◡
పంచమం బిందుసంయుక్తం	౫ భూమి	○
ఓ మితి జ్యోతి రూపకం	పరంజ్యోతి.	

శ్లో॥ ఓంకారం వదనా దేవి - ముఖము
వాయకారం భుజద్వయం - రెండుభుజములు
-శికారో దేహమధ్య స్స్యాత్ - గర్భము
నమకార పదద్వయం - రెండుపాదములు.

శ్లో॥ ఓంకారం పంచభూతాత్మా - ౫ - పృథివి - జలము - అగ్ని - వాయువు - ఆకాశము.

నకారంచ దశేంద్రియం చెవులు - చర్మము - కన్నులు - జిహ్వా - ముక్కులు - మాట - చేతులు - పాదములు - మలము విడుచుస్థానము . గుహ్యము అనగా ఆనందము మూత్రములస్థానం.

మకార మనుపశ్యానం - ౧ మనస్సు
శికారం బుద్ధినాయకం - ౧ బుద్ధి

వకారం దశవాయవ్యాం - ౧౦ - ప్రాణవాయువు ౧ అపాన వాయువు ౨ వ్యాన వాయువు 3 ఉదాన వాయువు ౪ సమాన వాయువు ౫ నాగ వాయువు ౬ కూర్మవాయువు ౭ క్రుకరవాయువు ౮ దేవదత్త వాయువు ౯ ధనుంజయ వాయువు ౧౦.

యకారం త్రిగుణం భవేత్ - 3 - రజో గుణము ౧ సత్వ గుణము ౨ తమో గుణము 3.

శ్లో॥ తారకా చరలింగంచ దండకం గురు లింగకం
కుండలీ శివలింగంచ అర్ధచంద్రచరం తథా
బిందుప్రసారకం చైవ ప్రణవం మహాలింగకం.

శ్లో॥ ఓంకారం బిందు సంయుక్తం నిత్యజ్ఞానంతు యోగినాం
కామదం మోక్షదం చైవ ఓంకారాయ నమో నమః.

శ్రుతి—వేదాంతసారం ప్రథమ స్వరాణాం
త్రియతత్వసారం ప్రణవం నమామి.

ఓంకారమందే వేదములుసహా పుట్టినవి.

శ్లో॥ ఓంకారం ప్రణవో దేవో ఓంకారం ప్రథమస్వరం
ఓంకారం ప్రణవం సర్వం త్రైలోక్యం స చరాచరం.

శ్లో॥ అకారం బ్రహ్మరూపంచ ఉకారం విష్ణురూపకం
మకారం రుద్రరూపంచ త్రిమూర్తిం ప్రణవాత్మకం.

శ్లో॥ ఆచారం గురులింగంచ యిష్టలింగంచ జాయతే
శివలింగం చరంచైవా ప్రాణలింగంచ జాయతే
ప్రసాదంచ మహాలింగం భావలింగంచ జాయతే.

అక్షరం ప్రణవమందు షడ్విధలింగములైనవి.

ఆచారలింగం ౧, గురులింగం ౨, శివలింగం 3, చరలింగం ౪, ప్రసాదలింగం ౫, మహాలింగం ౬ — వీటియందు ముప్పదియారు తత్వములైనవి. ఓం న మ శ్శి వా య అనుదానికి అర్థము. న నేను, మ మాయాతీతమైన, శి శిద్ధమైన, వా వైరాగ్యంచేత, య యావత్తు, ఓం నేనైతిని. కాలత్రియములయందును వర్తమానకాలములయందును దూష్టీభూతాదులయందును యీ శరీరం నేనుగాక వెనుక చెప్పిన ప్రణవస్వరూపం నేనైతిని. యిఫు నాకు జన్మలేదు. నాకు చెప్పిన గురుమూర్తి పాదమాన.

ఓం నమ శ్శివాయ

అర్థము— న— ఆకాశము - శబ్దము - గుణము
మ— వాయువు - స్పర్శ - గుణము
శి— అగ్ని - రూపము - గుణము
వా— జలము - రసము - గుణము
య— భూమి - గంధము - గుణము.

ప్రశ్న—పంచాక్షరీమంత్రము ప్రణవయుక్తము గానియెడల మంత్రము కాదా?

ఉత్తరువు—కాదు - పంచాక్షరీ యనగా శరీరేంద్రియ్యములని యెరుంగవలయును.

ప్రశ్న—ప్రణవహీనమైన - శరీరము నిల్చునా ? అట్లయిన షడ క్షరి యని యెందుకు అనగూడదు?

ఉత్తరువు—కూడదు. అయిదు అక్షరముల భావ మగు ప్రపం చమునకు లేక శరీరేంద్రియమునకు వర్తించును. సాక్షి యగు ప్రణ వము అయిదింటిపాటు ఆరవయక్షరముగా నంగీకరింపకూడదు. మంత్ర మనగా ప్రణవము. ప్రణవము లేక మంత్రము కాదు.

ప్రశ్న—ప్రణవమే మంత్రమైనయెడల తక్కినపంచాక్షరము లెందుకు?

ఉత్తరువు—పంచాక్షరితో కూడుకున్ననూ విచారమునకు ని మిత్తము లేదు.

ప్రశ్న — మంత్రము, మంత్రార్థము, మంత్రసారము, మంత్రగోప్యము, మంత్రఐక్యము యనగా నేమి ?

ఉత్తర్వు — మంత్ర మనగా సచరాచరాదిక ప్రపంచము, మంత్రార్థమనగా తత్సాక్షి యగు సచ్చిదానందస్వరూపం, మంత్రసార మనగా యిట్లెరిగినందున్న ఘటించిన యానందము, మంత్రగోప్య మనగా యితరులు వినరానిది, పొందరానిది.

ప్రశ్న — తన కితరు లెవరు ?

ఉత్తర్వు — త న్నెరుంగనివారు.

ప్రశ్న — భేద మేమి ?

ఉత్తర్వు — యెరుగుశక్తి లేకపోవుటయే భేదము. మంత్రైక్య మనగా సచ్చిదానందస్వరూప మగు యెరుకను విడుట.

ప్రశ్న — విడచినపదార్థము యైక్యమెట్లగును?

ఉత్తర్వు — పరిపూర్ణములేని చోటు లేదుగనుక విడచిననూ అందే కలయును గాన ఐక్య మనబడును.

మరియొకపక్షము.

ఆకాశాదిపంచభూతములు పంచాక్షరము లగు నమశ్శివాయ యను మంత్ర మాయెను.

దానియొక్క అర్థము-ప్రణవమే పంచభూతములుగా పరిణమించి ప్రపంచమాయెను. గనుకనే ప్రణవము మినహా పంచభూతములు లేవు. అందుచేత పంచాక్షరీ అర్థము ప్రణవమనబడును. మంత్రార్థ మగు ప్రణవము నాదబిందుకళాస్వరూప మగుటచే నాదము బిందువందును బిందువ కళయందును కలసి ఆనందముగా నుండును. గనుక అంతా ఆనందముగా నెరింగి భావించుట మంత్రసార మనబడును. ఆనందో బ్రహ్మేతి యెడి శృతిరీతి యిట్టి ఆనందస్వరూపమగు బ్రహ్మమందు ప్రపంచభ్రాంతి దోచి విషయజ్ఞప్తిచే నానావిధభేదములుగా నెరింగి స్వజాతీయ విజాతీయ స్వగతభేదములతో కించజ్ఞత్వాదిగుణములు వహించి యజ్ఞానులై తెలియనేరక యుందురు. గావున యీకిటుకు దెలిసి సర్వము ఆనందబ్రహ్మముగా తెలియుటయొక్క రహస్యము గోప్య మనబడును.

ఐక్య మనగా నానావిధశబ్దస్పర్శరూపరసగంధములతో దోచు ప్రపంచ మగు పంచాక్షరీమంత్రమును నిత్యనిరాకారముగా భావించి తిరిగి ప్రపంచభ్రమదోచక అంతయు నిత్యనిరాకారస్వరూపముగా దోచి తన్మయత్వమును బొందుటయే మంత్రైక్య మనబడును. ఓం కార మనే కళలో నిమ్కళే తానైన పరబ్రహ్మం.

ఇంక స్వరూపబోధ.

అండాండ పిండాండము బ్రహ్మాండము. అండాండ మనగా బాహ్యమునకు భూచక్రము. పిండాండ మనగా స్థావరజంగమములయిన పర్వతాదులు, తరువులు, చరాచరమైన జీవకోటులు. బ్రహ్మాండ మనగా ఆకాశం.

అంతరార్థము.

అండాండ మనగా కనుగుడ్డు, పిండాండ మనగా కనుపాప, బ్రహ్మాండ మనగా ఆపాపమధ్యమున వెలిగేకళ. ఆకళలో నిమ్కళే తానైన పరబ్రహ్మం.

పంచభూతములకు వివరము.

పృథివి యనగా చుట్టూ యుండేయెరుపు. ఉదకము తెలుపు. అగ్ని నలుపు. అందులో సునీలమైన పాపే వాయువు. అందులో వుండే కళే ఆకాశం. ఆకళలో నిష్కళే తానైన పరబ్రహ్మం.

త్రివేణులకు వివరం.

నల్లగుడ్డు గంగ, సునీలమైన కుండలి యమున, ఆపాపమధ్యమున వెలిగే కళయే సరస్వతి. ఆపాపే నీలతోయదమధ్యస్థం. అదే విద్యుల్లేఖ. ఆవెలుగులో వెలుగే తానైన పరబ్రహ్మం. అదే విరాట్రూపము. అదే ముక్తికంత.

మూడులోకములు చరాచర జీవకోటు లెటుల పుట్టిన వన అనాదినిర్వికల్పపరబ్రహ్మమందు అవ్యక్తత మనసైనమూల ప్రకృతి వ్యాపించియున్నందున సంకల్పలోపంబుగా నొకమహాతత్వంబు గలిగె. ఆమహాతత్వంబునం దధిష్ఠానసత్తావలన మహదహంకారంబుగలిగె. ఆ యహంకారంబు నందు త్రిగుణాత్మకమైన మాయ గలిగె. ఆమాయ యందు తన్నిజాంశమైన యీశ్వరుడు ప్రతిఫలించి మాయాశబలిత బ్రహ్మమందు ఓంకారంబైన ప్రణవంబు గలిగె. అందు అకార- వుకార - మకారంబు లనే మాత్రత్రియంబు గలిగె. అకారంబున రజోగుణ యుక్తుండై బ్రహ్మపుట్టి ప్రపంచ సృష్టికారణం డయ్యె. ఉకారమందు సత్వగుణయుక్తుండై విష్ణుమూర్తి పుట్టి సర్వపోషణకర్త యయ్యె. మకారమందు తమోగుణయుక్తుండై శివుడుపుట్టి సర్వలయకర్త యయ్యె. తత్కాలమందే ప్రణవరూపమైన శబ్దతన్మాత్రయందు నాకాశంబు గలిగె. స్పర్శతన్మాత్రంబువలన వాయువుగలిగె. రూప తన్మాత్రంబున అగ్నిహోత్రంబు గలిగె. రసతన్మాత్రంబున నుదకంబు గలిగె. గంధ తన్మాత్రంబున పృథివీభూతంబు గలిగె. ఆ పృథివియందు ఓషధులు గలిగె. ఆవోషధులయందు అన్నంబు గలిగె. ఆయన్నమువల్ల నరమృగ పశుపక్షి స్థావర జంగమాదులుద్భవించె. యీ ప్రకారం ప్రపంచం బేర్పడెను.

ఇంక పంచీకరణవివరము.

పృథివికి — శబ్ద స్పర్శ రూప రస గంధంబు లైదు. జలమునకు— శబ్ద స్పర్శ రూప రసంబులు నాలుగు. అగ్నికి — శబ్ద స్పర్శ రూపంబులు మూడు. వాయువుకు — శబ్ద స్పర్శలు రెండు. ఆకాశముకు — శబ్దము వకటి. యివి పంచభూతగుణములు. ఆకాశము అర్ధభాగము జ్ఞానతత్వం బయ్యె తక్కిన సగము నాల్గుఖండంబులై వాటియందు మిగిలిన వాయువు అగ్ని జలము భూమ్యాంశంబులంగూడి మనో బుద్ధి చిత్తాహంకారంబు లయ్యె.

వాయువు — అర్ధభాగం వ్యానతత్వం బయ్యె. తక్కిన సగభాగము నాల్గుఖండంబులై వాటియందు భూమి జలము అగ్ని ఆకాశాంశంబులఁ గూడి ప్రాణ అపాన ఉదాన సమానంబు లయ్యెను.

అగ్ని అర్ధభాగం నేత్రంబు లయ్యెను. తక్కినసగము నాలుగు తునియలై వాటియందు ఆకాశ వాయువు జలము భూమ్యంశంబులఁ గూడి చెవులు చర్మము నాలుక ముక్కులు యయ్యెను.

ఉదకము అర్ధభాగం రసం బయ్యె. మిగిలిన అర్ధభాగము నాలుగు ఖండంబులై ఆకాశ వాయువు అగ్ని భూమ్యాంశంబులఁ గూడి శబ్ద స్పర్శ రూప గంధంబులయ్యె.

భూమి అర్ధభాగం పాయురింద్రియ మయ్యెను. అనగా గుదస్థానమాయెను. మిగిలిన అర్ధభాగము నాలుగుఖండంబులై వాటియందు ఆకాశము వాయువు అగ్ని జలాంశంబులఁ గూడి మాట చేతులు పాదములు యోను లాయెను.

కాబట్టి జ్ఞాన మనో బుద్ధిచిత్త అహంకారంబు లైయున్న ఆకాశపంచకం. ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానంబు లైయున్న వాయుపంచకము. చెవులు చర్మము కన్నులు నాలుక ముక్కులు యీనాలైయున్న అగ్నిపంచకము. శబ్దము స్పర్శ రూప రస గంధంబులైయున్న జలపంచకము. వాక్కు పాణి పాద్మ పాయున ఉపస్థ లైయున్న భూమిపంచకము.

జిహ్వోద్యష్టస్థానంబులకు దెచ్చి వైఖరీయుక్తమైన పలుకులు పలికించడమే అతిభూతం, అజుడు అధిదేవత. సమానవాయువు నాభిస్థానమాశ్రియించియుండుటే అధ్యాత్మ. భుజించినపదార్థము జఠరాగ్ని ద్వారా జీర్ణమైన రసమును డెబ్బదిరెండువేలనాడులకు పంచిపెట్టి సమపుష్టిగా నడిపించడమే అతిభూతం. విజయుడు అధిదేవత. శ్రోత్రము అధ్యాత్మ. శబ్దగ్రాహికం అతిభూతం. దిక్కులు అధిదేవతా. త్వక్కు అధ్యాత్మ. స్పర్శగ్రాహికం అతిభూతం. సూర్యుడు అధిదేవత. జిహ్వ అధ్యాత్మ. రసగ్రాహికం అతిభూతం. వరుణుడు అధిదేవత. ఘ్రాణము అధ్యాత్మ. గంధగ్రాహికం అతిభూతం. అశ్వనీదేవతలు అధిదేవత. వాక్కు అధ్యాత్మ. భాషించుట అతిభూతం. అగ్ని అధిదేవ త్రాణి అధ్యాత్మ. దానము అతిభూత. యింద్రుడు అధిదేవత. పాదములు అధ్యాత్మ. గమనము అతిభూతం. విష్ణు అధిదేవత. పాయువ అధ్యాత్మ. మలవిసర్జనం అతిభూతం. మృత్యువు అధిదేవత. గుహ్యము అధ్యాత్మ. ఆనందము అతిభూతం. బ్రహ్మ అధిదేవత.

భూతాంశములకు వివరము.

జ్ఞానము సమానవాయువు శ్రోత్రము శబ్దము వాగింద్రియములు యీ యైదున్ను ఆకాశాంగములు.

మనస్సు వుదానవాయువు త్వగింద్రియము స్పర్శ పాణి యీ యైదున్ను వాయువాంశములు.

బుద్ధిన్ని వ్యానవాయువు నేత్రములు రూపము పాదములు యీ యైదున్నూ అగ్నిహాంశములు.

చిత్తము అపానవాయువు జిహ్వ రసము పాయురింద్రియము యీయైదున్ను ఉదకాంశములు.

అహంకారము ప్రాణవాయువు ఘ్రాణేంద్రియము గంధము గుహ్యము యీయైదున్ను పృధివిహాంశములు.

భూతలక్షణములకు వివరము.

అస్థి మాంస చర్మము నాడులు రోమములు యీ యైదున్ను భూమి లక్షణములు.

చెమట మూత్రము పిత్తము శుక్లము శోణితము యీ యైదున్ను యుదకలక్షణములు.

ఆకలి దప్పిక నిద్ర ఆలస్యము సంగమము యీ యైదున్ను అగ్నిలక్షణములు.

చాచుట ముడుచుట లేచుట నడుచుట పరుగెత్తుట యీ యైదున్నూ వాయులక్షణములు-

కామ క్రోధ మోహ భయ లజ్జ యీ యైదున్ను ఆకాశ లక్షణములు.

శరీరత్రయ వివరము.

ఇరువదినాలుగు తత్వములతో గూడినది స్థూలశరీరము. యిదియే అన్నమయకోశము.

ప్రాణాదిపంచకముతో మనస్సుకూడి ప్రాణమయకోశంబాయెను.

మనస్సు జ్ఞానేంద్రియ పంచకముతో గూడి మనోమయకోశమాయెను.

ఈయైదింటియందే బుద్ధి గూడినప్పుడు విజ్ఞానమయకోశంబాయెను.

సూక్ష్మశరీర లక్షణము.

సూక్ష్మశరీర మనగా జ్ఞానేంద్రియము లైదున్ను, కర్మేంద్రియము లైదున్ను, ప్రాణాదివాయువులు యైదున్ను, మనస్సు బుద్ధి రెండున్నూ యీ మొత్తం పదిహేడుతత్వములతో గూడినది సూక్ష్మశరీరము. యీ రెండు దేహములకు కారణమైన, అనాద్యనిర్వచనీయమైన యవిద్యే కారణదేహము. ఇదే ఆనందమయకోశము. ఇం[illegible]ములే శరీరత్రయము అయినది గనుక నిక యవస్థాత్రయ నిరూపణము.

స్థూలశరీరాభిమానియై ముఖమందుండి విశ్వుడను పేరట జాగ్రతను భోగించును.

సూక్ష్మశరీరాభిమానియై ముఖము నుంచి కంఠమునకు దిగజారి అక్కడ తైజసుడను పేరట స్వప్నమును భోగించు కారణదేహాభిమానియై కంఠమునుంచి హృదయకమలమునకు వసియించి అక్కడ ప్రాజ్ఞుడను పేరట సుషుప్తిని భోగించును. తాను శరీరత్రయ విలక్షణుడై అవస్థాత్రయసాక్షియై పంచకోశవ్యతిరిక్తుడై ప్రకాశిస్తూయున్న పరమాత్మస్వరూపము తన్ను గురూత్తముగా నెరింగి వీక్షించుటయే మోక్షము.

షట్చక్రములకు వివరము.

శరీరము యెన్ను పెద్దయెముక వీణాదండముగాను ఆధారాది చక్రము లారు మెట్లుగాను వాటిమీద వామదక్షిణమధ్య యిడాపింగళ సుషుమ్నలు మూడు తంతులుగాను అమరియున్న లక్షణము.

౧ ఆధారచక్రము గుదస్థానమం దుండును దానికి నాలుగు రేకులు వ-శ-ష-స- వర్ణంబు లుండును. పృథివి తత్వస్థానలో గణపతి అధిదేవత అక్కడ హంసలు ఆరునూర్లు.

౨ రెండవ దానిమీద గుహ్యస్థానము స్వాధిష్ఠానచక్రము వీనికి రేకులు ఆరు- బ-భ-మ-య-ర-ల- లను వర్ణంబు లుండును. ఉదకభూతస్థానము, బ్రహ్మ అధిదేవత, అక్కడ రాజసగుణము అకారమాత్రక యుత్పత్తికర్త. అక్కడ హంసలు ఆరువేలు యుండును.

౩ మూడవ అందుమీద నాభిస్థానమందు మణిపూరకచక్రము దీనికి రేకులు పది డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప-ఫ- లను వర్ణము లుండును. అగ్నిభూతస్థానము విష్ణు అధిదేవత సాత్వికగుణము ఉకారమాత్రక స్థితిపోషణకర్త. అచట హంసలు ఆరువేలు.

౪ నాల్గు అందుమీద వక్షస్థానము అనాహతచక్రము దీనికి రేకులు పన్నెండు క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ లను వర్ణము లుండును. వాయుభూతస్థానము రుద్రు డధిదేవత తామసగుణము మకారమాత్రక సంహారకర్త. అచ్చట హంసలు ఆరువేలు.

౫ అయిదు కందుమీాద కంఠస్థానమందు విశుద్ధచక్రము దీనికి రేకులు పదియారు అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ- ఏ-ఐ- ఓ-ఔ- అం-అః-వర్ణంబు లుండును జీవుడు అధిదేవత. అచ్చట హంసలు వకవెయ్యి.

౬ ఆరు అందుమీాద భ్రూమధ్యమందు ఆజ్ఞేయచక్రము దానికి రేకులు రెండు హం క్షం వర్ణంబు లుండును. అక్కడ ఆకాశ భూతస్థానము పరమాత్మ ఆధిదేవత అక్కడ హంసలు వెయ్యి.

౭ యేడు అందుమీాద శిరోమధ్యమున బ్రహ్మరంధ్రమందు సహస్రారచక్రము దానికి రేకులు గురుమూర్తి ఆధిదేవత అక్కడ హంసలు వెయ్యి అర్పణా.

యికను వెనుక చెప్పినట్లుగా యిడానాడి ఆధారము మొదలుకొని కపాలపర్యంతము వామభాగమున వచ్చి అక్కడవుండే గంగానది చంద్రమండలము వ్యాపించి యెడమముక్కులో గుండా ప్రాణవాయువు బహిర్గత మగును. పింగళనాడి దక్షిణభాగమున ఆధారముమొదలుకొని కపాలపర్యంతము వచ్చి యచ్చట యుండే యమునానదీ సూర్యమండలము వ్యాపించి ప్రాణవాయువు కుడిముక్కులోగుండా బహిర్గత మౌను. నడిమి సుషుమ్నానాడి ఆధారముమొదలుకొని కపాల పర్యంతమువచ్చి అక్కడవుండే సరస్వతీనదీ అగ్నిమండలము వ్యాపించి రెండు నేత్రములయొక్క అంతమునను మహాసూక్ష్మ స్వరూపము లోపల వెలుపల జగద్దీప్తమై ప్రకాశిస్తూ యుండును. అంతఃకరణ ప్రతిబింబమైన తేజస్సును అధిష్ఠానచైతన్యమైన తెలివిన్ని ప్రాణవాయువున్ను మూడు కూటస్థమైన హంసస్వరూప మయ్యెను. సకారము ప్రకృతిన్ని, హకారము పురుషుడున్ను, యీా రెంటికిని తాదాత్మ్య సంబంధమైన బిందువు కూటస్థమై హంస యన నొప్పెను. యీాహంస బైట పన్నెండు అంగుళములమీాద రేచించగా నాలుగుఅంగుళములు లయించి మిగిలిన యెనిమిదిఅంగుళములు పూరిపూర్ణములోపల కుంభకమై అచ్చట నాలుగుఅంగుళములు లయించి మిగిలిన నాలుగు అంగు

శములు పూరించును. యీప్రకారము నిరంతరము రాత్రిపగలు యిరువదియొక్క వెయ్యి ఆర్నూరుమారులు విహరించును.

అధోలోకములు ౭న్ను.

అతల అరికాళ్ళయందును, వితల మీగాళ్లయందును, సుతల మడిమెలయందును, తలాతల పిక్కలయందును, రసాతల మోకాళ్ల యంధును, మహాతల తొడలయందును, పాతాళ గుదమందు యీ ప్రకారం అధోలోకములు యేడు యిక్కడనే యున్నవి.

ఊర్ధ్వలోకములు ౭.

భూలోకము గుహ్యస్థానము, భువర్లోకము నాభిస్థానం, సువర్లోకము హృదయస్థానము, మహర్లోకము వక్షస్థలము, జనర్లోకము కంఠస్థానము, తపోలోకము భ్రూమధ్యస్థానము అనగా రెండుకను బొమలమధ్య, సత్యలోకము లలాటమందు యీయేడు ఊర్ధ్వలోకములు వెరశి పదునాల్గులోకములు యీ స్థూలమందే యుండియున్నవని తెలుసుకొనుము.

సప్తద్వీపములు యేడు.

జంబుద్వీపము తలలో నుండును. ప్లక్షద్వీపము యెముకల యందును, శాఖద్వీపము శిరస్సుయందును, శాల్మలీద్వీపము చర్మమందును, పుష్కరద్వీపము గోళ్లయందును, కుశద్వీపము మాంసమందును, క్రౌంచద్వీపము వెంట్రుకలయందు, యీ యేడుద్వీపములు యీశరీరమునసే యున్నవి.

సప్తసముద్రములు యేడు. ౭

లవణసముద్రం మూత్రము, ఇక్షుసముద్రము చెమట, సురసముద్రము యింద్రియము, సర్పిసముద్రము శోణితము, దధిసముద్రము శ్లేష్మము, క్షీరసముద్రము సొల్లు, శుద్ధోదకసముద్రము కన్నీరు. యీ యేడుసముద్రములు యీకాయమందునసే యున్నవని తెలియుము.

దశవిధనాడులు.

౧. యిడానాడి అనగా చంద్రనాడి యెడమభాగమం దుండును. శివుడు అధిదేవత.

౨. పింగళనాడి అనగా సూర్యనాడి కుడిభాగమున నుండును. విష్ణువు అధిదేవత.

౩. సుషుమ్నానాడి అనగా అగ్నినాడి మధ్యమున నుండును. బ్రహ్మ అధిదేవత.

౪. గాంధారినాడి కుడినేత్రమందుండును, యెడమనేత్రమందును యుండును. సూర్యుడు అధిదేవత.

౫. హస్తినీనాడి జిహ్వయందుండును, యెడమనేత్రమందుండును. వరుణుడు అధిదేవత.

౬. పూషానాడి కుడికర్ణమందుండును. దిగ్దేవతా అధిదేవత.

౭. పయస్వినీనాడి యెడమ కర్ణమందుండును. [illegible] అధిదేవత.

౮. అలంబసనాడి మేఢ్రమందుండును. [illegible] అధిదేవత.

౯. కుహూనాడి గుదస్థానమందుండును. [illegible] అధిదేవత.

౧౦. శంఖినీనాడి నాభిస్థానమందుండును. చంద్రుడు అధిదేవత.

దశవిధవాయువులకు వివరము.

౧. సమానవాయువు నీలవర్ణము నాభిస్థానము నుండి ఆపాద మస్తకపర్యంతం వ్యాపించి అన్నము మొదలగు సమస్త పదార్థముల యొక్క సారమును సమస్తనాడులకును పంచి పెట్టును.

౨. వ్యానవాయువు గోక్షీరవర్ణము సర్వాంగములను వ్యాపించి దేహమందంతట వ్యాపించియుండును.

౩. ఉదానవాయువు సౌదామినీవర్ణం కంఠమునుండి శబ్దమును దగ్గును పుట్టించును. రుచులను గోర నియమించును. అన్నరసమును ఆత్మకు పానముచేయించును. కలవరించును.

౪. ప్రాణవాయువు యింద్రనీలవర్ణం హృదయమునుండి అంగుష్టము మొదలు వీణాగ్రపర్యంతం వ్యాపించి ఉచ్ఛ్వాసనిశ్వాసములచేత అన్నమును జీర్ణముచేయించును.

౫. అపానవాయువు హరితవర్ణం గుదస్థానమం దుండి మలమూత్రిముల్లను విడిపించి అధోద్వారమును బంధించి అన్నరసమును వ్యాపించి సకలరోమనాడులయందు వ్యాపింపజేయును.

ఉపవాయువులు.

౬. నాగవాయువు పీతవర్ణం చలనము లేక గీతరాగాదులను చేయించును రోమనాడులయందు వుండును.

౭. కూర్మవాయువు శ్వేతవర్ణము పాదములయం దుండి శుష్కమైన దేహమును పుష్టిచేయించును. కన్నులు నోరు మూయించును, తెరిపించను కర్తయై యుండును.

౮. కృకరవాయువు రక్తవర్ణము నాశికాగ్రిమం దుండి క్షుధాది ధర్మములను బుట్టించును. గమనాగమనంబులు చేయించును.

౯. దేవదత్తవాయువు స్ఫటికవర్ణం గుహ్య, నేత్రిములయం దుండి కూర్చుండినచోటనే పరుండబెట్టును. లేపి నిలువజేయును. వ్యక్తముగా మాటలాడించును.

౧౦. ధనుంజయవాయువు నీలవర్ణము బ్రిహ్మస్థానమం దుండి కర్ణరంధ్రిములలో ప్రివేశించి సముద్రిముభంగి చిత్రివిచిత్రిములుగా ఘోషించును. మరణకాలముకు ముందుగా నిర్దోషమై పోయినట్లు కనుపించకయుండి తదుపరి చచ్చినదేహమును వాచేటట్టు చేసి మూడు దినములకు యీ శరీరము వుబ్బి పగులజేసి వెళ్ళును.

సప్తవ్యసనములు.

తనువ్యసనము — దేహభారము సంభవించి కలవరించుట. ౧

మనోవ్యసనము — మనోవికారము గలిగినపిమ్మట దొంగతనమైనా చేయగోరుట. ౨

ధనవ్యసనము — ధనము సంపాదించవలె నని లోభకాంక్షతో యుండుట. 3

రాజ్యవ్యసనము — మనోత్సాహము గలిగి వాహనవస్త్రాభరణములను ధరియించి యేమో యెట్లాగో యని మనమున చింతించుట. ४

విశ్వాసవ్యసనము — మోక్షమును సాధించవలె ననియును, దివ్యక్షేత్రములకు పోవలెననియును చింతించుట. ౫

ఉత్సాహవ్యసనము — పుత్సాహము కలిగినపుడు పుత్రమిత్ర కళత్రాదులమీద వాంఛించుట. ౬

సేవకావ్యసనము — పోయెదను వచ్చెదను యిచ్చెదను పుచ్చుకొనెద నని వినయము బొందుట. ౭

యీ వ్యసనంబులు ఆత్మజ్ఞానంబునకు విరోధ మని తెలిసి విడువవలెను.

అష్ట మదములు.

కులమదము ౧, బలమదము ౨, ధనమదము ౩, రూపమదము ४, యవ్వనమదము ౫, విద్యామదము ౬, రాజ్యమదము ౭, తపోమదము ౮, యీ యెనిమిది మదములలో మనము బడిపడి మోసమందుచుంటిమి గాన వీటిని విడచిన సత్యనిత్యసంజ్ఞల నందని సెద్గియో గురుమూర్తిద్వారా తెలుసుకొను మని మనవి.

తాపత్రయముల వివరము.

ఆధ్యాత్మికతాపము - తలనొప్పి, కడుపునొప్పి, చలిజ్వరాల వల్లవచ్చే వుపద్రవములు అగును.

అతిభౌతికతాపము - చోర వ్యాఘ్ర సర్ప వృశ్చిక పిపీలికాదుల వల్ల వచ్చెడి యుపద్రవములు యగును.

అతిదైవికతాపము - ఎండగాలి వాన పిడుగులు వీనివల్లవచ్చెడి యుపద్రవములు యగును.

సప్తధాతువుల వివరము.

రసము - రుధిరము - మాంసము - మేధస్సు - అస్థి - మజ్జ శుక్లము - యీతత్వములతో కూడిన శరీరము.

జ్ఞానేంద్రియపంచక చేష్టలు.

చర్మమునకు విషయము - స్పర్శము - వాయువుసంబంధమైన-అన్నిటియొక్క శీతోష్ణాదిలక్షణ మెరుగును.

కన్నులకు విషయము - దృష్టి - అగ్నిసంబంధమై సమస్తప్రపంచమును చూచును.

చెవులకు విషయము - శబ్దము - ఆకాశసంబంధమై సకలమైన ధ్వనులను వినుచుండును.

జిహ్వకువిషయము - రసము - జలముతో కూడుకొని నానా రుచుల నెరుంగును.

ముక్కులకు విషయము - గంధము - పృథివితో సంబంధమై సుగంధదుర్గంధములను నెరుంగును.

కర్మేంద్రియపంచక చేష్టలు.

వాక్కుకు విషయము - వచనము - ఆకాశసంబధమై సకలశబ్దములను నుచ్చరించును.

చేతులకువిషయము-దానములు - ప్రతిగ్రహములు-అగ్నిసంబంధమై తాను వొకరికి ఇచ్చుటయు యితరులయొద్ద పుచ్చుకొనుటయు యీకార్యముగలదై యుండును.

పాదములకు విషయము - గమనము - వాయువుసంబంధమై అన్ని-చోటులయందు తిరుగుచుండును.

గుదమునకు విషయము - మలవిసర్జనము యుదకసంబంధమై భుజించినపదార్థములను వెలికి జేయుచుండును.

గుహ్యమునకు విషయము - సంగమము పృథివిసంబంధమై మూత్రవిసర్జనచేయుచు ఆనందాభిలాషియై యుండును.

జ్ఞానేంద్రియపంచకలక్షణము.

స్పర్శము — వాయువునందును చర్మమునందును సగమగును.
రూపము — అగ్నియందును కన్నులయందును సగమగును.
రసము — యుదకమందును నాలుకయందును సగమగును.
గంధము — భూమియందును ముక్కునందు లీనమగును.
శబ్దము — ఆకాశమందును చెవియందును లయమగును.

కర్మేంద్రియపంచకలక్షణము.

వచనము — ఆకాశమందును నోటియందును సమమగును.
గమనము — వాయువునందును పాదములయందును సగమగును.
దానము — అగ్నియందును చేతులయందును సగమగును.
విసర్జనము — యుదకమునందును గుదమునందును సగమగును.
ఆనందము — భూమియందును ఉపస్థయందును సగమగును.

దశవిధనాదములు.

జలధినాదం భేకీనాదం చిణీనాదం మృదంగనాదం ఘంటానాదం కాహళనాదం కింకిణీనాదం వేణునాదం భ్రమరనాదం ప్రణవనాదం.

అంతఃకరణచతుష్టయముల చేష్టలు.

మనస్సు సంశయించును, బుద్ధి నిశ్చయించును, చిత్తము చింతన జేయును, అహంకారము నేను అని పలుకుచుండును.

రేచకపూరకకుంభకాదులకు వివరము.

ప్రాణాయామ మనగా రేచకపూరకకుంభకములు, రేచక మనగా యెరుపు శ్వాసను విడుచుట పూరకమనగా తెలుపు శ్వాసను యెక్కించుట కుంభకమనగా నలుపు రేచకపూరకములు పుట్టినస్థాన మందు యీ రెంటిని నిలుపునదే యిదే ప్రాణాయామము.

త్రివేణులకు వివరము.

పైనలుపు గంగ ఆనలుపులో నునులెరుపుగున సరస్వతి ఆనే పాపే యమున ఆపాపే నీలతోయదమధ్యస్థా ఆపాపమధ్యమును తెలిసే

వెలుగు సరస్వతి. అదే విద్యుల్లేఖ ఆవెలుగులో నిష్కళే తాను ఆదే ముక్తికంత చుట్టూయుండే యెరుపు బ్రహ్మ తెల్లగుడ్డు విష్ణువు పైనల్ల గుడ్డు రుద్రుడు యిది హృదయకమలం యెరుపుఅయిన బ్రహ్మకు అకారమాత్రిక తెలుపుఅయిన విష్ణువుకు ఉకారమాత్రిక నలుపైన రుద్రునకు మకారమాత్రిక నిద్రాసంగమాములు అక్కడనే బుట్టును.

పంచశక్తుల వివరము.

యెరుపు క్రియాశక్తి తెలుపు జ్ఞానశక్తి నలుపు యిచ్ఛాశక్తి సునీలమైనపాప ఆదిశక్తి ఆపాపమధ్యమున వెలిగేకళ పరాశక్తి ఆకళలో నిష్కళేతాను.

మండలత్రియముల వివరము.

పైనలుపు అగ్నిమండలము పాపే సూర్యమండలం,సునీలమయిన బిందువే చంద్రమండలం, అందులో వెలిగే కళయె సకలప్రపంచమున్ను అదే ధూమ్రమండలం, ఆకళలో నిష్కళై యెరుకమరుపులు అంతా యెరిగేది తాను.

వాసనత్రియములవివరము.

లోకవాసనా - దేహవాసనా - శాస్త్రవాసనా అని మూడు విధములు.

౧. లోకవాసన యనగా సమస్తమయినవారున్ను - స్తోత్రము చేయవలసినది యనిన్నీ యెవరు నిందించకుండా అట్లా యుందురో అట్లుండవలయును, అని తలచుట లోకవాసన. దీనికి నివృత్తి యేమనగా బ్రహ్మాదులుగూడా నిందింపబడ్డారు. అల్పులమైన మనము నిందను పొందుట యొకలెఖ్ఖ యని చెప్పవలెనా? యనిన్నీ - యొకవేళ నిందిస్తే స్థూలదేహాన్ని నిందింతురు. దాన్ని మనమున్నూ యొకానొకసమయమునందు నిందిస్తూయున్నాము. యితర్లు నిందించుట మనకు సహాయముచేయుచున్నారు. యది మనకు చాలామంచిదే. వారు స్థూలదేహమును నిందింపుచున్నారుగాని సూక్ష్మకారణదేహాలు అగుపడవు.

గనుక వాటిని యెవరు నిందించటము లేదు. ఆత్మకు నిందిస్తే ఆత్మ సర్వాత్మకుడైనందువల్ల తన్ను తానే నిందించుకున్నట్లు అని అట్లా వోర్చుకోవటమే లోకవాసనవృత్తి యగును.

౨. దేహవాస ననగా — ఆయువును అధికముగా సంపాదించవలె ననియు ఆరోగ్యము సంపాదించవలె ననియు సౌందర్యము సంపాదించవలెననియు యిచ్ఛయుంచటమే దేహవాసన యనబడును. దీనికి నివృత్తి యెటు లనగా యోగాభ్యాసముచేసి ఆయుష్యమును అధికమగునట్లు చేయుద మనిన ఆయుష్యము అధికమయినందువల్ల మోక్షము రానేరదు. మోక్షమే రానియెడల జన్మరాహిత్యం యెటుల గల్గునో గమనించగలరు. యేల యన సర్వకోరికెలు నశింపని హేతువుచే కోరికె లున్న మోక్షము రాకపోగా జన్మకు కారణంబౌను. ఆరోగ్యం పురుషప్రయత్నముచేత సిద్ధించక పోయిన హర్ష - శోకాలు అంతఃకరణకేగాని ఆత్మయయిన నాకు లేదు. సౌందర్యపురుషులయందు కాలాంతరేణ అకరూపత్వప్రాప్తి కన్నారముగనుక సౌందర్యము సంపాదించుట వ్యర్థమని తెలుసుకొనుటయే దేహవాసన నివృత్తి యగును.

3. శాస్త్రవాస ననగా శాస్త్రములు చదివి ఆశాస్త్రములు శిష్యులకు పాఠములు చెప్పవలెనని తలంచుట. దీనికి వృత్తి యేమనినా శాస్త్రములో యున్న అర్థముగాక అందర్థములో అర్థము తెలుసుకొని ఆ యనుభవము తాను పొంది పొందినదానిని నిల్పుకొని నిలుపుకొనిన దానిని నిదురవచ్చువరకు తాను చచ్చువరకు లోగడ చదివినదానిని జ్ఞప్తికి రానీక యుంచటమే దీనికి వృత్తి.

త్రిమూర్తుల పురములు.

నాభిస్థానము బ్రహ్మపురము, హృదయస్థానము, విష్ణుపురము, కంఠస్థానము శివపురము ముఖస్థానము వైకుంఠపురము, కపాలము స్వర్గద్వారము.

వేదములు నాలుగు.

నోరు ఋగ్వేదము, కన్నులు యజుర్వేదము, నాసిక సామవేదము, కర్ణములు అధర్వణవేదము.

నవఖండములు.

కపాలము భరతఖండము, కన్నులు యింద్రిఖండము, కర్ణములు చరుఖండము, నాసికము గభస్థిఖండము, నోరు నాగఖండము, కంఠము తామ్రిఖండము, హృదయము వారుణిఖండము, నాభి సౌమ్యఖండము, గుదగుహ్యములు గంధర్వఖండము.

సప్తక్షేత్రిములు.

శిరస్సున శ్రీశైలపర్వతము, లలాటము కేదారేశ్వరము, భ్రూమధ్యము కాశీ, కుచములు కురుక్షేత్రిము, హృదయస్థానము ప్రియాగ, హృన్మధ్యము చిదంబరము, ఆధారము కమలాలయము.

సప్తవారములు.

కుడిపుటము ఆదివారము, యెడమపుటము సోమవారము, కుడికన్ను జయవారము, యెడమకన్ను బుధవారము, జింహ్వా గురువారము, యెడమచెవి శుక్రివారం, కుడిచెవి శనివారము.

నవగ్రిహములు.

తాలుమూలములు అనగా లోభాగము దవడలు అనునవే బృహస్పతి, భ్రూమధ్యము అనగా రెండుకనుబొమల నడిమిస్థానము శుక్రిడు, నేత్రిస్థానము కుజుడు, ముఖము రాహువు, మనస్సు చంద్రుడు, కంఠము సూర్యుడు, హృదయము బుధుడు, నాభి శనేశ్వరుడు, గుదము కేతువు.

నక్షత్రిములు - ౨౭

శిరస్సు కృత్తిక, ముఖము రోహిణి, నోరు మృగశిర, నేత్రములు ఆరుద్ర, కంఠము పునర్వసు, భుజములు పుష్యమి, కరములు

ఆశ్లేష మఖ పుబ్బ, హృదయము ఉత్తర హస్త, నాభి చిత్త స్వాతి, గుదము విశాఖా అనురాధ, గుహ్యము జ్యేష్ఠ పూర్వాషాఢ శ్రవణము ఉత్తరాషాఢ, జానువులు ధనిష్ట, జంఘలు ఉత్తరాభాద్ర రేవతి, పాదములు అశ్వని - భరణి.

శ్రీజగన్నాథము యిచ్చటనే యున్నది.

ఉత్తరువు దేహము దేవాలయము, నాళికముప్రసాదములుంచు స్థానము, మనస్సు గరుడస్థంభము, కుతిక తుసి, కంఠము పదునెనిమిది నాళము, కంఠముదిగువను యిరువది రెండు పాలవంచములు, నేత్రములు సురటీలు, స్లీం - క్లీం - హ్రీం - జగన్నాథ సుభద్ర బలభద్రులు.

కాశీ విశ్వనాధుడు యచ్చటనే యుండెను.

త్రికూటస్థానము - కాశీ - అచ్చటనుండు స్వయం జ్యోతియగు - ఆత్మయే విశ్వనాథుడు - అదియే జ్యోతిర్లింగము - యిది - తెలిసినవారే నిజమయిన కాశీయాత్రచేసి విశ్వనాథుని దర్శించువారగుదురు.

రామేశ్వరము యిచ్చటనే యున్నది.

సోహంభావమే నిజమయిన రామేశ్వర దర్శనము - గాని - కావళ్లు మోసుకొనివచ్చుటకాదు. సోహంభావ మనగా గంగా - యమునాలయందు - చెలించు రాకపోకల యందు - శబ్దం శబ్దించెడు - హం క్షం అను యీ రెండక్షరములే తిరుమంత్రద్వయము. యీ తిరుమంత్రద్వయమే హంస. యిదియె అజపము. హంసను త్రివేణి సంగమమున కలుపుటయే యోగము అనగా యిడా పింగళా సుషుమ్నలను సంగమము జేయుటయే ప్రణవము. ఆధారము మొదలు సహస్రారమందుగల సహస్రదళములే సహస్రపగడలు. అందుపైని నిశ్చయముగా శయనించియుండే యోగపురుషుడు శ్రీరంగనాథుడు.

తిరుపతి యన నదియు నిచ్చటనేయున్నది.

ఆధార స్వాధిష్ట మణిపూరక అనాహత విశుద్ద ఆజ్ఞేయ సహస్రారము లను యేడుకమలములును దొంతిగాగు యేడుపర్వతములు.

సహస్రారము లందు ప్రజ్వరిల్లుచుండెడు కళయందు నిష్కళయగు సర్వసాక్షియే వేంకటరమణుం డగును.

బిడ్డా వినుము. నేత్రము అండము పిండాండము బ్రహ్మాండము లెట్టివో నేత్రమనెడి అండమును అట్టిదై యున్నది. అదియెట్లనగా తెల్ల గుడ్డు అండాండము, బిందువనే స్ఫటికపుపాప పిండాండము, ఆపాపలో వెలుగు తేజమే బ్రహ్మాండము, ఆ తేజస్సుమధ్య నిష్కళయే పర బ్రహ్మం, యిదియే శ్రీ వేంకటరమణుడు.

ముక్తిపంచకము.

౧ సాలోక్యము, ౨ సామీప్యము, ౩ సారూప్యము, ౪ సాయుజ్యము, ౫ కైవల్యము, యీ యైదున్ను ముక్తిపంచక మనబడును.

౧ సాలోక్యమనగా విష్ణులోకమం దుండుట. ౨ సామీప్యమనగా విష్ణువద్గర జేరియుండుట. ౩ సారూప్యమనగా విష్ణురూపుడై యుండుట. ౪ సాయుజ్యమనగా విష్ణులో జేరియుండుట. ౫ కైవల్యమనగా విష్ణులో నైక్యంబునొందుట. యీ విచారమునకు ఫలంబే మనిన యే యే దైవము నుపాసించువారలు యాదైవముల సంబంధమైన పంచముక్తులలో స్వకర్మానుసారమున ముక్తిని పొందుదురని తెలుసుకొనుటే ఫలము.

పంచాకాశములు.

౧ హృదయము, ౨ గుణరహితాకాశము, ౩ పరాకాశము, ౪ మహాకాశము, ౫ తత్వాకాశము, యీ యైదున్నూ పంచాకాశము లనబడును. ౧ హృదయాకాశ మనగా కనుచూపుమేర గనుపించునది. ౨ గుణరహితాకాశ మనగా కేవల నిరాకాశమై యుండునది. ౩ పరాకాశ మన నిబిడ నిష్ఠుర గాఢాంధకారంబై యుండునది. ౪ మహాకాశ మనగా ప్రళయకాల ప్రజ్వలా జలాభీలదావానలాకారమైనది. ౫ తత్వాకాశ మనగా వివిధవిచిత్ర వితతాద్యుతి భరితంబై యుండునది. యీ పంచాకాశములు నిత్యము చూచుటచే దృష్టికి స్థిరత్వంబు గలుగునని తెలుసుటే ఫలము.

పంచాగ్నులు.

౧ ఉదరాగ్ని, ౨ మందాగ్ని, 3 కామాగ్ని, ౪ శోకాగ్ని, ౫ బడబాగ్ని, యీ యైదున్ను పంచాగ్ను లనబడును.

౧ ఉదరాగ్ని యనగా - ఆకలిచే తపించుట. ౨ మందాగ్ని యనగా - ఆకలిలేక తపించుట. 3 కామాగ్ని యనగా - పరస్త్రీసంగమము గోరి తపించుట. ౪ శోకాగ్ని యనగా అధ్యాత్మికాది దుఃఖములచే తపించుట. ౫ బడబాగ్ని యనగా - మరణతుల్యమైన ఆపత్తును బొంది తపించుట. యీ తాపములు శరీరమునకే గాని తచ్ఛరీర సాక్షినైన నాకు లేవని యెరుంగుటే యీ విచారమునకు ఫలము.

సప్తావరణములు.

అనగా దుఃఖం మొదటి ఆవరణము ౧. శరీరపరిగ్రహణము ౨ ఆవరణము - కర్మ మూడో ఆవరణము 3. రాగద్వేషాదులు ౪ ఆవరణము. అభిమానము ౫ ఆవరణము. అవివేకము ౬ ఆవరణము. అజ్ఞానము యేడో ఆవరణము ౭. దుఃఖము యెందువల్లవచ్చినదంటె శరీరపరిగ్రహమువల్ల వచ్చినది. శరీరపరిగ్రహము యెందువల్లవచ్చినదంటె కర్మవల్ల వచ్చినది. కర్మ యెందువల్ల వచ్చినదంటె రాగద్వేషాదులవల్ల వచ్చినది. రాగద్వేషాదులు యెందువల్ల వచ్చినదంటె అభిమానమువల్ల వచ్చినవి. అభిమానము యెందువల్ల వచ్చినదంటె అవివేకమువల్ల వచ్చినది. అవివేకము యెందువల్ల వచ్చినదంటె అజ్ఞానమువల్ల వచ్చినది. అజ్ఞానము యెందువల్ల వచ్చినదంటె యిందువల్ల వచ్చినదన వీలులేదు. అజ్ఞానము యెట్లాబోవునంటె బ్రహ్మజ్ఞానము గల్గితే అజ్ఞానము బోవును. అజ్ఞానము పోతె అవివేకము పోతుంది. అవివేకము పోతె అభిమానము పోతుంది. అభిమానము పోతె రాగద్వేషాదులు పోతున్నవి. రాగద్వేషాదులు పోతె కర్మము పోతుంది. కర్మముపోతే శరీరపరిగ్రహం పోతుంది. శరీరపరిగ్రహంపోతె దుఃఖము పోవును.

దశేంద్రియముల వివరార్థము.

౧. శ్రోత్రేంద్రియ మనగా - శబ్దంబు లెల్ల దేనిచేత గ్రహించ బడుచున్నవో అదే శ్రోత్రేంద్రియము. ఆశబ్దంబు లెన్నివిధంబు లనినా లౌకిక మనియు వైదిక మనియు రెండు విధంబులు యందు లౌకికం బెయ్యది యనిన ప్రాకృత రూపంబులైన అష్టా దశ భాషలును; లౌకికము వైదికం బన నెయ్యదియనినా సంస్కృత రూపంబు లగు వేద శాస్త్రాదులు వైదికము; లౌకికము యెన్ని విధంబులనిన అదియు అనంత విధంబులు; వైదికం బెన్నివిధంబులనినా యదియు అనంత విధంబులు యిన్ని శబ్దంబులును దేనిచేత గ్రహించబడుచున్నదో అది శ్రోత్రేంద్రియము. యీ శ్రోత్రేంద్రియము యెచ్చట యున్నదనినా కర్ణ శష్కుల్యావచ్ఛిన్న నభోదేశంబు నాశ్రయించుకొని యున్నది. ఆ నభోదేశమే శ్రోత్రేంద్రియ మని చెప్పుదామంటె నిద్ర మృత మూర్ఛిత శరీరంబుల్లందుండెడి నభోదేశముద్వారా సర్వశబ్దంబు లన్నియును గ్రహించ బడవలయును. అటుల గ్రహింపలేమగాన ఆ నభోదేశ వ్యతిరిక్తమై శబ్దగ్రహణ శక్తిమత్తయి సూక్ష్మమై యొకవస్తువా నభోదేశంబు నాశ్రయించుకొని యున్నది. దానికి శ్రోత్రేంద్రియ మనిపేరు. దాని కధిష్టానదేవత దిక్కులు. ఆ యధిష్టానదేవతచేత ప్రేరేపింపబడిన శ్రోత్రేంద్రియము శబ్దంబులెల్ల గ్రహించుచుండును.

౨. త్వగింద్రియ మనగా స్పర్శంబులన్నియు దేనిచేత గ్రహించ బడుచున్నదో అది త్వగేంద్రియము. ఆస్పర్శంబు లెన్నివిధంబులనిన శీతలమనియు శీతోష్ణమనియు వుష్ణమనియు మృదువనియు కఠిన మనియు అయిదు విధంబులు. అందులో నొక్కొక్కటి యనంతవిధం బులు. యీ స్పర్శంబులన్నియు దేనిచేత గ్రహించుచున్నవో అది త్వగేంద్రియము. యీత్వగేంద్రియ మెచ్చట నున్నదనిన త్వక్కును సర్వత్రా వ్యాపించుకొనియున్నది. అదే త్వగింద్రియమని చెప్పుదా మంటే నిద్ర, మృత, మూర్ఛిత, శరీరంబులయందుండెడి త్వక్కుచేత ను స్పర్శంబులన్నియు గ్రహింపబడవలయును. అటుల గ్రహింపబడ

లేదు. గనుక ఆత్వాగ్వ్యతిరిక్తమైన స్పర్శగ్రహణశక్తి మత్తయి సూక్ష్మమై యొకవోస్తువా త్వక్కు నాశ్రయించుకొని యున్నది. దానికి అధిష్ఠాన దేవత వాయువు. ఆయధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన త్వగేంద్రియము స్పర్శంబులన్నియు గ్రహించుచుండును.

౩. చక్షురింద్రియమనగా సమస్తరూపంబులును దేనిచేత గ్రహించబడుచున్నవో అది చక్షురేంద్రియము. ఆరూపంబు లెన్నివిధంబులనిన తెలుపు, నలుపు, మెరుపు, పసుపు, ఆకుపచ్చ-పొడుగు, పొట్టి, లావు సన్నము, వొక్కి అని పదివిధంబులు. అందులో నొకటొకటి యనేక విధంబులు. యిన్నిరూపంబులు దేనిచేత గ్రహించబడుచున్నవో అది చక్షురేంద్రియము. యీ చక్షురేంద్రియము యెచ్చటనున్నదనిన కంటి నల్లగుడ్డు నాశ్రయించుకొని యున్నది. ఆనల్లగుడ్డే చక్షురేంద్రియమని చెప్పరాదామంటే నిద్ర, మృత, మూర్ఛిత శరీరంబులందుండెడి. నల్ల గుడ్డుచేత రూపంబులు గ్రహింపబడవలయును. అట్టుల గ్రహింపబడ లేదు. గాన నల్లగుడ్డునకు వేరై రూపగ్రహణశక్తిమత్తుఅయి సూక్ష్మమై యొకవోస్తువ నల్లగుడ్డు నాశ్రయించుకొని యున్నది. దానికి చక్షు రేంద్రియమనిపేరు. సూర్యుడధిష్టానదేవత. ఆ యధిష్టాన దేవతచేత ప్రేరేపింపబడిన చక్షురేంద్రియము రూపంబులన్నిటెగ్రహించుచుండును.

౪. రసేంద్రియము. రసేంద్రియ మనగా రసంబు లన్నియు దేనిచేత గ్రహించ బడుచున్నవో అదియే రసేంద్రియము. ఆ రసంబు లెన్ని విధంబు లనిన ఉప్పు, పులుసు, కారము, తీపి, వగరు, చేదు అని ఆరు విధంబులు. వీనిలో నొక్కొక్కటి యనేక విధంబులు. యీ రసంబు లన్నియు దేనిచేత గ్రహింప బడుచున్నవో యది రసేంద్రి యము. యీ రసేంద్రియ మెచ్చట నున్నదనిన నొక నాలుక నాశ్ర యించుకొని యున్నది. ఆ కొన నాలుకే రసేంద్రియ మని చెప్పరాదా మంటే సుషుప్తి మృత మూర్ఛిత శరీరంబులం దుండెడి నాలుక వలన రసంబులన్నియు గ్రహింపబడలేదు గాన నాకొన నాలుకకు వ్యతి రిక్తమై రసగ్రహణశక్తిమత్తై, సూక్ష్మమై యొక వోస్తు వాకొన నాలుక

నాశ్రయించుకొని యున్నది. దానికి రసేంద్రియమని పేరు. వరుణుం డధిష్ఠానదేవ. ఆ యధిష్ఠాన దేవతచేత ప్రేరేపింపబడిన రసేంద్రియము రసంబులన్నిటిని గ్రహించుకొనుచుండును.

౫. ఘ్రాణేంద్రియము. ఘ్రాణేంద్రియ మనగా గంధంబు లన్నియు దేనివలన గ్రహింపబడుచున్నవో అది ఘ్రాణేంద్రియము. ఆగంధంబు లెన్నివిధంబు లనిన సుగంధము, దుర్గంధము, మిశ్రగంధంబు లని మూడువిధంబులు. అందులో నొక్కొక్కటి యనేకవిధంబులు యున్నిగంధంబులును దేనివలన గ్రహింపబడుచున్నవో యది ఘ్రాణేంద్రియము. యీ ఘ్రాణేంద్రియ మెచ్చట నున్నదనిన నాసికాగ్రము నాశ్రయించుకొనియున్నది. ఆ నాసినాగ్రమే ఘ్రాణేంద్రియమని చెప్పుదామంటే నిద్ర, మృత, మూర్ఛిత శరీరంబులయం దుండెడి నాసికాగ్రంబువలన గంధంబులన్నియు గ్రహింపబడవలయును. అటుల గ్రహింపబడలేదు గాన నాశికాగ్ర వ్యతిరిక్తమై గంధగ్రహణశక్తి మత్తై, సూక్ష్మమై నొకవస్తువ నాశికాగ్రంబును నాశ్రయించుకొని యున్నది. దానికి నాసికేంద్రియమని పేరు. దాని కధిష్ఠానదేవత అశ్వినీ దేవతలు. ఆయధిష్ఠానదేవతలచేత ప్రేరేపింపబడిన ఘ్రాణేంద్రియము వలన గంధంబులన్నియు గ్రహింపబడుచున్నవి.

కర్మేంద్రియముల వివరము.

౬. వాగింద్రియమనగా శబ్దంబులన్నియు దేనిచేత నుచ్చరింపబడుచున్నవో అది వాగింద్రియము. ఆవాగింద్రియ మెక్కడ నున్నదనిన యెనిమిది స్థానముల నాశ్రయించుకొని యున్నది. ఆ యెనిమిదిచోటు లెవ్వియనిన నాలుకయు, లోపల దవడలును, క్రింది పెదిమయు, పై పెదిమయు, కంఠహృదయంబులును, బ్రహ్మరంధ్రంబును యనునీ యెన్నిమిది స్థానముల నాశ్రయించుకొని యున్నది. యీ యష్టస్థానములే వాగింద్రియ మని చెప్పుదామంటే నిద్ర, మృత, మూర్ఛిత శరీరంబులయందు యుండునట్టి యెనిమిదిచోటులచేతను శబ్దంబులు నుచ్చరింపబడవలయును. యటుల నుచ్చరించబడలేదు గనుక ఆయష్ట

స్థాన వ్యతిరిక్తమై వచనగ్రహణశక్తి మత్తై, సూక్ష్మమై, యొక వస్తువా యెనిమిదిచోటుల నాశ్రయించుకొనియున్నది. దానికి వాగింద్రియమని పేరు. దానికి యధిష్ఠానదేవత చతుర్ముఖుడు. ఆయధిష్ఠాన దేవతచేత ప్రేరేపింపబడిన వాగింద్రియము శబ్దంబులన్నిటి నుచ్చరించు చుండును.

౨. పాణేంద్రియము. పాణేంద్రియ మనగా అన్నఉపాన దానాదిక్రియలు దేనిచేత చేయబడుచున్నవో అది పాణేంద్రియము. ఆ పాణేంద్రియ మెచ్చట నున్నదనిన అరచేతి నాశ్రయించుకొనియున్నది. ఆ యరచెయ్యి పాణేంద్రియమని చెప్పుదామంటే నిద్ర, మృత, మూర్ఛిత, శరీరంబులయం దుండెడి అరచేతివలన అన్నోపదానాది క్రియలు చేయబడవలయును. అటుల చేయబడలేదు. కాబట్టి అర చేతికంటె వ్యతిరిక్తమై అన్న, ఉపాన, దానాదిక్రియా శక్తిమత్తై సూక్ష్మమై యొకవస్తువా యరచేతి నాశ్రయించుకొనియున్నది. దానికి పాణేంద్రియ మని పేరు. దీనికి యధిష్ఠానదేవత యింద్రుడు. ఆయధిష్ఠానదేవతవలన ప్రేరేపింపబడిన పాణేంద్రియము అన్న, ఉపాన, దానాదిక్రియలను చేయుచుండును.

౩. పాదేంద్రియము. పాదేంద్రియ మనగా గమనాగమనాదిక్రియలు దేనివలన చేయబడుచున్నవో యది పాదేంద్రియము. యాపాదేంద్రియము యెచ్చటనున్నదనినా యరకాలిని నాశ్రయించుకొని యున్నది. యాయరకాలే పాదేంద్రియ మని చెప్పుదామనినా నిద్ర మృత మూర్ఛిత శరీరంబులందు యుండెడీ యరకాలివలన గమనాగమనాదిక్రియలు చేయబడవలయును. అటుల చేయబడలేదు గాన ఆయరకాలికంటె వ్యతిరిక్తమై గమనాగమనాదిశక్తి మత్తై సూక్ష్మమై యొకవస్తువా యరకాలి నాశ్రయించుకొని యున్నది. దానికి పాదేంద్రియ మని పేరు. దీనికి యధిష్ఠానదేవత యుపేంద్రుడు. ఆ యధిష్ఠానదేవతవలన ప్రేరేపింపబడిన పాదేంద్రియము గమనాగమనాదిక్రియలను చేయుచుండును.

౯. పాయురేంద్రియము - పాయురేంద్రియ మనగా పురీష విసర్జనము మొదలైన క్రియలు దేనివలన జేయబడునో అది పాయురేంద్రియము. యీ పాయురేంద్రియము యెచ్చట నున్నదనిన గుదము నాశ్రయించుకొనియున్నది. ఆగుదమే పాయురేంద్రియ మని చెప్పుదామంటే నిద్ర మృత మూర్ఛిత శరీరంబులయం దుండెడి గుదమువలన పురీషవిసర్జనము మొదలైన క్రియలు చేయబడవలయును. అటుల చేయబడలేదు గాన ఆగుదవ్యతిరిక్తమై పురీషవిసర్జనాది క్రియాశక్తిమత్తై సూక్ష్మమై యొకవస్తువా గుదమును నాశ్రయించుకొనియున్నది. దానికి పాయురింద్రియ మని పేరు. దీనికి మృత్యువు అధిష్ఠానదేవత. యీ యధిష్ఠానదేవతవలన ప్రేరేపింపబడిన పాయురింద్రియము పురీష విసర్జనము మొదలైన క్రియలను జేయుచుండును. ౪

౧౦. ఉపస్థేంద్రియము - వుపస్థేంద్రియ మనగా శుక్ల మూత్రములు విసర్జనము జేయుట మొదలైన క్రియలు దేనివలన చేయబడుచున్నవో అది యుపస్థేంద్రియము. అది యెక్కడనున్నదంటే యోనిలింగము నాశ్రయించుకొనియున్నది. ఆ యోనిలింగమే ఉపస్థేంద్రియ మని చెప్పుదామంటే నిద్ర మృత మూర్ఛిత శరీరంబులయందు యుండెడి యోనిలింగమువలన శుక్లమూత్ర విసర్జనముచేయుట మొదలైన క్రియలు చేయబడవలయును. అటుల చేయబడలేదు గనుక శుక్లమూత్ర విసర్జనాదిశక్తి మత్తై సూక్ష్మమై యొకవస్తువా యోనిలింగము నాశ్రయించుకొని యున్నది. దానికి వుపస్థేంద్రియ మని పేరు. దీనికి ప్రజాపతి యధిష్ఠానదేవత. యీ యధిష్ఠానదేవతవలన ప్రేరేపింపబడిన ఉపస్థేంద్రియము శుక్ల మూత్రముల విసర్జనము మొదలైన క్రియలను జేయుచుండును. ౫

మలత్రయము.

౧ యణవమలము, ౨ మాయామలము, 3 కార్మికమలము, యీమూడు మలత్రయ మనబడును.

౧. యణవమలము యనగా పరమాత్మ తెలియలేక సంసారియై నేను జీవుడను, అజ్ఞానుడను అని తలంచుచుండుట యణవమలము.

౨. మాయామలము, యనగా పరులకు మనోవాక్కాయములచేత అపకారంబు జేయుచు పరులు నేనను భిన్నభావంబు గలిగియుండుట మాయామల మనబడును.

3. కార్మికమలము యనగా పుణ్యాపాపములచేత స్వర్గనరకములును జననమరణములును గల వని నిశ్చయించుకొని కర్మశీలుండగుట కార్మికమల మనబడు నని సకలార్థగురుబోధసారం.

యీ మలత్రియము జ్ఞానమునకు ప్రతిబంధకముగనుక సర్వావస్థలయందును బుద్ధియం దెక్కనీక త్రోసివేయవలయు నని శాస్త్రసిద్ధాంతం.

ఇచ్ఛాత్రియము.

స్వేచ్ఛా పరేచ్ఛ అనిచ్ఛ యీమూడు యిచ్ఛాత్రియము.

౧. స్వేచ్ఛ తా నొకకార్యమును మనఃపూర్తిగా కోరి చేసిన దానివలన వచ్చిన సుఖదుఃఖముల యనుభవించుట స్వేచ్ఛ యనబడును.

౨. పరేచ్ఛ యనగా తాను యొకకార్యమును కోరిచేయక పరులచే ప్రేరేపింపబడి చేసి అందుచే కలిగిన సుఖదుఃఖముల ననుభవించుట పరేచ్ఛ యనబడును.

3 అనిచ్ఛ తాను యొకకార్యమును కోరిచేయక పరులచేతనున్ను ప్రేరేపింపంబడి చేయక దైవికమువల్ల వచ్చిన సుఖదుఃఖముల ననుభవించుట అనిచ్ఛ యనబడును.

జ్ఞానికి స్వేచ్ఛ నీచమనిన్ని, పరేచ్ఛ మధ్యమమనిన్ని, అనిచ్ఛ వుత్తమమనిన్ని వేదాంతసిద్ధాంతము.

ఈషణత్రయము.

౧ ధనేషణ. ౨ పుత్రేషణ. 3 దారేషణ, యీ మూడు యీషణత్రయం.

౧. యణవమలము యనగా పరమాత్మ తెలియలేక సంసారినై నేను జీవుడను, అజ్ఞానుడను అని తలంచుచుండుట యణవమలము.

౨. మాయామలము, యనగా పరులకు మనోవాక్కాయములచేత అపకారంబు జేయుచు పరులు నేనను భిన్నభావంబు గలిగియుండుట మాయామల మనబడును.

3. కార్మికమలము యనగా పుణ్యాపాపములచేత స్వర్గనరకములును జననమరణములును గల వని నిశ్చయించుకొని కర్మశీలుండగుట కార్మికమల మనబడు నని సకలార్థగురుబోధసారం.

యీ మలత్రియము జ్ఞానమునకు ప్రతిబంధకముగనుక సర్వావస్థలయందును బుద్ధియం దెక్కనీక త్రోసివేయవలయు నని శాస్త్రసిద్ధాంతం.

ఇచ్ఛాత్రియము.

స్వేచ్ఛా పరేచ్ఛ అనిచ్ఛ యీమూడు యిచ్ఛాత్రియము.

౧. స్వేచ్ఛ తా నొకకార్యమును మనస్పూర్తిగా కోరి చేసిన దానివలన వచ్చిన సుఖదుఃఖముల యనుభవించుట స్వేచ్ఛ యనబడును.

౨. పరేచ్ఛ యనగా తాను యొకకార్యమును కోరిచేయక పరులచే ప్రేరేపింపబడి చేసి అందుచే కలిగిన సుఖదుఃఖముల ననుభవించుట పరేచ్ఛ యనబడును.

3 అనిచ్ఛ తాను యొకకార్యమును కోరిచేయక పరుల చేతనున్ను ప్రేరేపింపంబడి చేయక దైవికమువల్ల వచ్చిన సుఖదుఃఖముల ననుభవించుట అనిచ్ఛ యనబడును.

జ్ఞానికి స్వేచ్ఛ నీచమనిన్ని, పరేచ్ఛ మధ్యమమనిన్నీ, అనిచ్ఛ వుత్తమమనిన్నీ వేదాంతసిద్ధాంతము.

ఈషణత్రయము.

౧ ధనేషణ. ౨ పుత్రేషణ. 3 దారేషణ, యీ మూడు యీషణత్రయం.

3. వెఱ్ఱిబట్టినవానివలె దృశ్యాసక్తిచే తిరుగుచుండుట విక్షేపమనబడును.

భావత్రయము.

దేహభావానుభవము, మనోభావానుభవము, ఆత్మభావానుభవము యీమూడున్ను భావత్రయ మనబడును.

౧. దేహభావానుభవము యనగా బాహ్యప్రపంచమంతయు విచారముచే బయలుజేయుట.

౨. మనోభావానుభవము యనగా ఆబయలుతోడ సహ చేసి తారూపమైన చతుర్దశవృత్తులను అఖండాకారవృత్తిగా భావించుట మనోభావానుభవ మనబడును.

3. ఆత్మభావానుభవ మనగా అవృత్తియును లేక ఆత్మమాత్రుండై యుండుట.

దీక్షాత్రయము.

౧ దృగ్దీక్ష, ౨ స్పర్శదీక్ష, 3 వాగ్దీక్ష లని మూడు విధంబులు గలవు.

౧. దృగ్దీక్ష యనగా మత్స్యమువలె శిష్యునకు ఆపరోక్షజ్ఞానము కలుగునా యని కరుణాంతరంగుడై గురుడు వీక్షించుట.

౨. స్పర్శదీక్ష యనగా పక్షిచందమున హస్తమస్తకసంయోగంబుచేయుట. సద్గుణభరితుండైన శిష్యుండు గురుపాదాబ్జములను శిరసునుంచి దండప్రణామంబుచేయగా గురుండు అభయహస్తముగా శిష్యుని శిరంబుపై బెట్టును. యిది గురుశిష్యులకు గల ప్రమాణ మని చెప్పవచ్చును యెట్లనగా శిష్యుండు తనువును మనస్సును సాక్షిగ యిచ్చును ధారబోసి యీదేహమునకు ప్రధానమగుశిరస్సును పాదములపై బెట్టుట యనునది. ఆచార్యు లానతిచ్చినవాక్యములను శిరసావహించి జవదాటననియు, అట్లతిక్రమించిన గురుద్రోహి నగుదుననియు శిష్యునిప్రమాణము. శిష్యుండు నిష్కపటచిత్తుండై యున్నయెడల మూడు

సాధన మగు పూర్ణానుభవము బోధించెద నని గురుడు అభయ హస్తం బిచ్చుట.

3. వాగ్దీక్ష యనగా భ్రమరకీటకన్యాయము. గురుడు శిష్యుని నిస్సంశయాత్మునిగా జేసి శిష్యుని తనవలె పూర్ణానుభావజ్ఞునిగా జేసి కొనుట. శిష్యుండు రాజ్యాధిపతియై యుండి రాజ్యమంతయు ధారబోసె దను, యుపదేశ మిమ్మని కోరినప్పటికిని గురుం డుపదేశ మియ్యగూ డదు. అనగా ధనాదులచే నిమిత్తము లేదు. సకలాభిమానములను విడచి శమదమాదిసంపత్తి గలిగి సకలేంద్రియములకు ప్రధానమైన శిరస్సును గురుపాదములకు సమర్పించి గురుభక్తిగా యున్నవారికి యుపదేశమియ్యవచ్చునుగాని పాత్రి మెరుగక దానముచేయగూడ దని భావము.

త్రివిధప్రసాదములు.

భుక్తశేషము పాదతీర్థశేషము భక్తశేషము యని మూడు. యీమూడు అతిరహస్య మగుటచే యిందులో బాహ్యార్థము పదా ర్థము తీసిచేసుకొని వ్యర్థులైపోక శ్రీసద్గురుమూర్తిని సేవించి ధ్యా నించి పూజించి తెలుసుకొనుట మంచి దని నాయభీష్టత. యీమూడు పదములకు రహస్యార్థము అంతరార్థ మున్నది.

అష్టప్రకృతులు.

౧ మనస్సు, ౨ బుద్ధి, 3 అహంకారము, ౪ శబ్దము, ౫ స్పర్శ, ౬ రూపము, ౭ రసము, ౮ గంధము యీయెనిమిదిన్ని అష్టప్రకృతు లనబడును.

అష్టాత్మలు.

౧ జీవాత్మ, ౨ అంతరాత్మ, 3 పరమాత్మ, ౪ నిర్మలాత్మ, ౫ శుద్ధాత్మ, ౬ జ్ఞానాత్మ, ౭ మహాత్మ, ౮ భూతాత్మ యీయెనిమి దిన్ని అష్టాత్మ లని యెరుగవలయును.

౧ జీవాత్మ యనగా తన్ను తా నెరుగకుండునది. ౨ అంత రాత్మ యనగా శరీరజడత్వమును గన తా నెవరో యని చింతించుట.

౩ పరమాత్మ యనగా తన్ను తా నెరిగి సుషుప్తిని నివర్తించునది. ౪ నిర్మలాత్మ యనగా మలత్రయాదులను మీరి ఆనందించునది. ౫ శుద్ధాత్మ యనగా సర్వవ్యాపకుడై జడముతో కలసి కలియక యుండునది. ౬ జ్ఞానాత్మ యనగా సకలభూతహృదయకమలములయం దుండునది. ౭ మహాత్మ యనగా సకలభూతకార్యాకార్యముల నెరుంగునది. ౮ భూతాత్మనగా సర్వభూతములు తానై ప్రకాశించునది.

యీ విచారమునకు ఫలం బేమి యనినా అద్వయుం డగు పరమాత్మయే వుపాధివశమున యిన్నివిధముల చెప్పబడినదిగాని వుపాధుల తోసివేసిన ఆత్మ యొక్కడే యని తెలియుటే ఫలము.

అష్టతనువులు.

౧ పృథివి, ౨ జలము, ౩ అగ్ని, ౪ వాయువు, ౫ ఆకాశము, ౬ ఆత్మ, ౭ సూర్యుడు, ౮ చంద్రుడు యీ యెనిమిది అష్టతనువులు.

అంతరంగాష్టమదములు.

౧ పృథివిమదము, ౨ జలమదము, ౩ అగ్నిమదము, ౪ వాయుమదము, ౫ ఆకాశమదము, ౬ ఆత్మమదము, ౭ సూర్యమదము, ౮ చంద్రమదము యీ యెనిమిదిన్ని అంతరంగాష్టమదములు.

౧. పృథివిమద మెత్తినప్పుడు ప్రకృందనాదులు గోరును.

౨. జలమద మెత్తినపుడు దారాపుత్రాదిజీవనార్థమై ధనము గోరును.

౩. అగ్నిమద మెత్తినప్పుడు స్త్రీసంపర్కము గోరును.

౪. వాయుమద మెత్తినప్పుడు ప్రయాణము గోరును.

౫. ఆకాశమద మెత్తినప్పుడు వాహనాదుల గోరును.

౬. ఆత్మమద మెత్తినప్పుడు శరీరసౌఖ్యము గోరును.

౭. సూర్యమద మెత్తినప్పుడు శత్రుసంహారము గోరును.

౮. చంద్రమద మెత్తినప్పుడు సంశయాపన్ను డగును.

యీబాహ్యాంతరమదములన్నియు జ్ఞానంబునకు ప్రతిబంధకంబు గాన వీనిని రాకుండా తోసివేసి నిరంతరం జ్ఞాత్మానాత్మవిచారణ చేయుచుండవలెను అని తెలియుటే యీవిచారమునకు ఫలము.

అష్టమదములు.

౧ ధనమదము, ౨ విద్యామదము, ౩ కులమదము, ౪ శీలమదము, ౫ రూపమదము, ౬ యవ్వనమదము, ౭ రాజ్యమదము, ౮ తపోమదము యీయెనిమిదిన్నీ అష్టమదము లనబడును.

౧. ధనమద మనగా నాయంతధనవంతుడు లేడని గర్వించుట.

౨. విద్యామద మనగా నావంటివిద్వాంసుడు లేడని గర్వించుట.

3. కులమద మనగా నేను యెక్కువకులమందు బుట్టినా నని గర్వించుట.

౪. శీలమద మనగా నావంటిఆచారవంతుడు లేడని గర్వించుట.

౫. రూపమద మనగా నావంటి సౌందర్యవంతుడు లేడని గర్వించుట.

౬. యవ్వనమద మనగా నావంటి బలవంతుడు లేడని గర్వించుట.

౭. రాజ్యమద మనగా నాకు సర్వరాజ్యాధిపత్యము గల దని గర్వించుట.

౮ తపోమద మనగా నేను స్నానసంధ్యానుష్ఠానపరుడ నని గర్వించుట.

దీనికి నివృత్తి- యీఅష్టమదముల విడచి, సర్వాత్మానుభావమందియుండుటే దీనికి నివృత్తి.

అష్టాంగ యోగములు.

౧ యమము, ౨ నియమము, 3 ఆసనము, ౪ ప్రాణాయామము, ౫ ప్రత్యాహారము, ౬ ధ్యానము, ౭ ధారణ, ౮ సమాధి యీయెనిమిదిన్నీ అష్టాంగయోగము లనబడును.

వీటిలో మొదటినాల్గును పూర్వాంగములనిన్ని, తక్కిన నాల్గును ఉత్తరాంగము లనిన్నీ చెప్పబడును. ౧ అహింస, ౨ సత్యము, ౩ అస్తేయము, ౪ బ్రహ్మచర్యము, ౫ అపరిగ్రహము, ౬ ఓర్పు, ౭ మిత భోజనము, ౮ సర్వజనప్రియత్వము యీ యెనిమిదియున్ను యమ మనబడును. యిది లేనిది యోగము సిద్ధించదు.

అష్టసిద్ధులు.

౧ అణిమ, ౨ మహిమ, ౩ గరిమ, ౪ లఘిమ, ౫ ప్రాప్తి ౬ ప్రాకామ్యము, ౭ యీశ్వరత్వము, ౮ వశిత్వము, యీ యెనిమిది అష్టసిద్ధు లనబడును.

౧. అణిమ యనగా అణుపరిమాణములైన ప్రాణులయందు పరమాణుపరిమాణుడై యుండుట అణిమ యనబడును.

౨. మహిమ యనగా బ్రహ్మ విష్ణు రుద్ర సదాశివ విరాట్పురుషాంతములకంటె పెద్దవాడై యుండుట మహిమ యనబడును.

౩. గరిమ యనగా బ్రహ్మాండముకంటె భారిష్ఠము యుండుట.

౪. లఘిమ యనగా మేరువుయంతటి బరువుగలిగియుండి దూదిలేశమువలె తేలికై యుండుట.

౫. ప్రాప్తి యనగా యిష్టపదార్థములను లభింపజేసుకొనుట.

౬. ప్రాకామ్య మనగా గగన గమనాదిసిద్ధి.

౭. యీశ్వరత్వ మనగా సూర్య-చంద్ర-మహేంద్ర-వరుణ-అగ్ని ప్రముఖ దేవతలను పనులలో నియమించుట.

౮. వశిత్వ మనగా సకలజంతువులను వశముచేసికొనుట.

అష్టదళపద్మములు.

౧. పూర్వదళమున హంసవాలిన పుణ్యముచేయు ఆసక్తి యుండును.

౨. ఆగ్నేయదళమున హంసవాలిన భోజనాసక్తి గలుగును.

౩. దక్షిణదళమున హంస వాలిన క్రూరమైన పనులయందు ఆసక్తి గల్గును.

౪. నైరుతిదళమున హంసవాలిన దోషము లెన్ను చింతాసక్తి గలుగును.

౫. పశ్చిమదళమున హంస వాలిన నిద్రాసక్తి గలుగును.

౬. వాయువ్యదళమున హంస వాలిన సంచారాసక్తి గలుగును.

౭. వుత్తరదళమున హంస వాలిన ధర్మాసక్తి గలుగును.

౮. యీశాన్యదళమున హంసవాలిన వైరాగ్యచింతగలుగును.

యీయెనిమిది అష్టచింతలు గలిగియుండునది అష్టదళపద్మము. హృదయమందుండు అష్ట దళపద్మముయొక్క మధ్యను హంస దీపాకృతిగా వెలుగుచు గాలిచే అష్టదళములలో యే యే దళముపై చలించి వాలిన పూర్వోక్తమైన యీచింతలు గలుగు ననియును ఆదీపాకృతియైన జ్యోతి పద్మకర్ణికయందు నిలచియున్నప్పుడు పరమార్థచింత యనియు తెలియుటే యీవిచారమునకు ఫలము.

పంచకోశములు.

౧ అన్నమయకోశము, ౨ ప్రాణమయకోశము, ౩ మనోమయకోశము, ౪ విజ్ఞానమయకోశము, ౫ ఆనందమయకోశము లనే పంచకోశములు గలవు. అందు—

౧. అన్నమయకోశము యనగా యేమియంటె అన్నరసమువల్ల పుట్టి అన్నరసమువల్ల పెరుగుచూయున్నది గనుక అన్నమయకోశమని పేరు.

౨. ప్రాణమయకోశ మనగా కర్మేంద్రియము లైదు, పంచప్రాణము లైదు. యీ పదింటితో కూడుకున్నదే ప్రాణమయకోశమని పేరు.

౩. మనోమయకోశ మనగా యేమియంటే జ్ఞానేంద్రియము లైదు, మనస్సు వకటి యీ ఆరింటితో కూడుకున్నదే మనోమయకోశము.

౪. విజ్ఞానమయకోశ మనగా జ్ఞానేంద్రియాలు అయిదు, బుద్ధి యీ ఆరింటితో కూడుకున్నదే విజ్ఞానమయకోశ మని పేరు.

౫. ఆనందమయకోశ మనగా మలినసత్వరజస్తమోగుణాత్మిక మైన అవిద్యే అనందమయకోశ మని పేరు.

పంచకోశధర్మములు.

౧ అన్నమయకోశధర్మములు యేవియన వర్ణధ్యాస నామధ్యాస రూపధ్యాస ఆశ్రమధ్యాస క్రియాధ్యాస జీవధ్యాస దేహాధ్యాస అన్నమయకోశనిష్టధర్మలు. ఆత్మయందున ఆత్మయొక్క సచ్చిదానందము అన్నమయకోశమందున అన్యోన్యధ్యాసచేత కూటమై యున్నవి. ఆయన్యోన్యధ్యాసకు దృష్టాంతము వోడ నడుస్తూయుంటే వృక్షములు కదిలినట్టు కనుపించును. వోడయొక్క చలనము వృక్షములయందున వృక్షములయొక్క నిలకడ వోడయందున ఆరోపితమైనట్టు అన్యోన్యఆశచేత కూటమై యున్నవి.

౨. ప్రాణమయకోశధర్మ లనగా కర్మేంద్రియములైదు పంచప్రాణములైదు గూడుకొన్నదే ప్రాణమయకోశ మని పేరు. వాటియొక్క ధర్మలనల్లనే క్షుత్పిపాసగలవాడను శక్తి జలము ఆకలి దప్పిక రాకడ పోకడ ప్రాణమయకోశధర్మములు. ఆత్మయందు ఆత్మయొక్క సచ్చిదానందము ప్రాణమయకోశమందున్న అన్యోన్యధ్యాస చేత కూటమై యున్నది.

3. మనోమయకోశధర్మ లనగా మనస్సున్ను జ్ఞానేంద్రియముల యందున్ను మనోమయకోశధర్మములు సంకల్పవికల్పము మనోమయ కోశనిష్టధర్మలు. ఆత్మయందున్న ఆత్మయొక్క సచ్చిదానందములు మనోమయకోశమందున్న అన్యోన్యధ్యాసచేత కూటమై యున్నవి.

విజ్ఞానమయకోశధర్మ లనగా - జ్ఞానేంద్రియము లైదున్నూ బుద్ధిఆరింటితో కూడుకున్నదే విజ్ఞానమయకోశము. నేను శాస్త్రజ్ఞుడను. పండితుడను - నేను వినేవాడను - మొదలయిన కర్తవ్యములు విజ్ఞానమయకోశముయొక్క నిష్ఠధర్మలు. ఆత్మయందున ఆత్మయొక్క సచ్చిదా నందములు విజ్ఞానమయకోశమందున కూటమైయున్నవి.

ఆనందమయకోశ ధర్మలనగా - ప్రియామోద ప్రమోద వృత్తిమత్తై అజ్ఞానప్రమోదమయిన - అంతఃకరణానందమయకోశమనే పేరు. వీటి ధర్మలు - నేనుభోక్తను - అసంతుష్టుండను - సువాసిని శాస్త్రీకుడను - రాజను - తామసుడను ఆయాయజ్ఞానములు - ఆత్మయందున - ఆత్మయొక్క సచ్చిదానంద ధర్మములు - ఆనందమయకోశమందున కూటమై యున్నవి. పంచకోశములు దేనివల్ల వచ్చినవి? ఆత్మవల్ల వచ్చినవి. ఆత్మవల్లవచ్చిన పంచకోశములు ఆత్మను కప్పవచ్చును. కప్పవచ్చు ననుటకు, దృష్టాంతము యేమి? వేటిని నివి కప్పుకొనియున్న వనినా కత్తిని ఒరకప్పు కొనునట్లును, తాంబూర రాగవశిన కప్పునట్లును, పసిరిగ పురుగు పసిరిగ తిత్తి కప్పినట్లును, చింతపండును చింతగుల్ల కప్పినట్లును, అరటిబొందిన అరటిపట్ట కప్పినట్లును పంచకోశములు ఆత్మను కప్పియున్నవి. అవి పగశ్రేమ మగుటవలన వకటిని వకటి కప్పవచ్చును. ఆత్మ సత్తునను వుపజీవించుకొని వచ్చిన మేఘములు నిశ్శ్చప్రియత్నము లేని సూర్యకిరణములద్వారా యేర్పడి, ఆమేఘము సూర్యుని కప్పి, అది వర్షకిరణమై వర్షించి, ఆవుదకములో తాను ప్రతిఫలించి, తిరిగి తన కిరణములద్వారా రసమును పీలిస్తే ప్రతిబింబమున్ను జలమున్ను లేకపోయినట్టున్ను అగ్ని సత్తువ నుపజీవించుకొని వచ్చినందున మేఘము అగ్నిని కప్పినట్టునన్నా, సువర్ణము సత్తువ నుపజీవించుకొని వచ్చినట్లును, ఆనుండలములు సువర్ణమును కప్పినట్లును, మృత్తుక సత్తువ నుపజీవించుకొని వచ్చినట్లున్ను, ఘటమును ఆమృత్తుక కప్పినట్లు, రజ్జువు సత్తా నుపజీవించుకొని వచ్చిన సర్పమును రజ్జువు కప్పినట్లున్ను ఆత్మసత్తా నుపజీవించుకొని వచ్చిన పంచకోశములు ఆత్మను కప్పుకొనియున్నవి.

ఆత్మ పంచకోశవిలక్షణు డని చెప్పుతూ యున్నారుగదా. పంచకోశములను అంతఃకరించి, ఆత్మను తెలుసుకొనుటెట్లు? తెలుసుకొనవచ్చును. పంచేంద్రియములు దృష్టాంతము పదిమందిపిల్లకాయలు చదువుకుంటూ యుంటె పిల్లల ఆగమనకుండా శ్రోత్రేంద్రియముల

ద్వారా తన పిల్లవానిస్వరమును తెలుసుకొనవచ్చును. ఉష్ణోదకము తీసుకవచ్చి అక్కడ పెట్టితే పంచితీయలేకపోయిన త్వగింద్రియముల ద్వారా నూష్ణ మని, శీతల మని గ్రహించినట్లున్ను, దశవిధరంగులు గల కాకితములు అక్కడ తెచ్చిపెట్టితే పంచితీయలేక పోయినను నేత్రేంద్రియములద్వారా తెలుపు ఎరుపు నలుపు పచ్చ యీా మొదలైనరంగు గ్రహించునట్లును, షడ్రసములు తీసుకొనివచ్చి అక్కడ పెట్టితే పంచితీయలేకపోయిన జిహ్వేంద్రియములద్వారా యిది వుప్పు పులుపు తీపి యని గ్రహించినట్లున్ను, త్రివిధగంధములు గల పదార్థములు అక్కడ తెచ్చిపెట్టితే పంచితీయలేక పోయినా ఘ్రాణేంద్రియములద్వారా సుగంధము దుర్గంధము మిశ్రగంధము అని గ్రహించినట్లును, పంచకోశములను అంతఃకరించి ఆత్మను తెలుసుకొనవచ్చును. తెలుసుకొన్నందుకు అనుభవము యేలాగంటె యేలా తెలుసుకొన్నామో ఆలాగు యుండుటమే ప్రధానము.

ఆత్మయందు పంచకోశములు, యేలా యున్నవి? పంచకోశములయందు ఆత్మ యేలాయున్నది? ఆత్మయందు పంచకోశములు అనుశ్రితముగా లేవు. అనగా జాగ్రితయందు యేకోశము లున్నవి? స్వప్నమందు నాలుగుకోశములు యున్నవి. సుషుప్తియందు వకకోశము యున్నది. పంచకోశములయందు ఆత్మ అనుశ్రితముగా యున్నది. ఆలాయున్నందుకు తనఅనుభవమే ప్రమాణము. యింతవరకు పంచకోశములను వకవొస్తువుగా చుట్టుకొని ఆత్మపంచకోశములకంటె వ్యతిరిక్తు డని వివేకించి యెరిగేప్రకారం చెప్పబడినది. ప్రస్తుతము విచారించినప్పుడు రజ్వాదులయందు ఆరోపింపబడిన సర్పాదులు రజ్వాదివ్యతిరిక్తముగా యెటువలె లేవో అటువలెనే ఆత్మయందు ఆరోపింపబడిన పంచకోశములు అధిష్ఠానం బగు ఆత్మకంటే వేరుగా లేవు. యథార్థమైె రజ్జుజ్ఞానముగలిగిన తరువాత సర్పప్రతీతి రావటము లేదు. ఆలాగే ఆత్మజ్ఞానముగలినతరువాత పంచకోశములయొక్క ప్రతీతి రాకయుండవలెను. వస్తువయున్నది. అందువల్ల మరుమరీచకలయందు

జలభ్రాంతి వచ్చినవెనుక విచారించి యివి మరుమరీచికలుగాని జలములు గావని తెలుసుకొన్నప్పటికి తిరుగా జలప్రతీతి యెటువలె తోచుచున్నదో అటువలెనే ఆత్మయందు ఆరోపింపబడిన పంచకోశములు ఆత్మకంటే వేరుగా లేవని తెలుసుకొన్నప్పటికి పంచకోశముల యొక్క ప్రతీతి రావచ్చును. మరుమరీచికలయందు జలప్రతీతి మాత్రమేగాని స్నానపానాదిక్రియ జరగటము లేనట్లు ఆత్మయందు ఆరోపింపబడిన పంచకోశములు మిథ్య యని తెలుసుకొని అధిష్ఠాన జ్ఞానము వచ్చినతరువాత పంచకోశముల ప్రతీతిమాత్రము కలుగవలెను గాని వ్యవహారము యెందు కుండవలయును. ఉదా॥ మృత్తికయం దారోపింపబడిన ఘటశరాదులు మృత్తునకు వ్యతిరిక్తముగా లేనప్పటికీ ఆఘటశరాదులయొక్క ప్రతీతియు వ్యవహారము యెటువలె వచ్చుచున్నదో అటువలెనే ఆత్మకంటే వ్యతిరిక్తముగా పంచకోశములు లేవని యెరగినప్పటికి ప్రతీతియు వ్యవహారము రావచ్చును. ఆలావచ్చినప్పటికి సూక్ష్మబుద్ధియైనవానికి ఆత్మకు వ్యతిరిక్తముగా పంచకోశములు లేవని బుద్ధియందు దృఢపడవచ్చును. యిటు లెరుగుటే పంచకోశవ్యతిరిక్తజ్ఞానము.

శ్లో॥ గురుబ్రహ్మా గురు ర్విష్ణు గురుదేవో మహేశ్వరః
గురుసాక్షా త్పరబ్రహ్మం తస్మై శ్రీగురువే నమః.

అస్య శబ్దవాక్యం సుసత్వప్రధానం మాయాశబళితం బ్రహ్మ బ్రాహ్మణో అవ్యక్తః అవ్యక్తాని మహాత్ మహతో అహంకారం అహంకారపంచతన్మాత్రాణి పంచతన్మాత్రేభ్యో పంచమహాభూతాని పంచ మహాభూతేభ్యో అఖిలం జగత్తు.

శ్లో॥ పంచీకృతమహాభూతా సంభవం కర్మసంచితం
శరీరం సుఖదుఃఖానాం భోగా యాతు స్మృత్యతే.

తచ్ఛబ్దవాచ్యమైనటువంటి శుద్ధసత్వప్రధానమైన మాయా శబళితం బ్రహ్మమును ఆశ్రయించియున్నదే ప్రకృతి. ఆప్రకృతి యుపాధి

వశంబుచేత రెండువిధంబు లౌను. ఆరెండు యేవి యనినా మాయ యనిన్ని, అవిద్య యనిన్ని రెండువిధము లాయెను. రజోగుణ తమో గుణములతో కూడిన మలినసత్వఅవిద్య ప్రతిఫలించి ప్రతిన్యం జీవుడౌట వల్ల కించిజ్ఞత్వాది గుణములున్నూ శుద్ధసత్వమాయాప్రతిబింబచై తన్యము యీశ్వరుడౌటవల్ల సర్వజ్ఞత్వాది గుణములున్ను యీవిద్య లయందు ప్రతిఫలించిన ఆత్మయందు ఆవరణవిక్షేపశక్తిద్వయాత్మకమై సత్వరజస్తమోగుణాత్మకమైన మహాతత్వము కల్పిత మాయెను. ఆమ హాతత్వముయందు ప్రతిఫలించిన ఆత్మయు ఆవరణవిక్షేపశక్తిద్వయా త్మకమై సత్వరజస్తమోగుణాత్మకమైన అహంకారము కల్పిత మాయె ను అహంకారమునందు ప్రతిఫలించిన ఆత్మయందు ఆవరణవిక్షేపశక్తి ద్వయాత్మకమై సత్వరజస్తమోగుణాత్మకమై శబ్దగుణకమైన ఆకాశము కల్పితమాయెను. ఆయాకాశమందు ప్రతిఫలించిన ఆత్మయందు ఆవర ణవిక్షేపశక్తిద్వయాత్మకమై సత్వరజస్తమోగుణాత్మకమైన శబ్దస్పర్శ గుణకమైన వాయువు కల్పిత మాయెను. ఆవాయువుయందు ప్రతిఫ లించిన ఆత్మయందు ఆవరణవిక్షేప శక్తిద్వయాత్మకమైన సత్వరజస్తమో గుణాత్మకమైన శబ్ద స్పర్శ రూపగుణకమైన అగ్ని కల్పిత మాయెను. ఆయగ్నియందు ప్రతిఫలించిన ఆత్మయందు ఆవరణవిక్షేపశక్తిద్వయా త్మకమైన సత్వరజస్తమోగుణాత్మకమైన శబ్ద - స్పర్శ-రూప - రసమైన జలమ్ము కల్పిత మాయెను. అజలమందు ప్రతిఫలించిన ఆత్మయందు ఆవరణవిక్షేపద్వయాత్మకమైన సత్వ రజస్తమోగుణాత్మకమైన శబ్దస్పర్శ రూపరసగంధగుణకమైన పృథివికల్పిత మాయెను. ఆపృథివియందు ఓషధులు ఓషధులయందు అన్నముపుట్టె. ఆయన్నమువలన జీవులు వృద్ధిపొందిరి. యిక్కడకు ఈశ్వరసృష్టి వెళ్లిపోయెను.

ఇంక జీవసృష్టి యేలాగనిన ఆకాశతమోహాంశము వాయు మోహాంశము అగ్నితమోహాంశము. ఆకాశతమోహాంశము వచ్చి ఒకటిరెండై, రెండో భాగము నాలుగై అందులో నొక్కంశం అంతఃకర ణాస్థానమందు జేరి అంతఃకరణ మాయెను. కడమ నాలుగుభాగముల

లో ఒక భాగము తామసవాయువులో కలసి మనస్సునకు కంఠస్థాన మా యెను. రెండో భాగము తామసాగ్నిలో కలిసి బుద్ధికి ముఖస్థాన మాయెను. మూడో భాగము తామసజలములో కలసి చిత్తానికి నాభిస్థాన మాయెను. నాలుగో భాగము తామసపృథివిలో కలసి అహంకారానికి హృదయస్థాన మాయెను. యిక్కడికి ఆకాశపంచకము వెళ్ళిపోయెను.

ఇక వాయుపంచకము - వాయువు తమోహంశము వచ్చి ఒకటి రెండై రెండో భాగము నాలుగై అందులోనిజాంశం వ్యాపక స్థానమందున జేరి వ్యానవాయువు యాయెను. కడమ నాలుగో భాగములో వక భాగము తామసాకాశములో కలసి సమానానికి నాభి స్థాన మాయెను. రెండో భాగము తామసాగ్నిలో కలగి ఉదానానికి కంఠస్థాన మాయెను. మూడో భాగము తామసజలములో కలసి ప్రాణానికి హృదయస్థాన మాయెను. నాలుగో భాగము తామసపృథి విలో కలిసి ఆధారానికి గుదస్థాన మాయెను. ఇక వాయుపంచకము పోయెను.

ఇక అగ్నిపంచకము యెటువలెనంటె అగ్ని తమోహంశము వచ్చి వకటిరెండై రెండో భాగము నాలుగై అందులో నిజాంశము చక్షుస్థానమందున జేరి నేత్రేంద్రియ మాయెను. కడమ నాలుగు భాగములలో నొకభాగము తామసాగ్ని ఆకాశములో కలసి శ్రోత్రా నికి శ్రోత్రస్థాన మాయెను. రెండో భాగము తామసవాయువులో కలసి త్వక్కునకు త్వక్కుస్థాన మాయెను. మూడో భాగము తామస జలములో కలసి జిహ్వకు జిహ్వస్థాన మాయెను. నాలుగో భాగము తామసపృథివిలో కలసి ఘ్రాణానికి ఘ్రాణస్థాన మాయెను. యిక్క డికి అగ్నిపంచకము వెళ్ళిపోయెను.

ఇంక జలపంచకము యెటువలెనంటె జలముయొక్క తమో హంశము వచ్చి వకటి రెండై రెండో భాగము నాలుగై అందులో నిజాంశము జిహ్వకు విషయరస మాయెను. కడమ నాలుగుభాగము

లలో వకభాగము తామసాకాశములలో కలసి శ్రోత్రానికి విషయ శబ్ద మాయెను. రెండోభాగము తామసవాయువులో కలసి త్వక్కుకు విషయస్పర్శ యాయెను. మూడోభాగము తామసాగ్నిలో కలసి చక్షువుకు క్రియారూపక మాయెను. నాలుగోభాగము తామసపృథివిలో కలసి ఘ్రాణముకు విషయగంధ మాయెను. ఇక్కడికి జలపంచకము వెళ్లిపోయెను.

పృథివి తమోహాంశము వచ్చి వకటికి రెండై రెండోభాగము నాలుగై అందులో నిజాంశము గుహ్యస్థానమందు జేరి గుహ్యేంద్రియ మాయెను. కదమనాలుగోభాగంలో వకభాగము తామసఆకాశములో కలసి వాక్కుస్థాన మేర్పడెను. రెండోభాగము తామసవాయులో కలసి పాణిస్థాన మాయెను. మూడోభాగము తామసాగ్నిలో కలసి పాదానికి పాదస్థాన మాయెను. నాలుగోభాగము తామసజలములో కలసి పాయువకు పాయుస్థాన మాయెను. యిక్కడికి పృథివిపంచకము పోయెను.

సమాధులకు జెప్పూచున్నారము.

సమాధు లనగా యేమియంటే శ్రోత్రేంద్రియము నేను గాను. చక్షురేంద్రియము నేను గాను. ఘ్రాణేంద్రియము నేను గాను. జిహ్వేంద్రియము నేను గాను. త్వగేంద్రియము నేను గాను. పాణేంద్రియము నేను గాను. పాదేంద్రియము నేను గాను. పాయురేంద్రియము నేను గాను. వాగేంద్రియము నేను గాను. గుదేంద్రియము నేను గాను. మనస్సు బుద్ధి చిత్తము యివి నేను గాను. అహంకారము నేను గాను. అంతఃకరణ నేను గాను. వీటియన్నిటికి తెలివిగా విలక్షణముగా వెలిగే ఆత్మస్వరూపాన్ని నేను. అని యీప్రకారం యహోరాత్రులు లుంచుకొనుటే సమాధు లనబడును. ఇదే తన్మయత్వం బని యెరుగవలయును.

ఆత్మ యని అనాత్మ యని రెండుపదార్థంబులు గలవు.

ఆత్మ యన నేమి టంటే దేహత్రయవిలక్షణుడు అవస్థాత్రియ

సాక్షికి పంచకోశవిలక్షణుడు సచ్చిదానందస్వరూపుడు సచ్చిదానంద స్వరూప మనగా సత్తు యని చిత్తు యని యానంద మని మూడుపద ములు గలవు. అవియేమి యనినా—

సత్తు యనగా భూతభవిష్యద్వర్తమాన కాలములయందు యున్నాడుగనుక సత్తని పేరు. చిత్తు యనగా యేమనిన తనకు తానే ప్రకాశిస్తూయున్నాడు గనుక చిత్తు యని పేరు. ఆనంద మనగా దేహేంద్రియాదులు నేను గాను. తెలివిగా విలక్షణముగ వెలిగే ఆత్మస్వరూపము నే నని తెలుసుకుంటే ఆనందముగా యుంటుంది గనుక ఆనంద మని పేరు. మరియొక దేహత్రయములకు చెప్పు చున్నారము. దేహత్రయము లనగా యేవియంటే స్థూలదేహమనిన్నీ సూక్ష్మదేహమనిన్నీ కారణదేహమనిన్నీ మూడువిధములు. అందు స్థూలదేహ మనగా యేమియంటే చర్మ - మాంస - రుధిర - మేధో - మజ్జ - శుక్ల - అస్థి - యనే సప్తధాతువులతో కూడుకొన్నటువంటిదిన్నీ మాతాపితృశుక్లశోణితమువల్ల పుట్టబడినదిన్నీ కరచరణావయములతో కూడుకొన్నదిన్నీ స్తంభమువలె కనుపడుచున్నదిన్నీ గనుక స్థూలదేహ మనిపేరు పేరు. సూక్ష్మదేహ మనగా శ్రోత్రములనగా చెవులు - చర్మము - నేత్రములు - నాలుక - ముక్కులతో కూడుకొన్నటు వంటి జ్ఞానేంద్రియాలు - అయిదున్ను - నోరు - చేతులు - పాదము- గుదము లనే కర్మేంద్రియాలు అయిదున్నూ, ప్రాణ - అపాన - వ్యాన - వుదాన - సమానము లనే పంచప్రాణములైదున్ను - మనో బుద్ధులు రెండున్ను - యీపదిహేడు యింద్రియములతో కూడుకున్న దే సూక్ష్మదేహ మని పేరు. కారణదేహ మనగా మలినసత్వరజస్తమో గుణాత్మకమైన అద్యే కారణదేహ మని పేరు.

అవస్థాత్రయములు చెప్పుచున్నారు.

అవస్థాత్రయము లనగా జాగ్రదవస్థ స్వప్నావస్థ నిద్రావస్థ లని మూడువిధంబులు. జాగ్రదవస్థ యనగా యింద్రియములచేత పదార్థము లన్ని తెలుసుకోవడము యేది కద్దో అదే జాగ్రదవస్థ యనిపేరు.

దీనికి అభిమాని విశ్వజుడు. స్వప్నావస్థ ఏమి యనినా జాగ్రదవస్థలో అనుభవించిన పదార్థములు యేవి కద్దో అవి జ్ఞాపకము రావటము స్వప్నావస్థ యని పేరు. అభిమాని తైజసుడు. సుషుప్త్యవస్థ యేమి యనినా సుషుప్తికాలమందున ప్రాణములు తిరిగి తిరిగి అవిద్యయందు యెట్లు లీనమై పోవుచున్నవో అదే సుషుప్త్యవస్థ యనిపేరు. దీనికి అభిమాని ప్రాజ్ఞుడు.

శ్లో॥ స్థావరో లక్షవింశత్యా జలజో నవలక్షకః
క్రిమీణాం రుద్రసంఖ్యాశ్చ చాతుర్లక్షంతు మానుషః.
త్రింశలక్షగవానాంచ పక్షిజాం దశలక్షకస్.

అనగా వృక్షాదిస్థావరములు ౨౦ యిరువై లక్షలున్ను, నీటి యందుబుట్టిన మత్స్యాదిజలచరవర్ణములు ౯ తొమ్మిది లక్షలున్ను, పురుగులు మొదలగు క్రిమికీటకవర్ణములు ౧౧ పదకొండులక్షలున్ను, మనుష్యజాతి భేదములు ౪ నాలుగులక్షలున్ను, గోవులు మృగములు పిండజములవర్ణములు 30 ముప్పదిలక్షలున్ను, పక్షివర్ణములు ౧౦ పదిలక్షలున్ను మొత్తము ౮౪ యెనభై నాలుగులక్షల జీవరాసులు గలవు. వీటిలో మనుష్యులుగా జన్మరావటము మహాదుర్లభం గాన అన్నిజన్మములలో విశేషమగు మానవజన్మ వొచ్చినందుకు శ్రీసద్గురుమూర్తి సంపాదించుకొని తన జన్మవృత్తాంతము తెలుసుకొని తిరిగి యీజన్మకు గర్భనరకప్రాప్తి చెందక తప్పించుకొను యుక్తిని యెల్లరిలో తిరిగి మెలగుచు అటుల గాదేని దేహభ్రాంతి నొదలి నిర్జన ప్రదేశమున మెలగి యీ ప్రపంచసుఖములు క్షణములో యరక్షణ మాత్రమంత వని తెలసి యీక్షణసుఖమునకు బద్ధులమైన శాశ్వతమై పెరుగుతరుగులు లేని నిత్యసత్యబుద్ధ్యం బగు పరలోకసంఖ్యము నొదుల యుపయోగ ముండదని నిశ్చలత్వంబు నొంది జననమరణాంబుధిని దాటి యావల యుండుట విశేషము. గాన యీజన్మ యిక దొరుకుట దుస్తరము - మస్థము. ఆనందమే.

మనుష్యప్రమాణము.

౯౬ అంగుళముల పొడవు లేక యెనిమిదిజానలు పొడవు, ౪ జానల వెడల్పు అనగా చుట్టూయుండేప్రమాణము. 33 కోట్ల రోమములు, ౭౨౦౦౦ నరములు, ౬౬ యెముకలు, ౧౨ కీళ్ళు, 33 మూరల పేగు, శేరు గుండెలు, అర్ధశేరు రుధిరము, మణుము నాలుగుశేర్లు మాంసము, సోలెడు పైత్యం, అరసోలెడు శ్లేష్మము యున్నింటితో కూడుకొనిన స్థూలశరీరము గాని బంగారుశరీరముగాదు. యీ తోలుశరీరములో యున్నవానిని నెరిగి, నెరిగినదానిని మరగి, మరుగుదానిని మరువకయుండి, యుండినదానిలో యుండి, లేనిదానిని లేదనక యున్నదనక యుండుటే సరి, సరి, సరి.

అధ్యారోపాపవాదప్రకరణము.

నిష్ప్రపంచ మగు నీబ్రహ్మమును బోధించుటకు పెద్దలు అధ్యారోపాపవాదరూప మగు నొక నుపాయమును గనిపెట్టిరి.

అధ్యారోప మనగా నొకవస్తువయందు వస్తువకాని దానిని ఆరోపించుట, శుక్తియందు శుక్తిక కాని రజితమును ఆరోపించినటుల ప్రస్తుతమందు వోస్తు వనగా సచ్చిదానంద మగు బ్రహ్మము. వోస్తువ కానిదానికి అనగా యజ్ఞానము మొదలు స్థూలమువరకు నగు నీ ప్రపంచము—అట్లు ప్రపంచమునందు నీబ్రహ్మమును ఆరోపించుట అధ్యారోప మనబడును. సత్తు యనగా కాలత్రియములందు దేని చేత బాధింపబడనిది. చిత్తనగా స్మరణరూపకమైనది. ఆనంద మనగా దుఃఖాభావము. దీనియం దారోపింపబడు అజ్ఞానస్వరూప మేమనిన యున్నదనుటకును లేదనుటకును కూడా వీలుగాక సత్వరజస్తమోగుణాత్మకమైన యొకటియై యున్న అది బ్రహ్మజ్ఞానముచేత పోవునది గనుక యున్న దని చెప్పవచ్చును. యిదిగాక లోకములో యింద్రజాలమంటిది ననవచ్చును. యింద్రజాలము లేని దని యంతవరకు విశదమయ్యే యున్నది. తోచునప్పుడు యున్న దని కూడా యనుకొనుచున్నాము.

యిది యేమో నాకు తెలియదు అనునప్పుడు అజ్ఞానానుభవము అందరికిని యున్నది. ఘటమునకు మన్నుభంగిని యీయజ్ఞానమే జగత్తునకు ఉపాదానకారణము. బ్రహ్మసాన్నిధ్యంబు లేక నీయజ్ఞానము స్వతంత్రముగా కారణము కానేరదు. గనుక ఘటమునకు కులాయిభంగి బ్రహ్మము యీజగత్తునకు నిమిత్తకారణము. యిదిగాక జగత్తునకు నుపాదానకారణ మగు నీయజ్ఞానముకూడా బ్రహ్మయం దారోపింపబడినది గనుక యీయజ్ఞానమునకు బ్రహ్మవివర్తఉపాదానకారణముకాక బ్రహ్మము యీజగత్తునకువుపాదానకారణమున్ను అయియున్నదని యీయజ్ఞానమునకు తమోగుణాత్మక మగు ఆవరణశక్తి రజోగుణాత్మక మగు విక్షేపశక్తి యని రెండుశక్తులు గలవు. అందులో నావరణశక్తి తనస్వరూపమును తెలియకుండ జేసి పై విక్షేపశక్తియందుకర్తృత్వాదులనుఆరోపించును. తమోగుణప్రధానమైన విక్షేపశక్తితో కూడిన అజ్ఞానము వుపాధిగల బ్రహ్మమువలన ఆకాశమును, దానివలన వాయువును యీరీతిగా సూక్ష్మభూతము గలిగినవి. యీభూతములు త్రిగుణాత్మకము లైనను జాడ్యాంశము అధికముగా యుండుటచేత వీటికి తమఃప్రాధాన్యము. వీటి సత్వాంశములచేత జ్ఞానేంద్రియ అంతరేంద్రియములున్ను, రజోంశములచేత కర్మేంద్రియ ప్రాణేంద్రియములున్ను కలిగినవి. ఆ సూక్ష్మభూతములను పంచీకరించుటచేత స్థూలభూతములను వాటివలన చతుర్దశభువనములు ప్రాణములు మొదలగు సమస్తజగత్తు గలిగినది. యిటుల జగత్తునకు నుపాదానకారణమగు యీయజ్ఞానకార్యములు యేవి యనిన నిత్యసుఖస్వరూపు డగు తనను దుఃఖవంతునిగాను, నిత్యశుద్ధు డగు తనను అశుచివంతునిగాను, అఖండుడగు తనను ఖండవంతునిగాను, పరిమాణరహితు డగు తనను స్థూలత్వ కృశత్వ హ్రస్వత్వ దీర్ఘత్వము మొదలగునవి కలవానిగాను, వాతపిత్తాదులు లేని తనను వ్యాధివంతునిగాను, నిస్సంగు డగు తనను దారాపుత్రాదిసాంగత్యముకలవానినిగాను, చలనాదివికారరహితు డగు తనను వికారవంతునిగాను, సంకల్పాదిరహితు డగు తనను సంకల్పాదులుగలవానినిగాను,

కర్తృత్వాదిరహితు డగు తనను కర్తృత్వాదులు గలవానినిగాను, ప్రియాప్రియమోదవృత్తులు లేని తనను ఆయావృత్తులు కలవానినిగాను తోచింపబడుచున్నది. అహంపదార్థ మగు బ్రహ్మయం దారోపింప బడు విశేషములు యేవియనిన నేను కృశించితిని, నేను స్థూలముగా యుంటిని అనునప్పుడు యింద్రియములకు యన్వయించును గనుక నేను అనునది యింద్రియము లని సిద్ధాంతము చేయుచున్నారు. ప్రాణము మొదలగువాటికి అన్వయించి నేను అనునప్పుడు కొందరు ప్రాణము లనియు, కొందరు మనస్సనియు, కొందఱు అహంకార మనియు, కొందరు అజ్ఞానమనియు, కొందరు శూన్యమనియు, కొందరు అజ్ఞానవిశిష్టచైతన్య మనియు అనేకవిధముల నపార్థసిద్ధాంతముల చేయు చున్నారు. యిది అంతయు అధ్యారోప మనబడును. అపవాద మనగా పైనుదహరించిన ప్రకారము అజ్ఞానమువలన కలిగిన ప్రపంచము అజ్ఞానమునకు వేరుగాదు. యెట్లనినా రజ్జువునందు అజ్ఞానంచేత కల్పింప బడిన సర్పము అజ్ఞానమే గాని అంతకంటె వేరుగాదు. యీయజ్ఞానము బ్రహ్మమందు యారోపింపబడినదిగనుక లేనిదే కాగా యీలేనిది దేని యందు కల్పింపబడినదో యదే సత్యము. తక్కినవి మిథ్యా అనగా లేని దానిని లేనట్టున్ను యున్నదానిని యున్నట్టున్ను చూచుట యపవాద మనబడును.

సత్తాప్రకరణము.

బ్రహ్మ సత్తనియు, ప్రపంచము మిథ్యయనియు పైనచెప్ప బడెను. బ్రహ్మము సత్తా ప్రపంచమునం దారోపింపబడుటచే ప్రపం చము సత్యముగా దోచుచున్నది. గాని సత్తా బ్రహ్మముగాక వేరే లేదు. సత్తా మూడువిధములు. పారమార్థిక మని వ్యవహారిక మని ప్రాతిభాసిక మనిన్నీ చెప్పబడును. పారమార్థికసత్తా యనగా త్రికాల బాధ్యము. యిదియేకదా బ్రహ్మము తప్ప వేరేదియు కాదు. వ్యావ హారికసత్తా యనగా పరమార్థముగా లేక వ్యవహారమునకు మాత్రము యున్నది. ప్రపంచము యీతరగతిలోనిది. ప్రాతిభాసికసత్తా యనగా

స్వప్నవాస్తవులు సుషుప్తికారచితాదులభంగిని తత్కాలమాత్రము యుండునవి, యీవ్యవహారదశయందుకూడా బాధింపబడునవి యై యున్నవి. బ్రహ్మము అసత్తు కానేరదు. లోకములో అధిష్ఠానము లేని కల్పన యెక్కడను యుండదు. శుక్తిక యొకటే యధిష్ఠానముగా యుండిన దానియందు రజితము కల్పింపబడునుగాని శుక్తికమినహాగా రజితము కల్పింపబడనేరదు గనుక ప్రపంచ మను కల్పనకు యధిష్ఠానముగా యొకవాస్తవ యుండవలెను. యిది లేకపోలేదు. యెప్పుడును యుండక తీరదు. దీనినే బహ్మ మని వాడుకుంటూ యున్నాము. మనము యే మని పేరుపెట్టినను పదార్థము యేకతీరుగానే యున్నది. జగత్తు సత్తుకానేరదు. అనగా మిథ్య. కాలత్రియములందు పరమార్థము లేనిది, స్థాణుపురుషునివలె యున్నది. స్థాణుపురుషుడు యెప్పుడును తోచక భ్రాంతియందుమాత్రము తోచును. యొకప్పుడు యుండి యొకప్పుడు తోచదుగనుక మిథ్య యనగా యెప్పుడు లేనివాడే. భ్రాంతికాలమందు మాత్ర మెప్పుడు పురుషుడు పరమార్థము కాగలడా? గనుక యొకప్పుడు మాత్రము తోచి యొకప్పుడు తోచనివి అంతయు అసత్యమే. యీప్రపంచము యెప్పుడు తోచునది గాదు. సుషుప్తియందు జాగ్రత తోచదుగనుక జాగ్రత మిథ్య. ఇదిగాక స్వప్నము మిథ్య యని యందరూ వాడుకుంటూ యున్నారు. దీనికి కారణము జాగ్రతయుండి లేదుగనుక స్వప్నము అసత్యము. స్వప్నమునందు జాగ్రతమాత్రము యున్నదా? గనుక స్వప్నముభంగి జాగ్రత యేల మిథ్య కాకూడదు? సుషుప్తియును జాగ్రత స్వప్నములయందు లేదుగదా! గనుక మూడవస్థలలో ప్రతిదీ తక్కిన రెండు అవస్థలలోనూ లేనిదే. గనుక మూడవస్థలు మిథ్యయనుటకు సంశయమెందుకు గనుక జగత్తు మిథ్య.

పంచభూతముల లయము.

పృథివి- జలము - అగ్ని - వాయువు - ఆకాశము-యివిపంచభూతములు. పృథివి జలమందు లయము యయ్యో యదియెట్లాగంటే పెద్ద

మడుగులో చిన్నమట్టిపెల్ల వేస్తే యది యెట్లా కరుగునో యటువలెనే పృధివి జలమందు లయంచేస్తిమి పృధివి లేదు. జలము అగ్నియందు లయముచేస్తిమి. యది యెట్లాగంటే కాలేకాలే వుక్కమీద యుదక బిందువు వేస్తే యది యెటుల యినికిపోవునో అటులనే జలము అగ్ని యందు లయము చేస్తిమి. జలము లేదు. అగ్ని వాయువునందు లయము చేస్తిమి. యది యెటులనగా గాలిలో దీపముపెడితే యది యెట్లా ఆరిపోవునో వాయువునందు లయము చేస్తిమి. అగ్ని లేదు. వాయువు ఆకాశమందు లయముచేస్తిమి. అది యెట్లాగనిన సుషుప్తి కాలమున ప్రాణము తిరిగి తిరిగి అవిద్యయందు యెటుల లీనమై పోవునో అటువలెనే వాయువు ఆకాశమందు లయం చేస్తిమి. వాయువు లేదు. ఆకాశము మాయయందు లయంచేస్తిమి. యది యెటు లనగా యేనుగు కడుపులో వెలగకాయ మాదిరిగా ఆకాశము మాయ యందు లయంచేస్తిమి. ఆకాశము లేదు. మాయలేనిది గనుక యెప్పుడూ లేనే లేదు. నిత్యమై నిరుపాధికమై నిర్గుణపరబ్రహ్మం యొకటియే కలదు.

శ్రీ

తారకవిచారణ

శ్రీ వేంకటేశ్వర సమర్థ.



తారకవిచారణ.

ఈలోకంబున ననేకమంది తారకమంత్రోపదేశము పొందితి మని, యహోరాత్రులు తన్మంత్రమును ధ్యానించుచూ యుంటి మని యొకరి కొకరు చెప్పుచూ వినుచూ మురయుచుందురు. యిటుల బల్కువారలు యేమి యాచున్నదో గమనించగలరు. యేలయన యున్నదున్నట్లు దెలసిన చచ్చినట్టుబడియుండి యుండుటయే గు ర్తను నార్యోక్తి జ్ఞాపకము యెందు కుంచుకొనరో తెలియకున్నది. గాన యిటుల యొకరి కొకరు చెప్పుకొని మురయువారలు సత్య మగు వస్తు దర్శనమంది మురయుచుందురో విశదముగాదయ్యె. లేక సత్య మగు దానినే నందియున్నా రనుకొనిన సత్య మగు వస్తువకు మురిపె తిరిపె ములు లేవుగదా! ఇందునగురించి యీప్రకారము చెప్పుకొనువారె ల్లరు ఆమంత్రి మన యేదియో శ్రీగురుమూర్తిద్వారా తెలసి చచ్చి యున్నవారు గారుగాన తారకము మంత్రము అని రెండుపదములలో యున్నగుట్టు కొంచెము పెద్దలవల్ల గ్రహించి నిద్రించి పెద్దనిద్ర పొంద నాసక్తితో యుండుకాలములో యణుమాత్రము మేల్కొయుండి యుండకపోవు టయములో మీబోట్ల సుజ్ఞాన సుయుక్తి సుశక్తి సు సూక్ష్మ బుద్ధిగలవారలకు రవంత యీదాసుడు పరోపకారార్థ మిదం శరీరం అను నార్యోక్తి నవలంబించి తెలుపబూను మని నాసద్గురుం డగు శ్రీమన్మాధవరాజు వేంకటేశ్వరప్రభుస్వాములవా రానతిచ్చిన ప్రకారం వారియాజ్ఞ శిరసా వహించి తెలుపుటకు నారంభముచేయు

మనే ఆజ్ఞ యొసంగు మని నాగురుమూర్తిని ప్రార్థించి వ్రాయబూని నాడ. తారకము యనేదే మంత్రమా? మంత్రమనునదే తారకమా? మంత్రము తారకము యొకటియేనా? యదియాదె యిదియిదేన? యీ రెండుగాన యొకఅర్థము యుండెనా? యని మదిని చర్చించిచూడ మంత్రము తారకము రెండు వకటియేయని తేలుచున్నది. యది యెట్లు లనిన తారకము యనగా తా తనయొక్క రకము అనగా వర్ణము అనగా పంచరంగులతో యుత్పత్తియైన యీస్థూలము - దీనియందు తారకము యనగా ఆధారము - యట్టిఆధారముయై యున్నవాడు యెవ డు? వానినామరూపకులగోత్రము లెవ్వి? వాని నివాసం యెచట? వాడు యెవరిప్రేరేపణచే యుండె? లేక తానంతట తానే యుండెనా? యిటుల యుండి తాను యేమి పొందుచున్నాడు? లేక యేమి పొంద టములేదా? యేమీ పొందనివాడు యేరకము వాడు? యని యీ సంగతులు విచారించుకొని యీవిచారించువాని తారకము గనిన తాను యేతారకం కానో యదియే తారక మని తారకములో యున్న అర్థమే మంత్ర మని యీమంత్రమంత్రార్థమునకై సాధనచతుష్టయ సంపన్నుడై సద్గురుమూర్తిని సేవించి తెలుసుకొని తిరిగి పుట్టుగిట్టుల నొల్లని, నే నకర్త నని యెల్లరు సద్భక్తితో యుందు రని నావందనములు.

తారకము - తా తనయొక్క రకము యన రంగులు - పంచరం గులతో కూడి యుత్పత్తియైన తనువునందు తన స్వరూపుడై అంతర్బా హ్యములందు యుండి ప్రళయమా పను లొనర్చుచు దేయొకప్పుడు యేమి యెరుంగనివానివలె యుండువాడు. సర్వభూతజాలములలో యుండి యెన్నో చిత్రవిచిత్రపల్కులు పల్కుచు తాను పల్కులు పల్కనివాని వలె యుండు వా డెట్లు యుండె ననగా హంసస్వరూపుడై హంస యను నామ మేర్పరచుకొని యుండెను. యది యెటు లనిన ?—

శ్లో॥ గురుబ్రహ్మ గురు ర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరంబ్రహ్మం తస్మై శ్రీగురవేనమః.

శ్లో॥ మ మాత్మ సర్వభూతాత్మా మద్గురు శ్రీజగద్గురుః
మన్నాథ శ్రీజగన్నాథః తస్మై శ్రీగురువే నమః.

గురువాక్యం — సోహం.

హంస - శివ - సోహం —

అర్థము - హం నేను, స సర్వవ్యాపకమైన, సోహం సోహ స్వరూపమగు శివ శివుణ్ణే. హం నేను, సో నీవు, నీవే నేను, నేనే నీవు.

ధ్యానశ్లోకములు.

శ్లో॥ హంసో గణే సేవితరాజహంసా హంసో హరిం శంభుమయోపి
హంస। జీవోపి హంస గురుదేవ హంస జ్ఞానశ్చ హంస పర
మాత్మ హంస। హంస స్సోహం హంసోహం.

శ్లో॥ అకారంనాదరూపంచ సాకారంబిందురూపకం
నాదబిందుశ్చ హంసశ్చ జీవసర్వజపే కృతుం.

శ్లో॥ అకారం శివరూపంచా సాకారం శక్తిరూపకం
శివ శ్శక్తిశ్చ హంసశ్చ జీవ సర్వజపేకృతు.

శ్లో॥ ఏకహంస దశా వాయు ప్రాణయోగపకీర్తితాః
హంసాఖ్యతి సుమంత్రేణ ద్వాదశాష్టాంతరాంగుళం.

శ్లో॥ ఉశ్వాసంచ అకారం విశ్వాసంచ సాకారకం
శ్వాసనిశ్వాసహంసశ్చా జీవసర్వ జపేకృతు.

శ్లో॥ ఆకారేణ బహిర్యాది సాకారో విశ్వతః పునః
హంసహంసేతి యన్మంత్రం జీవో జపతి సర్వదా.

శ్లో॥ గమాగమ స్థం గమనాదిశూన్యం చిద్రూపదీపం తిమిరాపహారం
పశ్యామి తే సర్వజనాంతరస్థం నమామి హంసం పరమాత్మరూపం.

శ్లో॥ హంసహంస పరమహంస స్సోహం హంస స్సోహం
హంసః హంసహంసీతి యో బ్రూయా తద్వంసో నామ సదాశివా.

శ్లో॥ గురోర్వాక్యానుష్ఠమాన్నాయో విపరీతభవే జపం
సోహం సోహ మితి ప్రాజ్ఞమంత్రయోగప్రముచ్యతే.

సోహముకు అంగన్యాసము.

ఓం అస్యశ్రీగురుగీతామాలామంత్రస్య భగవాన్ సదాశివఋషిః నిరాట్ఛందః శ్రీగురుపరమాత్మా దేవతా హం బీజం సః శక్తి సోహం కీలకం శ్రీగురుకృపాప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగః.

అథ కరన్యాసః.

ఓం హం సాం సూర్యాత్మనే అంగుష్టాభ్యాం నమః, ఓం హం సీం సోమాత్మనే తర్జనీభ్యాం నమః, ఓం హం సూం నిరంజనాత్మ మధ్యమాభ్యాం నమః, ఓం హం సైం నిరాభాసాత్మనే అనామికా భ్యాం నమః ఓం హం సౌం అతనుసూక్ష్మాత్మనే కనిష్ఠికాభ్యాం నమ ఓం హం సః అవ్యక్తాత్మనే కరతలకరపృష్టాభ్యాం నమః.

యీచెప్పిన ప్రకారము చేతియంగుష్టము మొదలైన వ యందు క్రమముగా నుంచవలయును.

అథ హృదయాదిన్యాసః.

ఓం హం సాం సూర్యాత్మనే హృదయాయ నమః, ఓం హ సీం సోమాత్మనే శిరసేస్వాహా, ఓం హం సూం నిరంజనాత్మనే వాయ హుం, ఓం హం సౌం అతనుసూక్ష్మాత్మనే నేత్రత్రయా వౌ షట్, ఓం హం సః అవ్యాక్తాత్మనే హస్త్రాయ ఫట్.

ఈప్రకారము హృదయము మొదలైన స్థానియందు క్రమము నుంచవలయును. భూర్భువస్సువరో మితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ హంసాభ్యాం పరివృత్తపత్రకమలై ర్దివ్యై ర్జగత్కారణం
విశ్వోత్తీర్ణ మనేకదేహనిలయం స్వచ్ఛంద మానందకం

ఆద్యంత్తైక మఖండచిదుపరసం పూర్ణం హ్యనంతం శుభం
ప్రత్యక్షాక్షరవిగ్రహం గురుపదం ధ్యాయే ద్విభుం శాశ్వతం.

శ్లో॥ విశ్వవ్యాపిన మాదిదేవ మమలం నిత్యం పరం నిష్కళం
నిత్యోద్బుద్ధ సహస్రపత్రకమలే లుప్తాక్షరే మంటపే
నిత్యానందమయం సుఖైకనిలయం నిత్యం శివం స్వప్రభుం
ధ్యాయే ద్ధంస పరం పరాత్పరతరం స్వచ్ఛందత స్సర్వదా.

శ్లో॥ ధ్యాయామ్నాయగురోఃపదం త్రిభువ నోంకారాఖ్య సింహాసనం। సిద్ధాచారసమస్తవేదపఠితం షట్చక్రసంచారిణం। అద్వైతస్ఫురదగ్ని మేక మమలం పూర్ణప్రభాశోభితం । శాంతం శ్రీగురుపంకజం భజ మన శ్చైతన్యచంద్రోదయం.

శ్లో॥ నమామి సద్గురుం శాంతం ప్రత్యక్షం శివరూపిణం
శిరసా యోగపీఠస్థం ముక్తికామార్థసిద్ధిదం.

శ్లో॥ ప్రాతః శిరసి శుక్లాబ్జం ద్వినేత్రం ద్విభుజం గురుం
వరాభయకరం శాంతం స్మరే త్తం నామపూర్వకం.

శ్రీ అనంతలక్ష్మీసమేత శ్రీమద్భాగవత శ్రీకృష్ణసద్గురుపరబ్రహ్మణే నమః.

మ హా వా క్య ము.

మహావాక్య మనగా మహా అనుపదములో యున్న అర్థం శేమనిన మహా యన విస్తార మనిన్నీ, యెక్కువనిన్ని, జాస్థియనిన్ని, పెద్దదనిన్ని, గొప్పదనిన్ని, మిక్కిలి యానన్ని, అంతులేనిదనిన్నీ, చెప్ప శక్యంబు లేని దనిన్నీ, యింకా యెన్నో నామములతో యుండు హా మహా యను పదము యుండే వాక్య మనగా ఆచెప్ప శక్యముగాని దని బత్కే పలుకు అట్టిగొప్పవస్తువను తెలియజేయు తెలివికి తెలివై యున్న దని అర్థము. అట్టి చెప్పశక్యముగాని వొస్తువ చెప్పశక్యమగు పంచ భూతములతో జన్మించి దశేంద్రియాదిసహితమై యాస్థూలము, మాంసము, కండలు, తోలు, నరములు, యెముకలు, మలము,

మూత్రము, శుక్లము, శోణితము, చీమిడి, పుసులు, గుబిలి, సొల్లు, మెదడు, రక్తము యింకా యెన్నో యసహ్యమగు యీతనువుసందు చెప్పశక్యముగాని దని తెలియజేయు తెలివికి తెలివై యున్న వాక్యము యేవిధముగా యున్నదో అది యెట్టిస్వరూపై యున్నదో యిట్టి మహావాక్యము యట్టి యసహ్యకళేబరమును యెందుకు ఆశ్రయించి యున్నదో యీదేహమును ఆశ్రయించి యెప్పటికి యీఅంగవాక్యము నకు యుండే స్నేహము చెడదో చెడెనో యిది యెటుల వర్తించునో శరీరయింద్రియాది పనికరములు యేమి యానో యీయింద్రియము లుండిన యుండకపోయిన యీయింద్రియములకు అంటక సాక్షిభూత మగు అనంతమయిన యిన్ని యేద్వంద్వరూపములను తెలుసుకొని ద్వంద్వాదినామభేదం బెరింగి నిశ్చేష్టితుడై యుండుసాధన యేమి యగు నని దలచుచు నాసద్గురుమూర్తి యగు శ్రీమన్మాధవరాజు నేంక టేశ్వరప్రభుస్వాములవారిని భక్తిశ్రద్ధల ధ్యానించి పూజించి తెలుసు కొనుదానిని యావన్మంది సుజనబృంద ముండుచోటున నెగజల్లి నే నను నది యేమియు లేక పోదలచి నాసద్గురుమూర్తియే దిక్కు యని నేను నీవు అను ద్వంద్వవాక్యములను విడి నాప్రభు వగు గురుస్వాములు నావాక్కున యుండి కన్నులతో చూచుచు చెవులతో వినుచు చేతు లతో చేయించ నేను అను శబ్దము లేనివాడనై యీచిన్నిపొత్తమును వ్రాయజూచి యీసాంతం బర్థము తెలసి స్ఖాలిత్యంబు లనే విషమున్న విడి స్ఖాలిత్యరహితమగు యేయమృత మని ఆర్యోత్తమోత్తములు వాడెదరో నద్దానిని స్వీకరించి నే నని యొనర్చు యహంకారము నొదలి ద్వంద్వసహితముయుండునది యెద్దియో నద్దాని నొదలజేసి ద్వంద్వరహితమగు యేవొస్తువ యున్నదో దాని తెలసి తెలసిన తెలి వికి తెలివై సర్వసాక్షిమాత్రుడై యన్నింటియందు నున్నట్టు తోచ్చి లేనివాడగు వానిగుర్తు నంది నందితి ననే గుర్తుపై యున్న భ్రమ నొదలి యుండి యెప్పటికి తిరిగి పుట్టిపుట్టి చచ్చిచచ్చి గర్భనరకముల బడక సద్భక్తి సచ్చేవ సద్భజన సద్విచారణ సద్వినియోగము సత్సాంగ

త్యము నలుపుకొని తిరిగి యీయేహ్యామై కనుపడు శరీరముకు రామనే దృఢమై యెల్లరు యుందు రని యిందు వ్రాయు మహావాక్యములు వెల్లడిజేయనైనది. నాప్రజ్ఞ యించుకయు లేదు. యించుకయు లేక యెటులవ్రాసితి వని నలుగవలదు: సమస్తము చేయించు కర్త నాసద్గురుమూర్తి యున్న హేతువుచే నా దేమియు లేదు. నేను యేమిలేనిది' నాపనియే లేదు. నాతనువే లేదు.

అస్య శ్రీగురుమహావాక్య మంత్రస్య బ్రహ్మవిష్ణుమహేశ్వరఋషిః యజుర్వేద ఋగ్వేద సామవేద అథర్వణవేద ఛందాంసీ శ్రీగురుపరమాత్మా దేవతా ఓం నమః.

ప్రజ్ఞానం బ్రహ్మ మితి బీజం, అహం బ్రహ్మాస్మి తత్వ మసీతి శక్తిః, అయ మాత్మా బ్రహ్మ సోహ మితి కీలకం, శ్రీగురుప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః.

కరన్యాసః.

ఓంనమః అంగుష్ఠాభ్యాం నమః, ఓం ప్రజ్ఞానం బ్రహ్మ తర్జనీభ్యాం నమః, ఓం అహం బ్రహ్మాస్మి మధ్యమాభ్యాం నమః, ఓం తత్వ మసి అనామికాభ్యాం నమః, ఓం అయ మాత్మా బ్రహ్మ కనిష్ఠికాభ్యాం నమః, ఓం సోహం కరతలకరపృష్ఠాభ్యాం నమః.

అంగన్యాసః.

ఓంనమః హృదయాయై నమః, ఓంప్రజ్ఞానం బ్రహ్మ శిరసే స్వాహా, ఓం అహం బ్రహ్మాస్మి శిఖాయై వషట్, ఓం తత్వమసి కవచాయహుం, ఓంఅయ మాత్మా బ్రహ్మ నేత్రత్రయాయ వౌషట్, ఓం సోహం హస్త్రాయ ఫట్, భూర్భువస్సువ రో మితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ ఊర్ధ్వామ్నాయగురోఃపదం త్రిభువనోంకారాఖ్యసింహాసనం
సిద్ధాచారసమస్తవేదపఠితం షడ్చక్రసంచారిణం

అద్వైతస్ఫురదగ్ని మేక మమలం పూర్ణప్రభాశోభితం
శాంతం శ్రీగురుపంకజం భజ మనశ్చైతన్యచంద్రోదయం.

లం పృథివ్యాత్మనే శ్రీగురుపరమాత్మదేవాయ గంధం సమర్ప యామి. హం ఆకాశాత్మనే శ్రీగురుపరమాత్మదేవతాయ పుష్పం సమర్పయామి. యం వాయువ్యాత్మనే శ్రీగురుపరమాత్మదేవాయ ధూపం సమర్పయామి. రం తేజోత్మనే శ్రీగురుపరమాత్మదేవాయ దీపం సమర్పయామి. వం ఆకాశాత్మనే శ్రీగురుపరమాత్మదేవాయ అమృతనైవేద్యం సమర్పయామి. సం సర్వాత్మనే శ్రీగురుపరమాత్మ దేవాయ సర్వోపచారాన్ సమర్పయామి.

శ్లో॥ గురుబ్రహ్మ గురు ర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షాత్పరబ్రహ్మం తస్మై శ్రీగురువే నమః.

శ్రీజానకాంబాసమేత శ్రీమన్మాధవరాజు వేంకటేశ్వరప్రభు
నిజగురుపరబ్రహ్మణే నమః.

అథ మనుః.

ఓం - ప్రజ్ఞానం బ్రహ్మ - అహం బ్రహ్మాస్మి - తత్త్వమసి - అయ మాత్మా బ్రహ్మ - సోహం. ——జపం—— ౧౦౮

సర్వం శ్రీనిజగురుచరణారవిందార్పణ మస్తు.

తీర్థగ్రహణం.

శ్లో॥ అజ్ఞానమూలహరణం జన్మకర్మనివారణం
జ్ఞానవైరాగ్యసిద్ధ్యర్థం గురుపాదోదకం పిబేత్.

హా నానిజగురుదేవా! యీామహావాక్యములకు అర్థం వ్రాయురా యని తమరు ఆజ్ఞపురికొల్పియుంటిరి. దేవా మునీశ్వర్లు ఋషీశ్వర్లు యోగీశ్వర్లు ఆర్యులు ఆర్యోత్తములు అయ్యలు అమ్మలు యింకా యెంతోమంది పెద్దలు యీావాక్యములకు అర్థం వ్రాయజాలక యుం డిరా? యర్థము వ్రాయలేదా? వ్రాసినను వ్రాసినంత చెప్పరు. చెప్పిరో

నమ్మరు. నమ్మిరో చేయరు. చేసిరో నిలుపరు. నిలిపిరో సార్వకాలము నిదురవచ్చువరకు తాము చచ్చువరకు నమ్మి చేసి, చేసినదానిని నిలుపుకొని జననమరణప్రవాహముకు వెలివొడ్డుచారలై యుండువారు 'మనుష్యాణాం సహస్రేషు' యని యనగా వెయ్యిమంది గురువులలో యొకరు సంసారాంబుధి దాటి కేవలపరిపూర్ణపరబ్రహ్మమందు గలయు నని ఆర్యోత్తమోత్తములు బల్కుచుండ నేను జడుడను ఖలుడను పాపుడను నీచుడను తామసుడను రోగుడను చోరుడను జారుడను మోహుడను కాముడను క్రోధుడను లోభుడను మదోన్మత్తుడను మత్సరుడను భయుడను లజ్జకుడను దురాత్ముడను దురాచారుడను దుర్నీతుడను దుశ్చేష్టుడను దుర్వినియోగుడను దుర్జనసాంగత్యుడను దురాలాపామృతుడను ధూర్తుడను దూరదృష్టిరహితుడను దుర్విషయాసక్తుడను దుర్బుద్ధిని దురహంకారుడను దుశ్చిత్తుడను దుర్విషయాలోలుడను కుత్సితుడను క్రూరుడను రాగుడను శ్రవణాసక్తుడను నేత్రాసక్తుడను హింసాసక్తుడను జిహ్వాసక్తుడను పరనిందాపరుడను స్వస్తోత్రుడను. దేవా! కర్ణాసక్తి నేత్రాసక్తి జిహ్వాసక్తి యిన్ని యాసక్తులు గల నేను నావల్ల యగు నని యెట్లు దలచెద? యేల యన? యొక్కొక్కాసక్తిగల పాములు చేపలు మొదలగు జంతువులు మిడతలు మొదలగు యీజంతుజాలములు నశించిపోవుచుండె. యేలయన—కర్ణాసక్తిగల పాము లోగిడ యితరులు చూచిన చంపు నని యేదో యొకబొక్కలోనో లేక పుట్టలోనో గాక చెట్లతొర్రలోనో తనప్రాణసంరక్షణకై దాగి యద్విధముగా యుండక యొకపాములబట్టువాడు పాముకొరకు తిరుగుతూ పాముదొరికిన దానిని పట్టి కోరలు పీకి నిర్బంధముగా బుట్టనుంచి యాబుట్ట నెల్లరకు చూపుచూ, చూచి యితరు లొసగు ధాన్యముచే తాను జీవించు నుద్దేశ్యముంచుకొని యొక అడవిలో పాము కనులకు కనుపించక యొకచోట కూర్చొని తనయొద్దనున్న బుర్రి నూదుచుండ ఆశ్శబ్దము సర్పముయొక్క చెవులలో జొచ్చి కొంత విచారించి ధైర్య మవలంబించి శ్రవణాసక్తి మిక్కిలిగా నొందుటకు తాను

దాగిన ప్రదేశ మీడి వెంటనే బయలు కొచ్చి యుండి వినుచుండ నాపాములబట్టువాడు వాడుపుచే దానిని బట్టి వెంటనే కోరలు పీకి బుట్టలో బెట్టుకొని వెళ్ళుచుండ నాసర్పము మిక్కిలి దుఃఖితమై వా పోనర్చు యిడుముల నొందుచు తుదకు జీవం బిడుట యిది దృష్టాంతంబై యుండె. నేత్రాసక్తి గల మిడతలు విస్తారముగా వెలుగు అగ్నిగుండములను చూచి యిది మహామంచిపక్వమైన పండు యని యా పండును కొంచెము కొంచెము నమిలి తినుట యాలస్యం బౌ నని తలచి త్వరలో యెగిరి యా యగ్నిగుండములో దుముక దానిని తినక పోగా యామిడతలు నశించిపోవుట గుర్తుగదా ! జిహ్వాసక్తి గల చేపలు మిక్కిలి యద్భుత మగు లోతుగానున్న సముద్రమునయుండి యానందించుచుండక నొకగాలమును బట్టుకొని నాగాలమునకు యెరను యుపయోగించి యొకవొడ్డున గూర్చొని యొకడు చేపను బట్టునిమిత్తము మనస్సునం దుంచుకొని గాలమును నీళ్ళలో బడవేసియుండ చేపచూచి జిహ్వాసక్తిగలిగి కొంతకాలము విచారించుకొని వెంటనే నాజిహ్వాసక్తిని నాపుకొనలేక నాగాలమందున్న యెరను గాల మున్న దను గుర్తు నొదలి గుటుక్కునను మ్రింగ నాయెరను తిని యానందము పొందక పోగా యెరలోపలయున్న గాలము నాచేప కుతుకకు పడి తన్నుకొనుచుండ గాలముపట్టువాడు విసిరి వొడ్డునవేయ నాచేప గిజగిజ తన్నుకొనుచు యెంత మతిలేనిదానిని, నాప్రదేశములో యున్న పదార్థముల దిని యానందముగా నుండక మరియొక వస్తువకు నాసించిన నాజిహ్వాసక్తి నన్ను ముంచె నని దుఃఖించి మరణించుట చూచుచునే యుంటిమి. యొక్కొక్కాసక్తిగల జంతువులు యిటులై పోవ నేను యెన్నో ఆసక్తులతో నుండ నే నొనర్చుగల కర్త నెట్లగుదు ?

'బిడ్డా! జడియకు. సమస్తాసక్తులలోను, సమస్తాసక్తులకు అతీతముగాను నుండి నే నన్నిటిలో నుండునటుల తోచి తోచనీయక చేయువాడనై యుండి నావల్ల సమస్తము జరుగుచుండె. నీవు యొనర్చునది యేదియు లేక పేరుమాత్రము నీకు యుండెగాని నిజము నీవల్ల

జరుగునది యణుమాత్రమైన లేదు. నీయందుండి యెన్నో చిత్ర విచిత్రపనులు చేయించినటుల తోచింపజేయుచుంటిని. గాని నీవు యెప్పటికీ లేనివాడవే. నీవు యేమిపనులు జేయలేనివాడవె. సర్వము నావల్ల జరుగుతూ యుండె. యేనొనర్చని పనులు నేను యుండని స్థలములు యెచ్చటనైనా లేవు. నే నెప్పుడూ యుండువాడనే, నే నొకప్పుడు లేనివాడను గాను. నీవు యెప్పుడూ లేనివాడవే నే నున్నా వనుకొనకు. నన్నే నమ్మి లేనివాని వని తెలుసుకొనుము. సర్వము నీవల్ల వ్రాయటముగాని చదువుట గాని చూచుటగాని వినుటగాని తినుటగాని చేయుటగాను నడుచుటగాని యీమొదలగుపనులు యేమిన్నీ జరుగవు. జరుగుదు ననుకొనెదవా? నీవల్ల నేమి జరుగునో దెలుపుము, వినుచుండెద. కాళ్ళు నీవి యని మురయుచుందువా నేను లేనిది నడువజాలవు. చేతులు నీవని దలచెదవా? నేను లేక నీచేతులు యేపని చేయగలవు? కన్నులు నీవనెదవా? నేను లేక యేమి చూడగలవు? చెవులు నీ వనెదవా? నేను లేక యేమి వినగలుగుదువు? తినెద ననుకొంటివా? నేను లేక యేమి తినగలుగుదువు? వాసనల తెలుసుకొన దగుదు నంటివా? నేను లేక యేమివాసనల తెలుసుకొనగలుగుదువు? రుచుల నెరుగుదు ననుకొంటివా? నేను లేక యేరుచుల దెలియగలవు? శీతోష్ణముల నెరుగుదు ననుకొంటివా? నేను లేక శీతోష్ణముల యేమిగాంచగలవు? మలమూత్రముల విడచెద ననుకొంటివా? నేను లేక యేమిమలమూత్రముల విడువగలవు? నీవానందముల పొందుదు వనుకొంటివా? నేను లేక యేమి ఆనందముల పొందగలవు? గావున సర్వము నావల్ల నౌచున్నదిగాని లేశమాత్రము నీవల్ల జరుగటములేదు. సర్వభీతుల సర్వాసక్తుల నొదలి నీ వేమి లే దనుకొనుము. ఇది నమ్మక యుంటివేని నిరర్థుడ వయ్యెద' వనిన యట్లే నేను లేనని నమ్మి వ్రాయబూనితి. దేవా! నాయందు గలుగు లోపములో_ఆలోపములో నా వేమియు గావు. నేను నెన్నడు తప్పొప్పులెరుగని వాడనే. నేను ముమ్మాటికి లేక కోటిసారులకు నేను లేను. నేను జేయునది లేదు. ఇదియే నమ్మకము.

మహావాక్యములు.

బిడ్డా! ప్రజ్ఞానం బ్రహ్మ యను ఋగ్వేదమహావాక్యము, అహం బ్రహ్మాస్మి యను యజుర్వేదమహావాక్యము, తత్వమసి యను సామవేదమహావాక్యము, అయ మాత్మా బ్రహ్మ యను నథర్వణవేద వాక్యములకు—సోహం యను పదములకు అర్థము.

౧. ప్రజ్ఞానం బ్రహ్మ యనగా ప్ర జ్ఞానము బ్రహ్మ యని మూడు పదము లుండె. అందు ప్ర యనగా ప్రకృతి యని ప్రకృతి యనగా మాయ యనిన్ని మాయ యనగా యేమి లేనిదిన్ని యీశరీరము యేమీ లేని దని యేమి లేని దనగా మూలము యేమీ లేక యున్న దని భావము. మూలము లేక యెటులయున్న దనగా పాచితీగలాగు ప్రకాశించుచు చూస్తూయుండగా యేమీ లేక పోవునది గనుక మూలములేని ప్రకృతి మాయ యనచెప్పెను. గనుక మాయయున్నట్టు కనుపించినంతలో లేకపోవును. అనగా అరక్షణకాలములో పోవును. గనుక ప్రకృతి యని పేరుగలిగె. ఈప్రకృతికి లోపల వెలుపల నిండియున్న యేజ్ఞాన మున్నదో యట్టిజ్ఞానము బ్రహ్మం బగును. యీబ్రహ్మము తాను బ్రహ్మను గుర్తు యితరులకు గనుపించకుండా గనుపించని హేతువుచే బాత్రిగా బ్రహ్మ మనునది లేదనకుండా అంతర్బాహ్యములందంతట నిండి నిబిడీకృతంబైన హేతువుచే ప్రజ్ఞానము బ్రహ్మ మన చెప్పెను. యీబ్రహ్మముకు అవయవములుగాక యే అవయవములు యున్నట్టు తోచబడక యే అవయవములు యున్నవానివలె సమస్తవ్యవహారములు చేయుచుండును. జ్ఞాన మను బ్రహ్మకు కన్నులు లేకయే కన్ను లున్నవానివలె యెరుపు నలుపు తెలుపు పసుపు ఆకుపచ్చ పొడుగు పొట్టి లావు సన్నము పొక్కి బక్కి లను వానిని జూచి తెలియునది యే జ్ఞాన మున్నదో ఆజ్ఞానము బ్రహ్మయౌను. ఇటువలెనే దశేంద్రియముల కన్నిటివల్ల సమస్తపనులు జేయుచు జేసినదానిని గ్రహించునట్టి యేజ్ఞానమున్నదో అట్టిజ్ఞానము— ఇదియే బ్రహ్మమౌను. ఇదే నిశ్చయం.

౨. అహం బ్రహ్మాస్మి యను యజుర్వేదమహావాక్యము. ఇందు అహం బ్రహ్మ అస్మి యని మూడుపదములు గలవు. అహం యనగా నేను నాది యని పలుకు వాక్యమై యున్నది. ఆవాక్యము యే యే సందర్భములకైన వాడుచుందురు. అవి యేవి యనినా నాయిల్లు, నాదోటు, నాభూమి, నాపొలము, నాతల్లి, నాతండ్రి, నా తాత, నాభార్య, నాకొడుకులు, నాకూతుండ్లు, నాద్రవ్యము, నా సొమ్ము, నాయవ్వ, నాయన్న; నాయక్క, నాచెల్లెలు, నాఅత్త, నా మామ, నామనమలు, నామనమరాండ్లు, నాముత్తవ్వ; నాశరీరము, నాప్రాణము, నాధాన్యము యని యనేకవిధముల వర్ణించు యేజ్ఞాన మున్నదో అదియే అహం బన నొప్పు. ఆయహం బనునదియే బ్రహ్మ. అట్టి బ్రహ్మవల్లనే సమస్తము జరుగుచుండె. ఆబ్రహ్మ చెవులు లేకయే సమస్తశబ్దముల వినుచుండును. చెవులు బ్రహ్మ స్వరూపము గావు. కండ్లు లేకయే యెరుపు నలుపు తెలుపు పసుపు నీలము లావు సన్నము పొడుగు పొట్టి వొక్క బక్క లని యీ విధము లగు రూపముల యీబ్రహ్మము చూచుచుండు. ఇట్టి తెలుసుకొను యేజ్ఞాన మను బ్రహ్మ ముక్కులులేకయే సుగంధ దుర్గంధములను మిశ్రగంధములను తెలుసుకొనుచుండును. చర్మము బ్రహ్మకు లేకయే చర్మ మున్నవానివలె వుడుకు చల్లన సమశీతోష్ణముల తెలుసుకొను చుండును. యీబ్రహ్మకు నాలుకలేకయే వుప్పు కారము తీపి చేదు వగరు పులుసు యని ఆ రుచుల నెరుగుచుండును. యట్టి బ్రహ్మకు పాదములు లేకయే చాచుట ముడుచుట లేచుట నడుచుట యురుకుట మొదలగు పనులు చేయుచుండును. వాక్కు లేకయే యీబ్రహ్మము సుభాష దుర్భాష మిశ్రభాషలను యనగా బాడుట చెప్పుట మొద లగు మాటలను మాట్లాడుచుండును. యీబ్రహ్మకు చేతులులేకయే చేతులు యున్నవానివలె యిచ్చుట తీసుకొనుట యీ మొదలగు పనులు చేయుచుండును. బ్రహ్మకు గుదములేకయే మలవిసర్జన జేయు వానివలె మలవిసర్జనజేయుచుండును. యీబ్రహ్మకు యుపస్థలేకయే

యుపస్థయున్న వానివతు మూత్రవిసర్జన యానందభోగముల సౌఖ్య మును పొందును. యీసమస్తపనులు చేయు అహం బనునది యెవ్వరో? ఆ యహం బనునదియే బ్రహ్మము. యట్టి బ్రహ్మస్వరూపమును యస్మి—అహోరాత్రులు యెరుకమరుపులు లేక అస్మి అయితిని అనగా సమస్తజ్ఞానానందములతో నున్న నేను బ్రహ్మమూర్తి నని భావము.

3. తత్వ మసి యను సామవేదవాక్యము. తత్వ మసి యిచ్య భేదవాచకము. 'యే జపన్తే శివసాయుజ్యము క్తిః భాజః భవన్తిః' అని ప్రమాణము. గురువునందు క్రియాద్వైతము, ప్రపంచమందు ద్రవ్యాద్వైతము, ఆత్మయందు భావాద్వైతము గలిగినదే యభేదవాచకము ఇదే యెల్లప్పుడు ధ్యాస గలిగియుండవలెను.

తత్ త్వం అసి - తత్ అనగా నిరాకారస్వభావము. త్వం అనగా హంసస్వరూపము అసి అనగా నిరాకారమందు తిరుగా గలియటము. జీవు డనగా ప్రపంచము సత్య మనే భ్రమ. ఈశ్వరు డనగా నీసర్వప్రపంచమును ననాత్మ యని యేకత్వసిద్ధిగలిగినదే యీశ్వరత్వము. కాబట్టి సర్వప్రపంచము నిరాకారమే. నే నన్నజ్ఞానము గలిగితే అభేదజ్ఞాన మనియును, భేదమే యజ్ఞానమనియును సమస్త శాస్త్రములయందు చెప్పబడ్డది. కాబట్టి జీవేశ్వరులకు నైక్య మయ్యె పరిణమించును.

తత్ త్వం అసి—తత్ అనగా అజ్ఞాన మను బ్రహ్మము. నకటి యని యదే గుర్తు. గుర్తన అదే యని, త్వం అనగా నీవు, అదే యని బట్టు బ్రహ్మ మున్నదో యది నీవు. అసి యాబ్రహ్మస్వరూపము నైతి వని భావము. గాన నీవు యెప్పుడు ఆబ్రహ్మస్వరూపంబే యని తెలియు మని భావము.

4. అయ మాత్మా బ్రహ్మ యను అథర్వణవేదవాక్యము. అయం ఆత్మా బ్రహ్మ అను మూడుపదములు గలవు. అందు అయం అను

పదం నిత్యమై స్వవశమై యపరోక్షమై యుండునది యీయాత్మ యని తెలియుము. అహంకారము మొదలు స్థూలదేహపర్యంతమును నా యహంకారము నాదేహ మని యెరిగెడి చైతన్యమే ప్రత్యగాత్మ స్వరూపము. ఇందుకు అర్థము చూడగా సర్వము బ్రహ్మ మని చెప్పబడిన లక్ష్యార్థము. సర్వము బ్రహ్మమైనప్పుడు జగదధిష్ఠానమైన ఆత్మ—అయాత్మస్వరూపమే తాను.

అయం అను శబ్దమును జూడ నొకపిండమందే తాత్పర్యము గనుక నండపిండబ్రహ్మాండములకు భేదము లేక యభేదనిష్కర్షగా నీవాక్యము పలుకును. అండాండ మనగా గుడ్డు. పిండాండ మనగా సమస్తదేహములయందు కారణమైన హంసస్వరూపము. బ్రహ్మాండ మనగా పదునాలుగులోకములు తనకుక్షియందు యిముడ్చుకొని తాను విలక్షణుడై సర్వసాక్షియై యున్న పరమాత్మ. వీటికి యేకత్వసిద్ధి యేలా గనిన బ్రహ్మాండమువలన పిండాండము, పిండాండమువలన యండాండము, అండాండమువలన బ్రహ్మాండము, బ్రహ్మాండమువలన ననంతకోటిబ్రహ్మాండములు, అనంతకోటిబ్రహ్మాండములవలన నండాండము, అండాండమువలన సమస్తజగదుద్భవము, సమస్తజగత్తు నండము లోను, అండము పిండములోను, పిండము బ్రహ్మాండములోను నైక్య మగుచున్నది. ఈనాలుగు మహావాక్యముల యర్థానుభవముగలిగిన వారే జీవన్ముక్తులు. ఇందుకు సందియము లేదు.

ఈనాలుగుమహావాక్యములయందు నీవే బ్రహ్మము, బ్రహ్మమే నీవు అని ప్రతిపాదించుచున్నది గనుక నీవే సచ్చిదానందస్వరూపమై అద్వితీయమైన ఆత్మస్వరూపుడవు. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రచండాలవర్ణములు నీకు లేవు. బ్రహ్మచర్యాది ఆశ్రమములును వాని ధర్మములును నీకు లేవు. నీవు అసంగుడవు. కాలయత్రియములయందును నీవు జీవుడవుగావుగనుక నీకు ఆగామిసంచితప్రారబ్ధకర్మములు లేవు. అఖండైకరసమై సుఖస్వరూపమైన ఆత్మవు నీవు. ఈప్రకారము

అనుభవమును సద్గురుమూర్తివలన తెలుసుకొని బ్రహ్మానందవారా శిలో మునిగియుండి లేకపోవుటే మైక్య మనబడును.

౧. ప్రజ్ఞానం జీవుడు, బ్రహ్మ యీశ్వరుడు. జీవుడే యీశ్వరుడు, యీశ్వరుడే జీవుడు. ప్రజ్ఞానం నేను, బ్రహ్మ నీవు. నేనే నీవు, నీవే నేను.

౨. అహం జీవుడు, బ్రహ్మ యీశ్వరుడు, అస్మి ఆయెను. జీవుడే యీశ్వరు డాయెను, యీశ్వరుడే జీవు డాయెను. అహం నేను, బ్రహ్మ నీవు, అస్మి యైతిమి. నేనే నీవైతివి, నీవే నే నైతిని.

3. తత్ యీశ్వరుడు, త్వం జీవుడు, అసి యాయెను. యీశ్వరుడే జీవు డాయెను. తత్ నీవు, త్వం నేను, అసి యైతిమి. నీవే నే నైతిని, నేనే నీ వైతివి.

౪. అయమాత్మా జీవుడు, బ్రహ్మ యీశ్వరుడు. యీశ్వరుడే జీవుడు. అయమాత్మా నేను, బ్రహ్మ నీవు. నేనే నీవు, నీవే నేను.

సోహం - అనగా ఇందు గురుప్రజ్ఞ. సద్గురుమూర్తి శిష్యునకు మహావాక్యార్థముల అర్థమును బోధించి శిష్యునకు సరిగా బోధపడి నదో లేదో యని సంపూర్ణకరుణాకటాక్షవీక్షణ ఆత్మాత్మానియం దిమిడ్చి బిడ్డా! యింకొకసూత్రము నిచ్చెద. సావధానచిత్తుడవై విని బ్రహ్మానంద మొందుమని బోధించ, శిష్యుడు నిశ్చేష్టుడై నిశ్చలుండై యుండ నా సద్గురుమూర్తి యిట్లు లనియె. ఓ గురుకులశిరోభూషణా! బ్రహ్మం బన నెట్టివాడో బ్రహ్మ యన నేమి చేయునో తెలిపెద. యెట్టివాడో వా డెవ్వరో యనిన అనేవాడు వినేవాడు చూచేవాడు చేసేవాడు పొయ్యేవాడు నవ్వేవాడు తినేవాడు పండేవాడు ఖేదమోద ముల జెందేవాడు సుఖదుఃఖముల పొందేవాడు - యిట్టివా డెవడో వాడే బ్రహ్మము యని యూరకుండెను. అంతట యాశిష్యుడు యా బ్రహ్మమును అంది పొందియుండ నా సద్గురుమూర్తి దయామయుడై సో యనెను. సో యనగా యాబ్రహ్మము మన రని ప్రజ్ఞగా యడి

గెను. అంతట నాశిష్యతిలకుం డమితానందంబున హం యనెను. హం యనగా సద్గురుస్వామివారానందాత్మాహ్లాదచే రాజ్ఞానుకూలుౖ యడిగిన యేసాజ్ఞయున్నదో నద్దానిని నేను అని బల్కెను. అనగా హం అనే పదార్థము నేనే యని తెలుపబడుచున్నది. యీ ప్రకారం గురుశిష్య లన్యోన్యమై త్రైక్యము నందిరి. ఇదియే శివజీవైక్యము.

గాయత్రీమంత్రము.

ఓంభూర్భువస్సువః ఓంతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధీయో యోనః ప్రచోదయాత్.

ఇందుకు అర్థము.

భూః అనే పదమునకు పృథివి వుదకము అగ్ని యీ మూడు కలసి ఋగ్వేదం బ్రహ్మ అకారం. భువః అనే పదమునకు వాయువు ఆకాశము యీ రెండు కలసి యజుర్వేదము విష్ణువు ఉకారం. సువః అనే పదమునకు జ్ఞానాజ్ఞానములు కలసి సామవేదము మహేశ్వరుడు మకారం. యీ అకారఉకారమకారములు గలసి అయ మాత్మ ఓంకారం - యీ ఓంకారమే తత్పదము. తత్సవితుర్వరేణ్యం అంటె సూర్యునికంటె శ్రేష్ఠము. భర్గో యనగా శివస్వరూపం. దేవస్య అనగా కారణము. ధీః అనగా బుద్ధి. మహీ యనగా బుద్ధివల్లనుంచే జగత్తు. యీ బుద్ధినుంచే నేనే తిరిగి ఆతత్పదమందు అర్పిస్తూ యున్నాము. (సారాంశము) పిపీలికాది బ్రహ్మపర్యంతం సమస్త జీవరాసులు ముప్పదిమూడుకోట్లదేవతలు అరవైయారుకోట్ల రాక్షసులు సముద్రములు పర్వతములు తరువులు మొదలగు విశిష్టవాస్తువులు త్రిమూర్తులు యావన్మంది ఓం అనే ప్రణవమందే యుత్పత్తి యని తెలియుము. యిందుకు గుర్తు పృథివ్యాపస్తేజో వాయు రాకాశాత్ ఓం నమోభగవతే వాసుదేవాయ యనే ప్రమాణము. ఓం అనేకప్రణవము. దేవుడైన ప్రణవముయొక్క యాధార మేమో యని తెలుసుకొనదగిన అంతరార్థము సద్గురుమూర్తివల్ల తెలియ

దగును. రహస్యముగాన యిందు వ్రాయలేదు. నిశ్చయం. నిశ్చయం. నిశ్చయం.

శ్రీ గురుభ్యో నమః.

పంచాక్షరీమంత్రముయొక్క జపప్రకరణము.

అస్య శ్రీశివపంచాక్షరీ మహామంత్రస్య పరబ్రహ్మఋషిః అనుష్టుప్ఛందః శ్రీసాంబసదాశివదేవతా ఓం బీజం నమః శక్తిః శివాయేతి కీలకం శ్రీసాంబసదాశివ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగః.

కరన్యాసః.

ఓం శ్రీసాంబసదాశివాయ అంగుష్ఠాభ్యాం నమః ఓం నం గంగాధరాయ తర్జనీభ్యాం నమః ఓం మం మృత్యుంజయాయ మధ్యమాభ్యాం నమః ఓం శిం శూలపాణియే అనామికాభ్యాం నమః ఓం వాం పినాకిపాణియే కనిష్ఠికాభ్యాం నమః ఓం యం ఉమాపతియే కరతలకరపృష్ఠాభ్యాం నమః.

అంగన్యాసః.

ఓం శ్రీసాంబసదాశివాయ హృదయాయై నమః ఓం నం గంగాధరాయ శిరసే స్వాహా ఓం మం మృత్యుంజయాయ శిఖాయై వషట్ ఓం శిం శూలపాణియే కవచాయ హుం ఓం వాం పినాకిపాణియే నేత్రత్రయాయ వటష్ ఓం యం ఉమాపతయే హస్త్రాయ ఫట్ భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ శాంతం పద్మాసనస్థం శశిధరమకుటం పంచవక్త్రం త్రినేత్రం
శూలం వజ్రంచ ఖడ్గం పరశు మభయదం దక్షభాగేత్రిశూలం
నాగం పాశంచ ఘంటాం ప్రళయహృతవహం సాంకుశం వామభాగే
నానాలంకారయుక్తం స్ఫటికమణినిభం పార్వతీశం నమామి.

పంచపూజా.

లం పృథివితత్వాత్మనే శ్రీసాంబసదాశివాయ గంధం సమర్పయామి హం ఆకాశతత్వాత్మనే శ్రీసాంబసదాశివాయ పుష్పం సమర్పయామి. యం వాయుతత్వాత్మనే శ్రీసాంబసదాశివాయ ధూపం సమర్పయామి. రం తేజోతత్వాత్మనే శ్రీసాంబసదాశివాయ దీపం సమర్పయామి. వం ఉదకతత్వాత్మనే శ్రీసాంబసదాశివాయ అమృత నైవేద్యం సమర్పయామి. సం సర్వాత్మనే శ్రీసాంబసదాశివాయ సర్వోపచారాన్ సమర్పయామి.

శ్లో॥ గురుబ్రహ్మ గురు ర్విష్ణుః గురుదేవో మహేశ్వరః
గురుసాక్షా త్పరబ్రహ్మం తస్మై శ్రీగురువే నమః
శ్రీజానకాంబాసమేత శ్రీమన్మాధవరాజు వేంకటేశ్వరప్రభునిజగురు
పరబ్రహ్మణే నమః.

అథ మనుః.

ఓం నమ శ్శివాయ. — జపము ౧౦౮ సార్లు.

శ్లో॥ అజ్ఞానమూలహరణం జన్మకర్మనివారణం
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం గురుపాదోదకం పిబేత్.

మూడుసార్లు జలమును పుచ్చుకునేది.

సర్వం శ్రీసద్గురుచరణారవిందార్పణ మస్తు.

నాలుగువేదములయందు నీవే బ్రహ్మవు బ్రహ్మ నీవె యనుచు బల్కుచుండే వుపనిషద్వాక్యములను మిగుల పరిశీలించి చూడగా నీవే బ్రహ్మవు బ్రహ్మ నీవె యని తెలియుచుండె. యోగాభ్యాసములలో అనేకవిధముల కష్టపడి ఆకష్టపడిన దానిలో యున్న యుక్తి యేమి యని విచారించి జూడగా దానిలో నీవే బ్రహ్మవు నీవే బ్రహ్మవు యని తెలుపబడుచుండె. యెన్నియో మంత్రముల జదివి జపించి

చూడగా యీమంత్రములలో యున్న మర్మము నీవే బ్రహ్మవు బ్రి
హ్మమే నీవని నిశ్చయార్థం బయలుపడుచుండె. వేదవేదాంతసిద్ధిపొం
దిన మహావేత్త లందరు నీవే బ్రహ్మవు బ్రహ్మమే నీ వని బలుకు
చుందురు గాన తగినజాగ్రతతో మహావాక్యముల శ్రీసద్గురుమూర్తి
దయచే గ్రహించి యం దర్థము బోధరూపకముగాను పొంది అనుభ
వముకు తెచ్చుకొని కించిజ్ఞత్వాదిగుణములతో జీవు డని పేరొందిన
భ్రమ నొదలి జీవుని బ్రహ్మమం దైక్యముచేయుట మిగులకష్టము.
కష్టముచేసి గ్రహించిన యతిసులభము. ఇదే జీవబ్రహ్మైక్యము. ఈ
ప్రపంచములో పంచభూతంబులచే జననమౌ మనుష్యులు మొదలగు
సమస్తవారలకు బ్రాహ్మణులని, రాజులని, కోమట్లయని, శూద్రులని,
చండాలులని యిత్యాదికులవర్ణభేదములు లేవు. నాలుగుఆశ్రమములు.
అవి యేమి యనిన బ్రహ్మచర్యము గృహస్థాశ్రమము వానప్రస్థా
శ్రమము యత్యాశ్రమము యీమొదలగు ఆశ్రమములు య్యాయా
యాశ్రమధర్మలు నీకు లేవు. స్వజాతి యని పరజాతి యని యిత్యాది
స్వగతభేదములు నీకు లేవు. కులము గోత్రము నామము రూపములు
మొదలగునవి నీకు లేవు. మోదఖేదములు పాపపుణ్యములు సుఖదుఃఖ
ములు జననమరణములు హెచ్చుతగ్గులు యీవిధము లగు ద్వంద్వంబు
లెన్నడు నీకు లేవు. ఇదే నిశ్చయ మని శ్రీసద్గురు వగు వేంకటేశ్వర
ప్రభు హనుమద్దాసా రారా యని సంపూర్ణకరుణారసామృత హృద
యులై బోధించిరి. ఇదే వారికి యెల్లప్పుడు నాద్వాదశవిధవందనములు.

అంటియంటని పద్ధతి.

బిడ్డా! యింకొకచిన్నపద్ధతి దెలిపెద విని మనస్సం దుంచు
కొను మని దెలుపసాగిరి. నాయనా! తామరాకుపైన పడిన వర్ష
జలములు ఆతామరాకుపై బడియున్నట్లు యెల్లరకు కనుపించుటయే
గాని యానీరు యెన్నడు తామరాకుకు అంటదు. యిదెట్లనగా
కుమ్మరిపురుగు యెల్లప్పుడు అతిహేయమైన బురదలో తిరిగి మణి

యుండుట చూచుచునే యుంటిమి. గాని చూచువారలకు యేహ్యా ణముగా దోచుచుండు. వీరి యేహ్యాముతో యాపురుగుకు నిమిత్తము లేదు. యాపురుగుకు యెప్పుడైన యాబురద అణుమాత్రమైన యంటక యుండు. యెంతోకష్టపడి విస్తారము భ్రాంతితో నెయ్యిని తాగినను తననాలుకకు యెంతమాత్రము యానెయ్యి జిడ్డు యేమీ యంటకుండు. చింతపండుపైన యున్న బెరడు లేక బొబ్బర యాచింత పండుకు యెప్పుడైన యేవిధముగానైన యణుమాత్రము చింతపండుకు బెరడు యంటుట చూచియుంటి మనినవా రెవ్వరు లేరు. యింకా వినుము చల్లలో వెన్నపూసముద్ద గలియదుగదా! సూర్యునకు చీకటి యంటదుగదా! అగ్నిహోత్రునకు చదలు అంటదుగదా! ఆకాశముకు గాలియంటదుగదా! కత్తిపై యున్నవోర కత్తికి యేమి యంటదుగదా! విత్తుచే యనేకరూపంబు లౌనుగాని యారూపులు విత్తుకు యంటిగాని, విత్తురూపు, విత్తుచేయైన రూపులు విత్తుగాని యీ విధముగా యెన్నడైన అంటియుండవుగదా! తత్ప్రకారమే యీ ప్రపంచములో మమత లని గనుపించు యెల్లపనులు మహనీయులు చేయుచు యెల్లరకు వారివతు వారలే యని గమనించులాగు చేయుచు యీ మాయాప్రపంచమాయలో భ్రాంతిని యిమిడ్చియుండక యుండి నట్లు యుండి సర్వపనులు జేయుచు దేనికి యంటక యుందురు. బిడ్డా! యీవిధముగా మెలగు మని ఆజ్ఞయిచ్చిరి.

శ్రీ

అమనస్కము

జూప తెలియుచుండె. యీమూలములేని గురు తెరిగే శరీరము మూలములేకనే వచ్చి మూలములేని వారిసాంగత్యముచేయుచు మూలములేనిదానిని పెండ్లియాడి మూలములేనికూతుండ్లు, కొడుకులను గని మూలములేక పోవుచుండె. యింతేగాని యెన్నడైన యీశరీరముకు మూలమే లేదు. మూలములేక యీశరీర మెటుల వచ్చియుండిన దనిన. నీటిపై బుగ్గరీతి, మెరుగుడు పువ్వురీతి, మేడలు కేకలు వేసినవనినవతు, కత్తులు నరికిన వను మాదిరి, ఛత్రిచామరములు పరుగులిడినవనిన యట్లు, మంచెలు యరచిన వని చెప్పురీతి, యిల్లు వూగిన దనుమాదిరి, యెద్దు యీనినదనుకీవి, గుడ్డితనము పుట్టుకలోనే గల్గువాడు పంచరంగులు యింకా యెన్నోచిత్రవిచిత్రములు గాంచె నను మాదిరి, జన్మ రావటముతోనే కాళ్లుచేతులులేని కరపాదమొండి ఘంటకు యాభై మైళ్లదూరము రైలుమోటరు సైకలు బండీ యీమొదలగు పనికరములు యేవియు లేకయే త్వరలో వెళ్లె నని బల్కు-రీతి, చిన్నతనములోనే చెముడుచేయున్నవారలవద్ద భేరీనగారతప్పెటమృదంగవాయిద్యములు యెంతో గ్రామము ఘోషజెందురీతి కొట్టినా వినరానివాడు ఫర్లాంగుదూరములో యిద్దరు రహస్యపుమాటలు మాట్లాడుచుండ యీచెవిటివాడు విని యితరులకు చెప్పి పోట్లాట తెచ్చినాడనువతు, అద్దమందు తనరూపము అంటుకున్న దనురీతి, జిహ్వకు నేతిజిడ్డుపట్టిన దను మాదిరి, జన్మ వచ్చిన లగాయతు మాటలేరాని మూగివాడు అమృతతుల్య మగు పలుకులు పలుకుచు యుండ విన్నా మనురీతి, గొడ్డురాలు కొమారుడు మహాపరాక్రమశాలి, విస్తారమైనదానము చేయువాడు, మంచిసౌందర్యశరీరము గలవాడు, యితనిభార్య మిగుల గుణరూపవతి, యీయన సంతానము మహాశాంతశమముగల దనురీతి, స్థాణుపురుషుడు అను దొంగ యెంతోమందిని కొట్టి చంపి సొమ్ము తీసుకొనెను యని బల్కు-మాదిరి, యెండమావులలో సీరు దప్పికైయై త్రాగుచుండ కుందేటికొమ్ము పగిలిన తునక గొంతుకు యడ్డుపడి చచ్చెననురీతి, యిసుకతైలము తలనొప్పికి రాచి రుద్దిన శ్రేష్ఠ' మను

రీతి, రాతినార త్రాడుచే గొంతుకు యురిబెట్టుకొని చచ్చెననురీతి, ఖిల్లపు చెరుకుల జొన్నలు తినుటకు యెంతో శ్రేష్ఠమైన వనినవతు, కోడిపాలు తెచ్చి యౌషధము చేయించుకొని భుజించ నారోగములు యావత్తు పోయె నని చెప్పినరీతి, రజ్జు వను సర్పము కాటువేయ విష మెక్కి చచ్చిపోయినాడు యని చెప్పినమాదిరి, శుక్తికయందు మంచి నాణ్యమైన వెండి యున్న దనురీతి, నపుంసకునిసంతానము విస్తార మను వతు, ఆకాశపుష్పముల తెచ్చి భగవంతుని పూజించి ధ్యానించితి నను మాదిరి, మేడిపుష్పములసువాసనతో సమాన మగు యేపుష్ప ములవాసన సరిరా వనువతు, మేకలగళమున యున్న చన్నులపాలు తీసి అనగా పితికి కాచి త్రాగిన విస్తార మగు రుచి యని చెప్పినరీతి, యక్షరాజధానిలో మహాసత్యమైన యుపన్యాసములు చేయుట వింటి ననువతు, నాకు విస్తారమైన బుద్ధయుండ దానిబలముచే యీతరా కున్నను ప్రళయవెల్లువలుచే ప్రవహించుచున్న మూడుయేరుల యెకా యకీ యీది వస్తినని చెప్పినమాదిరి, యిప్పటికి షుమారు మాసము రోజులనుంచి నాభార్యాపిల్లలు వకపూట భోజనముచే రోజులు తీయుచు నేను మిగుల సంతాపాగ్నిచే మగ్గి ప్రాణములు పోయిన బాగుగదా యని చింతించుతూ నాస్నేహితులమిత్రుల వకపావలా యివ్వమని యడిగినా యివ్వని హేతువుచే నాలుగురోజులనుంచి నా యింటివారలందరు పచ్చిగంగయైన త్రాగక యున్నా మనువాడు అట్టి స్థితిలోనే నూర్గురకు పంచభక్ష్యములతో పెట్టి వీరలందరకు సంభావన మనిషికి రూపాయివంతున యిచ్చి పంపితి నని చెప్పినరీతి, నిద్రబోవు వాడు కలవరింతలుచేయగా యితరులు విని వానిని లేప మేల్కొచ్చి లేచి కూర్చొన యెందుకు కలవరిస్తివన నేను కలవరించ లే దను మాదిరి యీ వృత్తబట్టబయలునందు యెరుకపుట్ట నేరదు. పుట్టనే లేదు. పుట్టినట్టు తోచబడుటమే గాని విచారించిన యీమూలములేని గురు తెరిగేశరీరము యేమీ లేదు. యీమూలములేని గురుతెరిగే శరీరము యేమో యున్నదని యున్నదానివలె యెన్నియో పేరులుబెట్టుకొని

యెన్నియో నీమములు పెట్టుకొని యెన్ని భేదములుంచుకొని పాప పుణ్యములు లేనిదానికి పాపపుణ్యము లున్నవని దలచుచు జనన మరణములు లేనిదానికి జననమరణము లున్నవని యెంచుచు భేద మోదములు లేనిదానికి భేదమోదములు యుండినరీతి దెల్పుచు నీమనిష్ఠలు లేనిదానికి నీమనిష్ఠలు యున్నవని బల్కుచు సర్వభేద ములు వావివరసలు లేనిదానికి వావివరసలు పెట్టి పిలచుచు మానావ మాననిందాపనిందెలు లేనిదానికి మానావమాననిందాపనిందెలు వొచ్చిన వని నగచుచు యెన్నియో చిత్రములు యెన్నియోపనులు యీ మూలములేని గురుతెరిగే శరీరము జేయుచు మూలములేని ముచ్చటలు జెప్పుచు మూలములేని భ్రాంతుల నొందుచు మూలములేని గుర్తులు దెల్పుచు చూపుచు యీమూలములేని శరీరము చూచుచుండగా యేమియూలేకపోవును. యిట్టి మూలములేని శరీరము మరుగు శ్రీసద్గురుమూర్తివల్ల దెల్సుకొని మూలములేని శరీరము యేమియూలేదు యని నిశ్చయించుకొని భ్రాంతిరహితులై చెల్లువ్రాసిన నోటురీతి యుండి మూలములేని దానితో యీ మూలములేని శరీరమును యైక్యపరచి యహోరాత్రిలు ద్వాదశిస్వరూపు డగు శ్రీసద్గురుమూర్తి యే యని దలచుచు ద్వాదశి షోడశిని పంచదశిని అనుభవార్థము తెచ్చుకొని ఆనందాతీత మగు యేవొస్తువయున్నదో దానియందు లీనంబై లేనిదానిని లేనని నమ్ముకొని యున్నదానిని శ్రీసద్గురు మూర్తి కనుసొన్న నంది లేనిచచ్చినవారి మాదిరి మెలగుటకు యీక్రింది మంత్రముల మరుగు దెలసి ధ్యానించి ధ్యానించినా ననే స్పృహ మరచియుండిన యీమూలములేని గురుతెరిగే శరీరము యేమియూలేక పోవును గాక! తల్లిదండ్రులపై అన్నదమ్ములపై భార్యాపిల్లలపై భ్రాంతియుంచుకొని యీమూలములేని శరీరముపై భ్రాంతి పోకయే విస్తరించుచు జననమరణములదారికి తీసుకవచ్చును. గనుక యీ మూలములేని గురుతెరిగే శరీరము యాశనొదలినవారలే సద్గురుమూర్తికి తనుధనము మనములు అర్పణచేసి యేమి లేనివారలై యున్నటుల

యెల్లరకు గనుపించుచు కొంతకాలము తీసుకొనిపోయి రానివార లగుదురని దెల్పుచుండురు గనుక యీ వృత్తబట్టబయలు పరిపూర్ణపర బ్రహ్మమునందు యెరుకపుట్టనే లేదు. పదికోట్ల మారులకు యిదే నిశ్చయము. యీ మూలములేని శరీరమును నమ్మవద్దు. యీ మూలములేని యీగురు తెరిగే శరీరముపై భ్రాంతియుంచకు. యుంచిన చెడుట నిశ్చయం, నిశ్చయం, నిశ్చయం.

శ్రీగురుభ్యో నమః.

అచలము.

అస్య శ్రీద్వాదశాక్షరీమహామంత్రస్య అచలఋషిః, అవినాశ శ్ఛందః, అభవో దేవతా, అమృతబీజం, అప్రమేయశక్తిః, అఖిల కాలేష్వపి పరిపూర్ణ మస్తి మాయాసహిత ఏతత్ప్రపంచాదికం నాస్తీతి నిశ్చయసిద్ధ్యర్థే జపే వినియోగః.

అయ మఖండాయ అంగుష్టాభ్యాం నమః, వ్యర్థ మభవాయ తర్జనీభ్యాం నమః, బాహ్యాప్రమేయాయ మధ్యమాభ్యాం నమః, కోపి నభవతీ త్యసంగాయ అనామికాభ్యాం నమః, అయ మవాత్మాయ కనిష్ఠికాభ్యాం నమః, వ్యర్థ మచింత్యాయ కరతలకరపృష్టాభ్యాం నమః, బాహ్యాప్రతర్క్యాయ శిరసేస్వాహా, కోపీ నభవతీ త్యశరీరాయ ముఖేస్వాహా, అయ మబోధ్యాయ హృదయేస్వాహా, వ్యర్థ మబాహ్యాయ శిఖాయై స్వాహా, బాహ్యాచ్యుతాయ పాదద్వయై స్వాహా, కోపీ నభవతీ త్యప్రకాశాయ హృదయాయై నమః, అయ మగోచరాయ శిరసే స్వాహా, వ్యర్థ మసమానాయ శిఖాయై వషట్, బాహ్యాప్రమేయాయ కవచాయ హుం, బహిర్వ్యాప్తాయ నేత్రత్రియాయ వౌషట్, అయం వ్యర్థబాహ్యాకోపీ న భవతీ త్యక్షయాయ హస్త్రాయ ఫట్, అహం పదార్థరహితం భూర్భువస్సువరో మితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ అచల మబాధ్యం సర్వలోకేషు పూర్ణం, సర్వాతీతం స్వానుభూత్యాదిగమ్యం। సర్వాబాధ్యం సర్వకర్తృత్వశూన్యం, సర్వావేద్యం సర్వశూన్యంచ బాహ్యం.

శ్లో॥ అవాత్యం హ్యఖండం హ్యలక్ష్యం హ్యబాధ్యం, హ్యబోధ్యం హ్యసంగం హ్యవేద్యం హ్యచింత్యం, హ్యరూపం హ్యసాధ్యం హ్యనాద్యం హ్యతీతం, హ్యనంతం హ్యశుద్ధం హ్యనామం నమామి.

శ్లో॥ మృత్యుజన్మభయదుఃఖవర్తితం, సర్వదృశ్య దురిక్ దుష్టనాశనం అప్రతీర్వ మమలం నిరామయం, అనుపమానం శివం నమామ్యహం.

శ్లో॥ నిత్యపూర్ణాయ నిష్కామ నిశ్చలాయ నిరీశ్వరాయ నిరాకాశాయ నిత్యాయ, మద్రిహితాయ నమోనమః.

మంత్రము.

అయం వ్యర్థబాహ్యః కోపీ న భవతి - పదవిభాగము.

అర్థము — యీవృత్తబట్టబయలు యేమీ లేదు——౧౨
యిదే ద్వాదశాక్షరి.

౧. ద్వాదశాక్షరివివరము.

అయం వ్యర్థబాహ్యః కోపీ న భవతి.

పదవిభాగము — అయః వ్యర్థః బాహ్యః కం అపి న భవతి.

అర్థం — అయం - యీ, వ్యర్థః - వట్టిదైన, బాహ్య - బట్టబయలు, కోపీ - యేమిన్ని, న భవతి - లేదు. అయ మాత్మేతి శ్రుతి వలన అయ మనగా బ్రహ్మస్వరూపము, వ్యర్థః అనగా విశేషః అర్థః వ్యర్థః యితి వ్యుత్పత్త్యా చతుర్విధపురుషార్థములలోను అతిశయమైన అర్థః మోక్షము, మోక్షము యనగా ప్రకృతి పురుషాతీతమైన బ్రహ్మస్వరూపము - శరీరత్రయనాశనమే మోక్షము, బాహ్యః బహిర్భవః

బాహ్యాః యీయుత్పత్తిచేతను బహిః బయలు భవహ అయినది బయలు అయినది యనగా ఆవరణశక్తిరహితమైనదియు, సాక్షాత్కార మద్వైదియు యని అర్థము.

తాత్పర్యము.—యీబ్రహ్మస్వరూపము బాహ్యాభ్యంతరముల యందు పూర్ణం పురుషేణ సర్వ మితి శ్రుతివలన పరిపూర్ణమై వెలుపల లోపల చరాచరములయందు నిండి సందులేక సర్వవ్యాపకమై యున్నప్పటికి కనపర్చుకొనలేని యవివేకులకు కనపడదుగనుక వివేకులైన యోగులకు సర్వదా యెల్లప్పుడు అపరోక్షరూప మని తాత్పర్యము. కిం అనగా యీకిము శబ్దమునకు అనిర్వాచ్యు డని అర్థము. అనిర్వాచ్యు డనగా శ్లో॥ యతో వాచో నివర్తంతే సంప్రాప్య మనసా సహ, ఆనందో బ్రహ్మణో విద్వాన్, నబచేతి కదాచన - అనే శ్రుతి వలన యీబ్రహ్మస్వరూపము మనోవాగగోచరు డని తాత్పర్యము. కోపీ న-భవతి కోపీ యేమిన్ని న భవతి - కాలేదు, యేమిన్ని కాదు. అనగా కిము శబ్దమునకు వాక్యార్థమురీతిచే నంతా యాచున్న దని అర్థము. శ్రుతి-సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ - యీస్మృతివలన బ్రహ్మ నెరిగిన యోగి బ్రహ్మాంతరహితమైన సర్వకామసర్వానంద ముల నన్నిట ననుభవించుచున్నా డని తాత్పర్యము. సచ్చిదానంద స్వరూపు డగమ్యుడవైన నీయందు కోపీ - యేమిన్ని, నా లేదు. అనగా నిర్మలుడైన యీబ్రహ్మస్వరూపమందు గగనారవిందములవలె మిథ్యాభూతములైన యీప్రపంచ మేమీ లే దని తాత్పర్యము.

షోడశాక్షరీమంత్రము - శరీరేంద్రియజ్ఞాననిరసనవిధి.

అస్య శ్రీనిరుపమాన షోడశాక్షరీ మహామంత్రస్య నిరంజన ఋషిః, నిరహంకారశ్ఛందః, నిరామయ నిరాకారో దేవతా, నిరావరణబీజం, అప్రమేయశక్తిః, నిర్గుణప్రజ్ఞానరహితకీలకం, నిఖిలకాలేషు మాయాసహిత షడ్భావరహిత నిశ్చయసిద్ధ్యర్థం జపే విని యోగః.

అంగన్యాసః.

మూలం నిర్ద్వంద్వాయ అంగుష్ఠాభ్యాం నమః, అభావం నిశ్చయాయ తర్జనీభ్యాం నమః, యిదం నిరవయవాయ మధ్యమాభ్యాం నమః, జ్ఞాతుం నిర్మలాయ అనామికాభ్యాం నమః, సశరీరం నిరతిశయాయ కనిష్ఠికాభ్యాం నమః, న కిం మస్తి నిరుపద్రవాయ కరతలకర పృష్ఠాభ్యాం నమః, మూలం నిరంతరాయ శిరసేస్వాహా, అభావం నిర్దోషాయ ముఖేస్వాహా, యిదం నిరాభాసాయ హృదయే స్వాహా, జ్ఞాతుం నిజస్తేజాయ నాభాన శరీరం నిష్ప్రపంచాయ పాదద్వయై స్వాహా, న కిమస్తి నిరూపాసనాయ హృదయాయై నమః. మూలం నిస్సంగాయ శిరసేస్వాహా, అభావం నిష్కారణాయ శిఖాయై వౌషట్. ఇదం నిష్కంపాయ కవచాయ హుం, జ్ఞాతుం నిష్కల్మషాయ నేత్రత్రయాయ వౌషట్, నశరీరం నిర్ద్వందాయ హస్త్రాయఫట్, న కిమస్తి నిర్మోహాయ త్రికాలేషు మదరిహితనిశ్చయే భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ సర్వనిగమగుహ్యాం శాశ్వతం సర్వకాలం
సర్వదివిజవంద్యం సర్వదిక్పూర్ణ మచలం
సకలభయనివారం సర్వలోకాంతరస్థం
సకలమునిహృదిస్థం సర్వలోకప్రశస్తం.

శ్లో॥ నజ్ఞాతుం పరవస్తురూపరహితం నిస్తేజ మమృతం సదా
నిష్కామం నిరుపాసనం నిరుపమం నిర్ద్వైశ్వరహితం శివం
నిత్యాభాసవివర్జితం విహితసద్వ్యాపారశూన్యం సదా
నిస్సంగం నిరుపాధికం నిరవయవం నిత్యం శివం మంగళం.

శ్లో॥ నిర్ఘాతనిర్భేధనిరింద్రియత్వం నిర్వాహనిర్ద్వంద్వ నిరూపసత్యం
ఆనందరహితం హ్యచలం స్మరామి.

శ్లో॥ నిరాలంబాయ నిత్యాయ నిర్మలాయ నిరంజనే
నిత్యశుద్ధాయ బుద్ధాయ సదసద్రహితాయ నమః.

మ ం త్రి ము.

మూలాభావ మిదం జ్ఞాతుం నశరీరం న కి మ స్తి. ౧౬

అర్థం— మూలములేని గుర్తెరిగే శరీరం యేమీ లేదు.

మూలాభావ మిదం జ్ఞాతుం నశరీరం న కి మ స్తిః.

అర్థము— మూలాభావము మూలములేనిదిన్నీ, ఇదం ఈ, పరి దృశ్యమాన మనగా కనుపడేదైన, శరీరం శరీరమును, జ్ఞాతుం తెలిసే టందుకొరకు, న తగినది కాదు, కిం యేమి, నా స్తి - లేదు.

రెండవ అర్థము——మూలాభావం మూలా - కారణముయొక్క, అభావము - లేనిది అనగా కారణములేనందున కార్యమున్నూ లే దని తాత్పర్యము. మాయాచ విద్యాచ స్వయమేవ భవతి యనే శృతి వలన తనంతట తాను పుట్టినదనిన్నీ, యిదం - యీకనుపడే శరీర మనగ సర్వత్రి - యితి శరీర మనే యుత్పత్తిచేత శరీరం తనంతట తానే నశించే శరీరమును, జ్ఞాతుం తెలిసేటందుకొరకు, న తగదు, కిం యేమి, నా స్తి లేదు. స్వప్నే స్వప్నమందు, ప్రతీయమానాని కను పడేటటువంటి, రూపాణి యథా - శరీరము లేలాగో, తథా - ఆప్రికా రముగాను యీశరీరములున్ను రజ్జుసర్పవతు, స్థాణుపురుషవతు, శుక్తి రజితవతు భ్రాంతికల్పితములేగాని నిజము గావు. మిధ్యాస్వరూపము గనుక దీని తెలియడముకు యేమీ ప్రయోజనము లేదు.

పంచదశాక్షరీ మంత్రము స్వప్న భాతివిధి.

అస్య శ్రీపంచదశాక్షరీ మహామంత్రస్య అఖండఋషిః జీవి ముక్తో దేవతా, బీజరహితం భ్రాంతిరహిత మేవా శ క్తిః, సర్వవిచారణ రహిత మేన జపే వినియోగః.

ఓంఓం అద్వైతరహితపరమహంసాయ అంగుష్టాభ్యాం నమః, ఓంఓం మౌనవాఖ్యాయ పరబ్రహ్మానందాయ తర్జనీభ్యాం నమః, ఓంఓం అస్ఖలిత అమనస్క మహాధీరాయ మధ్యమాభ్యాం నమః, ఓంఓం మనోవేగ శరీరవేగ అనన్యమహావైరాగ్యాయ అనామికాభ్యాం

నమః, ఓంఓం సంపూర్ణసాయుజ్యస్వప్రకాశ మహాపూర్ణాయ కనిష్ఠికా భ్యాం నమః, ఓంఓం ద్వంద్వాతీతకాలత్రియ ఉపాసనరహితాయ కరతలకరపృష్ఠాభ్యాం నమః ఓంఓం మానవ్యాప్యవ్యయ పరబ్రహ్మనందాయ శిరసే స్వాహా, ఓంఓం అస్ఖలితఅమనస్క-మహాధీరాయ శిఖాయ వౌషట్, ఓంఓం మనోవేగ శరీరవేగ అనన్యమహావైరాగ్యాయ కవచాయహుం, ఓంఓం సంపూర్ణసాయుజ్య స్వప్రకాశమహాపరిపూర్ణాయ నేత్రత్రియాయ వౌషట్, ఓంఓం ద్వంద్వాతీతకాలత్రియఉపాసన రహితాయ హస్త్రాయ ఫట్, భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానం.

శ్లో॥ అమనస్క-ం పూర్ణాలోకం చిన్మయం విశ్వరూపకం। శ్రుతి స్మృతిమహాతత్వం పూర్ణానందం పునఃపునః.—ఓంనమ శ్శివాయ పరమహంసవిజ్ఞాపనాయ నిర్వికల్పమహాసమాధి సంపూర్ణ సోహ మస్మి హరిః. ఓంఓం ఉత్పత్తిస్థితిసోహం అహం.బ్రహ్మ అహం విష్ణుః అహం శివః అహ మీశ్వరః అహం సదాశివః అహం తత్వం అహం పరిపూర్ణసమాధినాం సత్యం సత్యం సదా. హంసో ఆనందో బ్రహ్మణాం పదం ఓంశ్శాంతి దేవ శ్శాంతి శాంతిదేవ శాంతిరస్తు తయాహగ శాంత్యా సర్వశాంతిః ఓంఓం కుండలీస్థానేన నాదబిందుకళామధ్యేచ హంసతత్వ సంపూర్ణత్వ నిరూపణయా పాదుకాం పూజయామి.

మంత్రము.

స్వప్నే ప్రతీయమానాని రూపాని యథా తథా—౧౫
అర్థము కలదోచిన శరీరాలు యేలాగో ఆలాగే—౧౫

పదవిభాగము.

స్వప్నే-స్వప్నమందు, ప్రతీయమానాని - తోచబడ్డ, రూపాని - శరీరములు, యథా - యేప్రకారము లేవో - తథా - ఆప్రకారముగాను యేమీ లేదు. స్వప్నమందు కనుపడిన శరీరమువలె జాగ్రత్తయందు కనుపడే శరీరమున్ను అబద్ధ మని తాత్పర్యము.

శ్లో॥ భ్రమే ణాహం భ్రమేణ త్వం భ్రమణేనాపాసకం జనః
భ్రమణేశ్వరజీవత్వం భ్రమమూల మిదం జగత్.

టీ - భ్రమకు మూలము జగత్తు, జగత్తుకు మూలము భ్రమ యీరెంటికి మూలము యెరుక. కలక్కు మూలము యెరుకే. యిటువంటి అవాంతర పిశాచమైన యీగురుతెరిగే శరీరానికి మూలము యేమీా లేదు.

వాక్యత్రియములకు అర్థసహితము సమాప్తము.

సర్వము నిండుపరిపూర్ణపరబ్రహ్మంబే యుండే యీ పరబ్రహ్మంబులో యెన్నడు యెరుక పుట్ట లేదు. ఈనిండు పరిపూర్ణ పరబ్రహ్మం యన్నిటియందు యేకాలములయందు యున్నది. యొక తావున యున్నది, వేరొకతావున లే దని సంశయించుట విశేషము గాదు. మూడుకాలములయందు అనగా యెండాకాలము వానాకాలము చలికాల మని యొకఅర్థము. మూడుకాలములయందు యనగా ఉదయకాలము మధ్యాహ్నకకాలము సాయంకాలము యని వక అర్థము. మూడుకాలములయందు యన యిడాకాలము పింగళాకాలము సుషుమ్న కాలము 'యనియు యింకా యెన్నియో అర్థములు అనుభవముచే పెద్దలు చూపగలరు. ఈమూడుకాలయలయందు యీమూడు కాలములకు యెన్నియో అర్థము లున్నవనియు చెప్పబడువాటియందు ఆరుబుతువులయందు, పన్నెండుమాసములయందు, యిరువదినాలుగు పక్షములయందు, నలభై యెనిమిది వారములయందు, మూడువందల అరవై దినములయందు, ప్రతిరోజుకు యుండు యెనిమిదిఘాముల యందు, ఝామునకుయుందు ఘడియలు యేడున్నర యేడున్నరఘడియల యందు, ఘడియకు విఘడియలు అరవై అరవై విఘడియలయందు, విఘడియకు లిప్తలు అరవై అరవై లిప్తలయందు, లిప్తకు ఛాయలు అరవై అరవై ఛాయలయందు అష్టదిక్కులయందు దేవతలయందు రాక్షసులయందు నరులయందు గంధర్వులయందు గరుడులయందు కిన్నరుల యందు కింపురుషులయందు యక్షులయందు సిద్ధులయందు సాధ్యుల

యందు విహాగులయందు నాగులయందు విద్యులయందు ధరాదుల
యందు సూర్యచంద్రతారధృవ నవగ్రహభూతప్రేతపిశాచబ్రహ్మ
రాక్షసభేతాళభైరవవిష్ణుఈశ్వరబ్రహ్మలక్ష్మిసరస్వతీపార్వతీగణపతిమన్మ
థాదులయందు భూమిలో నీరులో నిప్పులో గాలిలో ఆకాశములో
సముద్రములలో నదులలో పర్వతములలో చెట్లలో తీగెలో పువ్వులో
కాయలలో పండులో బెండులో గుండులో బండలో ముండలో రండలో
దండలో బెండులో దంటులో పండులో గుండెలో కండలో పళ్లలో
చెండ్లలో చెర్లలో భావిలో పాములో చీమలో దోమలో కప్పలో
దొప్పలో చిప్పలో చొప్పలో గడ్డిలో బుడ్డిలో దొడ్డిలో గుడ్డిలో
గూడులో పాడులో బీడులో వాడలో మేడలో తోటలో బాటలో
పాటలో మాటలో నీటులో తేటలో తోటలో కోటలో మూటలో
గూటిలో నోటిలో బోటిలో వేటులో చేటులో మీటులో వ్రాళ్లలో
పాళ్లలో గోళ్లలో కోళ్లలో గొడ్లలో గుళ్లలో చళ్లలో కళ్లలో పళ్లలో
డొక్కలో పక్కలో చిక్కులో టక్కులో టెక్కులో నిక్కులో
చెక్కులో ముక్కులో మొద్దులో యెద్దులో పద్దులో గద్దలో గిద్దలో
గుద్దలో వద్దలో రద్దిలో చిద్దులో ముద్దులో గుద్దులో పెద్దలో పిన్నలో
జొన్నలో కన్నెలో గిన్నెలో చిన్నెలో సన్నలో సున్నలో వెన్నలో
దొంగలో గంగలో రంగలో లింగలో పంగలో వంగలో చేపలో
పాపలో జ్యోతిలో నీతిలో ఖ్యాతిలో మూతిలో ఘాతలో కోతిలో
నేతిలో ప్రీతిలో భీతిలో రాతిలో లోతులో గోతిలో గొంతులో
వంతులో చేతిలో మృగములలో పక్షులలో నిక్షేపములో నిమ్మలో
కొమ్మలో కమ్మలో దొమ్మలో తమ్ములో కమ్ములో రొమ్ములో
తుమ్మిలో యుమ్మిలో దొమ్మిలో తమ్మిలో చిమ్ములో గుమ్మిలో
కమ్మిలో సొమ్ములో తుమ్ములో దగ్గులో నిగ్గులో బొగ్గులో యుగ్గులో
సిగ్గులో యెగ్గులో మొగ్గలో గగ్గిలో వానలో బానలో తేనెలో
గూనలో చానలో చంపలో కంపలో కొంపలో సందులో గొందులో
యిందు అందు నెం దనరాక నీనాసందున నిండి నిబిడీకృతంబై సూది

మైన మోప చోటు లేశమైన లేక అంతట వ్యాపించి క్రింద మీంద ప్రక్కలయందంతయు తానై యుండి తానై యున్నదన్న గుఱుతనకు యేమి లేనిదై అచలపరిపూర్ణపరబ్రహ్మంబు యుండే యీపుత్త బట్టబయలు యనే అచలపరిపూర్ణ పరబ్రహ్మము యుక్తికి చిక్కదు. శక్తికి రాదు. భక్తికి లేదు. కరములచే పట్టుద మనిన పట్టు బడదు. కత్తులచే నరకించిన తెగదు. రాళ్లతో కొట్టెద మనిన కొట్టుబడదు. కాల్చెద మనిన కాలదు. గాలికి కొట్టుకపోదు. వానకు తడవదు. యెండకు యెండదు. తుపాకిగుళ్ళకు తూట్లు పడదు. వడిగళ్ళకు నొవ్వదు. చలికి వణకదు. భయముకు యులికిపాటు బడదు. అస్త్రములచే హతము గాదు. యుక్తి గాదు. శుక్తి గాదు. రక్తి గాదు. ముక్తి గాదు. వ్యక్తి గాదు. శక్తి గాదు. స్త్రీ గాదు. పురుషుడు గాదు. పిల్లకాదు. పడుచు గాదు. ముసలి గాదు. తల్లి గాదు. తండ్రిగాదు. అన్నగాదు. అత్తగాదు. ముండగాదు. ముత్తైదువ గాదు. యూరు గాదు. పల్లెగాదు. పట్ణము గాదు. దేశము గాదు. దూషణ గాదు. భూషణగాదు. పాపము గాదు. పుణ్యము గాదు. మానము గాదు. అవమానము గాదు. ధనము గాదు. ధాన్యము. ఖేదము గాదు. మోదము గాదు. కష్టము గాదు. నష్టముగాదు. సుఖము గాదు. దుఃఖము గాదు. జననము గాదు. మరణము గాదు. యోగి గాదు. భోగి గాదు. రాగి గాదు. త్యాగి గాదు. మూగి గాదు. మాట కాదు. పాట గాదు. పల్లు గాదు. మిట్ట గాదు. యివియన్నియు యేదీగాక యెప్పుడు యెడతెగక నిండు పరిపూర్ణపరబ్రహ్మమే యున్నది. ఆపరిపూర్ణపరబ్రహ్మము యింకా యెటుల యున్న దనిన పగలు ప్రకాశించు యెండవెలుగువలె యున్నది. వెలుగువలె యెటుల పరిపూర్ణపరబ్రహ్మ మున్న దనిన ఒకమనుష్యుడు కొండ యెక్కి యీ కొండపై మిగులైన గుండు నెక్కి కూర్చుని చూచుచూయుండ యీ వెలుతురు యెక్కడ పుట్టి యిక్కడికి వచ్చి యెంతవరకు పోవునో, లేక యిక్కడనే యుండి యెక్కడకు పోలేదనే స్పృహగలిగెనో విచా

రించి చూడగా యీవెలుతురు యెక్కడ పుట్టి యెక్కడి నుంచి వచ్చి
యెక్కడకు పోవునో అంతులేక యుండె నని తా నుండియు యిది
వచ్చిన తావు, యిది యున్న తావు, పోయిన తావు తెలియలేని వాడైన
సంగతి యెల్లరకు విశద మగుచునేయున్నది. ఇందున గురించి తాను
యుండియున్నట్టు తోచటమేగాని యున్నందుకు తోచినందుకు తెలుసు
కోలేని హేతువుచే తాను యెప్పుడూ లేనివాడే యని నిశ్చయించ
బడుచున్నది. తాను క్రిందనుంచి పైకి యొక యోజనము యెత్తుగల
కొండ నెక్కి చూడ తాను క్రిందయుండినప్పుడు యిండ్లు చెట్లు గోడ
లు గోడ్లు భూమిమీద యుండు సమస్తము తనకన్న పెద్దగా గనుపించు
వోస్తువలు యావత్తు యాకొండపై తానుండి క్రిందికి చూడ క్రింద
తనకు కనుపించువోస్తువులన్ని తనకన్న మహాచిన్నగా తోచుచుండును.
అప్పుడు తాను యున్నచోట తనయిరుప్రక్కల క్రిందపైన వెలుతురే
యుండెను. యీయోజనముకన్నా యింకా నాలుగుయోజనమ్ములదూ
రముగల యెత్తుకు తాను వెళ్లిచూడ అక్కడ వెలుతురు యుండె గాని
క్రిందయుండు వోస్తువులు యేమీ కానరాకుండె. యిట్టి సమయమున
వెలుతురేయుండె. తాను యుండి లేనివాడై పోయె తాను యున్నను,
లేనివాడై నను, యుండిపోయినవాడై నను, పోయివచ్చినవాడై నను యీ
వెలుతురు వీనిసంగతి యెటుల తెలియక యున్నదో యటువలె అచల
పరిపూర్ణపరబ్రహ్మము యున్నది. యిది దప్ప మరివకటి యేమీలేదు.
యింకా యీపరిపూర్ణపరబ్రహ్మము యెటుల యున్న దనిన భావనా
మసంవత్సర ఆశ్వీజ బ ౩౦ లు అనగా దీపావళీపండుగదినమురోజు
అట్టి అమావాస్యరోజున మిక్కిలియగు మేఘాడంబరముచే మబ్బుపట్టి
యుండగా గాంఢాంధకారంబై యేమియు కనుపించకయుండు సమయ
మున యొకడు తనయింటిలో తాను యుండక త్రోవకు వచ్చి విస్తా
రంబైన యెగురురాళ్ళు మిట్టలు గుంటలు పెల్లలు పాములు తేళ్లు
గోడ్లు గోడలు యివియన్నియు తనకు కొట్టుకుంటూ యుండ చింతిం
చుచు యీగాఢాంధకారంబైన చీకటి యెచ్చటనుండి యిచ్చటి కొచ్చె

యెచ్చటికి పోయె నని విచారించుచూ యీచీకటి యెక్కడ నుంచి వచ్చి యిక్కడికి వచ్చి అక్కడకు పోయిన దనే సంగతి యేమీ జాడ యెరుంగక యీజాడ తెలియకపోగా తనశరీరము తనకు యేమీ కనుపించక తాను తిరుగుతూ మాటలాడుచు యుండియు తనకు యేమీ తన విచారణ తప్ప యితరసంబంధమైన యేచూపులు కానరాక యుండి యీచీకటి యింతవరకే యని యంతులేక బ్రహ్మాండకటాహం బెల్ల నిండి అన్నింటిలో యంటియుండక అంటినా ననే గుర్తెరుగక అంటి యుండలే దనే స్పృహ యెరుగక యీచీకటి యెటుల యున్నదో యటువలె యీఅచలపరిపూర్ణపరబ్రహ్మము యటువలెనే యున్నది. యీయచలపరిపూర్ణపరబ్రహ్మము పెరుగదు, విరుగదు, అరగదు, క్షరగదు, తరగదు, మొరగదు, చదరదు, బెదరదు, ఆడదు, పాడదు, యోడదు, కూడదు, వేడదు. ఈఅచలపరిపూర్ణపరబ్రహ్మము వెలుతురుగాదు, చీకటిగాదు, యీరెండుగాకనే యున్నది. ఈఅచలపరిపూర్ణపరబ్రహ్మముకు స్థూలము లేదు. సూక్ష్మదేహము లేదు, కార్ణదేహము లేదు, మహాకార్ణము లేదు. ఈఅచలపరిపూర్ణపరబ్రహ్మముకు జాగ్రిత లేదు, స్వప్నము లేదు, సుషుప్తి లేదు, తుర్యము లేదు, తుర్యాతీతము లేదు. యీషణత్రియ, వాసనత్రియ, మలత్రియ, నాడీత్రియములాగయిరా లేవు. పంచభూతములు పంచకోశములు, పంచవాయువులు, మనోబుద్ధిచిత్తాహంకారములు, కామక్రోధలోభమోహమదమత్సరయీర్ష్యయసూయడంబదర్పశోకమోహభయలజ్జలు నామరూపములు కులగోత్రములు స్వజాతీయ విజాతీయస్వగతభేదములు మానావమాననిందాపనిందాజయాపజయలాభాపలాభములుయీఅచలపరిపూర్ణపరబ్రహ్మముకు లేవు. యెల్లకాలము యెడతెగక యే మెరుంగక యేమీగాక యేమీలేక యున్న యీఅచలపరిపూర్ణపరబ్రహ్మమందు యీమెరుక యేమీ పుట్టలేదు. మొదలే లేదనిన యొకదానునికైనా బెట్టుమన్నట్టు యీఅచలపరిపూర్ణపరబ్రహ్మమందు యీయెరుకపుట్టినదనుట అధ్యారోపాపవాదమేగాని నిశ్చయముగా విచారిం

చిన యీయెరుక యీవృత్తబట్టబయలందు యేకాలమందైన యెప్పు డూ యీయెరుక పుట్టనే లేదు. ఇదే నిశ్చయం. యీనిశ్చయము కాని యెడల యీయెరుక పుట్టిన దనే సందేహము గల్గును. అటుల సందే హము కలిగిన యెల్లపుడూ సంశయమే బాధించును. ఇటుల బాధ నొందుచు యుండ జన్మరాహిత్యము గాదు. జన్మరాహిత్య మనగా యేసంశయమున్ను లేక యుండుటే జన్మరాహిత్య మౌను. ఈవృత్తబట్ట బయలునందు యెరుకపుట్టనే లేదు. యీగురుతెరిగే శరీరము యేమీ లేదు. ఇదే పదికోట్లమారులకు నిశ్చయం, నిశ్చయం.—తథాస్తు.

వ్రాసిన మాటలనే పదేపదే వ్రాసితినంచని యలుగవలదు. మంచిమాట యెన్నోసారులు తలచుట విశేష మని యీదాసుడు తలచు కొనెను.

శ్రీ

గురుశిష్యలక్షణము

శ్రీ వేంకటేశ్వర సమర్థ.



గురుశిష్యలక్షణము.

గురునిలక్షణము.

గురుధ్యానశ్లోకములు.

శ్లో॥ అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షు రున్మీలితం యేన తస్మై శ్రీగురువే నమః.

శ్లో॥ అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరం
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః.

శ్లో॥ మమాత్మా సర్వభూతాత్మా మద్గురుః శ్రీజగద్గురుః
మన్నాథ శ్రీజగన్నాథః తస్మై శ్రీగురవే నమః.

శ్లో॥ చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతనిరంజనం
నాదబిందుకళాతీతం తస్మై శ్రీగురవే నమః.

శ్లో॥ చైతన్యం పరిపూర్ణ మేక మచలం జోతిర్మయం వ్యాపకం
తత్పంచాక్షరిమంత్రమధ్య మమలం సూక్ష్మాదిసూక్ష్మం పరం
లింగం బ్రహ్మ సనాతనం సుమనసాం జాత్రైవ రూపం సదా
బాహ్యాభ్యంతరసంస్థితం పరశివం ప్రాణేశ్వరం భావయే.

శ్లో॥ అనేకజన్మసంప్రాప్తే కర్మేంద్రియవిధాయకం
జ్ఞానానలప్రభావేన తస్మై శ్రీగురవే నమః.

శ్లో॥ యస్య స్మరణమాత్రేణ జ్ఞానముత్పత్స్యతే స్వయం
సఏవ సర్వసంప్రాప్తై తస్మై శ్రీగురవే నమః.

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్వమస్యాదిలక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తం నమామి.

శ్లో॥ నిరాకారం నిరాధారం నిస్సంగం నిష్ప్రపంచకం
నిరామయం నిరాలంబం తస్మై శ్రీగురువే నమః.

శ్లో॥ గుకారంచ గుణాతీతం రుకారం రూపవర్జితం
గుణరూపవినాశాయ తస్మైశ్రీ గురువే నమః.

శ్లో॥ న గురోరధికం న గురోరధికం నగురోరధికం న గురోరధికం
నగురో రధికధ్యానం నాస్తి తత్వం గురోత్పరం.

శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవో సనాతనః
త్యజే దజ్ఞాననిర్మాల్యం సోహం భావేన పూజయేత్.

గురువులలక్షణము.

గురువులు యెనిమిది విధములుగ నున్నారు.

౧. శిష్యుడు శాస్త్రములను చదువగా ఆశాస్త్రములలోని విషయములను వ్యాకరణయుక్తముగా శబ్దముల అర్థమును వినిపించి చెప్పు నతడు బోధకగురు వనబడును.

౨. ప్రకృతియందలి సత్యమును దృష్టాంతరూపముగా శిష్యునకు పదార్థతత్వముల నెరిగించునాతడు వేదకగురు వనబడును.

3. వశ్యము మోహనము స్తంభనము మారణము ఉచ్చాటనము ఆకర్షణము విద్వేషణము మొదలగువానిచే శిష్యునకు యిహలోకమునందు మోదఖేదముల నొసంగునట్టి గురువు సిద్ధగురు వనబడును.

౪. గుళ్లుగోపురములను కట్టుమనియును ఏకాదశీశివరాత్రి మొదలగు దినములలో నుపవాసముచేయుమనియును యీలాగుశిష్యునకు

తెలిసి అందువలన ఐహికాముష్మికసుఖముల నొసంగునట్టి గురువు కామ్యకగురు వనబడును.

౫. జ్ఞానమువలన శమము దమము శాంతి దాంతి మొదలగు సద్గుణములను కలుగజేయు నతడు సూచకగురు వనబడును.

౬. శబ్ద స్పర్శ రూప రస గంధాది విషయములయందు విరక్తిని గలుగజేసి ఆత్మయందు అనురాగమును దృఢీకరణ మొనర్చినవాడు వాచకగురు వనబడును.

౭. ఈశ్వరుడు యిట్టివాడనియును జీవుడు యిట్టివాడనియును తెలియజెప్పి జీవేశ్వరులకు ఐక్యమును గలుగజేసినయతడు కారణగురు వనబడును.

౮. శిష్యునకు గలిగినట్టి సకలసందేహములను బోగొట్టి నిరతిశయానందకైవల్యమును బొందునట్లు జేసినయతడు విహితగురు వనబడును.

శిష్యుడైనట్టివాడు విహితగురువు నాశ్రయించి వారికి చతుర్విధశుశ్రూషలు చేసి వారియెడ ఆత్మయొక్క నిజస్థితి స్వరూపమును నెరుంగవలయును. యెందువల్ల ననగా శ్లో॥ విత్తాత్పుత్రః ప్రియం పుత్రాత్ స్వశరీరం తథా ప్రియం। ఇంద్రియాణి ప్రియః ప్రాణాః ప్రాణా దాత్మ పరం ప్రియః. అనగా ధనముకంటె కొడుకు ప్రియుడు, కొడుకుకంటె దేహము ప్రియము, దేహముకంటె యింద్రియములు ప్రియములు, యింద్రియములకంటె ఆత్మ ప్రియుడు కాబట్టి ఆత్మ తత్వము నెరుంగ ప్రయత్నించవలయు.

చతుర్విధశుశ్రూషలు.

౧. ప్రణవమందలి అకార వుకార మకారములకు లక్ష్యార్థమగు ద్రష్టృస్థానమును యెరుకమరుపులు లేని యునికితో విచారణ చేయుట స్థానశుశ్రూష యనబడును.

౨. సూర్య చంద్ర బ్రహ్మ విష్ణు రుద్రాదులే నేత్రాదియవయవము లని విమర్శించి యెరుగుట అంగశుశ్రూష యనబడును.

3. పరబ్రహ్మము మూడుకాలములచే భేదింపబడని దనియును, ఆపరబ్రహ్మమే తాననియును భావించుట భావశుశ్రూష యనబడును.

౪. ఆత్మకు సాటి వేరెద్దియూ లేదనియును కూటస్థానభిన్న పరబ్రహ్మమైన తనయందు ఆత్మ ప్రతిఫలించి తానుగా నున్నా ననియును తలంచుట ఆత్మశుశ్రూష యనబడును.

ఇట్లు శిష్యుడు తనయందు శుశ్రూషలు సల్పుచు, గురువుకు
చేయవలసిన శుశ్రూషలు యేవి యనగా—

౧. గురువుకోరిన వస్తువులు శక్తికొలది సమర్పించుట ఆత్మ శుశ్రూష యనబడును.

౨. గురువునకు అభ్యంగనముచేయుట కాళ్ళుపట్టుట భూషణాదు లలంకరించుట అంగశుశ్రూష యనబడును.

3. గురువు ఇల్లు తోట మఠము వీనియందు ఉనికిచేయించి పోషించుట స్థానశుశ్రూష యనబడును.

౪. గురువే సాక్షాత్పరబ్రహ్మస్వరూపు డని భావించుచుండుట భావశుశ్రూష యనబడును.

ఈలాగున గురువునకు చతుర్విధశుశ్రూషలు చేయుచు గురువును సామాన్యునిగా నెంచక—

శ్లో॥ గురుఃబ్రహ్మ గురుర్విష్ణుః గురు ర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షా త్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః.

అనునట్లు గురువునే బ్రహ్మవిష్ణుమహేశ్వరులనుగా భావించవలయును. మరియు

శ్లో॥ గురుపాదోదకం పీత్వా గురో రుచ్ఛిష్టభోజనం
గురుమూర్తిం సదాధ్యానం గురుమంత్రం సదా జపేత్.

అనువిధమున గురుపాదోదకమును పానముజేయుచు గురూచ్ఛిష్టమును భుజించుచు గురువును సదా ధ్యానించుచు గురుమంత్రమును సదా జపించుచు నుండవలయును.

శిష్యునిలక్షణము.

ఇట్లుండిన శిష్యుం డెట్టివాడుగా నుండవలయు ననగా శ్రివణ కీర్తన స్మరణ పాదసేవన అర్చన వందన దాస్య సఖ్య ఆత్మనివేదనము అనబడు తొమ్మిదివిధములైన భక్తితో కూడినట్టివాడుగను సత్యము విజ్ఞానము ఆనందము నిత్యము నిర్మలము అను పంచలక్షణములతో గూడిన పరబ్రిహ్మానుసంధానము చేయుటకు అభిలాషకలవాడుగా నుండవలయు. మరియును

శ్లో॥ బ్రిహ్మహా మద్యప స్తేన స్తథైవ గురుతల్పగః
ఏతే మహాపాతకినో యశ్చ తై స్సహ సంవసేత్.

అనగా బ్రిహ్మహత్యచేయుట లేక హత్యచేయుట, కల్లు సారాయీలను దాగ్రిగుట, గురుభార్యను కౌగలించుట, దొంగిలించుట అను నీలాటికృత్యములు మహాపాతకములు గనుక వీనిని చేయకయు,

శ్లో॥ విహితస్యా ననుష్ఠానా న్నిషేధస్యచ సేవనా
దనిగ్రిహా చ్చేంద్రియాణాం నరః పతన ముచ్యతే.

అనగా శాస్త్రములయందు చెప్పిన కర్మను చేయకపోవుటవలన గలుగు అహ మను దోషమునకును, శాస్త్రములయందు చెప్పబడని కర్మాచరణమువలన గలుగు ఆగమ మనెడు దోషమునకును, యింద్రియములను నిగ్రిహించక అవి పోయినట్లు విడచిపెట్టి స్వేచ్ఛగా ననుభవించుటవలన గలుగు ఏన మను దోషమునకును పాత్రుడుగాక యుండవలయును.

శ్రీ గురుభ్యోనమః.

సాధనచతుష్టయసంపత్తి.

౧. నిత్యానిత్యవస్తువివేక మనియు, ౨. యిహాముత్రార్థఫల భోగవిరాగ మనియు, ౩. శమాదిషట్కసంప త్తనియు, ౪. మోక్షేచ్ఛ యనియు నాలుగువిధములు.

౧. అందు నిత్యానిత్యవస్తువివేక మనగా - నామరూపక్రియలు లేక సత్తు చిత్తు ఆనందము అఖండము నిర్మలము అనునవే స్వరూప లక్షణములు గలిగి వెలుగు పరబ్రహ్మమే సత్యము. నామరూపక్రియలు గలదై అనృతము జడము దుఃఖము ఖండము మలినము అనునవే స్వరూపలక్షణముగా గలిగి వెలుగు ప్రకృతిచేత కల్పింపబడిన తనశరీరమును తనశరీరసంబంధులైన భార్యలు కొడుకులు కూతుండ్రు అన్నదమ్ములు తల్లిదండ్రులు ధనములు ధాన్యములు గృహములు తోటలు మొదలైనవియును బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివులు మొదలగు పరమాణువంతటి పురుగుతుదిగాగల ప్రాణిసమూహముతో గూడిన లోకములును అసత్యము లని తెలుసుకొనుటే నిత్యానిత్యవస్తు వివేకము.

౨. ఇహాముత్రార్థఫలభోగవిరాగ మనగా యీలోకమందలి పుష్పచందనవస్త్రభూషణములును, స్త్రీలు ఇండ్లు తోటలు భూములును, ధనధాన్యవస్తువాహనములును మొదలయినవాని భోగములయందును పరలోకమందలి స్వర్గలోక సత్యలోక వైకుంఠ కైలాసాదుల యందుగల సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యము లనెడు పదవులలో నుండు పుష్పచందనాది భోగములయందును వమనాన్నమల మూత్రములయందువలె ఆశలేక యుండుటే ఇహాముత్రార్థఫలభోగ విరాగ మని పేరు.

3. శమాదిషట్కసంపత్తి యనగా శమము దమము ఉపరతి తితీక్ష శ్రద్ధ సమాధానము అను ఆరుసుగుణములు గలిగి యుండుటే శమాదిషట్కసంపత్తి యనబడును. అందు శమమనగా అంతరేంద్రియ నిగ్రహము, దమమనగా బాహ్యేంద్రియనిగ్రహము, ఉపరతి యనగా విహితములైన సకలకర్మములను జ్ఞాననిష్ఠావిధిచేత క్రమక్రమముగా విడుచుట (యిదియే సన్న్యాస మని చెప్పబడును), తితీక్ష యనగా శీతోష్ణసుఖదుఃఖాది ద్వంద్వములను సహించుట, శ్రద్ధయనగా గురువులయందును వేదాంతశాస్త్రములయందును ఈశ్వరునియందును విశ్వాసము గలిగియుండుట శ్రద్ధ యనబడును. సమాధానమనగాసద్గురూపదిష్ట మహావాక్యములయందునుగలఅనుభవార్థమునుశాస్త్రములందుచూచుకొని మనస్సును దృఢపరచుకొనుట లేక మనస్సు బుద్ధి చిత్తము అహంకారము లనియెడి అంతరేంద్రియములను వానివృత్తులైన సంకల్పవికల్ప నిశ్చయచంచల కర్తృత్వములును వానికి యధిదేవతలైన చంద్ర బృహస్పతిక్షేత్రజ్ఞ రుద్రులయందు ధ్యానారాధనాదులచేత చేర్చి యాయాధిదేవతలకు యధిదేవతైన పరమాత్మయందు యాయింద్రియాది దేవతలను ఐక్యము పరచి తదేకనిష్ఠగాయుంచుట సమాధాన మనబడును.

శమ మనగా వర్ణధ్వని స్వరమిశ్రరూపము లగు చతుర్విధశబ్దములను గ్రహించునట్టి శ్రోత్రేంద్రియమును చల్లన వేడి మృదువు కఠినము మిశ్రము అని యైదువిధములైన స్పర్శలను గ్రహించు త్వగింద్రియమును, పొట్టి పొడుగు లావు సన్నము యెరుపు నలుపు తెలుపు పసుపు ఆకుపచ్చ మిశ్రమము లని పదివిధములైన రూపములను గ్రహించునట్టి నేత్రేంద్రియమును, ఉప్పు పులుసు కారము వగరు తీపి చేదు మిశ్రమము లని యేడువిధములైన రుచులను గ్రహించునట్టి జిహ్వేంద్రియమును, సుగంధము దుర్గంధము మిశ్రగంధము లని మూడువిధములైన గంధములను గ్రహించెడి నాసికేంద్రియమును, సువచనము దుర్వచనము మిశ్రమవచనము యనే త్రివిధవచనములుగల వాగింద్రియమును, దానము ప్రతిగ్రహము అనునవి గల హస్తేంద్రి

యమును, గమనము ఆగమనము అనునవి గల పాదేంద్రియమును, ఆత్మానందము గల గుహ్యేంద్రియమును, మలవిసర్జనముగల పాయ్వింద్రియమును, దిక్కులు గాలి సూర్యుడు వరుణుడు అశ్వినీదేవతలు అగ్ని దేవేంద్రుడు విష్ణువు మృత్యువు బ్రహ్మ అను అధిదేవతలయందు ధ్యానారాధనవ్రతోపాసనాదులచేత చేర్చి ఆయధిదేవతలకు అధిదేవత యగు పరబ్రహ్మమందు ఆయధిదేవతలను ఐక్యముచేసి తదేక నిష్ఠగా నుండుట శమ మనబడును.

దమ మనగా వేదోక్తకులాచారకర్మములు విడువగూడనివైనను బ్రహ్మనిష్ఠకు విఘ్నములు గలుగుటవలన వానిని క్రమముగా విడచుచు ఆత్మనిష్ఠను ప్రబలించుచు చిత్తవృత్తి నటుపోనీయక బ్రహ్మ సమాధియందు మరలించుట దమ మనబడును.

ఉపరతి యనగా ప్రారబ్ధవశమున గలిగెడి శీతోష్ణసుఖదుఃఖ మానావమాన నిందాస్తుతి లాభాలాభ జయాపజయ జరామరణ శోక మోహ క్షుత్పిపాసాదులు మొదలైన సకలద్వంద్వములలో నేది ప్రాప్తించినను తననిష్ఠను వదలక వానివలన గలిగెడి ఖేదమోదములను సహించియుండుట ఉపరతి యగును. తితీక్ష యనగా ప్రభుమిత్ర స్త్రీలతో సమానము లగు శ్రుతిస్మృతులను పురాణేతిహాసములను జూద చోర యుద్ధ శృంగారాదికథలను తనకు ప్రయోజనము గలుగ జేయని సామాన్యశాస్త్రములను స్వప్రయోజనముల నపేక్షించెడి ఆచార్యులను విడచి ప్రతిప్రయోజనముల నొల్లని సదాచార్యులయందును ఆకలిపోగొట్టుకొనుటకై తనయొద్దకు వచ్చెడి బ్రహ్మవిదుడు మొదలగువారియందును విశ్వాసముగలిగియుండుట తితీక్ష యని పేరు.

శ్రద్ధయనగా వేదాంతశాస్త్రములయందు గల విషయములను ఆలోచించి మనస్సునందు సమాధానపరచుకొనుట శ్రద్ధ యని పేరు.

మోక్షేచ్ఛ యనగా లోకమున నెల్లజనులు మోక్షమును అపేక్షించుచున్నారు. అది మోక్షేచ్ఛ గాదు. ఇల్లు కాలుచుండ ఆగృహమున ప్రవేశించినవాడు పుత్రమిత్రకళత్రాదులు యేమైరో -

యన్నివిచారపడి అగ్నిచేత కాలి ఆపుత్రమిత్రాదులను విడచి శీతల జలములో ప్రవేశించినరీతిని, సంసారమందలి తాపత్రయాగ్నిచేత గాలిన పురుషుడు యీసంసారతాపంబును దొలగించు సద్గురువు లెవరు? దీనికి సాధనము లేవి కావలయును? అని తలంచు చిత్తవృత్తికి మోక్షేచ్ఛ యని పేరు. మరియు మనస్సనెడి వ్యాఘ్రమును ఆశ యనెడి కృష్ణసర్పమును కామాదు లనెడి దొంగలును నిరాకరించుటకై పై నాలుగుసాధనములు కావలయును. అవి గలవాడే యధికారి శ్రవణమునకు మునుపే సాధనచతుష్టయసంపన్నుండై శ్రవణమును అపేక్షింపవలయును. లేనియెడల ఆజన్మమున జ్ఞానము గలుగనేరదు. గురువులైనవారు అనధికారులకు ఉపదేసింపరు. యెట్లనగా శూద్రుడు యాగముచేసినను ఉపనయనాదిసంస్కారములు గల వాడైనను స్వర్గ ఫలబ్రాహ్మణత్వము లెటువలె సిద్ధింపదో యటువలెనే సాధనచతుష్టయ సంపత్తి లేనివానికి శ్రవణాదులచేత జ్ఞానఫలము సిద్ధింపదు. కాబట్టి సాధనచతుష్టయ సంపన్నుండై యుండవలయును.

ఇట్లు,

జూపూడి హనుమద్దాసు.

గ్రంథసమాప్తము.

సర్వము శ్రీసద్గురుచరణారవిందార్పణమస్తు.